www.Padasalai.Net www.Trb Tnpsc.Com

GOVERNMENT OF TAMIL NADU

# తొమ్మిదవ తరగతి

## STANDARD IX

# తెలుగు వాచకం

## TELUGU READER

www.Padasalai.Net

Department of School Education

Untouchability is Inhuman and a Crime

Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**Government of Tamil Nadu**

First Edition - 2018
Revised Edition - 2019
Reprint - 2020, 2021, 2022, 2023, 2024
(Published under New Syllabus)

www.Padasalai.Net

**Content Creation**

State Council of Educational Research and Training

© SCERT 2018

**Printing & Publishing**

Tamil Nadu Textbook and Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in

Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా
పంజాబ సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ.
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే !

**– రవీంద్రనాథ్ ఠాగూర్.**

---

## జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బెంగాలు మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది.

వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగల గోదారి కదలిపోతుంటేను
బిరబిర కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయుని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## జాతీయ సమైఖ్యత

నా జాతి స్వాతంత్ర్యాన్ని, ఏకత్వాన్ని సంరక్షించడానికి, దృఢతరం చేయడానికి నన్ను నేను సమర్పించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. హింసా మార్గాన్ని ఎప్పుడూ నేను అవలంభించను.

మత, భాష, ప్రాంత సంబంధమైన ఇతర రాజకీయార్థిక అన్యాయాలకు సంబంధించిన అన్ని విభేదాలను, వివాదాలను శాంతియుతంగా, చట్ట సమ్మతమయిన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకొంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందుటకై సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతిని కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# ముందుమాట

విద్య జ్ఞాన సముపార్జన మార్గం మాత్రమే కాదు, భవిష్యత్ జీవితానికి పునాదిని ఏర్పరచే కలల సౌధం కూడా. అలాగే పాఠ్యపుస్తకం అనేది విద్యార్థుల చేతులలో ఉండే దారి చూపే కరదీపిక మాత్రమే కాదు, తరువాతి తరాల విద్యార్థుల ఆలోచనా విధానాన్ని రూపొందించే సామర్థ్యం కలిగినది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల రంగుల కలలను రంగరించి ఒక చిత్రలేఖనంగా చిత్రించి ఉన్నాం. దాంతో పాటు కింద ఇవ్వబడిన ఉద్దేశ్యాలను సాధించడానికి ఎంతో ప్రయత్నం చేశాం.

- అభ్యసనాన్ని కంఠస్థ దిశ నుండి మరల్చి ఉత్పాదన బాటలో పయనింపజేయడం.
- తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చారిత్రక పునాదులు, సాహిత్యం, కళలు మొదలైన అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, అభివృద్ధిని పెంపొందించటం.
- ఆత్మవిశ్వాసంతో సాంకేతిక నైపుణ్యాల సాయంతో విద్యార్థులు నవీన ప్రపంచంలో విజయవంతంగా అభ్యసించడాన్ని నిర్ధారణచేయడం.
- జ్ఞాన సముపార్జన కేవలం పుస్తక జ్ఞానంగా మాత్రమే కాక, నిజమైన జ్ఞానాన్ని పొందే సాధనంగా పుస్తకాలు ఉపయోగపడాలి.
- ఓటమి భయాన్ని, మానసిక ఒత్తిడిని కలిగించే పరీక్షలను రూపుమాపి, అభ్యసన తియ్యదనాన్ని విద్యార్థులకు అందించడం.

పాఠ్యపుస్తకపు నూతన రూపురేఖలు, అందమైన భావాలు మరియు పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా సరికొత్త పలు నూతన పద్ధతులను అవలంభించిన ఈ నూతన పాఠ్యపుస్తకం మీ చేతులలో కదులాడుతున్నప్పుడు, గర్వం ఉప్పొంగి ఒక నవీన ప్రపంచంలో మీరు ప్రవేశిస్తారని నమ్ముతున్నాం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విషయ సూచిక


| విభాగం | పాఠ్యాంశం | ఇతివృత్తం | కవి/రచయిత | పుట |
|---|---|---|---|---|
| 1 | భాషా వైశిష్ట్యం | | | |
| 1.1 | తెలుగు వెలుగులు | గేయం | మాడభూషి సంపత్‌కుమార్ | 1 |
| 1.2 | పద్య రత్నావళి | పద్యభాగం | వివిధ కవులు | 6 |
| 1.3 | తెలుగు భాష - ప్రాచీనత | గద్యభాగం | | 11 |
| 1.4 | కందుకూరి వీరేశలింగం | ఉపవాచకం | అక్కిరాజు రమాపతిరావు | 17 |
| 1.5 | సంధులు | వ్యాకరణం | | 21 |
| 2 | ప్రకృతి - పర్యావరణం | | | |
| 2.1 | గీతాంజలి | గేయం | రవీంద్రనాథ్ ఠాగూర్ అనువాదం: చలం | 24 |
| 2.2 | సముద్ర మథనం | పద్యభాగం | నన్నయ | 30 |
| 2.3 | అడవి జంతువులు | నాటిక | శ్రీమతి టి. శాంతాదేవి | 38 |
| 2.4 | చీమతల్లి విశ్వాసం | ఉపవాచకం | డాక్టర్. రావూరి భరద్వాజ | 46 |
| 2.5 | సమాసాలు | వ్యాకరణం | | 53 |
| 3 | మానవత్వం - వ్యక్తిత్వం | | | |
| 3.1 | ఓరుగల్లు | గేయం | పుట్టపర్తి నారాయణాచార్యులు | 56 |
| 3.2 | ప్రబోధం | పద్యభాగం | రాయప్రోలు సుబ్బారావు | 62 |
| 3.3 | మన పండుగలు | గద్యభాగం | | 68 |
| 3.4 | భరతుని చరిత్ర | ఉపవాచకం | | 73 |
| 3.5 | ఛందస్సు | వ్యాకరణం | | 76 |
| 4 | శాస్త్రం - సాంకేతికం | | | |
| 4.1 | అఖండ జ్యోతి | కవిత | కవితా సంపుటి | 78 |
| 4.2 | అవివేకం | పద్యభాగం | మంచన | 81 |
| 4.3 | అంతరిక్షరంగం-భారతదేశం | గద్యభాగం | | 86 |
| 4.4 | విజ్ఞాన శాస్త్రవేత్తలు-వైజ్ఞానిక సేవలు | ఉపవాచకం | | 93 |
| 4.5 | అలంకారాలు | వ్యాకరణం | | 96 |
| 5 | విద్య | | | |
| 5.1 | తల్లి దాస్య విముక్తి | పద్యభాగం | నన్నయ | 98 |
| 5.2 | విద్యలో రాణించిన నారీమణులు | గద్యభాగం | | 104 |
| 5.3 | మట్టిమనిషి | గేయం | నాయని కృష్ణకుమారి | 112 |
| 5.4 | గురుకటాక్షం | ఉపవాచకం | | 118 |
| 5.5 | క్రియలు - రకాలు | వ్యాకరణం | | 121 |


( * ) గుర్తించిన పద్యాలను కంఠస్థం చేయాలి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


| | | | | |
|---|---|---|---|---|
| 6 | నాగరికత - వృత్తులు - వ్యాపారం | | | |
| 6.1 | పద్యరత్నాలు | పద్యభాగం | బద్దెన | 123 |
| 6.2 | పలనాడు వెలలేని మాగాణిరా! | గేయం | పి.వి.శివయ్య | 127 |
| 6.3 | శ్రమ జీవులు | గద్యభాగం | | 133 |
| 6.4 | ఇద్దరు వర్తకులు | ఉపవాచకం | | 141 |
| 6.5 | వాక్యాలు - రకాలు | వ్యాకరణం | | 145 |
| 7 | వివిధ కళలు | | | |
| 7.1 | మధువనంలో వానరులు | పద్యభాగం | ఆతుకూరి మొల్ల | 146 |
| 7.2 | ఆంధ్రుల శిల్పకళా వైభవం | గద్యభాగం | | 152 |
| 7.3 | ప్రపంచ పదులు | గేయం | ఆచార్య సి.నారాయణ రెడ్డి | 159 |
| 7.4 | జానపద వాద్యాలు - డోలు | ఉపవాచకం | | 164 |
| 7.5 | నామవాచకం - రకాలు | వ్యాకరణం | | 168 |
| 8 | దేశం - సమూహం - ప్రభుత్వం - నిర్వహణ | | | |
| 8.1 | విదురనీతి | పద్యభాగం | తిక్కన | 169 |
| 8.2 | భారతీయ కుటుంబ వ్యవస్థ | గద్యభాగం | | 177 |
| 8.3 | ఏకాంత సేవ | గేయం | వేంకట పార్వతీశ్వరకవులు | 183 |
| 8.4 | కేంద్ర పాలనలో ఆంధ్రుల పాత్ర | ఉపవాచకం | | 190 |
| 8.5 | తెలుగు వర్ణమాల - వర్గీకరణ | వ్యాకరణం | | 194 |
| 9 | ధార్మికత - తాత్త్వికత - చింతన | | | |
| 9.1 | ధర్మబోధన | పద్యభాగం | తెనాలి రామకృష్ణుడు | 197 |
| 9.2 | సమైక్య భారత నిర్మాత - సర్దార్ వల్లభభాయ్ పటేల్ | గద్యభాగం | రచయితల బృందం | 205 |
| 9.3 | మ్రోగిన గంటలు | గేయం | కరుణశ్రీ | 211 |
| 9.4 | పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి | ఉపవాచకం | | 218 |
| 9.5 | పదవిభాగం | వ్యాకరణం | | 222 |
| 10 | మానవత్వం - వ్యక్తిత్వం | | | |
| 10.1 | సందేశం | పద్యభాగం | తుమ్మల సీతారామమూర్తి చౌదరి | 224 |
| 10.2 | మానవత్వం మూర్తీభవించిన మహిళామణులు | గద్యభాగం | | 229 |
| 10.3 | మాణిక్యవీణ | గేయం | విద్వాన్ విశ్వం | 235 |
| 10.4 | తరగని చెట్టు | ఉపవాచకం | | 242 |
| 10.5 | అవ్యయాలు | వ్యాకరణం | | 246 |
| | వ్యాసాలు | | | 247 |
| | లేఖ | | | 250 |
| | ఆంగ్ల సూక్తులు - తెలుగు అనువాదం | | | 252 |




Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

విభాగం 1

గేయం

# 1.1. తెలుగు వెలుగులు

- మాడభూషి సంపత్‌కుమార్



## అభ్యసన లక్ష్యాలు

- తెలుగు భాష గొప్పదనాన్ని తెలుసుకోవడం.
- మాతృభాషా వైశిష్ట్యాన్ని తెలిపే మరికొన్ని గేయాలను తెలుసుకోవడం
- ఈ పాఠ్యభాగంలోని కవుల కావ్యాలను గురించి తెలుసుకోవడం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1. మబ్బుచాటునున్న
తెలుగు సొబగులకు
మల్లెవాసనలు జోడించి
తెలుగు సాహితీ తేనెలొలికించాడు నన్నయ!

2. దేశికవితకు పటంకట్టి
ద్విపదలోన కవిత కట్టి
తెలుగు భాషకు వెలుగు
చూపినవాడు పాల్కురికి సోమన!

3. ఇంపు సొంపైన తెలుగులో
భారత, రామాయణాలు వెలార్చి
తేట తెలుగుకు వెలుగులు
తెచ్చినాడు తిక్కన!

4. దేశదేశాలు తిరిగి
తెలుగు కంచుగంటను మోగించి
తెలుగువారి వీరచరితకు
కనకాభిషేకం చేయించాడు శ్రీనాథ కవిసార్వభౌముడు!

5. మందార మకరందంలో
ముంచెత్తి తెలుగు పలుకులకు
మాధుర్యం తెచ్చాడు, భాగవతానికి
వెలుగు ఇచ్చాడు పోతన!

6. అష్టదిగ్గజాలలో అగ్రగణ్యుడు
ఆంధ్రభోజునికి ఆప్తుడు
జిగిబిగితో రమణీయ కవితలల్లినవాడు
ఆంధ్రకవితాపితామహుడల్లసాని పెద్దన!

7. దేశభాషలందు తెలుగు లెస్సని
చాటిన కవిచక్రవర్తి కృష్ణరాయలు
అష్టదిగ్గజాలతో వెలిగించినాడు
తెలుగు కీర్తి దిగంతాలలోన!



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

8. ఆటవెలదిని ఈటెగా
చేపట్టినాడు
కుళ్ళిన సంఘాన్ని కూలదోసి
విశ్వదాభిరాముడై వెలిగినాడు!

9. తెలుగు పద్యానికి తెచ్చింది వన్నె
రామాయణ కావ్యం రాసి
కవితా సేద్యంలో మల్లెలు
పూయించిన కవయిత్రి మొల్ల!

**ఆలోచించండి – చెప్పండి**

- శ్రీ కృష్ణదేవరాయల సాహితీ సభ గూర్చి, అందులో జరిగే సాహితీ చర్చల గురించి చెప్పండి?
- దేశీయ కవితకు పట్టం కట్టిన యుగమేది?

## భావాలు

1. ఆదికవి నన్నయ్య కచ్చితమైన రూపంలేని తెలుగు భాషకు ఒక స్వరూపానిచ్చి, అందాన్ని, మల్లెల సువాసనను జోడించి, తెలుగు సాహిత్యానికి తేనెలాంటి మాధుర్యాన్ని చేకూర్చారు.
2. పాల్కురికి సోమన సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో దేశీయ కవితకు ముఖ్యత్వాన్నిచ్చి, ద్విపద ఛందస్సులో కవితలల్లి, తెలుగు భాషకు వెలుగునిచ్చారు.
3. తిక్కన, తెలుగు ప్రజలకు వినసొంపైన భారత రామాయణాలను తేట తెలుగులో రచించి, తెలుగు కవులలో "కవి బ్రహ్మ" అయినారు.
4. శ్రీనాథ కవిసార్వభౌముడు పలు దేశాలు తిరిగి తెలుగు భాషా కీర్తిని దశదిశలా మారుమ్రోగించి, తెలుగు సాహిత్యానికి కనకాభిషేకం చేయించారు.
5. భక్తకవి పోతన మకరంధం లాంటి మధురమైన తెలుగు పదాలతో భాగవతాన్ని రచించి, తెలుగు ప్రజలను భక్తి సాగరంలో ముంచెత్తాడు.
6. ఆంధ్రకవితా పితామహుడను బిరుదుగల అల్లసాని పెద్దన అష్టదిగ్గజ కవులలో మొదటివాడు. శ్రీకృష్ణదేవరాయలకు మిత్రుడై, జిగిబిగి శైలితో రమణీయంగా కవితలల్లారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

7. కవి చక్రవర్తియైన కృష్ణరాయలు అష్టదిగ్గజ కవులను పోషించి, తెలుగు కీర్తిని నలుదిక్కులా వ్యాపింపజేశారు. “దేశభాషలందు తెలుగులెస్స” ని చాటారు.
8. ప్రజాకవియైన వేమన, సమాజంలోని మూఢనమ్మకాలను, దురాచారాలను తన ఆటవెలది పద్యాల ద్వారా తొలగించి, సామాజిక సంస్కరణకు పూనుకున్నారు.
9. కవయిత్రి మొల్ల కవితాసేద్యంలో మల్లెలను పూయించి, రామాయణమనే మహాకావ్యాన్ని రచించి, తెలుగు భాషకి వన్నె తెచ్చింది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| సొబగు | = | అందం; | కనకాభిషేకం | = | బంగారుతో అభిషేకం; |
| మకరందం | = | తేనె; | మాధుర్యం | = | తియ్యదనం; |
| దిగంతాలు | = | దిక్కులు; | సౌరభాలు | = | సువాసనలు; |
| అఖండ కీర్తి | = | అనంతమైన కీర్తి; | అగ్రగణ్యుడు | = | మొదటి వాడు. |

### సంధులు

1. తేనెలొలికించాడు = తేనెలు + ఒలికించాడు – ఉత్వ సంధి
2. కనకాభిషేకం = కనక + అభిషేకం – సవర్ణదీర్ఘసంధి
3. ముంచెత్తి = ముంచి + ఎత్తి – ఇకార సంధి

### సమాసాలు

1. కనకాభిషేకం – కనకం చేత అభిషేకం – తృతీయా తత్పురుష సమాసం.
2. అష్టదిగ్గజాలు – ఎనిమిది సంఖ్యగల ఏనుగులు – ద్విగు సమాసం.

### ప్రకృతి – వికృతి

1. సొగసు – సొబగు
2. కావ్యం – కబ్బం
3. భాష – బాస
4. కీర్తి – కీరితి

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## కింది ఖాళీలను పూరించండి.

1. భాగవతానికి మాధుర్యం తెచ్చిన వారు ______________
2. తెలుగు భాషకు ______________ చూపినవాడు ______________ సోమన.
3. ఆటవెలదిని ______________ గా చేపట్టినాడు.
4. కవితా సేద్యంలో మల్లెలు పూయించిన కవయిత్రి ______________
5. దేశభాషలందు ______________

## ప్రశ్నలు

1. 'తెలుగు లెస్స'ని చాటినదెవరు?
2. కవయిత్రి మొల్లను గురించి రాయండి?
3. కుళ్ళిన సంఘాన్ని ఎవరు, ఎలా కూలదోశారు?
4. ఆంధ్రకవితా పితామహుడు ఎవరు? ఆయన కవితా రచనను వివరించండి?
5. ప్రాచీన కవులను, వారి సాహిత్యాలను గురించి రాయండి?

## విద్యార్థులకు సూచన

1. సాహిత్యానికి, సంఘానికి సేవ చేసిన వారిని గురించి తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. ప్రాచీన, ఆధునిక కవులు భాషకు చేసిన సేవను గురించి విద్యార్థులకు తెలపండి.

## ప్రణాళికా పని

**తెలుగు కవులు – వారి రచనలపై పట్టికను తయారు చేయండి.**

| కవుల పేర్లు | రచనలు | బిరుదులు |
|---|---|---|
| నన్నయ | | |
| పోతన | | |
| శ్రీ నాథుడు | | |
| అల్లసాని పెద్దన | | |
| శ్రీ కృష్ణ దేవరాయలు | | |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com


www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

విభాగం 1

# 1.2. పద్యరత్నావళి

## కవి పరిచయం



### నన్నయ

మహాభారతాన్ని ఆంధ్రీకరించిన కవిత్రయంలో నన్నయ మొదటివారు. వీరు 11వ శతాబ్దానికి చెందినవారు. ఈయన తెలుగు సాహిత్యంలో ఆదికవి.

### ధూర్జటి

ధూర్జటి ప్రబంధ యుగానికి చెందినవారు. ఈయన "శ్రీ కాళహస్తీశ్వర శతకం" రచించారు. ఈ పద్యాలు లోకధర్మాలను, నీతులను బోధిస్తాయి.



### అల్లంరాజు రంగశాయి కవి

20వ శతాబ్దం ప్రారంభంలో జీవించిన కవి. ఇతడు చంపూ భారతాన్ని, చంపూ రామాయణాన్ని తెనిగించారు. మాధవశతకం, రఘురామ శతకాన్ని కూడా రచించారు.

### మారద వెంకయ్య

17వ శతాబ్దం కంటే ముందువాడు. ఇతని భాస్కర శతకం ప్రౌఢమయిన నీతి శతకాలలో పేర్కొనదగినది. ఈ శతకంలో "భాస్కరా" అన్నది మకుటం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1. చ. *
నుతజల పూరితంబులగు నూతులు నూఱింటకంటె సూ
నృతవ్రతయొక బావిమేలు, మఱి బావులు నూఱిటికంటె నొక్క స
త్క్రతువది మేలు – తత్క్రతు శతంబునకంటె సుతుండు మేలు త
త్సుత శతంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడగన్

2. మ. *
కొడుకుల్ బుట్టరటంచు నేడ్తు రవివేకుల్ జీవన భ్రాంతులై;
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రున కనేకుల్? వారిచే నేగతుల్
వడసెన్? పుత్రులు లేని యా శుకునకున్ వాటిల్లెనే దుర్గతుల్
చెడునే మోక్షపదంబపుత్రకునకున్ శ్రీ కాళహస్తీశ్వరా?

3. మ.
నిను సేవింపగ నాపద ల్వొడమనీ, నిత్యోత్సవంబబ్బనీ,
జన మాత్రుండననీ, మహాత్ముఁడననీ, సంసార మోహంబు పై
కొననీ, జ్ఞానముఁ గల్గనీ, గ్రహగతుల్ కుందింపనీ, మేలు వ
చ్చిన రానీ, అవి నాకు భూషణములే శ్రీకాళహస్తీశ్వరా!

4. చ. *
పలుమఱు సజ్జనుండు ప్రియభాషలె పల్కు, కఠోర వాక్యముల్
పలుక డొకానొకప్పు, డవి పల్కిన కీడును కాదు, నిక్కమే;
చలువకు వచ్చి మేఘ డొక జాడను తా వడగండ్ల రాల్చినన్
శిలలగు నోటు వేగిరమె శీతల నీరముగాక? భాస్కరా!

5. చ. *
బలయుతుఁడైన వేళ నిజబంధుడు తోడ్పడుగాని యాతడే
బలము తొలంగెనేని తన పాలిటి శత్రువ దెట్లు పూర్ణుడై
జ్వలనుఁడు కానఁగాల్చు తఱి సఖ్యముఁ జూపును వాయుదేవుఁడా
బలియుఁడు సూక్ష్మదీపమగు పట్టున నార్పదె గాలి భాస్కరా!

6. చ.
తమ యుదకంబులన్నదులు ద్రావవు స్వీయ ఫలంబు లెల్ల వృ
క్షములు భుజింప వభ్రములు సస్యములందిన వట్లుగా మహో
త్తమ పురుషార్జితం బయిన ద్రవ్యమహిర్నశమున్ బరోప కా
రమునకె యౌను సుమ్ము రఘురామ దయాహృదయా శుభోదయా!



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**ఆలోచించండి – చెప్పండి**

- శతకం అంటే ఎన్ని పద్యాలు కలిగిన ప్రక్రియ?
- శతకంలో చివరి పాదాన్ని ఏమని అంటారు?

## భావాలు

1. నూరు మంచి నీటి చేదుడు బావుల కన్నా ఒక మంచి నీటి దిగుడు బావి మేలు. అలాంటి నూరు బావుల కన్నా ఒక యజ్ఞం మేలైనది. నూరు యజ్ఞాలు చేయడం కన్నా ఒక కుమారుని కలిగి ఉండడం మేలు. నూర్గురు కుమారుల కన్నా ఒక సత్య వాక్యం మేలైనది.
2. జీవితం మీది మోహంతో అవివేకులు కొడకులు పుట్టలేదని ఏడుస్తారు. ధృతరాష్ట్రునికి చాలా మంది పుత్రులు పుట్టలేదా? వారి వల్ల అతడు ఏ గతులు పొందాడు? పుత్రులు లేని శుకునికి ఏ నరకం వచ్చింది?. పుత్రులు లేని వారికి మోక్షం రాకుండా ఉండదు కదా!
3. ఓ శ్రీ కాళహస్తీశ్వరా! నిన్ను సేవించేటప్పుడు ఆపదలు వచ్చినా, ప్రతిరోజు వేడుకలు కలిగినా, మానవ మాత్రుడన్నా, మహాత్ముడన్నా, సంసార మోహంపై కన్నా, జ్ఞానం కలిగినా, గ్రహగతులు తగ్గినా, మేలు వచ్చినా, అవన్నీ నాకు అలంకారాలే.
4. ఉత్తముడు ఎల్లప్పుడూ ప్రియమైన, హితమయిన మాటలే మాట్లాడుతాడు. ఎప్పుడూ పరుషంగా మాట్లాడడు. ఒక వేళ పరుషంగా మాట్లాడినా అది వాస్తవమే తప్ప, హానికారకం కాదు. చల్లదనానికి వచ్చి మేఘుడెక్కడైనా వడగళ్ళు రాల్చినా అవి చల్లని నీరుగా మారుతాయే తప్ప రాళ్లవుతాయా?
5. తాను బలవంతునిగా ఉన్నప్పుడు సొంత చుట్టం సహాయ పడుతాడు. (కాని) తన బలాన్ని పోగొట్టుకున్నట్లయితే ఆ బంధువే శత్రువవుతాడు. (నిండుగా ఉండి) అగ్ని అడివిని కాల్చేటపుడు వాయుదేవుడు మిత్రత్వం చూపిస్తాడు. కానీ ఆ అగ్ని చిన్న దీపంగా ఉన్నప్పుడు ఆ వాయువే ఆర్పివేస్తుంది కదా!
6. నదులు తమ నీళ్ళు తాము తాగవు. చెట్లు తమ ఫలాలను తాము తినవు. మేఘాలు పంటలను తినవు. అదే విధంగా గొప్ప వారు సంపాదించిన సంపద ఎల్లప్పుడూ పరోపకారం కోసమే.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| నుతజలం | = | మంచి నీరు; | పూరితంబులగు | = | నిండినదైన; |
| నూతులు | = | బావులు; | సూనృత వాక్యం | = | సత్యమైనమాట; |
| దుర్గతి | = | నరకం; | అపుత్రకుడు | = | పుత్రులు లేనివాడు; |
| భూషణాలు | = | ఆభరణాలు; | జ్ఞానం | = | తెలివి; |
| మహాత్ముడు | = | గొప్ప ఆత్మకల్గినవాడు; | జ్వాల | = | అగ్ని; |
| తఱి | = | సమయం; | సఖ్యం | = | స్నేహం; |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆర్జితం | = | సంపాదించినది; | ద్రవ్యం | = | ధనం; |
| అహర్నిశలు | = | ఎల్లప్పుడు. | | | |

## నానార్థాలు

1. బుధుడు = పండితుడు, గ్రహం
2. రాజు = రాజ్యాన్ని పాలించేవాడు, చంద్రుడు

## పర్యాయ పదాలు

1. తక్కెడ – మోసం, కపటం, తూనిక
2. సూనృతం – సత్యం, నిజం, నిక్కం
3. పుత్రులు – కొడుకులు, తనయులు
4. జ్ఞానం – తెలివి, బుద్ధి

## ప్రకృతి – వికృతి

1. గుణం – గొనం
2. కుమారుడు – కొమరుడు
3. రాజు – ఱేడు
4. విద్య – విద్దె

## సంధులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. సుగుణ | + | ఆకర | = | సుగుణాకర | – | సవర్ణదీర్ఘసంధి |
| 2. కాళహస్తి | + | ఈశ్వరా | = | కాళహస్తీశ్వరా | – | సవర్ణదీర్ఘసంధి |
| 3. కౌరవ | + | ఇంద్రుడు | = | కౌరవేంద్రుడు | – | గుణసంధి |
| 4. మహా | + | ఉత్తమ | = | మహోత్తమ | – | గుణసంధి |

## వ్యతిరేక పదాలు

1. సూనృతం × అనృతం
2. సుగుణం × దుర్గుణం
3. సజ్జనుడు × దుర్జనుడు
4. మిత్రుడు × శత్రువు

## ప్రశ్నలు

1. సూనృత వాక్యం గొప్పదనం ఎట్టిది?
2. కొడుకులు లేని వారికి మోక్షం రాదా?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. ధూర్జటి ఏవి తనకు భూషణాలన్నాడు?
4. ఉత్తముడి మాటలు ఎలా ఉంటాయి?
5. బంధువులు మిత్రులెప్పుడౌతారు. శత్రువులెప్పుడౌతారు?
6. ఉత్తముల సంపదలు ఎవరికోసం?

## కింది వాక్యాలను సరైన మాటలతో పూరించండి

1. ________________ ఒక సూనృత వాక్యము మేలు
2. పుత్రులులేని యా శుకునకున్ ________________ దుర్గతుల్
3. మేఘుడొక జాడను తా ________________ రాల్చినన్
4. యౌను సుమ్ము రఘురామ ________________ శుభోదయా!

## విద్యార్థులకు సూచన

1. ఈ పాఠంలోని పద్యాలన్నీ కంఠస్థం చేయండి.
2. నీతులకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయానికి వెళ్ళి చదవండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. పద్యాలను చదివే విధానం అలవరచడం
2. శతకాల ప్రత్యేకతను, లక్షణాలను విద్యార్థులకు తెలపండి.

## ప్రణాళికా పని

**గుణసంధికి ఉదాహరణలు రాయండి**

| సంధి పదం | విడదీసి రాయండి |
|---|---|
| రాజేంద్రుడు | రాజ + ఇంద్రుడు |
| | |
| | |
| | |
| | |
| | |

www.Padasalai.Net





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

గద్యభాగం

విభాగం 1

# 1.3. తెలుగు భాష – ప్రాచీనత







www.Padasalai.Net

## అభ్యసన లక్ష్యాలు

- తెలుగు భాషను ప్రశంసించిన కవులను గురించి తెలుసుకోవడం.
- ప్రాచీన తెలుగు కవులను గురించి తెలుసుకోవడం.
- భాష ప్రాచీనతను గురించి తెలిపే మరికొన్ని శాసనాలను గ్రంథాలను గురించి తెలుసుకోవడం.
- ప్రాచీన రాజులు, శాతవాహనులను గురించి తెలుసుకోవడం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

॥ఆంధ్రత్వమాంధ్ర భాషాచ
ప్రాభాకర పరిశ్రమ
తత్రోపి యాజుషే శాఖా
నాల్పస్య తపసః ఫలమ్॥

అని అప్పయ్య దీక్షితులు ఆంధ్రుడిగా, ఆంధ్ర భాష మాతృ భాషగా జన్మించడం తపః ఫలంగా భావించాడు. కొన్ని భాషలు తప్ప, శబ్ద సంపదలో గానీ, శబ్ద సౌష్టవంలో గానీ, భావ వ్యక్తీకరణలో గానీ, శ్రావ్యంలోగానీ, తెలుగుకు మరే భాషలు సాటి రావు అని ఆంగ్లేయుడు ఎ.డి.క్యాంప్‌బెల్ ప్రశంసించాడు. అటువంటి వైశిష్ట్యం కలిగిన తెలుగు భాష ఎంతో ప్రాచీనమైంది.

## తెలుగు భాష పుట్టుక

తెలుగు ద్రావిడ భాష. తమిళం, కన్నడాల వలె తెలుగు కూడా ప్రాచీన ద్రావిడం నుండే పుట్టింది. ప్రాచీన మూల ద్రావిడభాష సుమారు 5000 సంవత్సరాల నాటిదని భాషా శాస్త్రవేత్తల నిర్ణయం. ఆ మూల ద్రావిడభాషకు తమిళం, కన్నడం, తెలుగు మాండలికాలుగా ఉండి అనంతర కాలంలో ప్రత్యేక భాషలుగా స్థిరపడ్డాయి. తెలుగు ద్రావిడ భాషల్లో మధ్యద్రావిడ శాఖకు చెందింది. తెలుగు మూల ద్రావిడం నుండి విడివడి ప్రత్యేక భాషగా క్రీ.పూ. 5,6 శతాబ్దాల నాటికే స్థిరపడినట్లు భాషాశాస్త్రవేత్తల అంచనా. దీనిని బట్టి తెలుగు ప్రాచీనత ఎంత వెనుకకు వెళుతుందో అంచనావేయవచ్చు.

## తెలుగు భాష-ప్రాచీనత

ఒక భాష యొక్క ప్రాచీనతను నిర్ణయించడం చాలా కష్టం. ఒక జాతి ఉన్నదంటే దానికి భాష ఉంటుంది. జాతి ప్రాచీనతను గుర్తిస్తే భాషా ప్రాచీనతను గుర్తించవచ్చు. ఒక జాతి మాట్లాడే భాష కూడా వివిధ కాలాలలో వివిధ రకాలుగా పరిణామం చెందుతుంది. ఒక భాషా ప్రాచీనతను 1. జాతినిబట్టి 2. దేశాన్ని బట్టి 3. భాషా ప్రయోగాన్ని బట్టి 4. సాహిత్యాన్ని బట్టి నిర్ణయించాల్సి ఉంటుంది.

### 1. జాతిని బట్టి:

ఆంధ్ర శబ్దం మొదటగా ఐతరేయబ్రాహ్మణంలో జాతిపరంగా వాడబడింది. ఐతరేయ బ్రాహ్మణంలో గల శునశ్శేపోపాఖ్యానంలో "ఆంధ్రపుండ్రా శబరా----" అని జాతి పరంగా వాడబడింది. అన్ని బ్రాహ్మణాల కంటే ఐతరేయ బ్రాహ్మణం పురాతనమైంది. క్రీస్తు పూర్వానికి చెందింది. కాబట్టి క్రీస్తు పూర్వమే ఆంధ్రజాతి ఉన్నదనీ, ఆ జాతి మాట్లాడే భాష ఆంధ్ర భాష అని తెలుస్తుంది.

వ్యాస భారతంలో, భాగవతంలో ఆంధ్రుల ప్రసక్తి ఉంది. మనుస్మృతిలో వేటవృత్తిలో జీవించేవాళ్ళు ఆంధ్రులని పేర్కొనబడింది. క్రీ.పూ. 3వ శతాబ్దినాటికి చంద్రగుప్త మౌర్యుని ఆస్థానాన్ని సందర్శించిన గ్రీకు రాయబారి మెగస్తనీసు ఇండికా గ్రంథంలో "మౌర్యుల తరువాత చెప్పుకోదగిన చతురంగ బలం ఉన్నవారు ఆంధ్రులని" పేర్కొన్నాడు. క్రీస్తుపూర్వం అశోకుడు వేయించిన 13వ ధర్మ లిపి శిలాశాసనంలో ఆంధ్రులను గూర్చి చెప్పబడింది. ప్లినీ అనే గ్రీకు చరిత్రకారుడు ఆంధ్రుల గుణగణాలను కీర్తించాడు. ఈ ఆధారాలను బట్టి ఆంధ్రజాతి క్రీస్తు పూర్వం నాటికే ఉందని తెలుస్తోంది. కాబట్టి ఆంధ్రభాష కూడా క్రీస్తుపూర్వం నాటికే వాడుకలో ఉండాలి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

### 2. దేశాన్ని బట్టి:

సంస్కృతంలో ఆది కావ్యమైన వాల్మీకి రామాయణంలోనే ఆంధ్రశబ్దం దేశపరంగా వాడబడింది. కిష్కింధకాండలో సుగ్రీవుడు వానరసేనను సీతాన్వేషణకు దక్షిణదిక్కుకు పంపుతూ " తథైవాంధ్రశ్చ" అని పేర్కొన్నాడు.

వ్యాస భాగవతంలో బలిచక్రవర్తి కుమారులలో ఒకడైన ఆంధ్రుడు (అంధకుడు) ఆంధ్రరాజ్యాన్ని స్థాపించినట్లు ఉంది. క్రీ.శ. 240 నాటి పల్లవరాజు శివస్కంధ వర్మ వేయించిన మైదవోలు తామ్రశాసనంలో 'అంధపథం' గా ఆంధ్రదేశాన్ని ప్రస్తావించడం జరిగింది.

క్రీ.శ. 340 నాటి మల్లదేవ నందివర్మ వేయించిన దానశాసనంలో 'ఆంధ్రమండలే' అని ఉంది. ఆంధ్రజాతి, ఆంధ్రదేశం వీటి ఉనికికి ఇన్ని సాక్ష్యాలున్నాయి. అంటే క్రీస్తు పూర్వం నాటికే ఆంధ్రభాష కూడా ఉండి ఉండాలి.

### 3. భాషను బట్టి:

ఆంధ్రశబ్దం భాషాపరంగా ప్రాచీనకాలం నుండి వాడుకలో ఉంది. ఇప్పటి వరకు లభించిన ఆధారాలను బట్టి అమరావతి స్థూపంపై 'నాగబు' ను తొలి తెలుగు పదంగా వేటూరి ప్రభాకరశాస్త్రిగారు గుర్తించారు. ఈ స్థూపనిర్మాణం క్రీస్తుపూర్వం 200 నాటిది. కాబట్టి క్రీ.పూ నుండే తెలుగు భాష వాడుకలో ఉండేదని తెలుస్తుంది.

క్రీస్తుపూర్వం 200 నాటి హాలుని ప్రాకృత రచన గాథాసప్తశతిలో తెలుగు పదాలు (అత్తా, పోట్టం మొదలైన పదాలు) ఉన్నాయి. గుణాఢ్యుని బృహత్కథలో కూడా తెలుగు పదాలు ఉన్నాయి. శాతవాహనులు, ఇక్ష్వాకుల ప్రాకృతశాసనాలలో తలవర, తగవర మొ॥ తెలుగు పదాలు కనిపిస్తున్నాయి. క్రీస్తుకుపూర్వం నాటి శాతవాహనరాజు "పులోమావి" తెలుగు పదమేనని, "పులుమావి" అనేది సహజరూపమని చరిత్ర పరిశోధకులు పి.వి.పరబ్రహ్మశాస్త్రి గారు నిరూపించారు.

> **ఆలోచించండి – చెప్పండి**
> - తెలుగు భాషకు ప్రాచీనహోదా రావడానికి గల కారణాలేవి?
> - తెలుగు భాషలో లభించిన మొదటి కావ్యమేది?

క్రీ.శ. 575 నాటి కడపజిల్లా కమలాపురం తాలుకా, ఎర్రగుడిపాడు తామ్రశాసనం తెలుగులో మొదటి గద్య శాసనం. క్రీ.శ. 848 నాటి పండరంగని అద్దంకి శాసనం మొదటి పద్యశాసనం. ఇందులో తరువోజ ఛందస్సు వాడబడింది. క్రీ.శ 898 నాటి యుద్ధమల్లుని బెజవాడ శాసనంలో మధ్యాక్కర వాడబడింది. నన్నయ భారతంలో ఈ ఛందస్సు వాడబడింది. రాజుల కాలంనాటి నాణాలు కూడా తెలుగు భాష ప్రాచీనతను తెలియజేస్తాయి.

### 4. సాహిత్యాన్ని బట్టి:

సామాన్యంగా తెలుగు సాహిత్యం అనగానే నన్నయ నుండి అంటారు. అందుకే వెయ్యేళ్ళ సాహిత్య చరిత్ర అంటూ ఉంటారు. లిఖిత సాహిత్యమే కొలమానం కాదు. నన్నయకు ముందు 500 సం॥ క్రితమే గద్య శాసనాలున్నాయంటే వచన సాహిత్యం ఉన్నట్లే. ఈ లిఖిత సాహిత్యానికి ముందే మౌఖిక సాహిత్యం ఉంటుంది. దానినే జానపద సాహిత్యం అంటున్నాం. దీనిని బట్టి తెలుగు సాహిత్యం క్రీస్తుపూర్వం నాటికే ఉన్నట్లు తెలుస్తుంది.

ఏ విధంగా పరిశీలించినా ఆంధ్రభాష క్రీస్తుపూర్వం నాటికే ఉన్నట్లు తెలుస్తుంది. వ్యాప్తిమాత్రం క్రీ.శ.1 వ శతాబ్ది నుండి ఉన్నట్లు చెప్పవచ్చును. జనవ్యవహారంలో, వాణిజ్య వ్యవహారంలో జానపద సాహిత్యంలో ప్రాచుర్యంలో ఉన్న భాష 11వ శతాబ్దానికి ప్రామాణికమైన, శ్రేష్ఠమయిన కవిత్వ భాషా స్థాయిని పొందింది. భాషా ప్రాచీనతకు కవిత్వం గీటురాయి కాదు – జన వ్యవహారమే గీటురాయి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | |
|---|---|---|
| తామ్ర శాసనం | = | రాగి శాసనం |
| మాండలికం | = | ప్రాంతీయభాష |
| రాయబారి | = | దూత |
| ఉపాఖ్యానం | = | ఉపకథ |
| భాషాప్రయోగం | = | భాషను వాడటం |
| లిఖిత సాహిత్యం | = | రాసిన సాహిత్యం |
| ప్రాచుర్యం | = | వాడుక |
| వైశిష్ట్యం | = | ప్రాముఖ్యం |
| శతాబ్దం | = | వంద సంవత్సరాలు |

## పర్యాయపదాలు

| | | |
|---|---|---|
| 1. హనుమంతుడు | = | ఆంజనేయుడు, మారుతి, వాయునందనుడు |
| 2. ఆంధ్రం | = | తెలుగు, తెనుగు, తెనుంగు |
| 3. వానరం | = | కోతి, మర్కటం, కపి |
| 4. ప్రఖ్యాతి | = | కీర్తి, ప్రసిద్ధి |
| 5. దేశం | = | రాజ్యం, రాష్ట్రం |

## ప్రకృతి – వికృతి

| | | |
|---|---|---|
| 1. రాజు | – | ఱేడు |
| 2. భాష | – | బాస |
| 3. కథ | – | కత |
| 4. త్రిలింగం | – | తెలుగు |
| 5. కుమారుడు | – | కొమరుడు |
| 6. ఆజ్ఞ | – | ఆన |



www.Padasalai.Net
Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## సంధులు

1. శునశ్శేప + ఉపాఖ్యానం = శునశ్శేపోపాఖ్యానం - గుణసంధి
2. సీత + అన్వేషణ = సీతాన్వేషణ - సవర్ణదీర్ఘసంధి
3. తథైవ + ఆంధ్ర = తథైవాంధ్ర - సవర్ణదీర్ఘసంధి
4. ప్రతి + ఏక = ప్రత్యేక - యణాదేశసంధి

## సమాసాలు

1. ప్రత్యేక భాష - ప్రత్యేకమైన భాష - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. శతాబ్దాలు - వందల సంవత్సరాలు - ద్విగుసమాసం
3. చతురంగబలాలు - నాలుగు అంగ బలాలు - ద్విగుసమాసం
4. సప్తశతి - ఏడువందలు - ద్విగుసమాసం

## జతపరచండి

1. ఇండికా - వాల్మీకి ( )
2. రామాయణం - శివస్కంధవర్మ ( )
3. నాగబు - పండరంగడు ( )
4. మైదవోలు శాసనం - మెగస్తనీసు ( )
5. అద్దంకి శాసనం - అమరావతి స్తూపం ( )

## కింది ఖాళీలను పూరించండి

1. పండరంగని అద్దంకి శాసనంలో ________________ ఛందస్సు వాడబడింది.
2. మైదవోలు శాసనంలో ________________ గా ఆంధ్రదేశాన్ని ప్రస్తావించారు.
3. ________________, ________________ తెలుగు పదాలు హాలుని గాథాసప్తశతిలో ఉన్నాయి.
4. మల్లదేవ నందివర్మ దానశాసనం ________________ సంవత్సరం నాటిది.
5. ప్రాచీన మూల ద్రావిడ భాష క్రీ.పూ. ________________ నాటిదని భాషాశాస్త్రవేత్తల నిర్ణయం.

## ప్రశ్నలు

1. తెలుగు శాసనాలను గురించి రాయండి?
2. ఎ.డి. క్యాంప్‌బెల్ అనే ఆంగ్లేయుడు తెలుగును ఏమని ప్రశంసించాడు?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. తెలుగు భాషా పుట్టుకను గూర్చి రాయండి?
4. ఒక భాషా ప్రాచీనతను దేనిని బట్టి నిర్ణయించవచ్చు?
5. దేశిపరంగా ఆంధ్రశబ్దం ఎక్కడ వాడబడింది?

## విద్యార్థులకు సూచన

1. ప్రాచీన తెలుగు భాషలోని వైశిష్ట్యాన్ని తెలిపే ఇతర గ్రంథాలను చదవండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. తెలుగు భాషా గొప్పతనాన్ని, ప్రాచీనతను విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

**సొంత వాక్యాలలో రాయండి**

1. చతురంగ బలాలు ______
2. ప్రాచీనం ______
3. భాష ______
4. శాసనం ______

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com


www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విభాగం 1

ఉపవాచకం

# 1.4. కందుకూరి వీరేశలింగం

-అక్కిరాజు రమాపతిరావు



## అభ్యసన లక్ష్యాలు

- భాషకు సాహిత్య సేవ చేసిన మరికొందరిని గుర్తించడం.
- వీరేశలింగం గారు స్త్రీ ఔన్నత్యం కోసం చేసిన సేవలను గురించి తెలుసుకోవడం.
- వీరేశలింగం గారు స్థాపించిన విద్యా సంస్థలను గురించి తెలుసుకోవడం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

### రచయిత పరిచయం

డా॥ అక్కిరాజు రమాపతిరావు పల్నాడు తాలుకాలోని వేమవరం గ్రామంలో జన్మించారు. 1934 మే 4 వీరి జన్మదినం. శ్రీమతి అన్నపూర్ణమ్మ, శ్రీ రామయ్యగార్లు వీరి తల్లితండ్రులు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగులో ఎం.ఎ డిగ్రీపొందారు. అదే విశ్వవిద్యాలయం నుంచి "వీరేశలింగం పంతులు – జీవితం" అనే అంశంపై పరిశోధన చేసి "పిహెచ్.డి" పట్టా పొందారు. వీరి కలం పేరు 'మంజుశ్రీ'.

### బాల్యం:

1848 ఏప్రిల్ 16న కందుకూరి వీరేశలింగం రాజమండ్రిలో జన్మించారు. ఇతని తల్లి పున్నమ్మ, తండ్రి సుబ్బరాయుడు. నాలుగేళ్ళకే తండ్రిలేని వాడయినాడు. తిరుమెళ్ళవారి ఇంట్లో ఉన్న బడిలో వీరేశలింగం చదవడం, రాయడం నేర్చుకొన్నారు. బాలరామాయణం, అమరం, రుక్మిణీకళ్యాణం, సుమతీశతకం, కృష్ణశతకం, ఆంధ్రనామ సంగ్రహాల్ని వల్లె వేయడంతో వీధిబడి చదువు పూర్తయింది. తర్వాత సంస్కృతం, ఇంగ్లీషు, లెక్కలు నేర్చుకున్నారు.

### వివాహం:

పన్నెండేళ్ళదాకా కందుకూరి గారి విభూతి పెండెకంట్లు, బిళ్ళగోచులు, శివరాత్రి జాగారాలు, ఏకాదశి ఉపవాసాలు, సహస్రగాయత్రి జపాలు, త్రికాల సంధ్యావందనాలు చూసి పెద్దలు సంతోషించారు. తెలుగు మీద అతనికి అభిమానం ఎక్కువ. కావ్యాల మీద కాంక్ష పెరిగింది. సుమనోరంజనాన్ని ఆసాంతం రాసుకున్నారు. బడికి ఎగనామం పెట్టి వసుచరిత్రను చదివారు. తల్లి నిలదీస్తే నిజాన్ని నిర్భయంగ ఒప్పుకున్నారు. బడిలో ప్రతి తరగతిలోను ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యేవారు. బహుమానాల్ని పొందేవారు. పదమూడో ఏట అతనికి ఏడేళ్ళ బాపమ్మతో పెళ్ళి చేశారు. పెళ్ళికూతురు చేత, పెళ్ళికొడుకు చేత రుక్మిణీ కళ్యాణం పద్యాలు చదివించి ముచ్చటపడ్డారు చుట్టాలు.

### రచనలు:

ప్రవేశ పరీక్షకాగానే రాజమండ్రి స్కూల్లో ఉపాధ్యాయుడిగా వీరేశలింగం పనిచేశారు. అప్పుడే ఆయన రెండు శతకాలు రాశారు. "శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధం", "రసికజన మనోరంజనం" అనే కావ్యాల్ని రాశారు. 1872 లో కోరంగిలో ఇంగ్లీషు స్కూల్లో ప్రధానోపాధ్యాయుడి పదవి లభించింది.

చిన్నప్పటినుంచీ సత్యా సత్యాలు తేల్చుకోక ఒకరు చెప్పింది నమ్మటం వీరేశలింగం స్వభావంలో లేదు. ఆడవాళ్ళు తప్పక చదువుకోవాలి అని స్త్రీ విద్యను గూర్చి ప్రచారం చేశారు. మంత్రతంత్రాలను కుతంత్రాలు అని అన్నారు. భూతవైద్యులను కపటులన్నారు. శకునాలు, ముహూర్తాలు మూఢనమ్మకాలని తోసి పారేశారు.

### వివేకవర్ధిని పత్రిక:

కోరంగిలో పనిచేస్తున్న రోజులలో శుద్ధాంధ్రోత్తర రామాయణాన్ని రచించారు. పిల్లల కోసం సంగ్రహ వ్యాకరణాన్ని కూర్చారు. నీతి దీపికను కూర్చారు. తెలుగులో వచనకావ్యాలు లేవని విగ్రహతంత్రం. సందిని రచించి అపార కీర్తి ప్రతిష్టలను పొందారు. ధవళేశ్వరంలో, రాజమండ్రిలో అష్టావధానం చేశారు. 1874లో ధవళేశ్వరంలో వివేకవర్ధిని మాసపత్రికను ప్రకటించారు. ఈ మాస పత్రిక పక్షపత్రిక అయింది. వార పత్రికగా



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

కూడా వచ్చింది. విద్యా విషయాలు, దేశ వ్యవహారాలు, కులాచారాలు, నీతి, మతం మొదలైన వాటి విషయంగా చెడును దిద్ది, మంచిని పెంచే పూనికగానే వివేకవర్ధిని పుట్టింది. దేశాభివృద్ధి, భాషాభివృద్ధి వీరేశలింగానికి రెండు కళ్ళు, దురాచారాలు రూపుమాపడం ద్వారా దేశాభివృద్ధిని, తెలుగులో లేని నూతన ప్రక్రియలను తెచ్చి తద్వారా భాషాభివృద్ధిని సాధించారు. సంఘంలోని లోపాలన్నీ వివేకవర్ధిని ద్వారా ఎత్తి చూపారు. వివేకవర్ధినిలో ఇంగ్లీషు నాటకానువాదాలు, సంస్కృత నాటకాల అనువాదాలు, స్వతంత్ర రచనలు, నవలలు, విమర్శ మొదలైనవాటినే కాక పూర్వ కవుల కావ్యాలను పరిష్కరించి ప్రకటించేవారు.

**నాటకాల అనువాదం:**

ఇంగ్లీషు నుంచి షేక్స్పియర్ రచించిన 'ది కామెడి ఆఫ్ ఎర్రర్స్" తో పాటుగా షెరిటన్ విరచితమైన "ది రైవల్స్", "డ్యుయన్నా" అనే నాటకాలను అనువదించారు. ప్రహ్లాద, సత్య హరిశ్చంద్రుడు, దక్షిణ గోగ్రహణం వీరి స్వతంత్ర నాటకాలు. నవల, నాటకం, చరిత్ర, కథ, విమర్శ రచనలకు వీరేశలింగం స్వాగతం పలికాడు. వీరేశలింగం రాజశేఖర చరిత్ర నవల గోల్డ్స్మిత్ నవలకు అనుసరణ. తెలుగు నవలారచన రాజశేఖర చరిత్రతోనే ఒక స్వరూపం పొందింది. ప్రజలలో మూఢవిశ్వాసాలు పోగొట్టడానికి పదార్థవివేచన అనే శాస్త్రరచనకు పూనుకున్నారు. అయితే అర్థాంతరంగానే ఆ గ్రంథాన్ని ఆపివేశారు. చమత్కార రత్నావళి, రత్నావళి నాటకాల్ని తన శిష్యులచేత ప్రదర్శింపజేశారు.

**సతీహితభోదిని :**

స్త్రీల విద్య విజ్ఞాన వికాసాల కోసం, 'సతీహితబోధిని' అనే పత్రికను నడిపారు. ఇంగ్లీషు గ్రంథమైన 'ది గలీవర్స్ ట్రావెల్స్' ను అనుసరించి ఒక గ్రంథాన్ని ప్రచురించారు. దీన్ని రెండు భాగాలుగా ప్రకటించారు. స్త్రీల విద్యావిహీనతల వల్ల కలిగే అనర్థాలు, సంఘంలోని మూఢవిశ్వాసాలు, సాంఘికాచారాల పేరిట జరిగే దురాచారాలను తీవ్రంగాను, పరమహాస్యభరితంగాను మొదటి భాగంలో నిరసించారు. రెండవ భాగమైన లంకాయాత్రలో జ్యోతిషవిశ్వాసాలను వేళాకోళం చేశారు. మాతృపూజ, పితృపూజ, సత్యాద్రౌపదీ సంవాదం, స్త్రీ నీతిదీపిక మొదలైన రచనలు స్త్రీలు చదువుకోవడానికి, పాడుకోవడానికి అనువుగా వీరేశలింగం రచించారు. స్త్రీలకు, పిల్లలకు ఆసక్తిదాయకంగా ఈసఫ్ నీతికథలను అనువదించి బొమ్మలతో సహా ప్రకటించారు. ఇంచుమించుగా రెండు వందల నలభైమంది కవుల చరిత్రలను మూడు సంపుటాలుగా కూర్చారు. రాజారామ్మోహన్రాయలు, జీసస్, విక్టోరియారాణి మొదలైన వారి జీవిత చరిత్రలను కావ్యాలుగా రాశారు. అలంకార సంగ్రహం, తర్కసంగ్రహం, కావ్యసంగ్రహం మొదలైన సాహిత్య, శాస్త్రీయ గ్రంథాలు రాశారు. సంగ్రహ వ్యాకరణాన్ని పాతికేళ్ళ వయస్సులో రచించారు. నవ్యాంధ్ర వ్యాకరణ రచనకు శ్రీకారం చుట్టి కొంత భాగం నిర్వహించి అంతలోనే కీర్తిశేషులయ్యారు. ఇలా వీరేశలింగం చేయని సాహిత్య వ్యవసాయం లేదు. పండించని పంట లేదు. వీరేశలింగం జీవితం నవరసోజ్జ్వలం.

ఇంతేగాక వీరేశలింగం ప్రార్థనామందిరాలు, అగతిక మాతాశిశు సంరక్షణ శాలలు, బాలికాపాఠశాలలు, పురమందిరాలు, విద్యాలయాలు నిర్మించారు. బాల బాలికల సహవిద్యావిధానాన్ని ప్రోత్సాహించారు. హితకారిణ సమాజమనే పేరుతో సాంఘిక కార్యకలాపాలకొక సమాజాన్ని స్థాపించి సుమారు యాభైవేల రూపాయలు విలువచేసే తన స్థిర,చరాస్థులన్నిటినీ ఆ సంస్థకు అప్పగించారు. ఈ సంస్థ నుంచి లభించే సొత్తుతో వృత్తిశిక్షణనిచ్చే పాఠశాలలు,



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

సాంకేతిక విద్యాపాఠశాలలు స్థాపించవలసిందిగా కోరారు. వంచితులైన స్త్రీలు తమ కాళ్ళమీద తాము నిలబడటానికి తగిన విద్యను వాళ్ళకు నేర్పటానికి, రాజమహేంద్రవరంలో వితంతు శరణాలయాన్ని స్థాపించారు.

దక్షిణ భారతదేశ బ్రహ్మసమాజానికి ప్రధానాధ్యక్షుడిగా పనిచేసిన వీరేశలింగం మహాదేవ గోవిందరనడే అధ్యక్షతన దక్షిణ హిందూదేశ విద్యాసాగర బిరుదును పొందాడు. "నిత్య చైతన్యశీలి వీరేశలింగం."

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. వీరేశలింగం బాల్యదశ ఎలా గడిచింది?
2. వివేక వర్ధిని పత్రిక సంఘానికి చేసిన సేవ ఎలాంటిది?
3. వీరేశలింగం స్త్రీ సమాజాన్ని ఎలా ఉద్ధరించాడు?
4. వీరేశలింగం చేసిన రచనలను పేర్కొనండి?

### విద్యార్థులకు సూచన

1. విద్యార్థులు సేవాతత్పరతను అలవరచుకోవాలి.

### ఉపాధ్యాయులకు సూచన

1. వీరేశలింగం వంటి సంఘసేవకులను గురించి విద్యార్థులకు సోదాహరణంగా వివరించండి.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వ్యాకరణం

విభాగం 1

# 1.5. సంధులు

## సంధి

**సూత్రం :-** పూర్వ పర స్వరంబులకుంబరస్వరం బేకాదేశంబగుట సంధి యనంబడు.

**వివరణ :-** పూర్వస్వరం,పరస్వరం అను రెంటి స్థానంలో పరస్వరం ఒక్కటే శత్రువువలె రావడాన్ని 'సంధి అని అంటారు.

ఉదా॥ రాముడు + అతడు = రాముడతడు

సంధులు రెండు రకాలు. అవి:

అవి: 1. తెలుగు సంధులు 2. సంస్కృత సంధులు

## I. తెలుగు సంధులు

### 1. అకార సంధి (అత్వ సంధి)

**సూత్రం :-** అత్తునకు సంధి బహుళముగానగు.

**వివరణ :-** **'అత్తు'** అంటే హ్రస్వమైన అకారం. పదాంతంలో ఉన్న అకారానికి అచ్చుపరమైతే సంధి నాలుగు విధాలుగా జరుగుతుంది.

ఉదా॥

రామ + అయ్య = రామయ్య **(నిత్యం)**

పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు, పుట్టినయిల్లు **(వైకల్పికం)**

కట + కట = కటకట **(నిషేధం)**

ఒక + ఒక = ఒకానొక **(అన్యరూపం)**

### 2. ఇకార సంధి (ఇత్వ సంధి)

**సూత్రం :-** ఏమాద్యులందిత్తునకు సంధి వైకల్పికముగా నగు.

**వివరణ :-** **'ఇత్తు'** అంటే హ్రస్వమైన ఇకారం. ఏమి మొదలైన పదాల చివర ఉన్న హ్రస్వమైన ఇకారానికి అచ్చుపరమైతే సంధి జరగవచ్చు, జరగకపోవచ్చు. (సంధిలేని చోట స్వరంబు కంటే పరంబైన స్వరంబునకు యడాగమంబగు).

| ఏమ్యాదులు | |
|---|---|
| ఏమి, | |
| ఏవి, | ఏది, |
| మఱి, | కిషష్కి, |
| అది, | అవి, |
| ఇది, | ఇవి. |

ఉదా॥

ఏమి + అంటివి = ఏమంటివి, ఏమియంటివి

మరి + ఏమి = మరేమి, మరియేమి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

### 3. ఉకార సంధి (ఉత్వ సంధి)

**సూత్రం :–** ఉత్తున కచ్చుపరంబగునపుడు సంధియగు.

**వివరణ :–** **'ఉత్తు'** అంటే హ్రస్వ ఉకారం. పదాంతంలో ఉన్న ఉకారానికి అచ్చు పరమైతే సంధి కార్యం జరుగుతుంది.

ఉదా॥

సోముడు + ఇతడు = సోముడితడు

శివుడు + ఉన్నాడు = శివుడున్నాడు

### 4. త్రిక సంధి

**సూత్రం 1 :–** ఆ, ఈ, ఏ – యను సర్వనామంబు త్రికంబునాఁబడు.

ఉదా॥ ఆ + కన్య = ఆకన్య

**సూత్రం 2 :–** త్రికంబు మీది యసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు

ఉదా॥ ఆ + క్కన్య = ఆక్కన్య

**సూత్రం 3 :–** ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడాచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు

ఉదా॥ ఆ + క్కన్య = అక్కన్య

## II. సంస్కృత సంధులు

తెలుగు భాషపై సంస్కృత ప్రభావం అధికం. కాబట్టి తెలుగు భాషా సాహిత్యాలలో సంస్కృత భాష నుండి అనేక పదాలు, సమాసాలు ఎరవుగా ప్రవేశించాయి. అందువల్ల సంస్కృత భాషలో ఉన్న సంధులు కూడా కొన్ని తెలుగు భాషలోకి ప్రవేశించాయి. అవి:

### 1. సవర్ణదీర్ఘ సంధి

**సూత్రం :–** అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణంబులయిన అచ్చులు పరంబగునపుడు వాని దీర్ఘం బేకాదేశంబగు.

**వివరణ :–** అ, ఇ, ఉ, ఋ లకు సమానమైన అచ్చులు పరమైతే వాటికి దీర్ఘం ఏకాదేశం అవుతుంది. అనగా రెండు అక్షరాల స్థానంలో ఒక అక్షరం శత్రువువలె వచ్చి చేరుతుంది.

ఉదా॥ మద + అంధ్యము = మదాంధ్యము

పితృ + ఋణము = పితౄణము

| సవర్ణాలు | |
|---|---|
| అ | – అ,ఆ |
| ఇ | – ఇ,ఈ |
| ఉ | – ఉ,ఊ |
| ఋ | –ఋ,ౠ |

### 2. గుణ సంధి

**సూత్రం :–** అకారమునకు ఇ,ఉ,ఋ లు పరంబగునపుడు క్రమముగా ఏ,ఓ, అర్‌లు ఆదేశమగును.

**వివరణ :–** అకారానికి ఇ, ఈ లు పరమైతే 'ఏ' కారం, ఉ, ఊ లు పరమైతే 'ఓ' కారం అలాగే ఋ, ౠ లు పరమైతే 'అర్' లు క్రమంగా వస్తాయి. **ఏ,ఓ,అర్** లను గుణాలని అంటారు.

ఉదా॥ దశ + ఇంద్రియ = దశేంద్రియ

ధన + ఈశుడు = ధనేశుడు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మహా + ఉన్నతుడు = మహోన్నతుడు
నవ + ఊఢ = నవోఢ

మహా + ఋషి = మహర్షి
సప్త + ఋషులు = సప్తర్షులు

### 3. యణాదేశ సంధి

**సూత్రం:–** ఇ, ఉ, ఋ లకు అసవర్ణాచ్చులు పరమగునప్పుడు క్రమంగా య,వ,ర లు ఆదేశంబుగానగు.

**వివరణ:–** ఇ,ఉ,ఋ అను అచ్చులకు సజాతీయ అచ్చులు కాకుండా ఇతరాలైన అచ్చులు పరమైతే క్రమంగా య,వ,ర లు ఆదేశంగా వచ్చును.

య,వ,రలను యణ్ణులని అంటారు.

ఉదా॥ అతి + ఉగ్రము = అత్యుగ్రము (ఇ–ఉ–త్యు)
అణు + అస్త్రం = అణ్వస్త్రం (ఉ–అ–ణ్వ)
పితృ + అంశః = పిత్రాంశః (ఋ–అ–త్ర)

### 4. జశ్త్వ సంధి

**సూత్రం :–** పదాంతంలో నున్న **'ఝల్'** లకు జస్సులు ఆదేశంబుగానగు.

**వివరణ :–** వర్గప్రథమాక్షరాలకు అచ్చులు గాని, వర్గతృతీయ చతుర్థి అక్షరాలు, హ, య, వ, ర లు కాని పరమైతే క్రమంగా 'గ, జ, డ, ద, బ,' లు ఆదేశంగా వచ్చును.

ఉదా॥

| | | |
|---|---|---|
| వాక్ + ఈశ = వాగీశ<br>అచ్ + అంతం = అజంతం<br>సత్ + ఆచారం = సదాచారం | | అచ్చులకు |
| తత్ + ధర్మం = తద్ధర్మం<br>మృత్ + ఘటం = మృద్ఘటం<br>శరత్ + రాత్రి = శరద్రాత్రి<br>అప్ + లింగం = అబ్లింగము | | వర్గచతుర్థాక్షరాలకు |
| వాక్ + యుద్ధం = వాగ్యుద్ధం<br>సత్ + వంశం = సద్వంశం | | హ,య,వ,ర,లు లకు |

'ఝల్, జశ్' – అనేవి సంస్కృత వ్యాకరణంలోని ప్రత్యాహారాలు.
'ఝల్' – ఝ, భ, ఘ, ఢ, ధ, జ, బ, గ, డ, ద, ఖ, ఫ, ఛ, ఠ, థ, చ, ట, త, క, ప శ, ష, స, హ.
'జశ్' – జ, బ, గ, డ, ద.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

గేయం

## విభాగం 2

# 2.1. గీతాంజలి

- రవీంద్రనాథ్ ఠాగూర్

అనువాదం: చలం

### అభ్యసన లక్ష్యాలు

- రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతినికేతన్ గురించి తెలుసుకోవడం.
- ప్రకృతిలో ఒక భాగమే మానవ జీవితమని తెలుసుకోవడం.
- నోబుల్ బహుమతి ప్రాముఖ్యతను తెలుసుకోవడం.

### కవి పరిచయం



ఆసియా ఖండంలో నోబుల్ తొలి రచయిత రవీంద్రుడు. 'విశ్వకవి'గానూ, గురుదేవ్‌గానూ, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రవీంద్రనాథ్ ఠాగూర్ (1861-1941) కలకత్తాలో జన్మించారు. రవీంద్రుడు కవి, కథకుడు, నవలారచయిత, విమర్శకుడు, నాటకరచయిత, చిత్రకారుడు, గాయకుడు, స్వరకర్త, విద్యావేత్త. ఈయన నవలల్లో 'గోరా' సుప్రసిద్ధం. ఉత్తమమైన చిన్న కథలను అనేకం రాశారు. 25కు పైగా కవితా సంకలనాలను వెలువరించారు. శాంతినికేతన్, విశ్వభారతులను స్థాపించారు. భారత జాతీయగీతం'జనగణమన', బంగ్లాదేశ్ గీతం 'అమర్‌సోనార్ బాంగ్లా' రవీంద్రుని రచనలే. 1913లో ఠాగూర్ రచించిన 'గీతాంజలి' కి నోబుల్ బహుమానం లభించింది.


ఈ గీతాంజలిని తెలుగులోకి చలంగారు అనువదించారు.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com




ప్రపంచం ఒక మహాసముద్రం. అనేక రకాల ప్రాణులు, వస్తువులు మొదలైనవి సముద్రంలో ఉన్నట్లే ప్రపంచంలో రకరకాల మనుష్యులు, ప్రాణులు, చెట్లు, చేమలు మొదలైనవి ఉన్నాయి. సముద్రం – సముద్రపు అల ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ప్రపంచం అందంగా సుఖమయంగా కనిపిస్తుంది. నిజానికి ఇవి రెండూ భయంకరమైనవి. ప్రపంచం అశాశ్వతమని, భయంకరమైనదనీ తెలిసినా మనుష్యులు వ్యామోహంలో బతుకుతుంటారు. సముద్రం – ప్రపంచం రెండు కూడా మృత్యునిలయాలే. ఆకర్షణలోపడి వ్యామోహంలో మనుష్యులు చిన్నపిల్లలవలె రకరకాల పనులు చేస్తుంటారు. సర్వసంగ పరిత్యాగులు ప్రేక్షకులలాగా తామరాకు మీద నీటిచుక్కలాగా ఉంటారు. ప్రపంచమొక సముద్రంగా మనుష్యులను చిన్నపిల్లలుగా భావించి ప్రస్తుత గీతం రచింపబడింది.

1. అంతులేని లోకాల సముద్రతీరాన
పిల్లలు కలుసుకున్నారు,
పైన అనంతాకాశం నిశ్చలంగా వుంది,
అవిరామంగా సముద్రం పొంగిపొర్లుతోంది
అంతంలేని లోకాలసముద్ర తీరాన
పిల్లలు అరుపులతో నృత్యాలతో కలుసుకున్నారు

2. ఇసుకతో ఇళ్ళు కట్టుకుంటారు
ఉత్త ఆల్చిప్పలతో ఆడుకుంటారు
ఎండుటాకులతో పడవలు చేసి
విశాల సముద్రతీరాల చిరునవ్వులతో వొదులుతారు
లోకాల సముద్రతీరాల పిల్లలాడుకుంటున్నారు.

3. ఈదడ మెట్లానో తెలీదు వారికి
వలలు వెయ్యడమూ ఎరుగరు
పల్లెవాళ్ళు ముత్యాలకోసం మునుగుతారు
వర్తకులు ఓడల్లో ప్రయాణమౌతారు
కాని పిల్లలు గులకరాళ్ళని పోగుచేసికొని
వాటిని నీటిలో వెదజల్లుతారు.
గుప్తభాగ్యరాశుల కోసం వెతకరు
వాళ్ళకి వలలు వేయడం చాతకాదు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4. నవ్వులతో పొంగుతోంది సముద్రం
తీరపు చిరునవ్వు తెల్లగా మెరుస్తోంది.
మృత్యుభయంకరమైన అలలు
శిశువుకి ఉయ్యాలలూపే తల్లివలె
అర్థంలేని జోలపాటల్ని పాడుతున్నాయి.
సముద్రం పిల్లలతో ఆడుకుంటోంది
తీరపు చిరునవ్వు తెల్లగా మెరుస్తోంది.

5. అంతులేని లోకాల సముద్రతీరాన
పిల్లలు కలుసుకున్నారు.
తోవ తెలీని ఆకాశంలో తుఫాను విహరిస్తోంది
నావలు భగ్నమౌతున్నాయి
మృత్యువు విచ్చలవిడిగా సంచరిస్తోంది
పిల్లలు అడుతున్నారు, అంతులేని లోకాల తీరంపైన
పిల్లల గొప్ప సమావేశం జరుగుతోంది

**ఆలోచించండి – చెప్పండి**

- రవీంద్రనాథ్‌ఠాగూర్ "విశ్వకవి". దీనిని ఎలా సమర్థించగలరు.
- మన జాతీయగీతం యొక్క విశిష్టతను తెలపండి.

## భావాలు

1. అంతులేని లోకాల సముద్రతీరంలో పిల్లలు కలుసుకున్నారు. అనంతమైన ఆకాశం నిశ్చలంగా ఉంది. ఎడతెరపిలేకుండా సముద్రం పొంగిపొరలిపోతుంది. ఆ సముద్రతీరంలో పిల్లలు అరుస్తూ, నృత్యం చేస్తూ గుమిగూడారు.

2. వాళ్ళు ఇసుకతో బొమ్మరిల్లు కడుతూ ఆల్చిప్పలతో ఆడుకుంటున్నారు. ఎండిన ఆకులతో పడవలు తయారుచేసి సంతోషంగా విశాలమైన సముద్రంలో విడిచిపెడుతున్నారు. లోకాలనే సముద్రపు ఒడ్డున పిల్లలు ఆడుకుంటున్నారు.

3. ఆ పిల్లలకు ఈదడం, వలలు విసరటం తెలియదు. బెస్తవాళ్ళు ముత్యాల కోసం సముద్రంలో మునుగుతారు. వర్తకులు ఓడలలో పయనిస్తారు. కాని చిన్నపిల్లలు గులకరాళ్ళు పోగుచేసి సముద్రపు నీటిలో వెదజల్లుతారు. సముద్రగర్భంలో దాగిన ధనరాశులు కోసం వెదకరు. వాళ్ళకు వలలు వేయడం చేతకాదు.

4. సముద్రం నవ్వుతూ పొంగుతుంది. తీరం నురుగు చిరునవ్వులాగా తెల్లగా మెరుస్తోంది. అలలు మృత్యుదేవతలాగా భయం గొలుపుతూ శిశువుకు ఉయ్యాలలూపే తల్లిలాగా అర్థమెరుగని జోలపాటలు పాడుతున్నాయి. సముద్రం పిల్లలతో ఆడుకొంటుంది. తీరపు నురుగు చిరునవ్వులాగా తెల్లగా మెరుస్తోంది.

5. అనంతలోక సముద్రతీరంలో పిల్లలు సమావేశమైనారు. దారీతెన్ను తెలియని ఆకాశంలో తుఫాను రేగింది. ఓడలు పగిలిపోతున్నాయి. మృత్యుదేవత స్వేచ్ఛగా సంచరిస్తోంది. పిల్లలు ఆడుతున్నారు. అనంతలోక సముద్రతీరంలో పిల్లల మహా సమావేశం జరుగుతోంది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| గుప్తభాగ్యరాశులు | = | దాగి ఉన్న ధనరాశులు |
| భగ్నమగు | = | పగులు |
| అవిరామంగా | = | విశ్రాంతి లేకుండా |
| ఆల్చిప్పలు | = | ముత్యపుచిప్పల వంటి ఒక రకమైన గుల్లలు |
| పల్లెవాళ్ళు | = | జానపదులు |
| విచ్చలవిడిగా | = | స్వేచ్ఛగా |
| మృత్యుభయంకరమైన | = | చావుభయాన్ని కలిగించే |

### కింది ఖాళీలను పూరించండి.

1. పల్లెవాళ్ళు ______________ మునుగుతున్నారు
2. అవిరామంగా సముద్రం ______________ పొర్లుతోంది
3. సముద్రం ______________ ఆడుకుంటోంది
4. తీరపు చిరునవ్వు ______________ మెరుస్తోంది
5. తోవ తెలీని ఆకాశంలో ______________ విహరిస్తోంది
6. ఎండుటాకులతో ______________ చేసి, విశాల సముద్రంపైన ______________ వొదులుతారు

### ప్రకృతి – వికృతి

1. మౌక్తికం – ముత్యం
2. సముద్రం – సంద్రం
3. ఆకాశం – ఆకసం
4. మృత్యువు – మిత్తి

### పర్యాయ పదాలు

1. ఆకు – పత్రం, పర్ణం
2. ముత్యం – మౌక్తికం, శుక్తి
3. వర్తకుడు – వ్యాపారి, బేహారి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## నానార్థాలు

1. రాశి – గుంపు, పోగు, మేషరాశి
2. అర్థం – మాటకు అర్థం, ప్రయోజనం, ధనం

## సంధులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | అనంత | + | ఆకాశం | = | అనంతాకాశం | – | సవర్ణదీర్ఘసంధి |
| 2. | ఉయ్యాలలు | + | ఊపే | = | ఉయ్యాలలూపే | – | ఉత్వసంధి |
| 3. | ఎండు | + | ఆకు | = | ఎండుటాకు | – | టుగాగమసంధి |
| 4. | తీరము | + | చిరునవ్వు | = | తీరపుచిరునవ్వు | – | పుంప్వాదేశసంధి |

## సమాసాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | గీతాంజలి | – | గీతాలతో అంజలి | – | తృతీయా తత్పురుష సమాసం |
| 2. | సముద్రతీరం | – | సముద్రం యొక్క తీరం | – | షష్ఠీ తత్పురుష సమాసం |
| 3. | అనంతాకాశం | – | అనంతమైన ఆకాశం | – | విశేషణ పూర్వపద కర్మాధారయ సమాసం |

## ప్రశ్నలు

1. పిల్లలకు తెలియందేమిటి?
2. పిల్లలెలా కలుసుకున్నారు?
3. సముద్రం పిల్లలతో ఎలా ఆడుకుంటోంది?
4. పిల్లల సమావేశకాలంలో సముద్రంలో ఏం జరుగుతోంది?
5. సముద్రం నుండి మనుషులు ఆశించేదేమిటి?
6. ఈ కవిత ద్వారా కవి అందించిన సందేశం ఏమిటి?
7. పిల్లలు సముద్రతీరంలో ఎలా ఆడుతున్నారు?

## విద్యార్థులకు సూచన

1. రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలను మరికొన్నింటిని చదవండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. అనువాద కవిత్వ లక్షణాలను వివరించండి.
2. రవీంద్రుని కవితలో వ్యక్తం చేసిన సాత్త్విక భావాలను పిల్లలకు తెలియజేయండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ప్రణాళికా పని

"సవర్ణదీర్ఘసంధి"కి ఉదాహరణలు సేకరించండి.

| | |
|---|---|
| రామాలయం | రామ + ఆలయం |
| | |
| | |
| | |
| | |
| | |

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

విభాగం 2

# 2.2. సముద్ర మథనం

\- నన్నయ



## అభ్యసన లక్ష్యాలు


- నన్నయ కవితా లక్షణాలను తెలుసుకోవడం.
- సముద్ర మథనం జరగడానికి గల హేతువులను తెలుసుకోవడం.
- కవిత్రయంలోని తిక్కన, ఎర్రనలను గురించి తెలుసుకోవడం.

## కవి పరిచయం

వ్యాసుడు సంస్కృతంలో రాసిన మహాభారతాన్ని ఆంధ్రీకరించిన కవిత్రయంలో మొదటివాడు నన్నయ. ఈయన రాజరాజనరేంద్రుని ఆస్థాన కవి. 11వ శతాబ్దానికి చెందినవారు. ఆదికవి, వాగనుశాసనుడు అనునవి ఈయన బిరుదులు. ఈయన ఆది, సభా, అరణ్య పర్వంలో సగభాగాన్ని తెనిగించారు. ఈ పాఠ్యభాగం ఆదిపర్వం ద్వితీయాశ్వాసంలోనిది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com




ప్రకృతికి, మానవునికి అవినాభావ సంబంధం ఉంది. చెట్టునూ, పుట్టను కూడా దేవతగా భావించే ధర్మం మనది. మహాభారతం గురించి చెప్పేటప్పుడు "భారతంలో లేనిది ప్రపంచంలో లేదు, ప్రపంచంలో ఉన్నదంతా భారతంలో ఉంది" అని అంటారు పెద్దలు. దుర్వాసుని శాపంవల్ల ఇంద్రుని ఐశ్వర్యం అంతా సముద్రంలోకి తరలిపోయింది. లక్ష్మీదేవి తన తండ్రి సముద్రున్ని చేరుతుంది. ఆమెతో పాటు అమృతం, కామధేనువు, కల్పవృక్షం అన్నీ లక్ష్మీదేవిని అనుసరిస్తూ సముద్రంలోకి తరలిపోతాయి. అమృతం కోసం దేవదానవులందరూ ఏవిధంగా సముద్ర మథనం చేయగలం అని బ్రహ్మ విష్ణుమహేశ్వరుల (త్రిమూర్తులు)ను శరణువేడగా సముద్ర మథనానికి కవ్వంగా మంథర పర్వతం, కవ్వాన్ని చిలికే తాడుగా వాసుకి (సర్పం), పర్వతానికి ఆధారంగా సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కూర్మావతారాన్ని ధరించి సముద్ర మథన సాధనాలుగా మారుతారు. ఇక్కడ అచలమైన మంథర పర్వతం, జీవాలైన సర్పం, ఆదికూర్మం అన్నీ కూడా ప్రకృతిలో భాగమే. సముద్రంలో మానవులకు కావలసిన అనేక వస్తువులు ఉన్నాయి. వాటిని పొందాలంటే సముద్రాన్ని రక్షించుకోవాలి. సముద్రాన్ని కలుషితం చెయ్యకూడదు. ప్రకృతిని మచ్చిక చేసుకుంటే అమృతం, కామధేనువు, కల్పవృక్షంలాంటి సకలసంపదలను పొందవచ్చు. లేకపోతే సునామీ లాంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవలసివస్తుంది.

1. కం. *

అమరాసురవీరులు ము
న్నమల పయోరాశిఁదచ్చి, యమృతము వడయున్
సమకట్టి, సురేంద్రపురో
గములై హరిహరహిరణ్యగర్భులతోడన్

2. ఉ.

మేరుమహామహీధరముమీఁదికి నందఱుఁబోయి, యేక్రియన్
వారధిఁద్రచ్చువారము? ధ్రువంబుగ దానికిఁగవ్వమెద్ది? యా
ధారము దాని కెద్ది? యని తద్దయు వెన్బడియున్న. నచ్యుతాం
భోరుహగర్భులిద్దఱును బూనిరి సర్వము నిర్వహింపఁగన్

3. చం.

అరుదుగ సర్వశైలములయంత తనర్పును నార్జవంబు సు
స్థిరతయు నోషధీరస విశేషతయుం గల దుత్తమంబు మం
ధరకుధరంబు గవ్వమగు దానికి నంచును నిశ్చయించి, య
య్యిరువురుఁబంపగా బెఱికి యెత్తెననంతుఁడు తద్గిరీంద్రమున్



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

4. వ. ఇట్లు పదునొకొండు వేల యోజనంబుల తనర్పును, నంతియు పాతునుంగల మంథరనగం బనంతుండనంత శక్తిం బెఱికి యెత్తిన, నందఱును నప్పర్వతంబు దెచ్చి, సముద్రంబులో వైచి, దానిక్రింద నాధారంబుగాఁ గూర్మరాజు నియమించి, యోత్రంబుగా వాసుకి నమర్చి.

5. శా. క్షీణీచక్రభరంబు గ్రక్కదల దిక్కుల్ మ్రోయఁగా నార్చి, య
క్షీణోత్సాహసమేతులై రయమునన్ గీర్వాణులుం, బూర్వగీ
ర్వాణవ్రాతము నబ్ధిఁద్రచ్చునెడఁదద్వ్యాకృష్టనాగానన
శ్రేణీప్రోత్థ విషాగ్నిధూమవితతుల్ సేసెం బయోధావలిన్

6. కం. ఉరగపతితలలవల సురు
తరజవనమున నసురు లూఁది, తత్పుచ్ఛము ని
ర్జరవరు లూఁది మహామ
త్సరమున వడిఁద్రచ్చిత్రచ్చి జవమఱియున్నన్.

7. కం. నారాయణుండు వారి క
వారితజవసత్త్వములు ధ్రువంబుగ నిచ్చెన్.
వారును దొల్లిటికంటె న
పారప్రారంభులై రపరిమితశక్తిన్.

> **ఆలోచించండి - చెప్పండి**
>
> - ఏ పనిచేసినా మొదట కష్టాలు ఎదురవుతాయి, ఫలితం మాత్రం చివరలో అందుతుంది. అది ఎలాగో వివరించండి.
> - చెడ్డవారి చేతిలో బలమైన ఆయుధం ఉంటే లోకానికే ప్రమాదం. అది ఎలాగో ఆలోచించి చెప్పండి.

8. చం. ✶ ఉడుగక యొండొరుం జఱచి యొక్కబలంబున దేవదానవుల్
వడిగొని వార్ధి నిట్లు దరువం దరువన్ విషముద్భవిల్లి నల్
గడలను విస్ఫులింగములు గప్పఁగబర్విన, దానిఁజెచ్చెరన్
మృడుఁడు గడంగి పట్టుకొని మ్రింగి గళంబున నిల్పెఁబొల్పుగన్.

9. వ. మఱియు జ్యేష్ఠయుఁజంద్రుడును శ్రీయును నుచ్చైశ్రవంబును గౌస్తుభంబును నైరావణగజంబును సామృత పూర్ణశ్వేతకమండలుధరుండైన ధన్వంతిరియునాదిగా ననేకంబులుద్భవిల్లిన, నందుఁద్రిభువనవంద్యయయిన శ్రీదేవియు నిజప్రభాపటలపర్యదస్త ప్రభాకరగభస్తివిస్తరంబయిన కౌస్తుభంబును నారాయణు వక్షఃస్థలంబున విలసిల్లె; నుచ్చైశ్రవంబను యుగ్యంబు నైరావణగజంబును సురరాజయోగ్యంబులయ్యె; నంత నయ్యమృతంబు నసురులు చేకొనిన.

10. కం. ✶ నారాయణుండు కృత్రిమ
నారీరూపమునఁదన్మనంబులకతి మో
హారంభాకరుఁడై, యమ
రారులచేఁగ్రమ్మఱంగ నమృతము గొనియెన్.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

11.వ . ఇట్లుపాయంబున నసురుల వంచించి యమృతంబు గొని విష్ణు దేవుండు దేవతల కిచ్చిన, నయ్యమృతంబు దేవతలుపయోగించుచో దేవరూపంబుదాల్చి రాహువు వేల్పులబంతి నయ్యమృతంబు పయోగించుచున్నc దత్సమీపంబుననున్న చంద్రాదిత్యులు వాని నెఱింగి నారాయణునకుం జెప్పిన, నయ్యమృతంబు వాని కంఠ బిలంబు సొరకముందఱ

12.కం అమరారి మర్దనుcడు చ
క్రముగ్రక్కుననేయ, రాహుకంఠము దెగి దే
హము ధరణిcబడియెc, దన్ముఖ
మమృతస్పర్శమున నక్షయంబై నిలిచెన్.

13.వ. నాcటంగోలె రాహువునకుc జంద్రాదిత్యులతోడి విరోధంబు శాశ్వతంబై ప్రవర్తిల్లుచుండె

## భావాలు

1. పూర్వం వీరులయిన దేవతలు, రాక్షసులూ పాలసముద్రాన్ని మథించి అమృతాన్ని పొందటానికి పూనుకొని ఇంద్రునితో కలసి బ్రహ్మవిష్ణుమహేశ్వరులతోపాటు

2. దేవదానవులందరూ మేరుపర్వతం మీదికి పోయి, 'ఏ విధంగా సముద్రాన్ని మథిద్దాం? మథించడానికి తగిన కవ్వం ఏది? ఆ కవ్వానికి ఆధారమేది?' అని చింతించి వెనుకాడుతుండగా బ్రహ్మవిష్ణువులిద్దరూనూ, ఆ మథన కార్యాన్నంతటినీ సాధించడానికి పూనుకున్నారు.

3. అపూర్వంగా అన్ని పర్వతాలు కూడితే ఎంత పొడవుంటుందో అంత పొడవునూ, వంకరలేని ఎత్తునూ, మిక్కిలి స్థిరత్వాన్నీ కలిగి, మూలికల రసం యొక్క గొప్పదనంతో కూడి శ్రేష్ఠమయినది అయిన మంథరపర్వతం క్షీరసాగర మథనానికి కవ్వమవుతుందని నిర్ణయించి ఆ బ్రహ్మవిష్ణువులిద్దరూ ఆజ్ఞాపించగా, శేషుడు ఆ పర్వతశ్రేష్ఠాన్ని పెళ్ళగించి పైకెత్తాడు.

4. ఈ విధంగా పదకొండువేల యోజనాల పొడవునూ, అంతే పరిమాణం గలిగిన భూమిలోని భాగాన్నీ కలిగిన మంథర పర్వతాన్ని ఆదిశేషుడు అధికమైన శక్తితో పెళ్ళగించి ఎత్తగా, దేవాసురులందరునూ ఆ మంథర పర్వతాన్ని తెచ్చి, సముద్రంలో వేసి, దిగబడిపోకుండ దానికింద ఆధారంగా ఆదికూర్మాన్ని నియోగించి కవ్వపు తాడుగా వాసుకి అను పేరుగల సర్పరాజును నియోగించాడు.

5. గుండ్రని భూమి అంతయూ మిక్కిలి కదలగా, దెసలు మారుమోగగా, కేకలు వేస్తూ అధికమైన ఉత్సాహంతో కూడినవారై, వేగంతో దేవతలూ, రాక్షసులూ సముద్రాన్ని మథించేటప్పుడు వారిచే లాగబడిన వాసుకి సర్పం యొక్క ముఖాల వరుస నుండి వెలువడిన అగ్ని యొక్క పొగలు మేఘాల పంక్తిని (మేఘాలవరుసను) కలిగించాయి.

6. రాక్షసులు సర్పరాజయిన వాసుకి తలల వైపును అధికమైన శక్తితో పట్టుకొని, దేవతలు దాని తోకను పట్టుదలతో మిక్కిలి మథించగా వాసుకి శక్తి సన్నగిల్లింది.

7. విష్ణువు, ఆ దేవరాక్షసులకు మిక్కిలి వేగాన్నీ, శక్తినీ స్థిరంగా ఇచ్చాడు. దేవతలు, రాక్షసులూ ఇంకా



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

అధికమైన శక్తితో పూర్వం కంటే మేటిగా ప్రయత్నం చేయసాగారు.

8. దేవతలు, రాక్షసులు తమ ప్రయత్నం మానక ఉత్సాహంతో ఒకరినొకరు చేతులతో చరచుకుంటూ మిక్కిలి వేగంగా సముద్రాన్ని మథించగా, మథించగా విషం పుట్టి అ విషకణాలు నాలుగుదిక్కులూ ఆవరించేటట్లు వ్యాపించగా, ఆ విషాన్ని శివుడు పట్టుకొని మింగి పొందికగా తన కంఠంలో నిలుపుకున్నాడు.

9. అంతేకాకుండా, జ్యేష్ఠాదేవి, చంద్రుడు, లక్ష్మీదేవి, ఉచ్చైశ్రవమనే తెల్లని గుర్రం, కౌస్తుభమణి, అమృతంతో నిండిన కమండలం ధరించిన ధన్వంతరి అనే దేవవైద్యుడు, ఐరావతమనే తెల్లఏనుగు మొదలైన అనేకం జనించగా వాటిలో ముల్లోకాలు పూజింపదగిన లక్ష్మీదేవిని, సూర్యకిరణ సముదాయం గల కౌస్తుభమణిని విష్ణువు స్వీకరించి తన వక్షస్థలంపై నిలుపుకున్నాడు. ఉచ్చైశ్రవమనే గుర్రాన్ని, ఐరావతమనే ఏనుగును దేవేంద్రుడు గ్రహించాడు. అప్పుడు ఆ అమృతాన్ని రాక్షసులు గ్రహించగా.

10. విష్ణువు మాయాకాంతరూపంతో (మోహిని రూపం ధరించి) రాక్షసులకు మోహాన్ని కలిగించి వారి నుండి తిరిగి అమృతాన్ని గ్రహించాడు.

11. ఈ విధంగా విష్ణువు నేర్పరితనంతో రాక్షసుల నుండి అమృతాన్ని గ్రహించి దానిని దేవతలకిచ్చాడు. ఆ అమృతాన్ని దేవతలు తాగేటప్పుడు, దేవతారూపం ధరించి రాహువు దేవతల పంక్తిలో కూర్చొని అమృతాన్ని తాగబోగా ఆ రాహువు దగ్గరనే ఉన్న సూర్యచంద్రులు వాడిని గుర్తించి విష్ణువుకు చెప్పారు. ఆ అమృతాన్ని తాగడానికి ముందే

12. రాక్షసాంతకుడైన విష్ణువు సుదర్శన చక్రాన్ని వేగంగా ప్రయోగించగా రాహువు కంఠం తెగి శరీరం భూమిపై పడింది. రాహువు ముఖం మాత్రం అమృతాన్ని తాగడం వల్ల నాశనం లేనిదై ఉండిపోయింది.

13. ఆనాటి నుండి రాహువుకు, సూర్యచంద్రులకు విరోధం శాశ్వతంగా కొనసాగుతూ ఉంది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| త్రచ్చి | = | మథించి, సమకట్టి |
| అమలపయోరాశిన్ | = | నిర్మలమైన పాలసముద్రమును, వంకరలేనితనాన్ని, సరళత్వమును |
| ధ్రువంబుగా | = | స్థిరంగా |
| యోక్త్రంబుగా | = | కవ్వపుతాడుగా |
| గీర్వాణులు | = | దేవతలు |
| క్షోణీచక్రభరంబు | = | భూమి యొక్క భారం |
| రయమునన్ | = | వేగంతో |
| మత్సరం | = | అసూయ |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

| | | |
|---|---|---|
| ఉరగపతి | = | వాసుకి |
| మృడుడు | = | శివుడు |
| వార్ధి | = | సముద్రం |
| అమరారులు | = | రాక్షసులు |
| వేల్పులబంతి | = | దేవతలవరుస |
| అక్షయం | = | నాశనం లేనిది |
| ఆధిత్యుడు | = | సూర్యుడు |
| విస్ఫులింగాలు | = | అగ్ని కీలలు |
| శ్రీదేవి | = | లక్ష్మి |
| ప్రభాకరుడు | = | సూర్యుడు |
| మయోధం | = | మేఘం |

## పర్యాయ పదాలు

1. అమృతం - సుధ, పీయూషం
2. క్షోణి - భూమి, అవని, పుడమి, ధరణి, వసుంధర
3. మృడుడు - శివుడు, రుద్రుడు, శంకరుడు, ముక్కంటి
4. సముద్రం - వార్ధి, కడలి, సాగరం, అంబుధి
5. పర్వతం - శిఖరం, శైలం, కొండ, నగం
6. లక్ష్మి - రమ, ఇందిర, పద్మాలయ, కమల

## ప్రకృతి - వికృతి

1. సముద్రం - సంద్రం
2. అగ్ని - అగ్గి
3. విషం - విసం
4. చంద్రుడు - చందురుడు
5. లక్ష్మి - లచ్చి
6. విష్ణువు - వెన్నుడు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## సంధులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | పయోధ | + | ఆవళి | = | పయోధావళి | – | సవర్ణదీర్ఘసంధి |
| 2. | విష | + | అగ్ని | = | విషాగ్ని | – | సవర్ణదీర్ఘసంధి |
| 3. | గిరి | + | ఇంద్రుడు | = | గిరీంద్రుడు | – | సవర్ణదీర్ఘసంధి |
| 4. | అక్షీణ | + | ఉత్సాహం | = | అక్షీణోత్సాహం | – | గుణసంధి |
| 5. | సుర | + | ఇంద్ర | = | సురేంద్ర | – | గుణసంధి |
| 6. | ఆ | + | ఇరువురు | = | అయ్యిరువురు | – | త్రికసంధి |
| 7. | ఆ | + | అమృతం | = | అయ్యమృతం | – | త్రికసంధి |
| 8. | తత్ | + | ముఖం | = | తన్ముఖం | – | అనునాసికసంధి |

## సమాసాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | చంద్రాదిత్యుడు | – | చంద్రుడు, ఆదిత్యుడును | – | ద్వంద్వ సమాసం |
| 2. | విషాగ్ని | – | విషమనెడి అగ్ని | – | రూపక సమాసం |
| 3. | క్షీణీచక్రభరంబు | – | భూమియొక్క భారం | – | షష్ఠీ తత్పురుష సమాసం |
| 4. | అక్షీణోత్సాహులు | – | అధికమైన ఉత్సాహం కలవారు | – | బహువ్రీహి సమాసం |
| 5. | నలుగడలు | – | నాలుగు దిక్కులు | – | ద్విగు సమాసం |

## కింది ఖాళీలను పూరించండి

1. నన్నయ ________________ ఆస్థానకవి
2. ఈ పాఠ్యభాగం ________________ ద్వితీయాశ్వాసంలోనిది
3. ఇంద్రుడు ________________, ________________ గ్రహించాడు
4. విష్ణువు ________________ రాహువుపై ప్రయోగించాడు
5. క్షీరసాగర మథనమునకు ________________ ను కవ్వముగా నియోగించారు

## ప్రశ్నలు

1. పాలసముద్రాన్ని ఎవరు మథించారు?
2. పాలసముద్రం నుండి ఎవరెవరు పుట్టారు?
3. పాలసముద్రాన్ని మథించడానికి గల కారణమేమి?

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4. పాలసముద్రాన్ని ఏ విధంగా మథించారు?
5. విష్ణువు అమృతాన్ని రాక్షసుల నుండి ఏ విధంగా గ్రహించాడు?
6. విష్ణువు సుదర్శన చక్రాన్ని ఎవరిపై ఎందుకు ప్రయోగించాడు?
7. మంథర పర్వతాన్ని గురించి రాయండి?
8. దేవదానవులు సముద్ర మథనానికై ఎవరిని ప్రార్థించారు?
9. పాలసముద్ర మథనాన్ని గురించి మీ మాటల్లో వివరించండి?

## విద్యార్థులకు సూచన

1. భారత, భాగవత, రామాయణ కథలను చదివి అందలి ప్రాముఖ్యతను తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. భారతంలోని కొన్ని కథలను విద్యార్థులకు పరిచయం చేయండి.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నాటిక

విభాగం 2

# 2.3. అడవి జంతువులు

- శ్రీమతి టి. శాంతాదేవి

## అభ్యసన లక్ష్యాలు

- అడవుల ప్రాముఖ్యతను తెలుసుకోవడం.
- అడవులను నాశనం చేయడం వలన కలిగే వైపరీత్యాలను తెలుసుకోవడం.
- పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత ఎంత ముఖ్యమో తెలుసుకోవడం.



## కవి పరిచయం

రచయిత్రి శ్రీమతి శాంతాదేవి వృత్తిరీత్యా హైదరాబాదులో అధ్యాపకురాలు. చాలా సంవత్సరాలుగా రాజా కందస్వామి అప్పర్ ప్రైమరీ స్కూల్లో ప్రధానోపాధ్యాయినిగా పనిచేశారు. వీరి కృష్ణవేణి, మా ఊరిమర్రి, బంగారు బాట అనే పుస్తకాలు ప్రశంసలందుకున్నాయి.

'సరి అయిన ఆహారం' 'ప్రకృతితో చెలగాటం' మా ఊరంటే- మా కిష్టం అనే పుస్తకాలు జాతీయ



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

స్థాయిలో బహుమతులందుకున్నాయి.

వీరు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యావ్యాప్తికి దోహదం చేసే కార్యక్రమాల్లో పాల్గొనడం, రచనలు చేయడం వీరి అలవాటు.

విద్యార్థులను ఆకట్టుకునే వీరిశైలి సరళంగా సాగుతుంది. ప్రస్తుత పాఠ్యభాగం 'జనాభా విద్య అదనపు బోధనాంశాలు' అనే పుస్తకంలోనిది.

మనం అడవులను నాశనం చేయడం వల్ల పర్యావరణంలో మార్పులు వచ్చాయి. ఈ మార్పులు ఎటువంటివో అడవి జంతువుల ఆవేదన ద్వారా మనకు తెలుస్తాయి. నాటక పద్ధతి రచన ఇది.

## ఇందలి పాత్రలు

1. మేధావి అయిన ఏనుగు
2. గుంటనక్క
3. అడవిదున్న
4. గాడిద
5. కుందేలు
6. తిమ్మయ్యగా కోతి
7. పావురం
8. రామచిలుక
9. మైనా
10. కోయిల
11. వరాహం
12. గ్రద్ద
13. హంస

అడవిలో జంతువులకి ఒకనాడు నాటకం వేయాలనిపించింది. అంతే ఆలోచన రావడమే తడువుగా మేధావి అయిన ఏనుగును ఆశ్రయించాయి. నక్క బావ స్క్రిప్టు తయారుచేసింది. కోయిల వ్యాఖ్యాతగా వ్యవహరించింది. తుమ్మెదలు సంగీతాన్ని కూర్చాయి. కోతి బావ క్షణంలో పరుగెత్తుకెళ్ళి ఓ డ్రామా పరదా పట్టుకొచ్చాడు.

దర్శకత్వ బాధ్యతను స్వీకరించిన ఏనుగు కోతి బావ తెచ్చిన డ్రామా పరదా తెరచి చూసింది. అందులో చెట్ల బొమ్మలు కనిపించాయి. ఇంకా కొన్నాళ్ళూ ఈ లోకం తీరు ఈలాగే ఉంటే మన చెట్లను, చేమలను బొమ్మల్లో చూసుకోవాల్సిందే అనుకుంది మనస్సులో.

నటించనున్న జంతువులన్నింటికీ కోతి బావ రంగులు పులిమి మేకప్ చేశాడు. అది బలే గొప్పగా కుదిరిపోయింది. "పరబ్రహ్మ పరమేశ్వర" అంటూ గీతాలాపన చేశారు. పాత్రధారులు తుమ్మెద సంగీతంతో కోయిల పాటతో చప్పట్లు మారు మ్రోగాయి.

(తెర తొలగింది లైట్లు వెలిగాయి)

**కోయిల :** రెండు మాటలు వ్యాఖ్యాతగా దర్శకుని అనుమతితో చెబుతున్నాను. అడవికి ఓ న్యాయం ఉంది. అందులో నివసించే జంతువులకి కొన్ని కట్టుబాట్లు ఉన్నాయి. ఆకలి కోసం తప్ప అనవసరంగా వేటాడకూడదనే నీతి నియమాలు ఉన్నాయి. నేరం చేసిన వారిని శిక్షించడానికి " అడవిలోకం" అనే న్యాయస్థానం ఉంది. ప్రేమ – జాలి – దయ అంటే ఏమిటో మనకే బాగా తెలుసు. తెలియంది మనుషులకే అంటూ నిష్క్రమించింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

(దర్శక నటుడైన ఏనుగు మేధావి పాత్రలో రంగ ప్రవేశం చేస్తాడు. తెల్లని దుస్తుల్లో ఉంటాడు.)

**మేధావి :** మిత్రులారా! నా మాట విని మీరంతా వచ్చినందుకు సంతోషం. ధన్యవాదాలు. మనం నివసిస్తున్న ఈ అడవులు ఒకప్పుడు మహా వృక్షాలతో, పొదలతో దట్టంగా ఉండేవి. మన తాత ముత్తాతలు చీకు చింతా లేకుండా హాయిగా జీవించారు. కానీ మనం అలా బతికి బట్ట కట్టలేం. కూటికి నీటికి కరువు వచ్చిపడింది. చెట్లు మాయమవుతున్నాయి. అడవులు పలచబడుతున్నాయి. కన్నతల్లి లాంటి అడవి తల్లి నశిస్తే మనగతి ఏమిటి? రాను రాను సమస్యల్ని పట్టించుకునే పెద్దదిక్కు లేకుండా పోయింది. (అంటూ కాస్త ఊపిరి పీల్చుకుంది.)

(నక్క అదరాబాదరాగా రంగస్థలంలోకి ప్రవేశిస్తూ ఇలా అంది)

**గుంటనక్క :** నా దొక్క విన్నపం. పూర్వం నుండి కూడా రాజు స్థానంలో 'సింహం' గారే ఉండేవారు. ఇక నేడు వారి వంశం అంతరించింది. కనుక మనకి రాజుగా ఈ మేధావి ఏనుగుగారే ఉంటే బాగుంటుందని నా నమ్మకం. ఇది మీకు సమ్మతమా? చెప్పండి ( అని ఎలుగెత్తి అరిచింది).

(సమ్మతమే నన్న శబ్దం వినిపించింది)

**మేధావి :** సరే మీరంతా నా సేవలు వినియోగించుకుంటారంటే సంతోషమే ఇక చర్చ ప్రారంభించండి.

**పావురం :** ప్రభూ! నేనీ అడవుల్లో మనుష్యుల మధ్య నిర్భయంగా తిరుగుతాను. మనిషన్నవాడు చెట్లు కొట్టడం..... ఆ కలపతో సామాను చేసుకోవడం...ఇళ్లు కట్టడం....ఎండిన కట్టెల్ని పొయ్యిలో పెట్టి కాల్చడం... నేను కళ్లారా చూశాను. అందువల్లే చెట్లు నశించి పోతున్నాయని నా ఉద్దేశం.

**రామచిలుక :** ప్రభూ! మానవుడు చాలా తెలివైనవాడు. తన సుఖం కోసం, సరదా కోసం ఏమైనా చేస్తాడు. (కాస్త ఆగి) అమ్మో! ఎన్ని కనిపెట్టాడని భూమండలం అంతా ఆక్రమించాడు. ప్రతిదీ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నాడు.

> **ఆలోచించండి - చెప్పండి**
> - జంతువులు అంతరించిపోవడానికి ప్రధాన కారణాలేవి?
> - జీవవైవిధ్యం అంటే ఏమిటి?

**మేధావి :** అంటే?.....

**చిలుక :** అడవుల్ని అరణ్యాల్ని నరికేస్తున్నాడన్నమాట. అంతేకాదు. రోడ్లు వేస్తున్నాడు. ఇళ్లు కడుతున్నాడు. ఫ్యాక్టరీలు కడుతున్నాడు. ఒకటా, రెండా (కాస్త గాలి పీల్చుకుని) చు!! చు!! పాపం ఒకప్పుడు చెట్లు చేమలతో నిండిన ఈ భూమి ఇప్పుడు ఇళ్లతో, ఫ్యాక్టరీలతో, గందరగోళంగా తయారయిందంటే నమ్మండి.!

**తిమ్మయ్య :** అవును మా అమ్మమ్మ కూడా ఇలాగే చెబుతుంటే విన్నాను. పూర్వం ఇంత జనం ఉండేవారు కాదట. మనుషులకి ఇన్ని తెలివితేటలు ఉండేవికాదట. ఎక్కడికైనా వెళ్లాలంటే మన గుర్రంగారేదిక్కట– హ!హ!హ! అది లేకపోతే – నడిచివెళ్లేవారట. ఇప్పుడూ మనం చూస్తున్నాంగా (కాస్త ఆగి) నాటి సంగతివేరు – నేటి సంగతి వేరు – అడవులు మాయమై గ్రామాలు పట్టణాలు పెరుగుతున్నాయి. ఎటు జూచినా రద్దీ – జనంజాస్తి, ఇకపోతే తిరగటానికి మాత్రం వాహనాలు, కార్లూ, రైళ్ళూ, విమానాలు ఒక్కటేమిటి (అంటూకాస్త ఆగి, జంతులోకాన్ని బాగా పరిశీలించి) అబ్బో! చూడడానికి ఎంత బాగుంటాయో......



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

**దున్నపోతు** : తిమ్మయ్యగారికి మనిషి చుట్టం అనుకుంటా....? తెగపొగడుతున్నారు.

**గాడిద** : వాళ్లని పొగడకండి. తిమ్మయ్యగారు వాళ్ళకి కోపం వస్తే నా పేరు ఉపయోగించి తిట్టుకుంటారు. "గాడిద! గాడిద కొడకా! అని అదేంపోయే కాలమో మధ్యలో నన్నవమానిస్తున్నారు.

**వరాహం:** పోనిద్దురు! ఇక మీ పిల్లల్ని "మనిషి! మనిషి పిల్ల! అని తిట్టండి – తిక్క కుదురుతుంది.

**దున్నపోతు** : హ్హా!హా! పందిగారు! మహా బాగా చెప్పారు.

**వరాహం:** నన్ను పందీ అని పిలిస్తే తిట్టినట్లు ఉంటుంది. బేషుగ్గా 'వరాహం' అనండి చాలు (కాస్సేపు ఆగి) విన్నారా! దున్నపోతుగారు.

**దున్నపోతు** : అఁ విన్నాం గాని నన్నుకూడా పేరుపెట్టి పిలవద్దు ఛ! నా పేరంటనే నాకే అసహ్యం పుట్టేట్లు చేశారు మానవులు.అందుకే 'పోతయ్య' అని పెట్టుకున్నాను. బాగుంది కదూ!

**మైనా** : (రెక్కలు విప్పుకొని అదోలా చూస్తూ) అఁ అఁ! పేరు మారినా స్వభావం మారుతుందా? (హౌ..... ...హౌ.......హౌ.........)

**మేధావి** : (కాస్త కటువుగ) చూడండి అసలు విషయం వదిలేసి వేరే విషయాల్లోకి వెళ్లుతున్నారు. గద్ద గారేదో చెబుతారట. ఆ మాటలు వినండి.

**గ్రద్ద** : ప్రభూ! మానవుడు జంతు జాతికి, పక్షిజాతికి తీరని అన్యాయం చేస్తున్నాడు. అడవులూ చెట్లూ నరికి ఆశ్రయమూ, ఆహారమూ లేకుండా చేస్తున్నాడు. అయినకాడికి జంతువుల్ని, పక్షుల్ని చంపేస్తున్నాడు. ఆహారం మిషతో జంతువుల్ని, పక్షుల్ని వేటాడుతున్నాడు. కొన్ని జంతువుల్ని పాడి పశువులుగాను, వ్యవసాయపు పనులకిగాను ఉపయోగిస్తున్నాడు. కొన్ని జంతువుల్ని ఇంటి కాపలాకి మరికొన్నింటిని సరదాకి పెంచుతున్నాడు.

**నెమలి** : (బాధగా) ప్రభూ! ఈ సంగతి విన్నారా? ధన్య అనే చిరుతపులి ఆకలితో అలమటించిపోతూ దారి తప్పి నగరంలో ప్రవేశించిందట....పాపం ( తన వారికేసి చూస్తూ) ఈ దుష్ట మానవులుదాన్నేం చేశారో తెలుసా? (అంటూ ఆగిపోతుంది) జంతువుల్ని మూకుమ్మడిగా ఏం చేశారో చెప్పండి. అన్యాయం సహించం, ఎవరికీ తలవంచం.......ఎదుర్కొంటాం!! (కలకలం)

**నెమలి** : అఁ ఏం చేస్తార్లే! అదరగొట్టి, బెదరగొట్టి, జంతు ప్రదర్శనశాలలో పడవేశారట.

**జంతువులన్ని మూకుమ్మడిగా**

మరక్కడ తిండీ – తిప్పలూ చూస్తున్నారా? హాయిగా నిద్ర పోనిస్తున్నారా? ఆడుకోనిస్తున్నారా?పాడుకో నిస్తున్నారా! అసలు స్వేచ్ఛంటూ ఉందా?

**నెమలి** : అఁ! అఁ! ఉందిలే ముష్టివాడిని మురిపించినట్లుగా.....

**నక్క** : (తెలివిగా) అవునూ ఆ సంగతి నేనూ విన్నా (అంటూ కాస్త గాలి పీల్చుకొని నెమ్మదిగా ఇలా అంది) కొన్ని జంతువులూ, పక్షులూ ఎలా ఉంటాయో మర్చిపోయాం. ఇప్పుడు వాటిని చూడాలంటే



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

అదేమిటో జంతుప్రదర్శనశాలలు అక్కడికి వెళ్ళాల్సిందేనట – ఊ! ఏం చేస్తాం వెళ్ళకతప్పుతుందా?

**హంస :** (బాధతో) ఏమిటో జైళ్ళలాంటి ఆ గదుల్లో మన మిత్రులను చూస్తూ ఉంటే కడుపు తరుక్కుపోతుంది కదూ!

**తిమ్మయ్య :** (చలాకిగా) అది సరే కొన్ని జంతువుల్ని తీసుకెళ్ళి తిట్టి కొట్టి బెదిరించి సర్కసులో ఆడిస్తారట. ఛ! కాస్త తిండికి బోలెడు వెట్టి చాకిరి చేయిస్తారు. వినకపోతే చచ్చే తన్నులు తప్పవట.

**కుందేలు:** (హ! హ్హ! హ!) నవ్వుతూ తిమ్మయ్యగారు ఆ సర్కసులో పనిచేసి చచ్చాడా!...ఏమిటి?

**తిమ్మయ్య :** (కోపంతో) చచ్చాడు కాదు. వచ్చాడు తెలుగు మాట్లాడడం చక్కగా నేర్చుకో.

**నక్క :** (సాలోచనగా) ప్రభూ మనకి మానవులకి బోలేడు తేడా ఉంది. మనం కాస్త ఆకలి వేసినప్పుడు మాత్రమే కాయో పండో తింటాం. ఇక వేటంటారా మనలో కొన్ని మాత్రమే వెళ్ళుతాయి. (అని చెవిలో మెల్లగా చెప్పింది.)(పైకి) మనుషులు అలా కాదే! తన కోసం తన వారి కోసం వారి ముందు తరాల వారి కోసం చెట్లని జంతువులని, ఒకటేమిటి. అన్నీ నాశనం చేస్తున్నారు.

**వరాహం:** అసలు కొన్నాళ్ళుపోతే మనం ఎవ్వరం ఉండం. మనుష్యులే ఉంటారు.

**లేడి :** మరి తిండి కోసం వాళ్ళకి చెట్లూ, చేమలూ, జంతువులూ కావాలిగా, అది లేకపోతే – ఎలా కరువూ కాటంకంతో చావరు?

**పావురం :** (మధ్యలో అందుకొని) ప్రభూ! మరో సంగతి. మనుష్యులు నివసించే చోట మురికి, చెత్త, చెదారం కుళ్ళు కాలవల కంపూ అబ్బో! అన్ని ఉంటాయి. భరించలేం బాబు! (ముక్కు మూసుకుంటుంది).

**వరాహం:** 'పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా' అని ఊరకే నన్నాడిపోసుకుంటారే తప్ప వారి శుభ్రత ఈ పాటిదన్న మాట (వెక్కిరిస్తుంది)

**పావురం:** మరోమాట అసలు అడవులు నాశనం చెయ్యడం వల్లే వర్షాలు కురవడం లేదు, పంటలు పండడం లేదు. ఎటూ చూసినా నీటికి కరువు. తిండికి కరువు.... కాలుష్యం!

**చిలుక :** అసలు జనం పెరగటం వల్ల, శుభ్రత పాటించకపోవడం వల్లే గాలిలో నీటిలో నేలలో ఈ కాలుష్యాలు పెరిగాయట. కరువుతో రోగాలతో జనం అల్లాడి పోతున్నారు మరి!

**నక్క :** మనకు చేసిన ద్రోహానికి తగిన శిక్ష అనుభవిస్తున్నారనుకుంటాను.

**మేధావి :** ఛ! నీ నక్క బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు. అలా అనకూడదు. కసి మంచిదికాదు సుమా! లెంపలు వాయించుకో!

**నక్క :** సరే! చిత్తం! తమ ఆజ్ఞ (లెంపలు వాయించుకుంటుంది)

**మేధావి :** మిత్రులారా! మనం చర్చించిన అంశాల్లోని ముఖ్యమైన విషయాలు వినండి.

1. మనిషి జంతువుల్ని, పక్షుల్ని అయినకాడికి చంపుతున్నాడు. అందువల్ల మన జాతులు అంతరిస్తున్నాయి.
2. అడవులు కొట్టెయ్యడం వల్ల మనకు ఆహారానికి, ఆశ్రయానికి కొరత ఏర్పడింది.
3. అడవులు అంతరించడం వల్ల వర్షాలు కురవడం లేదు. నీటికి, ఆహారానికి కొరత ఏర్పడింది.
4. జనం ఎక్కువగా పెరగడం వల్ల కాలుష్యం పెరిగింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

5. ఆహారం చాలక కరువులు కాటకాలు వస్తున్నాయి. ఇది ఇలాగే జరిగితే ఈ లోకంలో జీవరాసులు అసలే ఉండవు.

**గాడిద :** అంటే అప్పుడు మానవుడు కూడా ఉండడన్న మాటేగా, బలే! అప్పుడుగానీ అతనికి మన బాధ అర్థం కాదు.

**చిలుక :** ఆ రోజు రావడానికి మరెంతో కాలం పట్టదులే....

**మేధావి :** మిత్రులారా ఇటు వినండి! అందమైన ఈ ప్రకృతి ఇలా నశించడానికి వీల్లేదు. ఈ ప్రపంచంలో సకలజీవులు హాయిగా బతకాలంటే ఈ కింది విషయాలు ఆచరించాలి.

1. ఉన్నచెట్లను కొట్టకూడదు. కొత్తచెట్లు నాటాలి, వాటిని పెంచాలి.
2. జంతువుల్ని పక్షుల్ని చంపకూడదు.
3. తమ జనాభా పెరుగుదలను అదుపులో ఉంచుకోవాలి.

**కోకిల :** ఇకనైనా మన మాట వింటాడని ఆశిద్దాం.

**మేధావి :** ఈ నాటకాన్ని ఇంతటితో చాలిద్దాం

(తెరపడుతుంది)

మనుష్యుల్లో మార్పు వస్తుందనే ఆశతో జంతువులు తమ నివాసాలకు వెళ్ళాయి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| దర్శకుడు | = | కార్యక్రమాన్ని రూపొందించేవాడు |
| ధన్యుడు | = | కృతార్థుడు |
| విన్నపం | = | విజ్ఞాపన |
| ప్రారంభం | = | మొదలు |
| మేధావి | = | సూక్ష్మబుద్ధిగలవాడు |
| గందరగోళం | = | సందడి |
| వ్యాఖ్యానం | = | అర్థవివరణ చేయటం |
| వ్యాఖ్య | = | అర్థవివరణం |
| అరణ్యం | = | అడవి |
| ఆశ్రయం | = | ప్రాపు |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net

## పర్యాయ పదాలు

1. అడవి – కాన, అటవి, వనం, అరణ్యం
2. వరాహం – పంది, సూకరం
3. భూమి – పుడమి, అవని, వసుధ
4. లేడి – జింక, మృగం, సారంగం

## సంధులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. పర్యావరణం | = | పర్య | + | ఆవరణం | – | సవర్ణదీర్ఘసంధి |
| 2. పరమేశ్వర | = | పరమ | + | ఈశ్వర | – | గుణసంధి |
| 3. ప్రధానోపాధ్యాయుడు | = | ప్రధాన | + | ఉపాధ్యాయుడు | – | గుణసంధి |
| 4. ఉపాధ్యాయులు | = | ఉప | + | అధ్యాయులు | – | సవర్ణదీర్ఘసంధి |

## సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. మహాత్ములు | – | గొప్ప ఆత్మ కల్గినవారు | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 2. రెండుమాటలు | – | రెండు సంఖ్యగల మాటలు | – | ద్విగు సమాసం |
| 3. పరబ్రహ్మ పరమేశ్వరలు | – | పరబ్రహ్మను, పరమేశ్వరుడును | – | ద్వంద్వ సమాసం |
| 4. అడవి అరణ్యాలు | – | అడవులను, అరణ్యాలను | – | ద్వంద్వ సమాసం |

## కింది ఖాళీలను పూరించండి

1. జనం ఎక్కువగా పెరగడం వల్ల ______________ పెరిగింది
2. ధన్య అనే చిరుతపులి ______________ తిరిగిందట
3. కాస్త తిండికి ______________ చేయిస్తారట
4. తిమ్మయ్యగారికి ______________ దగ్గరి చుట్టం
5. ఆకలికోసం తప్ప ______________ అనవసరంగా వేటాడకూడదనే నీతి నియమాలున్నాయి.

## వ్యతిరేక పదాలు

1. మరణం × జననం
2. వివేకం × అవివేకం
3. విజ్ఞానం × అజ్ఞానం
4. జాస్తి × కొంచెం
5. ప్రేమ × ద్వేషం

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

6. భయం × నిర్భయం

## ప్రశ్నలు

1. కోయిల చెప్పిన అడవి ప్రపంచం ఎలాంటిది?
2. మేధావి ఏనుగు ఎట్లా ధన్యవాదాలు చెప్పింది?
3. నక్క ప్రతిపాదించిన విషయం ఏమిటి?
4. చిలుక మాటలకు తిమ్మయ్య ఎలా స్పందించాడు?
5. నక్క అభిప్రాయంలో మానవుడు ఎలాంటివాడు?

## విద్యార్థులకు సూచన

1. జంతు సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టాలో తెలుసుకోండి.
2. అడవుల నిర్మూలన వలన మనకు కలిగే కష్టాలను తెలుసుకొని వృక్ష సంపదను కాపాడటానికి ప్రయత్నించండి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. పరవస్తు చిన్నయసూరి రచించిన పంచతంత్ర కథలను నాటికల రూపంలో విద్యార్థులకు ప్రదర్శింపచండి.
2. నీతి కథలను విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

1. మానవ జీవనానానికి జంతువులు ఏవిధంగా సహాయపడుతున్నాయో వ్యాసం రాయండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 2

# 2.4. చీమతల్లి విశ్వాసం

– డాక్టర్. రావూరి భరద్వాజ

## అభ్యసన లక్ష్యాలు

- పంచతంత్రంలోని నీతి కథలను తెలుసుకోవడం.
- స్నేహం యొక్క గొప్పదనాన్ని గురించి తెలుసుకోవడం.
- ఈ పాఠ్యాంశం ద్వారా కృతజ్ఞత అంటే ఏమిటో తెలుసుకోవడం.



## కవి పరిచయం

డాక్టర్. రావూరి భరద్వాజ 1927లో జన్మించారు. వీరు మంచి కథకులు. ఆధునిక కథా సాహిత్య వికాసానికి కొత్త బాటలు వేసిన రచయిత. ఐదువందలకు పైగా కథలను, నూటయాభైకి పైగా వివిధ పుస్తకాలను రచించారు.

1959లో ఆలిండియా రేడియోలో చేరి కార్యనిర్వాహణాధికారిగా ఉద్యోగ విరమణ పొందారు. ఈయన తన జీవితకాలాన్ని పూర్తిగా సాహిత్య కళారంగాలకు వినియోగించారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

అకాడమీ అవార్డులు, సోవియట్ ల్యాండ్ అవార్డు, రాజ్యలక్ష్మి పురస్కారం మొదలైన ఎన్నో అవార్డులందుకున్నారు. వివిధ విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో వీరిని సత్కరించాయి. వీరు రచించిన పాకుడు రాళ్ళు నవలకు 2012లో జ్ఞానపీఠ్ అవార్డు లభించింది వీరి శైలి సరళంగా ఉండి, అన్ని వర్గాల వారిని చదివింపజేస్తుంది.

ప్రస్తుత పాఠ్యభాగం వారి **"ఉడతమ్మ ఉపదేశం"** అనే కథా సంపుటిలోనిది.

## పాఠ్యభాగం

అన్ని సంవత్సరాలకన్నా ఈ ఏడాది ఎండలెక్కువగా ఉన్నాయి. ఉగాది వెళ్ళి ఇంకా నాలుగు వారాలన్నా కాలేదు. అప్పుడే సూర్యుడు చిటపటలాడేస్తున్నాడు. చిన్నా, పెద్ద చెరువులు క్రమంగా ఎండిపోతున్నాయి. ఉదయంపూట, సాయంకాలంపూట తప్ప మధ్యాహ్నం వేళ, అలా బయటికి కాలు బెట్టాలన్నా భయంగానే ఉంది. పచ్చిక మీది గాలులయినా సరే వెచ్చగానే ఉన్నాయి.

అయితే డబ్బున్న వారికి ఈ బాధలేవి తెలియవు. తెలిసే అవకాశమూ లేదు. వారికి కావలసినవన్నీ వారి చుట్టూతా ఉంటాయి. ఉండని వాటిని, పనివారు తీసుకొచ్చి పెడతారు. ఎండలు చిటపటలాడతాయన్నా, గాలికాలిపోతూ ఉంటుందన్నా వారికర్థం కాదు. అర్థంకాక వారు ఆశ్చర్యపోతూ ఉంటారు.

భగవంతుడు గొప్పవాడు గదా! అందర్నీ భాగ్యవంతుల్నిగా పుట్టించడం ఆయనకు ఇష్టం లేదు గదా! కొంత మందయినా పేదవారు లేకపోతే భాగ్యవంతులకు తాము సంపన్నులమన్న సంగతి కూడా తెలియదు గదా!

చిత్రమేమిటంటే ఈశ్వరుని సృష్టిలో సంపన్నుల కన్నా పేదవారే ఎక్కువ సంఖ్యలో ఉండటం, అంటే పేదవారంటే ఈశ్వరునికి చాలా ఇష్టం గనుక!

అలాగా– ఈశ్వరునికి చాలా ఇష్టమయిన వాటిలో ఆ సీతాకోకచిలుక కూడా ఒకటి.

అప్పటికే మధ్యాహ్నమయింది!

ఎండ నిప్పులు చెరగడం ప్రారంభించింది.

ఆ వేడికి భరించలేని నీడలు కూడా చెట్ల కిందికొచ్చాయి, కాసేపన్నా తలదాచుకొందామని!

మొన్న మొన్నటి దాకా పచ్చగా ఉన్న ఆ మైదానం ఎండదెబ్బకు వెండిలాగా తెల్లబడిపోయింది.

గలగల్లాడుతూ ఉండే చెరువు, ఇప్పుడు వెలవెలబోతూవుంది.

పదేళ్ళన్నా నిండని ఓ కుర్రాడు పశువుల్ని కాస్తున్నాడు. మధ్య మధ్య చెరువు కట్టమీద నుంచి ఊరివైపు చూస్తున్నాడు, అన్నం తీసుకొచ్చే వాళ్ళమ్మ కోసం.

ఆ కుర్రవాన్ని, వాడు కాస్తున్న పశువుల్ని, చూస్తూ వాడి చుట్టూతా, ఆ పశువులను చుట్టూతా తిరిగి తిరిగి అలసిపోయి, ఆ చెట్టు కిందకి వచ్చిందో సీతాకోక చిలుక, వస్తూనే చక్కని నీడ పరుచుకొన్న ఓ మర్రిచెట్టు మీద మెల్లగా వాలింది.

"కాలం మారిపోయింది. కిందటేడాదికీ ఆ ఏడాదికీ సాపత్యమే లేదు. ఇంకా వైశాఖ మాసం మొదటి వారమన్నా రాలేదు. అప్పుడే ఎండలు చంపేస్తున్నాయి. ఈ ఎండలకు తట్టుకోవడం కష్టంగా ఉంది" అనుకొన్నదా



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

సీతాకోకచిలుక.

ఎండలో– తిరిగి తిరిగి రావడంవల్లా, ఒక్కసారే నీడకు చేరడంవల్ల, దాని కళ్ళు బయర్లు కమ్మినట్టయింది.

కాసేపు కళ్ళు మూసుకొని తెరిచాక గానీ, తన పరిసరాల్లో ఏం జరుగుతున్నదీ దానికి బోధపడలేదు.

నెర్రెలిచ్చిపోయిన సన్నని బాటమీంచి ఆపసోపాలు పడుతూ, నడవలేక నడుస్తోన్న ఒక చీమను చూసి జాలిపడింది సీతాకోకచిలుక.

ఆ చీమ కూడా ఆ మర్రి చెట్టు దగ్గరికే వచ్చింది. దాన్ని ఆనుకొని అలసట తీర్చుకొంటోంది. సీతాకోకచిలుక రెక్కలను అల్లార్చుతూ, చీమకు దగ్గరగా జరిగింది.

"ఎండలు భగ్గుమంటున్నాయి. మనలాంటి సన్నకారు ప్రాణులు బతకడమే కష్టంగా ఉంది" అన్నది సీతాకోకచిలుక.

ఓసారి – ఒంటినిండా దిగజారిపోతున్న చెమటను తుడుచుకున్నాక– 'నిజమే' అన్నట్లు తలపంకించింది. అడుగుతీసి అడుగు బయట పెట్టడమే కష్టంగా ఉంది గదా! ఈ మిడసరి లగ్నంలో బయలు దేరారెందుకు? మరి పీకల మీదకొస్తే తప్ప ఉదయం, సాయంకాలల్లో మినహా– బయటికి రాకూడదు. బాగా అలసిపోయారు. చాలా దూరం నించి గాని వస్తున్నారా? అన్నది సీతాకోకచిలుక రెక్కలాడిస్తూ. "అవునండి! చాలాదూరం నుండే వస్తున్నాను" అన్నది చీమ. ఆ మాటలంటున్నప్పుడు దాని కళ్ళ నిండా నీళ్ళు తిరిగాయి. సీతాకోకచిలుక దాని కన్నీరు తుడిచి ఓదార్చింది. క్షమించండి చీమగారు! పిచ్చి పిచ్చి ప్రశ్నలు అడిగి మిమ్మల్ని నొప్పించినట్లున్నాను, నేను మిమ్మల్ని అడిగింది కూడా చేతనయితే సాయం చేద్దామన్న సదుద్దేశంతోనే గాని, మరో అభిప్రాయంతో కాదండి! అన్నది సీతాకోకచిలుక నొచ్చుకుంటూ.

చీమ మరోసారి కన్నీరు తుడుచుకుంది. ఓ పొడి దగ్గు దగ్గి గొంతుకను సరిచేసుకుంది.

"మీరు మంచివారు అంచేతనే నా యోగక్షేమాలు అడిగారు. నేనా చెరువుకు అవతలి వేపుగా ఉన్న పొలం దగ్గర్నించి వస్తున్నాను. అక్కడి నుంచి ఇక్కడి దాకా, నన్నెరిగినవారు, నేనెరిగినవారు చాలామంది నాకెదురయ్యారు. కానీ ఎవ్వరు నన్ను పలకరించింది లేదు. ఈ రోజున ఇంతవరకు మీరే ఆ పని చేసిన మొదటివారు" అన్నది చీమ.

"అదేంటి చీమగారు! అలా ఎందుకు జరిగింది! ఎక్కడిణ్నించి వస్తున్నారని, ఎండలో ఎందుకెళతారని మాటవరసకన్నా అడగొచ్చు కదా! కనీసం ఆ పాటి మర్యాద కూడా వారికి తెలియదంటారా!" అన్నది సీతాకోకచిలుక.

"నేను మామూలుగా ఉన్నప్పుడు వీళ్లందరికి అన్ని మర్యాదలు తెలుసు. ఇప్పుడు నాకు కాని కాలం వచ్చిపడింది. పలకరిస్తే నేనేమన్నా సాయం చేయమంటానేమోనన్న భయంతో వీరందరూ ముఖం తప్పిస్తున్నారు. విధి లేక ఎదురుపడిన సందర్భాల్లో నేనేవరో తెలియనట్లే వెళ్ళిపోతున్నారు" అన్నది చీమ.

"ఇంతకీ మీరా పొలం దాకా ఎందుకెళ్ళింది నేనడగనేలేదు" అన్నది సీతాకోకచిలుక.

చీమ ఓ క్షణం కళ్ళు మూసుకుంది, మూసుకున్నాక తలవొంచుకుంది, తరువాత మెల్లగా తలెత్తింది. ఆ తరువాత ఓ గుటక వేసింది.

"అక్కడ గింజలు పుష్కలంగా దొరుకుతాయని ఎవరో చెప్పారు. వారి మాటలు విని అంత దూరం వెళ్ళాను.......అని ఆగిపోయింది చీమ.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మీరు విన్నది అబద్ధమా? కొంతమందికి ఓ పాడు గుణం ఉంటుంది చీమగారు? ఎదుటివారికి లేనిపోని ఆశలు కల్పిస్తారు. వారు ఆశల వెంట పరుగులు తీస్తూ ఉంటే, వెనుక నుండి నవ్వుతారు. వారికదొక రాక్షసానందం. బహుశా మీకీ కబురు చేరవేసినవారు కూడా ఈ కోవకు చెందినవారే అయివుంటారు అవునా?" అన్నది సీతాకోకచిలుక.

అబ్బే! కాదంటూ చీమ సీతాకోకచిలుకను వారిస్తూ "వారన్నదే నిజం. అక్కడ చాలా తిండి గింజలు ఉన్నాయి" అన్నది.

"మరి మీరు ఉత్తిగానే వచ్చేరేం? ఏం తెచ్చుకోలేదేం? ఆలస్యంగా వెళ్ళారా?" అన్నది సీతాకోకచిలుక.

లేదండీ! సకాలంలోనే వెళ్ళాను. కానీ నాకన్న ముందుగానే ఈ సంగతి పసిగట్టిన గూండా చీమలు, రౌడీ చీమలు నేను వెళ్ళేసరికే గింజ మిగల్చకుండా దోచుకుపోయాయి. ఆఖరుకు పొట్టూ కూడా నాకు మిగల్లేదు" అని మళ్ళా ఏడ్చింది చీమ.

సీతాకోకచిలుక మరో అడుగు ముందుకు వేసి చీమను ఆలింగనం చేసుకుంది.

"ఊరుకోండి చీమగారు! కష్టాలు అందరకూ రావు. భరించగలిగిన వారికే వస్తాయి" అన్నది సీతాకోకచిలుక.

"నా గురించి నాకెప్పుడూ బాధ లేదు చిలకమ్మగారూ? నేనేదో తెస్తానని, కడుపార తిందామని నా పిల్లలందరూ ఎదురుచూస్తూ ఉంటారు. ఉత్త చేతులతో వాళ్ళ దగ్గరకు ఎలా వెళ్ళను? ఈ పాడు ముఖం వాళ్ళకెలా చూపించను?

ఈ రెండు మూడు రోజుల నుంచి వాళ్ళకెదో మాయ మాటలు చెప్పి మైదు చేస్తున్నాను. ఇవాళ వాళ్ళు నా మాట నమ్మరు. ఆకలి వాళ్ళను నమ్మనివ్వదు" అన్నది చీమ.

సీతాకోకచిలుక సన్నగా నిట్టూర్చింది.

"చీమమ్మగారు! కబుర్లలో పడి అసలు సంగతి అడగడం మరచిపోయాను. ఇంతసేపన్నించి మీరు మీ గురించే చెబుతున్నారు. అసలు ఈ గొడవలన్నీ పడవలసింది మగవారు గదా! వారిని గురించి మీరు మాట మాత్రంగానన్నా ప్రస్తావించలేదే! వారు మంచివారు కారా? మిమ్మల్ని మీ పిల్లల్ని పట్టించుకోరా. ముదనష్టపు సహవాసాలు మరిగి పాడయి పోలేదుగదా!" అన్నది సీతాకోకచిలుక.

అది ఆ వాక్యం ఇంకా పూర్తి చేయకముందే చెవులు మూసుకుంది చీమ.

"మావారు చాలా మంచివారు. ఏ చెడు అలవాటు లేదు. నేనన్నా, పిల్లలన్నా ఆయనకు చాలా ఇష్టం. ఆయనకీ మధ్య సుస్తీ చేసింది. అంచేత ఎక్కడికి కదల్లేకపోతున్నారు. ఆయనగారి ఆరోగ్యమే బావుంటే నాకీ బాధలు ఉండేవి కావు. దాచుకున్న కాసిని గింజలు అయిపోయాయి.

"నాకోసం ఆయనగారు, పిల్లలు ఎదురుచూస్తూ ఉంటారు. ఈ పాడు ముఖం వారికెలా చూపించాలో తెలీయడం లేదు చిలకమ్మగారు!" అన్నది చీమ బొంగరుపోయిన గొంతుకతో.

"కన్నబిడ్డల కోసం తల్లి పడే బాధలేమిటో నాకు తెలుసు. మీరేమి అనుకోకండి! నా పిల్లలకోసమని, నేను పుప్పొడి తీసుకుపోతున్నాను. అది అవసరమై కాదు నాకు మా ఇంట్లో చాలా పుప్పొడి ఉంది. అయినా అప్రయత్నంగా దొరికింది గదా అని తీసుకెడుతున్నాను, దాన్ని మీకిస్తాను పట్టుకెళ్ళండి. మీరు మీవారు మీ పిల్లలు పుచ్చుకోండి, నాకింత పుణ్యమన్నా దక్కుతుంది" అన్నది సీతాకోకచిలుక.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చీమ మౌనంగా ఉండిపోయింది. ఆ మౌనాన్నే అంగీకారంగా భావించిన సీతాకోకచిలుక, తన దగ్గర వున్న పుప్పొడినంతా చీమకిచ్చేసింది!

"మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో బోధపడడంలేదు. నేను, మావారు, మా పిల్లలందరూ మీకు కలకాలం రుణపడి ఉంటాం" అన్నది చీమ పుప్పొడిని అందుకుంటూ సరిగ్గా,

ఆ జరగకూడనిదేదో అప్పుడు జరిగింది!

చీమగారు, సీతాకోకచిలుకగారు మాటల్లో పడి తమ చుట్టు ఏం జరుగుతున్నదో గమనించలేదు. ఏ మాత్రం పసిగట్టినా అవి ముందుగానే జాగ్రత్త పడేవి.

అమ్మ తెచ్చే అన్నం మూట కోసం ఎదురు చూసీ చూసీ విసుగెత్తిపోయిన కుర్రాడు పశువుల్ని బీట్లోకి తోలాడు. కాసేపు కునుకు తీద్దామని చెట్టు కిందికొచ్చాడు.

మట్టిబెడ్డ పక్కగా నుంచొని రెక్కలూపుతున్న సీతాకోకచిలుకను చూశాడు. చడిచప్పుడు లేకుండా వెనుకగా వచ్చి సీతాకోకచిలుక రెండు రెక్కలు పట్టుకున్నాడు.

సీతాకోకచిలుక ఉలిక్కిపడింది?

"ఇది అనుకోని సంఘటన, నా దురదృష్టం మిమ్మల్ని ముసురుకుంటున్నదని అనుకుంటున్నాను. నన్ను ఓదార్చుదామనీ, నాకెదో సాయం చేద్దామన్న మంచి మనసుతో మీరు నా దగ్గర ఉండిపోయారు. ఆ కుర్రవెధవ మీ ప్రాణాల మీదికి తెచ్చిపెట్టాడు. దోషం నాది– శిక్ష మీది నాకింత సహాయం చేయాలన్న ఆలోచన మీకు రాకపోతే, ఈ ఆపద తటస్థపడేదే కాదు చిలకమ్మగారూ! అన్నది చీమ బాధతో మెలికలు తిరిగిపోతూ.

సీతాకోకచిలుక ఆశ్చర్యపోతున్నట్టుగ కళ్ళు పెద్దవిచేసి, చీమవైపు చూసింది.

"నేను విచారిస్తున్నది నాకొచ్చిపడిన ఆపదను గురించి కాదు చీమగారూ! ఎంత దూరం నుంచీ నడిచి నడిచి అలసిపోయివచ్చారు. మీ ఒంటి చెమట ఆరేదాకయినా నా రెక్కలు విసరలేకపోతిని గదా! అని బాధపడుతున్నానుగానీ, చావును గురించి కాదండీ! బాధపడినా, తప్పనివాటిని గురించి ఆలోచించడం అనవసరమని ఎవరో చెప్పగా విన్నాను. నాకది నచ్చింది. అందుకనే అలాంటి వాటిని గురించి నేను ఆలోచించడం మనేశాను" అన్నది సీతాకోకచిలుక.

చీమ ఆశ్చర్యపోయింది.

ఓ నిమిషం అయ్యాక ఆశ్చర్యం నుంచి తేరుకుంది. తేరుకున్నాక ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చాక– కొద్దిగా తలపంకించింది.

"చిలకమ్మగారూ! ఇప్పుడే నాకో ఉపాయం తోచింది. మీరు కదలకుండా, మెదలకుండా అతగాడి పాపిష్ఠి వేళ్ళ మధ్య అలానే ఉండండి. నేనీ లోగా మెల్లగా వాన్ని సమీపించి, కండలూడిపోయేలాగా కుడతాను. వాడు ఆ నొప్పిని భరించలేక 'అమ్మా'! అని అరుస్తూ మిమ్మల్ని వదిలేస్తాడు. మీరు రివ్వున ఎగిరిపోండి" అన్నది చీమ.

"మీ ఉపాయం బాగానే ఉంది!" అని ఫక్కున నవ్వింది సీతాకోకచిలుక.

"అందులో దాక్కున్న ప్రమాదం మీకు తెలుసునో లేదో మరి. నన్ను కాపాడదామన్న సత్సంకల్పంతో మీరతన్ని కుడతారు. అతనో గావు కేక పెట్టి, నన్ను విడిచిపెడతాడు. అంతవరకు ఖచ్చితంగా జరుగుతుంది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

తరువాత మరోటి కూడా జరుగుతుంది చీమగారు. మీరు కుట్టంగానే, అతగాడు ఊరుకోడు, మిమ్మల్ని ఇలా నలిపి అలా చంపేస్తాడు.

సుస్తీగా ఉన్న మీవారు, నోరు వాయీ లేని మీ పిల్లలు అన్యాయమయిపోతారు. దయచేసి నా ఒక్క ప్రాణం కోసం ఇంతమంది ఉసురు పెట్టకండి. మీరు ఆ మాట అనడమే నా భాగ్యం" అన్నది సీతాకోకచిలుక.

తన చేతుల్లో ఉన్న పుప్పొడిని మట్టిబెడ్డ పక్కన ఉంచి సీతాకోకచిలుకకు సాష్టాంగ నమస్కారం చేసింది చీమ.

చిలకమ్మగారు నేనెవరో తెలియదు, నా పేరేమిటో, ఊరేమిటో కూడా తెలియదు. నేను నిజమే చెప్పానో, అబద్ధమే చెప్పానో కూడా మీకు తెలియదు. అయినా నా బాధల గురించి సూక్ష్మంగా మీకు చెప్పిచెప్పకముందే మీరు కరిగిపోయారు. మీ బిడ్డల కోసం తీసుకెడుతున్న పుప్పొడిని నా బిడ్డలకు దానం చేసిన దయా హృదయం మీది. మీవంటి ఉత్తముల కోసం ఒకసారి కాదు ఎన్ని సార్లు మరణించడానికయినా నాకభ్యంతరం లేదు!" అన్నదా చీమ. ఆ పశువుల కాపరిని కుట్టడానికి మెల్లగా ముందుకు సాగుతూ.............

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| భరించు | = | సహించు, |
| భాగ్యం | = | అదృష్టం |
| మధ్యాహ్నం | = | పట్టపగలు |
| ప్రారంభం | = | మొదలు |
| మైదు | = | మైకం |
| పుష్కలం | = | అధికం |
| రుణం | = | అప్పు |
| సంకల్పం | = | భావన |
| సూక్ష్మం | = | సన్నం |
| సాష్టాంగనమస్కారం | = | ఎనిమిది అంగాలతో నేలమీద వాలి మొక్కడం |
| ఆపసోపాలుపడు | = | ఉసురుస్సురను |

### పర్యాయ పదాలు

1. శిరస్సు - తల, కంఠం
2. పుష్కలం - అధికం, ఎక్కువ
3. సంకల్పం - భావన, అనుకోవడం
4. మైదు - మాయ, మైకం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## సంధులు

1. అభ్యంతరం – అభి + అంతరం – యణాదేశసంధి
2. విద్యాలయాలు – విద్య + ఆలయాలు – సవర్ణదీర్ఘసంధి
3. నిర్వహణాధికారి – నిర్వహణ + అధికారి – సవర్ణదీర్ఘసంధి
4. ఇచ్చోటు – ఈ + చోటు – త్రికసంధి

## కింది ఖాళీలను పూరించండి

1. కొంతమందికి ఓ పాడు గుణం ఉంటుంది ______________ ఆశలు కల్పిస్తారు
2. మావారు చాలా మంచివారు ______________, ______________ చాలా ఇష్టం
3. తెలిసి కూడా జ్ఞాపకం చేయకపోతే ______________ చేసినట్లవుతుంది.
4. మీ బిడ్డల కోసం తీసుకెడుతున్న పుప్పొడిని ______________, ___________ దయాహృదయం మీది.

## వ్యతిరేక పదాలు

1. భయం × ధైర్యం
2. పేదవారు × ధనవంతులు
3. సుఖం × దుఃఖం
4. మర్యాద × అమర్యాద
5. మానవుడు × దానవుడు

## ప్రశ్నలు

1. ఎండాకాలం ఎలా ఉంది?
2. డబ్బున్నవారికి ఎండాకాలం ఎలా ఉంటుంది?
3. సీతాకోకచిలుక చెట్ల కిందకి ఎలా వచ్చింది?
4. సీతాకోకచిలుక ఎండాకాలం గురించి చీమతో ఏమన్నది?
5. తన యోగక్షేమాలను అడిగిన సీతాకోకచిలుకతో చీమ ఏమన్నది?
6. చీమ సీతాకోకచిలుక మైత్రి ఎలా సాగింది?
7. ఈ కథలో మీరు గ్రహించిన నీతిని పేర్కొనండి?

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వ్యాకరణం

విభాగం 2

# 2.5. సమాసాలు

"సమర్థంబులగు పదంబులేకపదంబగుట సమాసంబు"

– చిన్నయసూరి

## సమాసం

**లక్షణం :–** 'సమర్థంబులగు పదంబు లేక పదంబగుట సమాసంబు'.

**లక్ష్యం :–** అర్థవంతమైన పదాలు కలిసి వేరొక అర్థాన్నిచ్చే ఏక పదంగా ఏర్పడటాన్ని 'సమాసం' అని అంటారు. భాషను బట్టి సాంస్కృతికం, ఆచ్ఛికం, మిశ్రమం అని సమాసాలు మూడు రకాలు.

**1. సాంస్కృతికం :–** పూర్తి సంస్కృత భాషా పదాలకు సంబంధించిన సమాసాలను సాంస్కృతిక సమాసాలని అంటారు. ఇవి రెండు రకాలు. అవి:

అ) సిద్ధ సమాసం:–సంస్కృతంలోని వ్యాకరణ నియమాలను అనుసరించి ఏర్పడే సమాసాన్ని సిద్ధసమాసం అంటారు.

ఉదా॥ లక్ష్మీవల్లభుడు, తటాకోదకము

ఆ) సాధ్యసమాసం:– సంస్కృత సమానమైన తత్సమ శబ్దాలతో సమాసం చేయటాన్ని 'సాధ్యసమాసం' అంటారు.

ఉదా॥ లక్ష్మివల్లభుడు (లక్ష్మీ – లక్ష్మి)
తటాకంబునుదకంబు (తటాక – తటాకంబు)

**2. ఆచ్ఛికం:–** అచ్చ తెలుగు పదాలతో ఏర్పడిన సమాసాలను ఆచ్ఛిక సమాసాలంటారు.

ఉదా॥ 1. తేనియానతి 2. చెఱువు నీరు

**3. మిశ్రమం:–** తత్సమ, అచ్చ తెలుగు (ఆచ్ఛిక) శబ్దాలు కలిసి ఏర్పడిన సమాసాలను మిశ్రమ సమాసాలంటారు.

ఉదా॥ 1. తటాకపునీరు 2. సిరివల్లభుడు

తెలుగులో సమాసాలు మూడు విధాలు. అవి:

1. తత్పురుష సమాసం 2. బహువ్రీహి సమాసం 3. ద్వంద్వ సమాసం

## I. తత్పురుష సమాసం

**లక్షణం :–** తత్పురుషాదులకు లక్షణంబు ప్రాయికంబుగ సంస్కృతోక్తంబగు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

**లక్ష్యం :-** తరచుగా ఉత్తర పదార్థం ప్రధానంగా కలిగి ఉండటం తత్పురుష లక్షణం. ఈ తత్పురుష సమాసం రెండు రకాలు.

## 1. వ్యధికరణం (తత్పురుష సమాసం)

**లక్షణం :-** ద్వితీయాదులకు మీఁది పదంబుతోడ సమాసంబు వ్యధికరణంబు నాఁబడు

**లక్ష్యం :-** సమాసంలో ఉన్న రెండు పదాల్లోను పూర్వపదం ద్వితీయ మొదలైన విభక్తుల్లో ఉంటుంది. ఉత్తరపదం సాధారణంగా ప్రథమా విభక్తి చివరగల పదంగా అది వ్యధికరణ తత్పురుష సమాసం. ఇవి ఎనిమిది రకాలు. అందులో కొన్ని ...

### అ) తృతీయా తత్పురుష సమాసం

తృతీయా విభక్తులయిన 'చేతన్, చేన్, తోడన్–తోన్' – అనే ప్రత్యయాలలో ఏదో ఒకటి పూర్వపదానికి చేరి విగ్రహ వాక్యంలో కన్పిస్తుంది. తరువాత విభక్తి ప్రత్యయాలు లోపించి సమాస పదమేర్పడుతుంది.

ఉదా॥ ధనం చేత అధికుడు – ధనాధికుడు
వాక్కులతో యుద్ధం – వాగ్యుద్ధం

### ఆ) షష్ఠీ తత్పురుష సమాసం

పూర్వపదం చివర 'కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్' అను విభక్తి ప్రత్యయాల్లో ఏదో ఒకటి విగ్రహ వాక్యంలో కన్పిస్తుంది. తరువాత సమాసం చేసినప్పుడు విభక్తి ప్రత్యయాలు లోపించి సమాస పదమేర్పడుతుంది.

ఉదా॥ కౌరవులకు నాథుడు – కౌరవనాథుడు
పురుషులలో ఉత్తముడు – పురుషోత్తముడు

### ఇ) సప్తమీ తత్పురుష సమాసం

పూర్వపదం చివర 'అందు, న' అను విభక్తి ప్రత్యయాలలో ఒకటి చేరి విగ్రహ వాక్యంలో కన్పిస్తుంది. తరువాత సమాసంలో విభక్తి ప్రత్యయాలు లోపించి సమాస పదమేర్పడుతుంది.

ఉదా॥ వీణ యందు ప్రావీణ్యం – వీణాప్రావీణ్యం
మాటల యందు నేర్పరి – మాటనేర్పరి

## 2. సమానాధికరణం (కర్మధారయ సమాసం)

**లక్షణం :-** 'విశేషణంబునకు విశేష్యంబుతోడ సమాసం సమాధికరణంబు నాఁబడు. ఇదియె కర్మధారయంబునాబడు'.

**లక్ష్యం :-** విశేషణానికి విశేష్యంతో జరిగే సమాసం సమానాధికరణం సమాసం. దీనినే 'కర్మధారయ సమాసం' అంటారు. సాధారణంగా విగ్రహ వాక్యంలో 'అయిన' అనేది వస్తుంది. (ఇది విశేషణ పూర్వపద కర్మధారయ సమాసంలో మాత్రమేనని గుర్తించుకోవాలి.)



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

**కర్మధారయ సమాసాలు తొమ్మిది రకాలు. అందులో ఉదాహరణకు కొన్ని.....**

అ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

విశేషణం పూర్వపదంగాను, విశేష్యం (నామవాచకం) ఉత్తరపదంగాను ఉన్న సమాసాన్ని విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం అంటారు.

ఉదా॥ దివ్యదృష్టి - దివ్యమైన దృష్టి
అల్పహాస్యం - అల్పమైన హాస్యం
క్రూరమృగం - క్రూరమైన మృగం

ఆ) ద్విగు సమాసం

**లక్షణం :-** సంఖ్యా పూర్వంబు ద్విగువు నాఁబడు

**లక్ష్యం :-** సమానాధికరణ సమాసంలో పూర్వపదం సంఖ్యావాచకమైతే దానిని ద్విగు సమాసం అని అంటారు.

ఉదా॥ ముల్లోకములు - మూడయిన లోకములు
సహస్రాక్షులు - సహస్రములయిన సంఖ్య గల అక్షులు
కోటి అంచులు - కోటి అను సంఖ్య గల అంచులు.

## II. బహువ్రీహి సమాసం

**లక్షణం :-** అన్యపదార్థ ప్రాధాన్యం గలది బహువ్రీహి

**లక్ష్యం :-** సమాసంలో ఉన్న పదాలు కాక వాటిచేత సూచించబడే వేరొక పదం యొక్క అర్థం కలిగి ఉండటం 'అన్యపదార్థం'. ఆ అన్యపదార్థమే ప్రధానంగా కలది బహువ్రీహి సమాసం. ఈ సమాసంలో కలదు, కలవాడు అను రెండు పదాలు సమాస పదాలకు చివరన వచ్చి చేరుతాయి.

ఉదా॥ ముక్కంటి - మూడు కన్నులు కలవాడు (శివుడు)
కడలిరాచూలి - కడలిరాజుకు చూలుగా కలది (లక్ష్మి)
చిగురుబోడి - చిగురులాగా అందమైన శరీరం కలది (స్త్రీ)

## III. ద్వంద్వ సమాసం

**లక్షణం -** ఉభయ పదార్థ ప్రధానం ద్వంద్వం

**లక్ష్యం :-** సమాస పదంలో ఉభయ (రెండు) పదాల యొక్క అర్థం సమ ప్రాధాన్యాన్ని కలిగి ఉంటుంది.

ఉదా॥ లక్ష్మీసరస్వతులు - లక్ష్మియును, సరస్వతియును
తల్లిదండ్రులు - తల్లియును, తండ్రియును
రామలక్ష్మణభరత శత్రఘ్నులు - రాముడును, లక్ష్మణుడును, భరతుడును, శత్రఘ్నుడును (బహుపద ద్వంద్వ సమాసం)



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గేయం

విభాగం 3

# 3.1. ఓరుగల్లు

– పుట్టపర్తి నారాయణాచార్యులు

## అభ్యసన లక్ష్యాలు

- కాకతీయ సామ్రాజ్య వైభవాన్ని తెలుసుకోవడం.
- ధీరవనిత రుద్రమదేవి ధైర్యసాహసాలను ఆదర్శంగా తెలుసుకోవడం.
- మరికొంత మంది వీరవనితల జీవిత చరిత్రలను గురించి తెలుసుకోవడం.





## కవి పరిచయం

పుట్టపర్తి నారాయణాచార్యులు (1914 –1990) 'సరస్వతీ పుత్రుడుగా' సుప్రసిద్ధుడు. బహుభాషా పండితుడు. ఆయన 'శివతాండవం ' సంగీత సాహిత్య నాట్యాల సమ్మేళనం. ఆ కావ్యం సరస, సలక్షణ రచన. మేఘదూతం, షాజీ, సాక్షాత్కారం, పండరి భాగవతం, జనప్రియ రామాయణం మొదలయినవి నారాయణాచార్యుల కావ్యాలలో ముఖ్యమైనవి. 'లీవ్స్ ఇన్ ది విండ్ అనే పేర ఇంగ్లీషులో ఒక కావ్య సంపుటాన్ని రచించారు. తెలుగు నుండి ఇతర భాషలలోకి, ఇతర భాషల నుండి తెలుగులోకి ఎన్నో అనువాదాలు చేశారు. పుట్టపర్తి నారాయణాచార్యుల రచనల్లో జాతీయ భావాలూ, సమాజాభ్యుదయ రక్తి, భక్తి కనిపిస్తాయి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## నేపథ్యం

అధికారుల అన్యాయాన్ని ఎదిరించినందుకు ఒక యువకుడు జైలుపాలయ్యాడు. కారాగారంలో నరకం వంటి జీవితాన్ని గడుపుతూ భార్యను గురించి పరి పరి విధాల విచారిస్తున్న ఖైదీకి ఆ కిటికిలో నుండి ఒక మేఘం కనిపించింది. భార్యకు తన సందేశాన్ని అందించవలసిందిగా మేఘున్ని ప్రార్థించాడు. ఆమె ఆంధ్రదేశానికి ఉత్తరపు కొన శ్రీకాకుళంలో ఉంది. మేఘుడు కన్నడదేశంలో బయలుదేరి, ఆంధ్రదేశమంతా ప్రయాణించి శ్రీకాకుళం చేరుకోవాలి. ఆంధ్రదేశంలో చూడవలసిన ప్రాంతాలన్నీ చూడాలంటే సూటిగా ప్రయాణిస్తే కుదరదు. దూరమైనా ఈ ప్రాంతాలన్నీ చూస్తూ పొమ్మని చెప్తూ మార్గాన్ని వర్ణించాడు కవి. ఆ మార్గంలోనిదే ప్రస్తుత పాఠ్యాంశమైన ఓరుగల్లు.

చుట్టనుచు జడిసేవు
చేరంగ మఱచేవు
కాకతీయుల యోరుగల్లూ ఆంధ్ర చా
రిత్ర కన్యక పుట్టినిల్లూ రుద్రమ్మ
చండీశ్వరీ దేవి జల జలా పారించె
శాత్రవుల రక్తమ్ము చెదని సెలయేఱుగా – 1

యాదవాన్వయుడగు – మ
హాదేవరాజు – తా
మగువయని – చుల్కనగఁ జూచీ మనసులో
మగతనము పేరాసలాచీ కత్తిగొని
వచ్చిపడెనట నాఁడు! చిచ్చుమిసి రుద్రమ్మ
వెడలినది – విక్రమము వెడలినటు రూపెత్తి 2

కదనరంగమునందు
కాళికారూపమై
యే యెడలఁదానుగన్పించీ యాదవుని
ఆయువిక – నిల్వదనిపించీ తరిమినది
'దేవగిరి' వరకు నిద్రిత గుహసముదయము
కడిమి గల తనదు హుంకారముల మేల్కొలిపి 3

దళితుఁడగు పగతుండ
దనశిరమ్మును వంచి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పాదమ్ములందు గీలించీ తెన్గు పా
రాణిసొమ్ముగను ధరించీ వినయమున
కోటి ధనరాసులను గుప్పగాఁ బోసెనట!
కాలమ్ము లోవింత కనకాభిషేకమ్ము! 4

బ్రదుకు పోరా! తెన్గు
పడఁతి యడిదపువాడి
వ్రాయించుకో కావ్యమందూ! నీతితో
పాడుకో! జీవితంబందూ! అన్నదట!
యొకనాటి తెనుగులో నువిద దృష్టికెగాదు
గరసాన బట్టినది - ఖడ్గలతికకుఁ గూడ 5

ఎచటెచట నిల్చిపో
యనొ! జయ స్తంభములు
రుద్రాణి తెన్గురుద్రమ్మా విక్రమం
బాపాదనఖము నసిగ్రుమ్మా కాలాన
మాసిపోయిన యాంధ్రమండలీ విభవంబు
లే 'సోమ శేఖరుఁడా' యేనాఁడొ జెప్పవలె 6

> **ఆలోచించండి - చెప్పండి**
>
> - కాకతీయులు స్త్రీలకు ఇచ్చిన ప్రాధాన్యం ఎటువంటిది?
> - ఓరుగల్లు అనే పేరు ఎలా వచ్చింది?

అచట 'విద్యానాథు'
డమర కవి గనిపించు
చీకిపోయిన గుండియలతో నేత్రముల
నా కట్టు బాష్పసంతతితో నడురేల
నా మమాత్ముని మించుటడుగుఁదమ్ములఁ బాద్య
మర్పించి కదలరా! యతడు శంభునిమూర్తి 7

తన కావ్య నాయకుఁడు
దైన్యమున కెరగాఁగ
తానెంతగా నేడ్చినాడో! ఆదుఃఖ
భరముచే మెయి వీడినాఁడో! అయ్యయో
యే చోట నా సుకవి యిల్లనెడ దుండెనో!
ఆచోట వర్షింపు మమరజన్మమునీది 8



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## భావాలు

1. ఓరుగల్లు కాకతీయుల రాజధాని. అది దూరమని భయపడవద్దు. అక్కడికి పోవటానికి వెనుకాడవద్దు. ఆంధ్రదేశ చరిత్రలో ప్రసిద్ధిగాంచిన రుద్రమదేవి అక్కడే పుట్టింది. పార్వతీదేవి వంటి రాణి రుద్రాంబ శత్రువులను చంపి నెత్తురును జల జల పారే సెలయేళ్ళలాగా పారించింది.
2. యాదవరాజైన మహాదేవరాజు రుద్రమాంబ ఆడదని. అబల అని అలుసుగా తీసుకొన్నాడు. తాను మగవాడనని వల్లమాలిన ఆశతో గెలవాలనుకొని ఓరుగల్లు పైకి వచ్చిపడ్డాడు. రుద్రమదేవి కోపంతో మండిపడింది. పరాక్రమం మూర్తీభవించినట్లుగా యుద్ధానికి తరలింది.
3. రుద్రమదేవి కాళికాదేవి అవతారమెత్తి యుద్ధరంగంలో ఎటు చూచినా తానే కనబడుతూ మహారాజు చావు తప్పదన్నట్లు చేసింది. కోపావేశంతో హూంకరించి కొండగుహలు మార్మోగేటట్లు చేసి దేవగిరి దాకా వెంటాడి తరిమి కొట్టింది.
4. రుద్రమదేవి చేతిలో ఓడిపోయిన మహాదేవరాజు రుద్రమదేవి పాదాల మీద పడగా ఆమె పాదాల పారాణి అతని శిరస్సుకు అలంకారంగా అంటింది. వినయంతో కోటి బంగారు కాసులను రుద్రమ్మకు కానుకగా సమర్పించుకొన్నాడు. కాల చరిత్రలో ఇదొక కనకాభిషేకమే!
5. మహాదేవరాజును చూచి బుద్ధి కలిగి బతుకు. ఆంధ్ర మహిళ ఖడ్గపు పదునును గూర్చి కావ్యం రాయించుకొని ఒద్దికతో చదువుకొని జీవితం సాగించమంది రుద్రమదేవి. ఒకప్పటి తెలుగు మహిళ చూపులకే గాక కత్తికి కూడా పదును పెట్టి పేరుపొందింది.
6. అపర పార్వతీదేవి తెలుగు వీరవనిత రుద్రమాంబ నిలువెత్తు పరాక్రమ స్వరూపిణిగా శత్రువులను ఓడించి గెలిచి ఎన్నోచోట్ల విజయసూచకంగా స్తంభాలను నాటించింది. కాలగర్భంలో మరుగున పడిపోయిన ఆంధ్ర దేశమహోన్నత విషయాలను సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు కీ.శే. మల్లంపల్లి సోమశేఖర శర్మగారు ఆంధ్రదేశ చరిత్ర సంగ్రహం అనే గ్రంథంలో వివరించి చెప్పారు.
7. ఓరుగల్లు నగరంలో విద్యానాథుడనే సంస్కృత మహాకవి కుమిలిపోతున్న గుండెతో కన్నీరు కారుస్తూ నడిరాత్రి జాగరణ చేస్తూ కనిపిస్తాడు. అతడు శివస్వరూపుడు. ఆ మహాకవి పాదపద్మాలపైన వర్షించువెళ్ళు.
8. విద్యానాథకవి ప్రతాపరుద్రుని నాయకునిగా చేసి ఉదాహరణ శ్లోకాలను కూర్చి ప్రతాపరుద్రీయమనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని సంస్కృతంలో రచించి ప్రతాపరుద్ర మహారాజుకు అంకితమిచ్చాడు. తన అభిమాన ప్రభువు దీనస్థితిపాలైతే విద్యానాథుడెంతో దుఃఖించి కన్నుమూశాడు. ఆ మహాకవి గారి ఇల్లున్న తావుకుపోయి బాగా వాన కురిపించు. నీ జన్మధన్యమై పరమ పవిత్రమై తరిస్తుంది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| జడియు | = | భయపడు; | శాత్రువులు | = | విరోధులు; |
| యాదవాన్వయుడు | = | యాదవ వంశీయుడు; | మగువ | = | స్త్రీ; |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆయువు | = | ప్రాణం; | విక్రమం | = | పరాక్రమం; |
| కీలించి | = | తగిలించి; | కదనరంగం | = | యుద్ధరంగం; |
| దళితుడు | = | ఓడింపబడినవాడు; | పగతుండు | = | శత్రువు; |
| పడతి | = | స్త్రీ; | అడిదం | = | కత్తి; |
| ఉవిద | = | స్త్రీ; | రుద్రాణి | = | పార్వతి; |
| కడిమి | = | మిక్కిలి; | పాద్యం | = | నీరు; |
| ఎర | = | ఆహారం; | భరం | = | భారం. |

## పర్యాయ పదాలు

1. మగువ = స్త్రీ, వనిత, మహిళ
2. కదనం = సమరం, యుద్ధం, పోరు
3. శాత్రవుడు = శత్రువు, అరి, విరోధి
4. శంభుడు = శివుడు, హరుడు, భవుడు

## ప్రకృతి - వికృతి

1. కన్య - కన్నె
2. ఆశ - ఆస
3. రాత్రి - రేయి

## నానార్థాలు

1. దేవి - రాణి, భార్య, దేవతాస్త్రీ
2. మగతనం - పురుషత్వం, పౌరుషం, పరాక్రమం
3. సొమ్ము - ధనం, నగ, సొత్తు

## సంధులు

1. కనకాభిషేకం = కనక + అభిషేకం - సవర్ణదీర్ఘసంధి
2. మహాత్ముడు = మహా + ఆత్ముడు - సవర్ణదీర్ఘసంధి
3. పేరాశ = పేర + ఆశ - సవర్ణదీర్ఘసంధి
4. చండీశ్వర = చండి + ఈశ్వర - సవర్ణదీర్ఘసంధి
5. కత్తిగొని = కత్తి + కొని - గసడదవాదేశ సంధి

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## సమాసాలు

1. ఆంధ్ర చరిత్రం = ఆంధ్రుల యొక్క చరిత్రం - షష్ఠీ తత్పురుష సమాసం
2. కనకాభిషేకం = కనకంతో అభిషేకం - తృతీయా తత్పురుష సమాసం
3. ధనరాశి = ధనం యొక్క రాశి - షష్ఠీ తత్పురుష సమాసం

## కింది ఖాళీలను పూరించండి

1. చుట్టనుచు జడిసేవు ____________ మఱచేవు ( చేరంగ, కోరగ, తేలగ)
2. కోటి ధనరాసులను ____________ పోసెనట ( తెప్పగా, కుప్పగా)
3. ఎచటెచట నిల్చిపోయెనొ ____________ (కుంభ స్థలము, జయస్తంభములు)
4. తెన్గు పడంతి యడిదపు వాడి ____________ కావ్యమందూ (చదివించు, వ్రాయించుకో)

## ప్రశ్నలు

1. రుద్రమదేవి కదనరంగంలో శత్రువులను ఎలా ఎదిరించింది?
2. సోమశేఖరుడు దేనిని గురించి చెప్పాడు?
3. దేవగిరి రాజుకు కలిగిన పరాభవం ఎటువంటిది?
4. ఓరుగల్లు గొప్పతనం ఏమిటి?

## విద్యార్థులకు సూచనలు

1. ఓరుగల్లు (నేటి వరంగల్లు) పట్టంణలోని చారిత్రక కట్టడాలను గురించి తెలుసుకోండి
2. కాకతీయుల గురించి వివరాలు సేకరించండి
3. మేఘదూతం కావ్యాన్ని వీలైతే సంపాదించి చదవండి

## ఉపాధ్యాయులకు సూచనలు

1. సందేశ కావ్యాలంటే ఏమిటో విద్యార్థులకు తెలియజేయండి
2. గేయ లక్షణాలను ఈ పాఠ్యభాగానికి అన్వయిస్తూ వివరించండి

## ప్రణాళికా పని

1. జాషువా 'గబ్బిలం' కావ్యంలోని సందేశాన్ని గుర్తించండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

విభాగం 3

# 3.2. ప్రబోధం

– రాయప్రోలు సుబ్బారావు



## అభ్యసన లక్ష్యాలు

- భావ కవితా లక్షణాలను తెలుసుకోవడం
- అన్నిరంగాలలోను తెలుగువారి వైభవాన్ని గురించి తెలుసుకోవడం.
- కవి వర్ణించిన చారిత్రక స్థలాల గురించి వివరంగా తెలుసుకోవడం.

## కవి పరిచయం

తెలుగుదనం మూర్తీభవించిన కవిగా ప్రసిద్ధి పొందిన రాయప్రోలు సుబ్బారావు గారు 1892 సంవత్సరం మార్చి 13 న గుంటూరు జిల్లా బాపట్ల తాలుకా గార్లపాడు గ్రామంలో జన్మించారు. భావకవిత్వానికి పాదులు తీసి 'కోకిలస్వామి'గా ప్రసిద్ధి పొందినవారు రాయప్రోలు. "ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా పొగడరా నీ తల్లి భూమి భారతిని" అంటూ పాడిన రాయప్రోలు జాతీయోద్యమానికి ఆద్యుడు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 1914లో 'ఆంధ్రావళి', 'జడకుచ్చులు' పద్యాలలో తెలుగునాడును ఉత్తేజపరిచారు. పారసీక భాషలోని ఉమర్‌ఖయ్యాం రుబాయిలను, "మధుకలశం" అను పేర అనువదించారు. సంస్కృతం నుండి భజగోవిందం, సౌందర్యలహరి గ్రంథాలను తెనిగించారు. వాల్మీకి "సుందరకాండమును" గేయ రూపంలో రాశారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు ఉపన్యాసకునిగా, ఆచార్యుడుగా, 1956–59 సంవత్సరాల మధ్య శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖకు అధ్యక్షుడుగా పనిచేశారు. వీరి 'మిశ్రమ మంజరి'కి కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు లభించింది. గౌరవ డాక్టరేటు బిరుదును ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు, "కళాప్రపూర్ణ" బిరుదును ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ప్రధానం చేశారు. భావకవిత్వపు ప్రాచార్యుడుగా ప్రసిద్ధిపొందిన రాయప్రోలు సుబ్బారావు 1984 జూన్ 30న స్వర్గస్తులయ్యారు.

## పాఠ్యభాగ సందర్భం

ఆంధ్రదేశపు పూర్వవైభవాన్ని కొనియాడుతూ రాసిన పద్యాలే "ప్రబోధం" 1914లో రాయప్రోలు రాసిన ఈ ఖండికే ఆంధ్రోద్యమ కవిత్వానికి పాదులు తీసింది.

1913 ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని పోరాడుతూ కొండా వెంకటప్పయ్య పంతులుగారు బాపట్లలో 'ఆంధ్రమహాసభ' నిర్వహించారు. అయితే ప్రత్యేక రాష్ట్ర సాధన విషయంలో తెలుగువారి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ సందర్భంలో తెలుగువారి గొప్పదనాన్ని, తెలుగు భాష ప్రాశస్త్యాన్ని, తెలుగు ప్రాంతపు శోభలను తెలియజేస్తూ 1914లో 'ప్రబోధం' అనే ఖండికను రాశారు రాయప్రోలు. ఈ ఖండికలో ఆంధ్రోద్యమ కవిత్వానికి పాదులు తీసింది.

అమరావతీ పట్టణమున బౌద్ధులు విశ్వ
విద్యాలయములు స్థాపించునాడు
ఓరుగల్లున రాజవీరలాంఛనముగఁ
బలు శస్త్రశాలల నిలుపునాడు

విద్యానగర రాజవీధుల గవితకు
పెండ్లి పందిళ్ళు కప్పించునాడు,
పొట్నూరికి సమీపాన నాంధ్రసామ్రాజ్య
దిగ్జయ స్తంభ మెత్తించునాడు

ఆంధ్రసంతతికే మహితాభిమాన
దివ్యదీక్షాసుఖ స్ఫూర్తి తీవరించె
నామహాదేశ మర్థించి యాంధ్రులార
చల్లు డాంధ్రలోకమున నక్షతలు నేడు!

తనగీతి యఱవజాతిని పాటకులనగా
దిద్ది వర్ధిల్లిన తెనుగువాణి,
తన పోటులు విరోధితండంబులకు సహిం
పనివిగా మెరిసిన తెనుగు కత్తి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తన యందములు ప్రాంతజనుల కభిరుచి వా
సన నేర్పనలరిన తెనుగురేఖ,
తన వేణికలు వసుంధరను సస్యశ్యామ
లనుజేయ జెలగిన తెనుగు భూమి

అస్మదార్ద్ర మనోవీధి నావహింప
జ్ఞప్తి కెలయించుచున్నాడు; చావలేదు
చావలేదు, ఆంధ్రుల మహోజ్జ్వలచరిత్ర
హృదయములు చీల్చి చదువుదో సదయులార!

కృష్ణాతరంగ పంక్తిన్ ద్రొక్కి త్రుళ్ళింత
నాంధ్రనౌకలు నాట్యమాడునాడు
ఇంటింట దేశిసాహిత్య దీపములలో
నాంధ్రతేజస్సు రాపాడునాడు

సుకుమార శిల్పవస్తు ప్రపంచమునందు
నాంధ్రనైపుణి పతంమాడునాడు,
సమర సేనావ్యూహజయ పతాకాలక్రింద
నాంధ్రపౌరుషము చెండాడునాడు

చూచి, సంతోషమున తలలూచి గర్వ
మాచి, ఆంధ్రపుత్రీపుత్రులందుగలరు
శాంతి, నందాక లేద విశ్రాంతిమనకు
కంకణ విసర్జనల కిది కాలమగునె!

## భావం

1. నేటి అమరావతి పట్టణమే ఒకనాడు బౌద్ధక్షేత్రంగా విలసిల్లింది. ఆ కాలంలో ఆచార్య నాగార్జునుడు మొదలైన బౌద్ధులు ఇక్కడ విశ్వవిద్యాలయాలను స్థాపించారు. ఓరుగల్లు పట్టణంలో కాకతీయరాజుల కాలంలో వీరులైన రాజులకు గుర్తుగా ఆయుధాగారాల నిర్మాణం చేపట్టారు.

2. విద్యానగరంలో శ్రీ శ్రీకృష్ణదేవరాయల వంటి రాజులు కవిత్వానికి సన్మాన సూచకంగా పందిళ్ళు వేయించారు. ఆ రాయలే పొట్నూరుకు దగ్గరలో తెలుగు రాజుల విజయాన్ని సూచిస్తూ దిక్కులను జయించినట్లుగా తెలిపే విజయస్థూపాన్ని స్థాపించాడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. ఆయా కాలాల్లో తెలుగువారిలో ఒక తీవ్రమైన పట్టుదల, ప్రేరణ, ఆవేశం విలసిల్లాయి. అలాంటి ఆవేశమే నేడు మనం పొందాలని కోరుకుంటూ తెలుగునాట ఆశీర్వాదపూర్వకంగా అక్షతలు చల్లుకోవాలి.

4. తెలుగు భాష సంగీతానికి అనుకూలమైంది. తెలుగు కీర్తనలను త్యాగరాజు మున్నగు వారు రాశారు. అయితే స్వభాషాభిమానం ఎక్కువగా గల తమిళులు కూడా ఈ తెలుగు కీర్తనల మాధుర్యానికి పరవశించి గానం చేశారు.

5. తెలుగు వీరుల కత్తిపోటులు విరోధి సమూహాలకు భరింపనలవి గానక తీక్షణంగా ఉండి, భయపెట్టేవి. తెలుగునాడులోని నదుల ప్రకృతి సౌందర్యం, పరిసర ప్రాంతాలలోని ప్రజలకు సౌందర్యాభిరుచిని కలుగుజేసింది. తెలుగు ప్రాంతంలోని నదీనదాలు భూమిని తమ ప్రవాహాలలో సస్యశ్యామలం చేశాయి.

6. ఇవన్నీ నా మనోవీధిలో గుర్తుకు వస్తున్నాయి. ఆంధ్రుల ఉజ్జ్వలమైన చరిత్రకు మరణం లేదు. ఒకసారి హృదయాన్ని పరిశీలించుకుంటే చాలు మన గొప్పతనమంతా గుర్తుకువస్తుంది.

7. తెలుగు నౌకలు కృష్ణానదీ తరంగాలపై నిలిచి, తుళ్ళింతలలో నాట్యం చేస్తుంటే మళ్ళీ మనం చూడాలి. తెలుగు వారి ప్రతి ఇంటిలో మన భాషాసాహిత్యాలు, పాటలు మళ్ళీ దీపాల్లా వెలిగిపోతుంటే సంతోషపడే రోజులు రావాలి.

8. తెలుగు హస్తకళాకారులు తమ నైపుణ్యంతో అతి సుకుమార వస్తు సముదాయాన్ని సృష్టించి, ప్రపంచంలో పోటీపడుతుంటే చూచి గర్వించే సమయం రావాలి. యుద్ధసైన్యాన్ని, ఎత్తుగడలను సమకూర్చుకుని, తెలుగువారు జయపతాకలను ఎగురవేసే సమయం మళ్ళీ రావాలి.

9. మళ్ళీ తెలుగువారి గత వైభవాన్ని మనమంతా సృష్టించి, ఆనందాన్ని, గర్వాన్ని, శాంతిని అనుభవించాలి. అప్పటి వరకు మనకు విశ్రాంతి లేదు. మన దీక్షను వదలివేసే కాలం కాదిది. దీక్షాకంకణ ధారులమై తెలుగు తేజాన్ని మునుపటిలా వెలుగొందజేయాలి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| శస్త్రశాలలు | = | ఆయుధాగారాలు; | అభిరుచి | = | ఇష్టం; |
| వేణికలు | = | జడపాయలు, నీటిప్రవాహాలు; | సస్యశ్యామల | = | పైరులో పచ్చనైనవి; |
| సదయులు | = | దయగలవారు; | నైపుణి | = | నేర్పు; |
| సుకుమార | = | సున్నితమైన; | జయపతాకాలు | = | జెండాలు సూచించే; |
| వాణి | = | భాషాసాహిత్యం; | | | |
| అక్షతలు | = | శుభసూచకంగా చల్లే బియ్యపుగింజలు. | | | |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## కింది ఖాళీలను పూరించండి

1. చావలేదు ఆంధ్రుల __________ చరిత్ర
2. ఆంధ్రసామ్రాజ్య __________ ఎత్తించినాడు
3. కవితకు __________ కప్పించునాడు
4. తన వేణికలు __________ సస్యశ్యామలం చేయి చెలగిన __________ భూమి
5. ఇంటింట __________ ఆంధ్రతేజస్సు కాపాడునాడు

## ప్రకృతి - వికృతి

1. పట్టణం - పట్నం
2. సంతోషం - సంతసం
3. పంక్తి - బంతి
4. స్తంభం - కంబం
5. హృదయం - ఎద
6. గృహం - గీము

## పర్యాయ పదాలు

1. ఇల్లు - గృహం, సదనం, గీము
2. వసుంధర - భూమి, అవని, పుడమి
3. తెలుగు - ఆంధ్రం, తెనుగు, త్రిలింగం
4. విసర్జన - వదలిపెట్టడం, విడిచిపెట్టడం
5. పెండ్లి - వివాహం, పరిణయం, కల్యాణం

## సంధులు

1. మహోజ్జ్వలం = మహా + ఉజ్జ్వలం - గుణసంధి
2. మహితాభిమానం = మహిత + అభిమానం - సవర్ణదీర్ఘసంధి
3. విద్యాలయం = విద్య + ఆలయం - సవర్ణదీర్ఘసంధి
4. తనయందం = తన + అందం - యడాగమసంధి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## సమాసాలు

1. ఆంధ్రనైపుణి – ఆంధ్రుల యొక్క నైపుణ్యం – షష్ఠీ తత్పురుష సమాసం
2. తెనుగు రేఖ – తెనుగు అనెడి రేఖ – రూపక సమాసం
3. మహోజ్జ్వల చరిత్ర – మహోజ్జ్వలమైన చరిత్ర – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. విద్యానగరం – విద్యా అను పేరుగల నగరం – సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. తెలుగు భూమిని గురించి రాయండి?
2. చావలేదు ఆంధ్రుల మహోజ్జ్వల చరిత్ర – వివరించండి?
3. కంకణ విసర్జనలకిది కాలమగునె – ఎందులకో తెలపండి?
4. ఆంధ్రుల గత వైభవాన్ని సూచించిన కొన్నింటిని రాయండి?
5. రాయప్రోలు వారు 'ప్రబోధం' లో తెలిపిన విషయాలను వివరంగా రాయండి?

## విద్యార్థులకు సూచన

1. ఆంధ్రుల గొప్పదనాన్ని తెలిపే గ్రంథాలను చదవండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. తెలుగువారి వైభవాలను, వైశిష్ట్యాలను, తెలుగు కవులను గురించి విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

| నగరం | ప్రసిద్ధిగాంచినది |
|---|---|
| తిరుపతి | |
| కొండపల్లి | |
| ఆత్రేయపురం | |
| ఒంగోలు | |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

విభాగం 3

గద్యభాగం

# 3.3. మన పండుగలు

## అభ్యసన లక్ష్యాలు

- పండుగలు సంస్కృతికి ప్రతిబింబాలని తెలుసుకోవడం.
- ఉగాది పండుగ, ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవడం.
- పండుగల రకాలను తెలుసుకోవడం.





తరతరాలుగా జనసమూహంలో నిలిచి ఉన్న నమ్మకాలు, సంప్రదాయాలు క్రియారూపాన్ని దాల్చి పండుగలుగా ఏర్పడ్డాయి. మొదట ప్రకృతి ఆరాధనగా ప్రారంభమై వ్యవసాయ సంస్కృతి కాలంలో స్పష్టస్వరూపం పొంది ఆ తర్వాత కాలంలో ఇంకా నిర్దిష్ట రూపాన్ని సంతరించుకొని ప్రాచీన ఆచారాలను సూచించేవిగాను ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించేవిగాను పండుగలు రూపొందాయి.

కాలాన్ని గణించడానికి మన దేశంలో ఉన్న తొమ్మిది విధాలలో ముఖ్యమైనవి చాంద్రమానం, సౌరమానం. ఆంధ్రుల పండుగలు చాలా వరకు చాంద్రమానాన్ని అనుసరించి ఉంటాయి.

మన దేశంలో గాది, దీపావళి, సంక్రాంతి, శ్రీరామనవమి, మొహర్రం, దసరా, క్రిస్మస్, రంజాన్ మొదలైన పండుగలు ముఖ్యమైనవి. ఇవి కాక జాతీయపరంగా, స్థానికంగా జరుపుకొనే పర్వదినాలు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కొన్ని. మరి వివిధ సంప్రదాయాలు, జీవన విధానాలు వారు జరుపుకొనే పండుగలలో ప్రతిబింబిస్తాయి. ఈ పండుగలు ఏదో ఒక విజయానికి, ఉత్తమ విజయానికి, త్యాగనిరతికి, సంస్కృతికి చిహ్నాలు. అన్ని మతాలవారి మధ్య సుహృద్భావాన్ని కలిగించడానికి దోహదం చేసేవే పండుగలు. మనం ఇక్కడ కొన్ని పండుగలను గురించి తెలుసుకుందాం.

## ఉగాది

చైత్ర శుద్ధ పాడ్యమి నాటి ఉగాదితో చాంద్రమానాన్ని అనుసరించి తెలుగు వారికి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. ఉగాది జీవితంలోని సుఖదుఃఖాలను ప్రతిబింబింప చేసే పండుగ. వేపపువ్వులు, కొత్తబెల్లం, ఉప్పు, చింతపండు, పచ్చి మిరపకాయలు, మామిడి పిందెలు కలిపిన షడ్రుచులు ఉగాది పచ్చడిలో ఉంటాయి. ఈ ఉగాది పచ్చడిలోని వివిధ రుచుల అనుభూతిని పొందినట్లే మన జీవితంలో అన్ని రకాల అనుభవాలను ఓర్మితో భరించాలన్నదే దీని నుండి గ్రహించవలసిన అంశం. ఉగాది పచ్చడి ఆరోగ్యానికి మంచిది. ఆయుర్వేద శాస్త్రంలో ఉగాది పచ్చడిని గురించి పలురకాలుగా పేర్కొన్నారు. ఇది మానవ మేధస్సుకు ఎంతో సహకరిస్తుంది. పంచాంగ శ్రవణం ఉగాది పండుగలో ఒక భాగం. రకరకాల పిండివంటలతో విందుచేసుకొని ఈ పర్వదినాన్ని కనుల పండగగా, అత్యంతానందోత్సాహాలతో జరుపుకోవడం మన సంప్రదాయం.

## శ్రీరామనవమి

చైత్రమాసంలో వచ్చే మరోపండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు జన్మించిన శ్రీరాముడిని భక్తితో తలచుకొనేరోజే శ్రీరామనవమి. పదనాలుగు సంవత్సరాల అరణ్యవాసం, రావణ సంహారం, తరువాత శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభసంఘటన కూడా చైత్రశుద్ధ నవమి నాడే జరిగిందని ప్రజల విశ్వాసం.

**ఆలోచించండి - చెప్పండి**

- జాతీయ పండుగలు – వ్యక్తిగత పండుగలకు గల భేదాన్ని చెప్పండి.
- పశువులకు కూడా పండుగను జరపడంలో గల అంతరార్థాన్ని చెప్పండి

ఆంధ్రరాష్ట్రంలో మాత్రం శ్రీరామ నవమి అనగానే నిప్పులు చెరిగే ఎండలో చల్లని పానకాన్ని, వడపప్పును, విసనకర్రలను ఇచ్చే సంప్రదాయం గుర్తొస్తుంది. శ్రీరామనవమిని తొమ్మిదిరోజులు ఉత్సవాలుగా జరుపుతారు. ఈ నవమినాడే సీతారాముల వివాహం జరిగిందని ప్రజలు విశ్వసిస్తారు. భద్రాచలంలోను, ఇతర దేవాలయాల్లోను సీతారాముల కళ్యాణాన్ని జరిపిస్తుంటారు. రాముడు ఆంధ్రుల ఇష్ట దైవం. కనుకనే శ్రీరామనవమి తెలుగు వారికి అత్యంత ప్రీతిపాత్రమైన పండుగగా ప్రసిద్ధిపొందింది.

## దీపావళి

దేశమంతటా ఆనందంతో ఆచరించే పండుగ దీపావళి. ఈ పండుగ ఆశ్వయుజ మాసంలో అమావాస్యనాడు వస్తుంది. బహుళ చతుర్దశిని నరకచతుర్దశి పేరుతో అమావాస్యను దీపావళి పేరుతో జానపదులు, శిష్టులనే భేదం లేకుండా అందరూ ఆచరిస్తారు. నరకాసురుడు అనే రాక్షసున్ని శ్రీకృష్ణుడు సత్యభామ సమేతుడై సంహరించి ప్రజలను వాని బాధల నుండి విముక్తులను గావించాడు. ఈ విజయానికి చిహ్నంగా ప్రజలు అమావాస్యరోజున దీపాలను వెలిగించి దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నరకచతుర్ధశికి ముందురోజున కొందరు ధనత్రయోదశిగా ఆచరిస్తే అమావాస్యకు తరువాత రోజున కొన్నిచోట్ల బలిపాడ్యమిగా ఆచరిస్తారు. మరికొన్ని చోట్ల ఐశ్వర్యదేవత అయిన లక్ష్మీదేవిని పూజిస్తారు. ధనిక – పేద తారతమ్యం లేకుండా అందరూ ఆనందంగా, ఉత్సాహంగా బంధుమిత్రులతో పరస్పరం అభినందించుకుంటూ జరుపుకునేది దీపావళి పండుగ.

## సంక్రాంతి

సంతోషానికి ప్రతీకగా జరుపుకునే పండుగ సంక్రాంతి. ఈ సంక్రాంతి పండుగనే పెద్ద పండుగ అని కూడా అంటారు. ఈ పండుగ ప్రతి సంవత్సరం జనవరి నెలలో వస్తుంది. వ్యవసాయాన్ని ముఖ్యవృత్తిగా భావించి జీవించే రైతులకు పంటలు పండి ధాన్యలక్ష్మి ఇంటికి రావడమే పెద్దపండుగ. వారి సంతోష సంభ్రమాలకు కారణమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగ రోజున స్త్రీలు ప్రతి ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి వాటిపై పసుపు కుంకుమతో 'గొబ్బెమ్మలను' అలంకరిస్తారు. ప్రతి పల్లెలో హరిదాసు గీతాలు ప్రతిధ్వనిస్తుంటాయి. ఈ పండుగ ముందురోజును 'భోగి' అని రెండవ రోజును 'సంక్రాంతి' అని మూడవ రోజు 'కనుమ' అని పిలుస్తారు. కనుమ పండుగ నాడు రైతులు తమ పశువులను అలంకరించి పూజిస్తారు. ఈ పండుగ ప్రజల సౌభాగ్యానికి, సంతోషానికి చిహ్నాలు. దేశానికి వెన్నెముక అన్నప్రదాత అయిన రైతులు ఆనందంతో జరుపుకొనే పండుగ సంక్రాంతి పండుగ.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| గణించడానికి | = | లెక్కించడానికి, |
| సంప్రదాయాలు | = | ఆచారాలు, |
| చిహ్నం | = | గుర్తు, |
| సత్కృతి | = | మంచిపని, |
| జనసమూహం | = | ప్రజల గుంపు, |
| చైత్రమాసం | = | తెలుగు నెలల్లో మొదటిది, |
| సీతాసమేతం | = | సీతాదేవితో కూడి, |
| విశ్వాసం | = | నమ్మకం, |
| దీపావళి | = | దీపాల వరుస |
| జానపదులు | = | పల్లెప్రజలు |
| గొబ్బెమ్మ | = | ఆవుపేడతో చేసిన గౌరమ్మ |

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## కింది ఖాళీలను పూరించండి

1. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ, విశేషాలను ____________ ద్వారా తెలుసుకొనవచ్చును.
2. ఆశ్వయుజ బహుళ చతుర్థశిని ____________ అని పిలుస్తారు.
3. దీపావళి నాడు గృహాలను ____________ అలంకరిస్తారు.
4. దీపావళి ____________ లకు ముఖ్య పండుగ.
5. కనుమ పండుగ రోజున ____________ పూజిస్తారు.

## సంధులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. అత్యంత | = | అతి | + | అంత | - | యణాదేశసంధి |
| 2. కళ్యాణోత్సవం | = | కళ్యాణ | + | ఉత్సవం | - | గుణసంధి |
| 3. ఆనందోత్సాహం | = | ఆనంద | + | ఉత్సాహం | - | గుణసంధి |

## సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. దీపావళి | - | దీపముల యొక్క వరస | - | షష్ఠీతత్పురుష సమాసం |
| 2. పద్నాలుగు సంవత్సరాలు | - | పద్నాలుగు సంఖ్యగల సంవత్సరాలు | - | ద్విగుసమాసం |
| 3. షడ్రుచులు | - | ఆరు రుచులు | - | ద్విగుసమాసం |

## ప్రశ్నలు

1. ఉగాది పండుగను ఏ రోజున జరుపుకుంటారు?
2. ఉగాది పచ్చడిని దేనితో తయారుచేస్తారు? ప్రాధాన్యత ఏమిటి?
3. ప్రజలు ఉగాది పండుగను ఏ విధంగా జరుపుకుంటారు?
4. చైత్రశుద్ధ నవమి ప్రాముఖ్యత ఏమిటి?
5. ఆంధ్రులు రామనవమిని ఎలా జరుపుకుంటారు?
6. దీపావళి పండుగను ఏ రోజు, ఎందుకు జరుపుకుంటారు?
8. దీపావళి పండుగను ప్రజలు ఏ విధంగా జరుపుకుంటారు?
9. సంక్రాంతి పండుగను ఎన్ని రోజులు ఎలా జరుపుకుంటారు?
10. సంక్రాంతి పండుగను జరుపుకోవడానికి గల కారణం ఏమి?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## విద్యార్థులకు సూచన

1. జాతీయ పండుగలను గూర్చి తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులచేత తెలుగు నెలల పట్టికను తయారుచేయించండి.
2. పండుగలను జరుపుకొనుట వలన కలిగే ఉపయోగాలను గురించి విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

1. మీ కుటుంబంలో జరుపుకున్న ఒక పండుగను గూర్చి వ్యాసం రాయండి.
2. 'జాతీయ సమైక్యతకు పండుగలు తోడ్పడుతాయి' ఎలాగో మీ మిత్రులతో చర్చించండి.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

# విభాగం 3

# 3.4. భరతుని చరిత్ర

## అభ్యసన లక్ష్యాలు

- పురాణ ఇతిహాసాలను గురించి తెలుసుకోవడం.
- పూర్వకాలంలోని ఋషుల ఆశ్రమ జీవన విధానాన్ని గురించి తెలుసుకోవడం.



పూర్వం పురువంశంలో దుష్యంతడను మహారాజు ఉండేవాడు. అతడు మహాపరాక్రమవంతుడు. అతడు ఈ భూమండలం మొత్తాన్ని పరిపాలిస్తూ అతడు ఒకనాడు వేటకై అడవికి వెళ్లాడు. ఆ అడవి అంతా పులులు, సింహాలు, శరభాలు, ఎలుగులు, అడవి ఏనుగులు, జింకలు, చమరీమృగాలు మొదలైన జంతువులతో నిండి ఉంది. దుష్యంతుడు పెక్కు మృగాలను వేటాడాడు. ఆ రోజు ఒక జింకల గుంపును వెంబడిస్తూ కణ్వాశ్రమానికి వచ్చాడు. ఆ ఆశ్రమంలో పరస్పరం విరోధం ఉన్న పశుపక్ష్యాదులు, మృగాలు, జాతివైరం మాని కలసిమెలసి సుఖంగా జీవిస్తూ ఉన్నాయి. ఆశ్రమ ప్రశాంతతను చూసి దుష్యంతుడు చాలా ఆశ్చర్యపడ్డాడు. కణ్వమహాముని ప్రభావమే అని గ్రహించి ఎంతో ఆనందపడ్డాడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

దుష్యంతుడు మీరిచటనే ఉండండి, నేను కణ్వమహాముని నమస్కరించి తిరిగి వస్తానని చెప్పి తానొక్కడే ఆశ్రమానికి వెళ్ళాడు. ఆ సమయంలో కణ్వుడు తీర్థయాత్రలకు వెళ్లాడు. అక్కడ కల్పలతల మధ్య ఉన్న ఒక సౌందర్యవతి అయిన యువతిని చూశాడు. చూడగానే రాజకన్యవని తోచుచున్నది. అందుచేతనే నీపై నా మనస్సు లగ్నమైనది. ఇంతకి నీవు ఎవరు? నీపేరేమిటి? ఎందుకు ఈ అడవియందున్నావు? అని ప్రశ్నించగా దానికి ఆమె "ఓ మహనీయా, నేను మేనకా విశ్వామిత్రుల కుమార్తెను. నాపేరు శకుంతల. నన్ను కనిన పిమ్మట నా తల్లి మేనక నన్నిచట విడిచి వెళ్లగా కణ్వమహాముని నన్ను పెంచి పెద్ద చేశారు. మా భాగ్యవశాన మీరిచటకి వేంచేశారు. మీరు మా ఆతిథ్యం స్వీకరించవలెనని ప్రార్థిస్తున్నానని అని పలకగా ఆమె మాటలు దుష్యంతునికి ఎంతో ఆనందం కలిగించాయి. దుష్యంతుడు, ఓ సుందరీ! నీ మాటనుబట్టి నీవు రాజపుత్రికవని స్పష్టమగుచున్నది. తనకు తగిన యువకుని వివాహమాడుటకు రాజపుత్రికకు తగును. అని పలికి ఆమె తనను వివాహం చేసుకోవడానికి సమ్మతింపచేసి శకుంతలను అతడు గాంధర్వ విధిని అనుసరించి వివాహం చేసుకున్నాడు. అక్కడ కొన్ని రోజులు ఉండి దుష్యంతుడు తన నగరానికి వెళ్లిపోయాడు. తీర్థయాత్రల నుండి తిరిగి వచ్చిన కణ్వుడు జరిగినదంతా తన తపోప్రభావంతో తెలుసుకుని దుష్యంతుడు నీకు తగిన భర్త అని మెచ్చుకున్నాడు. నీకు పుట్టబోయే కుమారుడు చక్రవర్తి కాగలడని తెలిపాడు. కొంతకాలానికి శకుంతల ఒక కుమారుని కన్నది. కణ్వుడు ఆ బాలునికి జాతక కర్మాది సంస్కారాలు చేశారు. ఆ బాలుడు పిన్నవయస్సులోనే తన బలంతో బలిష్ఠాలైన జంతువులన్నిటిని అణచివేయగల పరాక్రమవంతుడిగా పెరిగాడు. అతని పరాక్రమాన్ని చూసిన మునులు అతనికి "సర్వదమనుడు" అని పేరుపెట్టారు.. కణ్వుడు కూడా అతని బలపరాక్రమాలను చూసి ఎంతో ఆనందించాడు. కొంతకాలమైన పిమ్మట కణ్వమహర్షి శకుంతలతో అమ్మా! ఎంతగొప్ప ఇల్లాలికైనా చాలా కాలం పుట్టింట్లో ఉండడం తగదు. భర్త దగ్గర ఉండడమే భార్యకు ధర్మం. కాబట్టి నీవు నీ కుమారుని తీసుకుని భర్తవద్దకు వెళ్లు అని చెప్పి మహాతపోధనులైన తన శిష్యులను కొందరిని తోడిచ్చి దుష్యంతుని వద్దకు పంపించాడు.

మంత్రులు, సామంతులు, కులగురువులు మొదలైన వారితో కొలువుతీరివున్న దుష్యంత మహారాజు సభాభవనానికి పుత్రునితో కలిసి శకుంతల వెళ్ళింది. దుష్యంతుడు శకుంతలను, చక్రవర్తి లక్షణోపేతుడు, సుందరాకారుడు అయిన భరతుని చూసికూడా ఏమీ మాట్లాడకుండా ఉంటాడు. ఆమె ఎవరో తెలిసీ తెలియనట్లే నటిస్తాడు. దుష్యంతుని ప్రవర్తనకు, రాజు అనాదరణకు దుఃఖిస్తుంది. అప్పుడు ఆకాశం నుండి అశరీరవాణి దుష్యంతుడి నుద్దేశించి "ఓ రాజా! ఈమె నీ భార్య; ఈ బాలుడు నీ కుమారుడు. ఉత్తములైన భార్యాబిడ్డలను విడిచిపెట్టడం ధర్మంకాదు. నీవు కణ్వాశ్రమంలో ఈమెను గాంధర్వ వివాహం మాడిన సంగతిని నీవు జ్ఞాపకం తెచ్చుకో. శకుంతల అసత్యం పలుకదు" వీరిని స్వీకరించు అన్నమాటలు వినిపించాయి. ఈ విధంగా అశరీరవాణి సర్వభూతాలకు తేటతెల్లమయ్యేలా వీరిని భరింపుమని పలికింది. అందువల్లనే ఆ బాలునకు భరతుడను పేరువచ్చింది. అప్పుడు దుష్యంతుడు శకుంతలనంగీకరించి, తనకుమారుని స్వీకరించి మిక్కిలి సంతోషించాడు.

దుష్యంతుడు కొంతకాలం రాజ్యాన్ని పరిపాలించి శరీరాన్ని విడిచిపెట్టాడు. పిమ్మట అతని పుత్రుడు భరతుడు సమస్త భూమండలాన్ని పరిపాలించాడు. భరతుడు నూటముప్పైమూడు అశ్వమేధయాగాలను ఆచరించి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

దేవేంద్ర వైభవంతో వెలుగొందాడు. ఈతడు ధన, కనక, భూషణాలను, పాడియావులను అనేక భూరిదానాలను చేశాడు. దిగ్విజయాత్రలో శక – శబర–బర్బర– కష – కిరాతక – హూణ – మ్లేచ్ఛ దేశాల గర్వమడిచి, రాక్షసుల కారాగారంలో ఉన్న దేవవనితలను ఎంతోమందిని చెరవిడిపించి వారిని వారి భర్తల కప్పగించాడు. దానవులను జయించి దేవతలు సుఖంగా ఉండేట్లు చేశాడు. అతని రాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించారు.

భరతుడు సత్యాన్ని పాలించడంలో పట్టుదలలో, బలంలో, భాగ్యంలో లోకపాలకుందరికంటే మిక్కిలి అధికుడై ఇరవైయేడు వేల సంవత్సరాలు రాజ్యాన్ని పరిపాలించాడు. శకుంతల కుమారుడైన భరతుడు పరిపాలించడం వలనే మనదేశానికి భారతదేశం అని పేరువచ్చింది.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. భరతుని తల్లిదండ్రులెవరు?
2. భరతుడు ఏయే రాజ్యాలను జయించాడు?
3. కణ్వుని ఆశ్రమం ఏ విధంగా ఉండేది?
4. శకుంతలా దుష్యంతుల వివాహాన్ని గురించి రాయండి?
5. భరతుని రాజ్యపాలన గురించి రాయండి?

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వ్యాకరణం

విభాగం 3

# 3.5. ఛందస్సు

పద్య, గేయాదులను వివరించేది ఛందస్సు. లయ ప్రాధాన్యత ఛందస్సులో అంతర్గతంగా ఉంటుంది. ఛందస్సు గణాల మూలంగా రూపకల్పన చేయబడింది. గణాలు గురు లఘువులని రెండు రకాలు.

**లఘువు గుర్తు** (I):- ఒక మాత్రా కాలంలో పలికే అక్షరం. హ్రస్వ అక్షరాలు లఘువులు.

ఉదా॥ అ, ఇ, ఉ, ఎ, క, గ, చ, ప, తృ మొ॥

**గురువు గుర్తు**(U):- రెండు మాత్రల కాలంలో పలికే అక్షరం. కింది వర్గానికి చెందిన అక్షరాలకు గురువులు వస్తాయి.

| | |
|---|---|
| దీర్ఘాక్షరాలు – ఆ, కా, శ్రీ | పొల్లు హల్లుతో కూడినవి – కిన్, నన్, నిన్ |
| వక్రతమాక్షరాలు – ఐ, ఔ, రై, పౌ | సంయుక్తాక్షరాలకు ముందుగలవి – భక్తి, విద్య |
| సున్న, విసర్గతో కూడినవి – అం, అః | ద్విత్వాక్షరాలకు ముందుగలవి – అన్న, అక్క |

**యతి** :- పద్య పాదాలలోని మొదటి అక్షరాన్ని 'యతి' అంటారు. ఈ యతికే వళి, విరతి, విశ్రాంతి, విరామం, విశ్రామం అనే పేర్లు గలవు. సాధారణంగా తెలుగులోని పద్యాలన్నింటికి 'యతి' ఉంటుంది. పద్యపాదంలోని మొదటి అక్షరానికి, నిర్ణీత అక్షరానికి గల మైత్రిని యతిమైత్రి అంటారు.

**ప్రాస**:- పద్యంలోని ప్రతి పాదంలోని రెండవ అక్షరాన్ని ప్రాసాక్షరం అంటారు. ప్రాసాక్షరానికి హల్లు ప్రాధాన్యం. ఉపజాతి పద్యాలలో ప్రాస నియమం లేదు.

**ఛందస్సు 3 రకాలు.**

1. వృత్తాలు 2. జాతులు 3. ఉపజాతులు

**I. వృత్తాలు** – నిసర్గ గణాలతో, అక్షర పరిమితి గల పాదాలతో ఏర్పడేవి వృత్తాలు. ఇవి మార్గ ఛందస్సుకు చెందినవి. సంస్కృతం నుండి తెలుగులోకి గ్రహించబడిన ఈ వృత్తాలకు యతిప్రాసలుంటాయి. ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూలం మొదలైనవి.

1. ఉత్పలమాల

అ) ప్రతి పద్యపాదానికి నాలుగు పాదాలుంటాయి.

ఆ) ప్రతిపాదంలో వరుసగా 'భ,ర,న,భ,భ,ర,వ' అనే గణాలుంటాయి.

ఇ) 10వ అక్షరం యతిమైత్రి కలిగుంటుంది.

ఈ) ప్రాస నియమం కలదు.

ఉ) ప్రతిపాదానికి 20 అక్షరాలుంటాయి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉదా॥

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| ఇష్టము | లైనవం | టకము | లిట్లుభు | జించియ | తండువా | ర్చిసం |
| భ | ర | న | భ | భ | ర | వ |

**యతిమైత్రి** :- 1 - 10 అక్షరాలైన 'ఇ - లి' లకు యతిమైత్రి చెల్లింది.

2. చంపకమాల

అ) ప్రతి పద్యపాదానికి నాలుగు పాదాలుంటాయి.

ఆ) ప్రతిపాదంలో వరుసగా 'న, జ, భ, జ, జ, జ, ర' అనే గణాలుంటాయి.

ఇ) 11వ అక్షరం యతిమైత్రి కలిగుంటుంది.

ఈ) ప్రాస నియమం కలదు.

ఉ) ప్రతి పాదానికి 21 అక్షరాలుంటాయి.

ఉదా॥

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| తలగ | డిగించి | ధౌతప | రిధాన | ముగట్టి | గనిచ్చి | లెస్సగా |
| న | జ | భ | జ | జ | జ | ర |

**యతిమైత్రి** :- 1 -11 అక్షరాలైన 'త - ధా' లకు యతిమైత్రి చెల్లింది.

3. శార్దూలం

అ) ప్రతి పద్యపాదానికి నాలుగు పాదాలుంటాయి.

ఆ) ప్రతిపాదంలో వరుసగా 'మ, స, జ, స, త, త, గ' అనే గణాలుంటాయి.

ఇ) 13వ అక్షరం యతిమైత్రి కలిగుంటుంది.

ఈ) ప్రాస నియమం కలదు.

ఉ) ప్రతి పాదానికి 19 అక్షరాలుంటాయి.

ఉదా॥

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| ప్రారంభిం | చినవే | దపాఠ | మునకున్ | బ్రత్యూహ | మౌనంచు | నో |
| మ | స | జ | స | త | త | గ |

**యతిమైత్రి** :- 1 -13 అక్షరాలైన 'ప్రా - బ్ర' అనే వాటికి యతిమైత్రి చెల్లింది.

4. మత్తేభం

అ) ప్రతి పద్యపాదానికి నాలుగు పాదాలుంటాయి.

ఆ) ప్రతిపాదంలో వరుసగా 'స, భ, ర, న, మ, య,వ' అనే గణాలుంటాయి.

ఇ) 14వ అక్షరం యతిమైత్రి కలిగుంటుంది.

ఈ) ప్రాస నియమం కలదు.

ఉ) ప్రతి పాదానికి 20 అక్షరాలుంటాయి.

ఉదా॥

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| ఎవరో | మోక్షము | నిచ్చువా | రలని | మీకేలా | వృథాభ్రాం | తిమీ |
| స | భ | ర | న | మ | య | వ |

**యతిమైత్రి** :- 1 - 14 అక్షరాలైన 'ఎ -కే' లకు యతిమైత్రి చెల్లింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

గేయం

# విభాగం 4

# 4.1. అఖండజ్యోతి

## అభ్యసన లక్ష్యాలు

- ఒక విజేత పుస్తకంలోని మిగతా గేయాలను తెలుసుకోవడం.
- అబ్దుల్ కలాం వ్యక్తిత్వాన్ని తెలుసుకోవడం.
- అబ్దుల్ కలాం కలలను సాకారం చేయాలని గుర్తించడం.



జీవితమే ఒక సందేశంగా వెలిగిన మనీషి అబ్దుల్ కలాం (15 అక్టోబర్ 1931 – 27 జూలై 2015). తన జీవిత కాలమంతా ఇతరుల మేలు కోరి వ్యవహరించిన మేధావి, శాస్త్రవేత్త, సున్నిత హృదయుడు అబ్దుల్ కలాం. వారి జీవితాచరణ ఈ తరానికి గొప్ప వ్యక్తిత్వవికాస పాఠం. వారి పట్టుదల, సాధించాలన్న తపన, కార్యశీలత నుంచి మనం ఎంతో నేర్చుకోవాలి. శోధించి సాధించిన మహనీయుడు కలాం. మన జాతి రత్నం. మానవ ప్రపంచం మీద వారు చూపిన మమత, ఆత్మీయత, ఆప్యాయతలు అపారం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

శాస్త్రసాంకేతిక రంగాల్లో భారతదేశ పురోగతి కోసం ఆయన చురుకైన పాత్రని పోషించారు. భారతదేశాన్ని ఒక వైజ్ఞానిక ప్రబలశక్తిగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను బలంగా ముందుకు తెచ్చారు. చదువు అవసరాన్ని నొక్కి చెప్పారు. పిల్లల పట్ల కలాం చూపిన ప్రేమాభిమానాలు అనుపమానం. అందువల్లనే దేశంలో ఏ నగరానికి వెళ్ళినప్పటికీ పిల్లల్ని కలిసేవారు. వారితో గడిపేవారు. వారిలో కొత్త ఉత్తేజాన్ని ప్రోది చేసేవారు.

ప్రేమికుడా
స్వాప్నికుడా
శ్రామికుడా
సైనికుడా
శాంతికాముకుడా
అనంతజీవనయానంలో
అంతరిక్షంలో
అద్భుతాలు సృష్టించినవాడా
సాదాసీదా ప్రయాణం మొదలుపెట్టి
అసాధ్యాలను సాధించి
సామాన్య మానవుల మనసుల్లో
తేనెగూడు కట్టినవాడా!
యువత కలల్లో సోనెలు
నింపినవాడా!
మేధస్సు అంతరిక్షంలో తిరుగుతున్నా
నేలవిడిచి సాము చెయ్యనివాడా
పదవులకు అలంకారమైనవాడా
పారదర్శకంగా బతికినవాడా
కలంపట్టి కవితల్లినవాడా
మనసువిప్పి మానవత్వం చల్లినవాడా
క్షిపణులు విసిరిన సైనికుడా
సంగీతం కురిపించిన వైణికుడా
మనిషిగా వెలిగినవాడా
మనుషుల్లో తిరిగినవాడా
స్ఫూర్తిగా నిలిచినవాడా

ఆర్తితో పలకరించినవాడా
నీటిబొట్టుగా పుట్టి
అలగా, కలగా
స్వప్నించి, సాధించి
ఆదర్శంగా నిలిచినవాడా
అందరి ఆమోదం పొందినవాడా
అందరికీ ప్రమోదం కలిగించినవాడా
అద్భుతమా! అబ్దుల్‌కలామా!
ఇహంలో పరాన్ని దర్శించినవాడా
సంపదలో నాస్తికుడా
పేదల ఆస్తికుడా
హృదయాన్ని నిమిరినవాడా
గుండెల్లో నిండినవాడా
తాపంలేనివాడా
కోపంరానివాడా
భూగోళంలో అజాత శత్రువా
ఖగోళంలో విజేత మిత్రువా
మరణించి జీవించినవాడా
జీవించి మరణించినవాడా
అద్భుతాలు సృష్టించినవాడా
మాన్యుడా
అసామాన్యుడా
భరతావనిలో వెలిగిన అఖండ జ్యోతీ
అద్భుతమా! అబ్దుల్‌కలామా!



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| క్షిపణి | = | ఆయుధం, | ప్రమోదం | = | సంతోషం, |
| వైణికుడు | = | వీణవాయించేవాడు, | స్వప్నం | = | కల, |
| ఇహం | = | ఈ లోకం, | సోనెలు | = | మంచు, |
| విజేత | = | గెలిచినవాడు, | తేనె | = | మకరందం. |

## ప్రశ్నలు

1. అబ్దుల్ కలాం ఎలాంటివాడు?
2. అబ్దుల్ కలాం గుణగణాలెటువంటివి?
3. అబ్దుల్ కలాం సాధించినవి ఏమిటి?
4. అబ్దుల్ కలాం ఆదర్శాలేవి?

## సంధులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. అలంకారము | + | ఐనవాడు | = | అలంకారమైనవాడు | – | ఉత్త్వసంధి |
| 2. కవితలు | + | అల్లిన | = | కవితలల్లిన | – | ఉత్త్వసంధి |

## సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. అజాతశత్రువు | = | శత్రువులేనివాడు | – | నఞ్ తత్పురుష సమాసం |
| 2. అసాధ్యం | = | సాధ్యం కానిది | – | నఞ్ తత్పురుష సమాసం |
| 3. జీవనయానం | = | జీవితమనెడి ప్రయాణం | – | రూపక సమాసం |
| 4. అఖండజ్యోతి | = | అఖండమైన జ్యోతి | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |

## పర్యాయ పదాలు

| | | |
|---|---|---|
| 1. సంపద | = | ఐశ్వర్యం, ఆస్తి, సౌభాగ్యం |
| 2. ప్రమోదం | = | సంతోషం, ఆనందం, |
| 3. హృదయం | = | ఎద, మనస్సు |
| 4. మాన్యుడు | = | పూజ్యనీయుడు, గౌరవనీయుడు |

**విద్యార్థులకు సూచన**

1. అబ్దుల్ కలాం గురించి తెలుసుకోండి

**ఉపాధ్యాయులకు సూచన**

1. అబ్దుల్ కలాం సాధించిన విజయాలను గురించి విద్యార్థులకు తెలియజేయండి

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

పద్యభాగం

విభాగం 4

# 4.2. అవివేకం

- మంచన

## అభ్యసన లక్ష్యాలు

- మంచన కవిని గురించి తెలుసుకోవడం.
- ఏ పనినైనా వివేకంతో చేయాలని తెలుసుకోవడం.
- ప్రాచీన కవుల కవితా వైభవాన్ని తెలుసుకోవడం.



## కవి పరిచయం

మంచన కవి 14వ శతాబ్దికి చెందినవారు. కేయూరబాహుచరిత్రం అనే కావ్యాన్ని రచించారు. దీనిని నందూరి గుండయామాత్యునికి అంకితమిచ్చారు.. రాజశేఖర కవి సంస్కృతంలో రచించిన "విద్ధసాల భంజిక" అనే నాటకాన్ని అనుసరించి ఈ గ్రంథం రచించారు. ఆ కావ్యంలోని పేర్లను తన కావ్యంలో మార్చారు. పంచతంత్రంలోని కథలలాంటి వాటిని అనేకం ఈ కావ్యంలో కలిపారు. మంచన సరళమైన కథన శైలిలో కవిత్వాన్ని రాశారు. క్లిష్టాన్వయాలు ఇతని రచనలో లేవు. దీర్ఘ సమాసాలు లేవు. మంచన రచన మనోరంజకంగా ఉంటుంది. ప్రస్తుత పాఠ్యభాగం మంచన రాసిన కేయూరబాహుచరిత్రలోని ద్వితీయాశ్వాసం నుండి గ్రహించబడింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**సందర్భం:** మేలుపొంది కూడా అభాగ్యులు (వివేకహీనులు) ఫలాన్ని పొందలేరు.

1. కం. గర్గుడను భక్తు డొకరుడు
దుర్గారాధనముఁ బెక్కు దొసఁగల ఁబడుచున్
దుర్గాటవిలోఁ జేయని
రర్గళగతిఁ దనుఁజూచి యాయాంబికయున్

2. కం. వరమడుగు మనిన ఁమొకుచు
సరభసమగు కాంక్షతోడ సంజీవని ని
ర్భర కరుణ న్నా కొఁసగుము
పరమేశ్వరి యనినఁ గొన్ని పచ్చ యాకుల్

3. చం. తలచిన మాత్ర నాత్మకర తామరసంబున నున్న వాని ని
మ్ములఁ గృపనేసి వీని రసముం బయిపైఁ జిలికింపఁగా శవ
మ్ములకును బ్రాణముల్ గలిగి ముందటి రూపము వచ్చి తేజముం
బలమును జెంది పూర్వగుణ భంగిఁ జరించుట కల్గు నెల్లడన్

4. కం. ఎండవు తఱుఁగ వనుచునిడి
చండిక పొడగానరాక చనుటయు మదిలో
నిండిన సంతసమున వి
ప్రుండవి కొని యాత్మపురము పొంత నొకరుడన్

5. చం. చనునెడ నిర్మనుష్యమగు చక్కటి నప్పెనుగాన నెండి పో
యిన యొక పుండరీక శవ మీరము వెల్పుల నున్నఁ జేరఁగాఁ
జని తన కన్న యౌషధము శక్తి నిజంబుగఁ జూడ నెంచి చే
త నలఁచి యాకులం బసరు దానిపయింబిడిచెం గు బుద్ధియై

6. చం. * పిడిచిన నేమి చెప్ప నతిభీకర దుస్సహా పుండరీక మ
ప్పుడు తన నిద్ర మేల్కొనిన పోలిక మ్రోఁగుచు బిట్టు లేచి య
వ్వెడఁగగు విప్రుఁగూయిడగఁ వ్రేసి మృతుం బొనరించి మ్రింగె మే
ల్వడసియు బుద్ధిచాలని యభాగ్యులు తత్ఫల మందనేర్తురే?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

7.కం. * మతియ కళాకృషి బీజము
మతియ తన పల ప్రద క్షమాజము తలంచన్
మతియ చెలి మతియ చుట్టము
మతిహీనులు చూడ మొఱడ మ్రాంకులు ధాత్రిన్

## తాత్పర్యాలు

1. ప్రవేశింప శక్యంగాని ఒక అడవిలో గర్గుడు అనే భక్తుడు అనేక విఘ్నాలను ఎదుర్కొంటూ దుర్గను ఆరాధించాడు.
2. ఆమె ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంది. అతడు ఆమెకు నమస్కరించి పరమేశ్వరి! దయతో సంజీవని ఇమ్మన్నాడు.
3. ఆమె తలచగానే చేతిలోకి వచ్చిన కొన్ని పచ్చటి ఆకులను ఇచ్చింది. వీటి రసం శవాలపై చల్లితే వాటికి ప్రాణాలు వచ్చి, పూర్వ రూపం, తేజస్సు, బలం పొంది పూర్వంలాగా ఉంటాయని చెప్పిండి.
4. ఈ ఆకులు ఎండవు, తరగవు అంటూ ఇచ్చి ఆమె అదృశ్యమైంది. ఆ విప్రుడు వాటిని తీసుకుని సంతోషంతో తన నగర సమీపానికి ఒక్కడే వెళుతున్నాడు.
5. అలా వెళుతుండగా నిర్మానుష్యమైన అడవిలో ఒక పొదరింటి వెలుపల పెద్దపులి శవం కనిపించింది. ఔషధ శక్తి పరీక్షింప దలచి, దాన్ని సమీపించి, ఆకులను నలిపి పసరు దానిపై పిండాడు.
6. అలా పిండగా ఆ పులి నిద్రలేచినట్లుగా పెద్దగా అరుస్తూ లేచి అతడిని చంపి తినేసింది. మేలు పొందికూడా అభాగ్యులు ఆ ఫలాన్ని పొందలేక పోయారు కదా!
7. వివేకమే కళాకృషికి బీజం. వివేకమే తనకు ఫలాల్ని ఇచ్చే వృక్షం. వివేకమే స్నేహితుడు. వివేకమే చుట్టం. వివేకహీనుడు ఎండిన మానువంటివాడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| దొసగులు | = | పదలు, | నిరర్గళగతి | = | అడ్డులేని విధంగా, |
| సరభసం | = | వేగముతో కూడిన, | ఆత్మ | = | తన, |
| కరతామరసం | = | పద్మంలాంటి చేయి, | పొడకానరాక | = | రూపు కనబడకుండా, |
| పొంత | = | సమీపాన, | ఈరం | = | పొదరిల్లు, |
| పిడుచు | = | పిండు, | పుండరీకం | = | పులి, |
| మతి | = | బుద్ధి, | క్షమాజం | = | చెట్టు |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ప్రశ్నలు

1. గర్గునకు సంజీవని ఎలా లభించింది?
2. సంజీవని ఇస్తూ దుర్గాదేవి గర్గునితో ఏమంది?
3. గర్గుడు సంజీవనిని ఉపయోగించి ఏంచేశాడు?
4. ఈ పాఠం ద్వారా కవి మనకు చెప్పదలచుకున్నది ఏమిటి?

## పర్యాయ పదాలు

1. అడవి – అటవి, అరణ్యం, కాన
2. మతి – బుద్ధి, తెలివి, జ్ఞానం
3. ధాత్రి – భూమి, వసుధ, ధరణి

## నానార్థాలు

1. పుండరీకం – తెల్లతామర, పెద్దపులి, తియ్యని మామిడి
2. గుణం – స్వభావం, వీర్యం, యశం
3. ధర్మం – స్వభావం, ధానం

## ప్రకృతి – వికృతి

1. భక్తి – బత్తి
2. పుణ్యం – పున్నెం
3. గుణం – గొనం

## సంధులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. వెడగు | + | అగు | = | వెడగగు | – | ఉకారసంధి |
| 2. విప్రుడు | + | ఒకరుడు | = | విప్రుడొకరుడు | – | ఉకారసంధి |
| 3. ప్రతి | + | అక్షం | = | ప్రత్యక్షం | – | యణాదేశసంధి |
| 4. గురు | + | ఉపదేశం | = | గురూపదేశం | – | సవర్ణదీర్ఘసంధి |

## సమాసాలు

1. ఘోరవనం – ఘోరమైన వనం – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net

2. దైవకృతం – దైవంచేత కృతం – తృతీయా తత్పురుష సమాసం

3. మతిహీనుడు – మతియందు హీనుడు – సప్తమీ తత్పురుష సమాసం

## వ్యుత్పత్త్యర్థాలు

1. అనిమిషులు – రెప్పపాటు లేనివారు (దేవతలు)
2. దివిజులు – స్వర్గాన పుట్టినవారు (దేవతలు)

## కింది ఖాళీలను పూరించండి.

1. పరమేశ్వరి యనిన ________ యాకుల్
2. ఆకులు పసరు దానిపై పిండెను ________ మై
3. ________ కళాకృషి బీజము
4. మతిహీనులు చూడ ________ ధాత్రిన్

### విద్యార్థులకు సూచనలు

1. చివరి రెండు పద్యాలను కంఠస్థం చేయండి.
2. ఈ కథ ద్వారా కవి చెప్పిన తీరును మీ మిత్రులతో చర్చించండి.

### ఉపాధ్యాయులకు సూచనలు

1. బుద్ధిహీనతకు సంబంధించిన పంచతంత్ర కథలను చెప్పండి.
2. ఈ పాఠంలోని భక్తి, మతిహీనత వంటి భావాలను గురించి విద్యార్థులకు వివరించండి.

## ప్రణాళికా పని

"కష్టపెట్టబోకు కన్నతల్లి మనసు, నష్టపెట్టబోకు నాన్నపనులు" వంటి పద్యాలు "అమ్మను మించిన దైవం లేదు" వంటి సూక్తులు కొన్నింటిని సేకరించి తరగతిలో ప్రదర్శించండి.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

విభాగం 4

# 4.3. అంతరిక్షరంగం

## అభ్యసన లక్ష్యాలు

- భారతీయ సాంకేతికతను గురించి తెలుసుకోవడం.
- అంతరిక్ష శాస్త్రవేత్తలను గురించి తెలుసుకోవడం.
- భారత అంతరిక్ష పరిశోధనల గురించి తెలుసుకోవడం



మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పూర్తి అయింది. 7 దశాబ్దాల కాలంలో మనదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోగతిని సాధించింది. ఇక అంతరిక్షరంగంలో సాధించిన విజయాలకు కొదవలేదు. అంతరిక్ష పరిశోధనల్లో, అద్భుతమైన ఆవిష్కరణలతో ప్రపంచదేశాలకు ధీటుగా మన భారతదేశం సత్తాచాటుతుంది. దేశరక్షణకే కాకుండా దేశ ఆర్థికవ్యవస్థకు, అంతర్జాతీయంగా రాణించడానికి అంతరిక్ష ప్రయోగాలు ఎంతో అవసరం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

చరిత్రలో మొదటిసారి బ్రిటీష్ సైన్యం పైన టిప్పుసుల్తాన్ రాకెట్లను ప్రయోగించాడు. 1804 సమయంలో బ్రిటిషర్లతో జరిగిన మైసూర్ యుద్ధంలో తొలిసారి మనదేశంలో రాకెట్ ప్రయోగం జరిగింది.

1957లో రష్యా మొట్టమొదటిసారి శాటిలైట్ అయిన స్పుత్నిక్ ప్రయోగించినపుడు శాటిలైట్ యొక్క ఆవశ్యకతను భారత అంతరిక్ష పితామహునిగా చెప్పబడే విక్రంసారాభాయ్ అప్పటి ప్రధానమంత్రి అయిన నెహ్రూగార్కి వివరించి, భారత అణుశక్తి పితామహునిగా పేరుగాంచిన 'హూమీ బాబా' పర్యవేక్షణలో 1962 లో " భారత జాతీయ అంతరిక్ష పరిశోధన శాఖ"Indian National Committee for space Research – (INCOSPAR) ను ఏర్పాటు చేశారు. 1969 లో "ఇన్‌కోస్పార్ (INCOSPAR ) "భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ" Indian space Research organization (ISRO)గా రూపొందింది.'ఇస్రో' గా ప్రసిద్ధమైన ఈ సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై ప్రపంచంలోని ప్రముఖ అంతరిక్షరంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగుళూరులో ఉంది. ఇస్రో మొదటి చైర్మన్ డా॥ విక్రంసారాభాయ్.

## శాటిలైట్

శాటిలైట్ అనగా ఉపగ్రహం. ఒక గ్రహం చుట్టూ నిర్థిష్టకక్ష్యలో తన చుట్టూ తాను తిరిగేది. ఈ శాటిలైట్లలో కొన్ని సహజమైనవి. కొన్ని మానవులచే తయారుచేయబడినవి. అంటే కృత్రిమ ఉపగ్రహాలన్నమాట. ఉదాహరణకు చంద్రుడు భూమికి ఉన్న ఒకే ఒక సహజ సిద్ధమైన ఉపగ్రహం. చంద్రుడే గాక మనుష్యులచే చేయబడ్డ కృత్రిమ ఉపగ్రహాలు ఖగోళంలో ఎన్నో తిరుగుతున్నాయి.

## ఉపగ్రహాలు

INSAT లేదా "భారత ఉపగ్రహ వ్యవస్థ Indian National Satellite System. అనేది సమాచారం, వాతావరణం, దూరదర్శన్ ప్రసారాలు మొదలైన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారుచేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో ప్రారంభమైన ఇన్‌శాట్, ఆసియా- ఫసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ఇందులోని ఉపగ్రహాలన్నీ విదేశీ సంస్థల సహకారంతో నిర్మించారు. INSAT-2 సిరీస్ ఉపగ్రహాలన్నీ భారతదేశంలో చేయబడ్డాయి.

## ఉపగ్రహవాహక నౌకలు

విక్రం సారాభాయ్ కేవలం ఉపగ్రహాలను తయారుచేయడమే కాకుండా, వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించి ఉపగ్రహ వాహకనౌకల రూపకల్పనను మొదలుపెట్టాడు. అలా తయారైనదే "శాటిలైట్ లాంచ్ వెహికల్" (SLV). ఇది భారత మొదటితరం ప్రయోగవాహన నౌక. ఇస్రో తయారుచేసిన పూర్తిస్థాయి ఉపగ్రహానికి భారతదేశ గణిత మరియు ఖగోళశాస్త్రవేత్త అయిన 'ఆర్యభట్టు' పేరును పెట్టారు. భారతదేశం మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న రష్యా సహకారంతో ప్రయోగించారు.

1979 లో శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగించిన రెండవదశ ఉపగ్రహాలు విజయవంతం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

కాలేదు. అందులోని లోపాలను సరిదిద్ది 1980లో విజయవంతంగా ప్రయోగించిన SLV తో రోహిణి-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. ఇది భారతదేశం నుండి ప్రయోగించిన మొదటి ఉపగ్రహంగా చరిత్రలో నిలిచిపోయింది.

SLV విజయంతో రాబోవు కాలంలో ఉపయోగించడానికి వీలుగా శాస్త్రవేత్తలు Polor Satellite Launch Vechile (PSLV) నిర్మాణాన్ని చేపట్టారు. ఇది మూడవతరం ప్రయోగవాహక నౌక. దీనిలో భాగంగా పరీక్షలను నిర్వహించడానికి Augmented Satellite Launch Vehicle (ASLV) ను నిర్మించారు. 1987 మరియు 1988 లో చేసిన ASLV రెండు ప్రయోగాలు విఫలమయినప్పటికీ PSLV ఉపయోగపడే ఎన్నో విషయాలను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. చివరకు 1992లో ASLV ప్రయోగం విజయవతమైంది. 1993లో PSLV ప్రయోగం విఫలమైనా 1994లో చేసిన PSLV ప్రయోగం విజయవంతంమైంది. అప్పటినుండి భారత ఉపగ్రహాలకు PSLV స్థిరమైన వేదికగా నిలిచింది. రక్షణ, విద్య, వ్యవసాయాలకు అవసరమైన పరిజ్ఞానానికి ఆధారమైంది.

2001 లో మరింత శక్తి సామర్థ్యాలు కలిగిన GSLV నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. "Geosynchronous Satellite Launch Vehicle ఇది నాలుగోతరం ప్రయోగవాహక నౌక. దీనిద్వారా INSAT సిరీస్ ఉపగ్రహాలను ప్రయోగిస్తారు.

**ఇస్రో ఘనత:**

ఇస్రో ప్రయోగాలకు తిరుగులేని బ్రహ్మాస్త్రం PSLV. వాణిజ్యపరమైన ప్రయోగాల్లో అగ్రస్థానంలో వెలుగొందుతూ బహుళ ప్రయోజనకారిగా ఇది పేరుపొందింది. శ్రీహరికోట రాకెట్ కేంద్రం నుండి జరిగిన 61 ప్రయోగాల్లో 41 ప్రయోగాలు PSLV ద్వారానే ప్రయోగింపబడ్డాయి. వాటిలో రెండు మాత్రమే విఫలమయ్యాయి. ఇస్రో వాణిజ్యపరంగా PSLV ద్వారా ఆదాయాన్ని గడిస్తోంది.

ఇస్రో తన ప్రస్థానంలో మైలురాళ్ళుగా నిలిచిన "చంద్రయాన్-1" ఉపగ్రహాన్ని 2008 వ సంవత్సరం అక్టోబర్ 22 న PSLV–C11 నౌకను ఉపయోగించి ప్రయోగించారు. అంగారకునిపై భారతదేశ ప్రయోగం "మంగళయాన్ (మార్స్ ఆర్బి టర్ మిషన్") 2013 నవంబరు 5 న "PSLV- C25(XL) నౌకద్వారా ప్రయోగించారు. 2017 వ సంవత్సరం ఫిబ్రవరి 15 న శ్రీహరికోటలోని షార్ నుండి PSLV – C37 ద్వారా ఒకేసారి 104 ఉపగ్రహాలను పంపి మరో అరుదైన ఘనతను సాధించింది. అందులో భారత్‌కు చెందినవి మూడు మాత్రమే. మిగతావన్నీ విదేశాలవే. ఇది భారత అంతరిక్ష రంగంలో మైలురాయి. అమెరికా, ఇజ్రాయిల్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, కజికిస్థాన్ మున్నగు దేశాలు మన సాంకేతిక సాయం తీసుకుంటున్నాయి. అపార అనుభవం, అత్యంత తక్కువ ఖర్చుతో సేవలు అందించడం ఇస్రో ప్రత్యేకత.

భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఇస్రో – నాసాకు ధీటుగా ఎన్నో అద్భుత ఆవిష్కరణలకు, ప్రయోగాలకు కేంద్రబిందువయింది. ఇస్రో శాస్త్రవేత్తల కృషితో నేడు మనదేశం ఇతరదేశాల శాటిలైట్స్‌ను కూడా అంతరిక్షంలో నిర్ణీత కక్ష్యలో చేర్చగలుగుతుంది. మానవాళికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే ఇప్పుడు ప్రపంచం దృష్టి అంతా ఇస్రో పైనే ఉంది.

భారత కీర్తి పతాకాలను అంతరిక్ష వేదికగా ప్రపంచానికి చాటుతున్న ఇస్రో వెనుక ఎంతోమంది



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

శాస్త్రవేత్తల అవిరళ కృషి ఉంది. ఇస్రోకు ఇప్పటి వరకు నేతృత్వం వహించిన అతిరథ మహారథులు వీరే.

| | | | |
|---|---|---|---|
| 1. డాక్టర్. విక్రమ్ సారాభాయ్ | - 1963 | - 1972 | - 9 సంవత్సరాలు |
| 2. డాక్టర్. ఎం.జి.కె. మీనన్ | - 1972 | - 1972 | - 9 నెలలు |
| 3. డాక్టర్ సతీష్ ధావన్ | - 1972 | - 1984 | - 12 సంవత్సరాలు |
| 4. డాక్టర్. యు.ఆర్.రావు | - 1984 | - 1994 | - 10 సంవత్సరాలు |
| 5. డాక్టర్. కస్తూరి రంగన్ | - 1994 | - 2003 | - 9 సంవత్సరాలు |
| 6. డాక్టర్. జి.మాధవన్ నాయర్ | - 2003 | - 2009 | - 6 సంవత్సరాలు |
| 7.డాక్టర్. కె. రాధాకృష్ణన్ | - 2009 | - 2014 | - 5 సంవత్సరాలు |
| 8.డాక్టర్. శైలేష్ నాయక్ | - 2015 ( జనవరి1 | - 2015 - జనవరి 12) | - 12 రోజులు |
| 9. డాక్టర్. ఎ.ఎస్. కిరణ్‌కుమార్ | - 2015 | - 2018 | - 3 సంవత్సరాలు |
| 10. డాక్టర్.కె. శివన్ | - 2018 | - కొనసాగుతున్నారు | |

### ఇస్రో అనుబంధ సంస్థలు కొన్ని

1. విక్రం సారాభాయ్ అంతరిక్ష కేంద్రం (VSSC) తిరువనంతపురం
2. లిక్విడ్ ప్రోపల్షన్ సిస్టమ్ సెంటర్ (LPSC) తిరువనంతపురం
3. సతీష్ ధావన్ అంతరిక్షకేంద్రం (SDSC) - SHAR శ్రీహరికోట
4. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (NRSC) హైదరాబాదు
5. మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ (MCF) హాసన్, కర్నాటక
6. స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ (SAC) అహ్మదాబాద్
7. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (IIRS) డెహ్రాడూన్
8. ఇస్రో శాటిలైట్ సెంటర్ (ISAC) బెంగళూరు

భారత అంతరిక్ష పరిశోధనలకు పెట్టుబడి పెడితే, సామాన్య మానవుడికి మరోవిధంగా లభించలేనంతగా శాస్త్రసాంకేతిక పరిశోధనలు అభివృద్ధి ఫలాలందిస్తాయని భారత అంతరిక్ష పరిశోధనా పితామహుడు, శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ అన్నమాటలను నిజంచేస్తూ భారతదేశం అంతరిక్ష పరిశోధనల్లో నాసాకు ధీటుగా ద్విగ్విజయంగా సాగిపోతుంది.

### ఉపగ్రహాల వల్ల ప్రయోజనాలు:

ఉపగ్రహాల వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. (INSAT) మొదటి తరం ఉపగ్రహ సేవలను టెలికమ్యూనికేషన్ రంగంలో, టెలివిజన్ ప్రసారాలలో, ఆకాశవాణి ప్రసారాలలో, వాతావరణ సమాచారాలలో వినియోగించారు.

- GPS ద్వారా ఉన్న ప్రదేశాన్ని గుర్తించడం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

- వేగవంతమైన కమ్యూనికేషన్
- ఇంటర్నెట్ ద్వారా ప్రపంచం మొత్తం ఏకమై ఉండడం
- సైనిక గూఢాచారాన్ని సేకరించటం, నౌకలు మరియు విమానాల సంకేతాలను అందుకోవడం మొదలైన వాటికి ఉపయోగపడుతుంది.
- టెలివిజన్ సంకేతాలను, ఫోన్ సంకేతాలను నేరుగా పంపుతుంది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| పేరుగాంచిన | = | పేరుపొందిన, |
| ప్రసిద్ధమైన | = | ఖ్యాతిచెందిన, |
| యుద్ధం | = | రణం, |
| బ్రిటీషర్లు | = | తెల్లవారు, |
| లక్ష్యం | = | గమ్యం, |
| పర్యవేక్షణలో | = | ఆధ్వర్యంలో, |
| అగ్రస్థానం | = | మొదటిస్థానం, |
| అవిరళకృషి | = | నిరంతరమైన కృషి |

### ప్రశ్నలు

1. భారతదేశంలో మొదటి ఉపగ్రహం పేరేమిటి?
2. ఇస్రో అనగానేమి? అది ఎప్పుడు స్థాపించబడింది?
3. ఇస్రో అనుబంధ సంస్థలు కొన్నింటిని పేర్కొనండి?
4. “మంగళయాన్” ను ఎప్పుడు ప్రయోగించారు?
5. SLV, PSLV, ASLV, GSLV అనగానేమి?
6. చరిత్రలో మొదటిసారి రాకెట్ ప్రయోగం ఎప్పుడు జరిగింది?
7. శాటిలైట్ అనగానేమి?
8. శాటిలైట్ వల్ల ఉపయోగాలు రాయండి?
9. ‘ఇస్రో’ ఖ్యాతిని గురించి రాయండి?
10. చంద్రయాన్ – 1 ఉపగ్రహాన్ని ఎప్పుడు ప్రయోగించారు?
11. భారతదేశంలో జరిగిన అంతరిక్ష పరిశోధనలను గూర్చి రాయండి?



www.Padasalai.Net

Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## సంక్షిప్తరూపాలు

1. ISRO – Indian Space Research Organization భారత అంతరిక్ష పరిశోధన సంస్థ
2. INCOSPAR – Indian National Committee for Space Research భారత జాతీయ అంతరిక్ష పరిశోధన శాఖ
3. SLV – Satellite Launch Vehicle ఉపగ్రహవాహక నౌక
4. PSLV – Polar Satellite Launch Vehicle పోలార్ ఉపగ్రహవాహక నౌక
5. ASLV – Augmented Satellite Launch Vehicle సంవర్ధిత ఉపగ్రహవాహక నౌక
6. GSLV- Geosynchronous satellite Launch Vehicle భూ అనువర్తిత ఉపగ్రహ ప్రయోగ వాహనం
7. IRNSS –Indian Regional Navigation Satellite System భారతీయ ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహవ్యవస్థ
8. INSAT – Indian National Satellite System భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ

## సంధులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. ప్రతి | + | ఏక | = | ప్రత్యేక | – | యణాదేశసంధి |
| 2. అతి | + | అంత | = | అత్యంత | – | యణాదేశసంధి |
| 3. దేశ | + | అభివృద్ధి | = | దేశాభివృద్ధి | – | సవర్ణదీర్ఘసంధి |

## సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. నిరంతరకృషి | - | నిరంతరమైన కృషి | - | విశేషణ పూర్వపద కర్మధారయసమాసం |
| 2. శక్తిసామర్థ్యాలు | - | శక్తియును, సామర్థ్యమును | - | ద్వంద్వ సమాసం |
| 3. దశాబ్దం | - | పది అను సంఖ్య గల సంవత్సరాలు | - | ద్విగు సమాసం |

## పర్యాయ పదాలు

1. ఖ్యాతి - ఘనత, కీర్తి, ప్రతిష్ట
2. చంద్రుడు - శశాంకుడు, ఱేడు, నెలరాజు
3. యుద్ధం - రణం, సంగ్రామం, జగడం

## జతపరచండి

1. ఆర్యభట్ట - 1957
2. మంగళయాన్ - 1975

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. చంద్రయాన్-1 - 1969
4. ISRO - 2008
5. స్ఫుత్నిక్ - 2013

## కింది ఖాళీలను పూరించండి.

1. విక్రంసారాభాయ్ __________ కు మొదటి ఛైర్మన్
2. ఇస్రో __________ సంవత్సరములో GSLV నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.
3. సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ __________ లో వుంది.
4. ఇస్రో ప్రధాన కార్యాలయం __________ లో ఉంది.
5. GSLV భారతదేశ __________ ప్రయోగ వాహక నౌక
6. స్పేస్ అప్లికేషన్ సెంటర్ __________ లో ఉంది
7. __________ భారత అణుశక్తి పితామహునిగా పేర్కొంటారు.

### విద్యార్థులకు సూచన

1. అంతరిక్షాల ప్రయోగం - ప్రయోజనాలను తెలిపే పుస్తకాలను చదవండి

### ఉపాధ్యాయులకు సూచన

1. అంతరిక్ష పరిశోధనలు గావించెడి శాస్త్రవేత్తలను కొందరిని విద్యార్థులకు పరిచయం చేయండి

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

# విభాగం 4

# 4.4. విజ్ఞాన శాస్త్రవేత్తలు - వైజ్ఞానిక సేవలు

## అభ్యసన లక్ష్యాలు

- విజ్ఞాన రంగంలో నూతన ఆవిష్కరణలను గురించి తెలుసుకోవడం.
- వివిధ రంగాలలో శాస్త్రవేత్తలను గురించి తెలుసుకోవడం









రాతియుగం నాటి మనిషికి అణుయుగంలోని మనకు ఎంతో తేడా ఉంది. ఈనాడు ఎన్నోసాధనాలు, పరికరాలు, యంత్రాలు మనకి అందుబాటులో ఉన్నాయి. వీటివల్ల మానవుని జీవనశైలి సులభతరమైంది. ఇంకా అత్యంత ఆధునికమైన సాధనాలు కావాలని ఆరాటపడుతున్నాం. మనం ఇంత సుఖంగా జీవించడానికి ప్రధానకారకులు ఎవరోతెలుసా? వాళ్లే విజ్ఞాన శాస్త్రవేత్తలు.

అయితే క్రీ.పూ. 500 సంవత్సరాల నుండి మనదేశంలోను, గ్రీకుదేశంలోను శాస్త్రజ్ఞులు ఉండేవాళ్లు. ఆనాడు మూఢనమ్మకాలు ప్రబలంగా ఉండటం వల్ల శాస్త్రజ్ఞులు చెప్పిన సత్యాన్ని ప్రజలు విశ్వసించలేకపోయారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

దాదాపు క్రీ.శ.15వ శతాబ్దం వరకు శాస్త్రజ్ఞుల మాటలకు విలువ లేకుండా పోయింది. ఈ కాలాన్ని అంధయుగం అంటారు.

16వ శతాబ్దం తరువాత శాస్త్రజ్ఞులు ధైర్యంతో ముందుకు వచ్చారు. గుడ్డినమ్మకాలను ఎదుర్కొన్నారు. నిరంతర పరిశీలన, పరిశోధన, కార్యదీక్ష, సమయస్ఫూర్తి, శాస్త్రజ్ఞులకు ఊపిరిగా నిలిచాయి. వాళ్ల సత్యాన్వేషణ పద్ధతి శాస్త్రజ్ఞానానికి ప్రాణాధారం అయింది. ఫలితంగా ఎన్నో వినూత్న విషయాలు కనుగొన్నారు.

జర్మనీ దేశస్తుడు (1397 - 1468) జాన్ గూటన్‌బర్గ్ ఆలోచనలకు ప్రతిరూపమే అచ్చుయంత్రం. శాస్త్రీయ విజ్ఞానం గ్రంథస్థం చేయటం అచ్చుయంత్రంతో సులభమైంది. మనకు కంటికి కనబడని సూక్ష్మజీవులు ఎన్నో ఉన్నాయి. నెదర్లాండు దేశీయుడు జకారియస్ జాన్సన్ 1590లో సూక్ష్మదర్శినిని కనుగొన్నాడు. దాని సహాయంతో లీవెన్ హుక్ (నెదర్లాండ్) క్రీ.శ.1653 సంవత్సరంలో సాధారణ కంటికి కనబడని ప్రోటోజోవ వర్గజీవుల్ని కనుగొన్నారు. దీనితో సూక్ష్మజీవుల వలన కలిగే జబ్బులను వాటికి విరుగుడు కనిపెట్టడానికి వీలు కలిగింది.

19 వ శతాబ్దంలోని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్‌కోచ్ క్షయ, కలరా క్రిములను వాటి రోగ లక్షణాలను, నివారణలను తెలిపాడు. ఇది జీవకణాలను, సూక్ష్మజీవులను కణాంగ భాగాలను 10వేల రెట్లు ఎక్కువ చేసి చూపుతుంది. దీనితో ఫోటోగ్రాఫ్స్ (ఛాయచిత్రాలు) తీయటానికి అవకాశం కలిగింది.

ఫ్రాన్స్‌కి చెందిన లూయీపాశ్చర్ క్రీ.శ. 1885లో కుక్క కాటుకు నాటువైద్యానికి బదులుగా శాస్త్రీయపద్ధతిలో రెబీస్ మందును కనిపెట్టాడు.పాలను శుద్ధిచేయు విధానం (పాశ్చరైజేషన్) కనుగొన్నాడు. సూక్ష్మజీవులు ద్రాక్షారసాన్ని పులియునట్లు చేస్తాయని నిరూపించాడు. అంటువ్యాధులకు కారణం సూక్ష్మజీవులని క్రిమి సిద్ధాంతాన్ని ప్రకటించాడు.

ఇంగ్లాడ్ దేశీయుడు విలియం హార్వే గుండె పనిచేయటానికి రక్తప్రసరణం ముఖ్యమని ప్రయోగపూర్వకంగా చెప్పాడు. తర్వాత ఇటలీ దేశస్థుడు మెర్సిల్లో మాల్పిజీ గుండెకు రక్తం అందే విధానాన్ని కనుగొన్నాడు.

## భారతీయ శాస్త్రవేత్తలు

మనదేశంలో ధన్వంతరి, శుశ్రుతుడు, చరకుడు, ఆర్యభట్టు, నాగార్జునుడు మొదలైన ప్రాచీన శాస్త్రజ్ఞులు వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా చలామణి అయ్యారు. ఆచార్య నాగార్జునుడు రసాయన శాస్త్రంలో రసవాద సిద్ధాంతాన్ని ప్రకటించాడు. ఆర్యభట్టు ఖగోళశాస్త్ర విషయాలు పేర్కొన్నాడు.

డా॥.హెచ్. జహంగీర్ బాబా, డా॥.సుబ్రమణ్య చంద్రశేఖర్, విక్రం సారాభాయి, జె.సి.బోసు, ఎం.ఎస్.స్వామినాథన్, సి.వి.రామన్, ఆచార్య.పి.సి.రె మొదలగు వారు నవీన విజ్ఞాన శాస్త్రవేత్తలుగా గుర్తింపుపొందారు.

నవీనులలో జగదీశ్ చంద్రబోస్ మొక్కలపై అనేక పరిశోధనలు జరిపి వాటికి ప్రాణం ఉందన్నాడు. అంతేకాక అవి వివిధ భావాలను వ్యక్తం చేస్తాయని చెప్పారు. ఆ మొక్కల పెరుగుదల గుర్తించే క్రెస్కోగ్రాఫ్‌ను కనుగొన్నాడు.

సర్ సి.వి.రామన్ కాంతిపై ప్రయోగాలు చేసి రామన్ ఎఫెక్ట్‌ను ప్రకటించి నోబుల్ బహుమతి పొందారు. ఆచార్య పి.సి.రె నత్రితముల (NITRITES) మీద పరిశోధనలు సాగించాడు. మేఘనాథ్ సాహా ఉష్ణ అయనీకరణ సిద్ధాంతం ప్రకటించాడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఈనాడు ప్రపంచ జనాభాకు తగినంత ఆహార పదార్థాల ఉత్పత్తి జరగటంలేదు. కావున అనేక దేశాలు ఆహార కొరతను ఎదుర్కొంటున్నాయి. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎమ్.ఎస్.స్వామినాథన్ గారు సంకర జాతి వంగడాలను అభివృద్ధిచేసి వ్యవసాయ ఉత్పత్తులను పెంచటానికి కృషి చేశారు. వీరు అంతర్జాతీయ ఆహార పరిశోధన సంస్థ అధ్యక్షులుగా పనిచేశారు.

డా॥. హెచ్.జహంగీర్ బాబా విశ్వకిరణాలు మరియు అణుశక్తి గురించి పరిశోధనలు చేశారు. విక్రం సారాబాయి అణుశక్తి ఉత్పాదన, రోదసీ రాకెట్ స్థావర స్థాపనకు కృషి చేశారు. ఎం.ఒ.పి. అయ్యంగార్ థాలోఫైటా మొక్కలపై పరిశోధనలు గావించారు. డా॥. సుబ్రమణ్యం చంద్రశేఖర్ నక్షత్రాల ఆవిర్భాల వికాసాలపై పరిశోధనలు చేసి వాటి ఫలితాలను ప్రకటించారు.

హరగోవింద్ ఖురానా కృత్రిమ జన్యువులపై చేసిన పరిశోధనలు వైజ్ఞానిక అభివృద్ధికి దోహద పడ్డాయి. భారతీయ వైజ్ఞానికాభివృద్ధికి అనేకమంది ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేశారు. అందులో డాక్టర్ కస్తూరి రంగన్, డాక్టర్ రాధాకృష్ణ, యు.ఆర్.రావ్, ఎం.ఎస్.కిరణ్‌కుమార్, డా॥.ఎ.పి.జె అబ్దుల్ కలామ్, మాధవన్‌నాయర్, ఎం.జి.కె.మీనన్ మొదలగువారు ప్రముఖులు.

డా॥.ఎ.పి.జె అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో జన్మించారు. భారతదేశ మిస్సైల్ మాన్‌గా పిలువబడ్డారు. డాలిస్టిక్ క్షిపణి మరియు వాహక ప్రయోగ సాంకేతికత అభివృద్ధికి కృషి చేశారు. పోక్రాన్ అణుపరీక్షలలో కీలకపాత్ర వహించారు.

విజ్ఞాన శాస్త్రవేత్తల శాస్త్రీయ అన్వేషణలు ప్రజల మూఢనమ్మకాలను పోగొట్టాయి. శాస్త్రవేత్తలు ప్రతి విషయాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించి, ప్రయోగాల ద్వారా సత్యాన్వేషణ చేసి ఫలితాన్ని, సిద్ధాంతాల్ని ప్రకటించారు. శాస్త్రజ్ఞులు కనుగొన్న శాస్త్రజ్ఞానం మన నిత్యజీవితాల్ని సుఖమయం చేస్తున్నాయి.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. అంధయుగం అంటే ఏమిటి?
2. అచ్చుయంత్రాన్ని కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
3. ఎలక్ట్రాన్ సూక్ష్మదర్శిని ఉపయోగాలు ఏవి?
4. లూయీ పాశ్చర్ పరిశోధనలు తెలపండి?
5. విలియం హార్వే కనుగొన్న వైజ్ఞానిక సృష్టిని తెలపండి?
6. రసవాద సిద్ధాంతాన్ని ప్రకటించిన భారతీయుడెవరు?
7. జగదీస్ చంద్రబోసు మొక్కల పరిశోధన గురించి తెలపండి?
8. ఎం.ఎస్.స్వామినాథన్ గురించి రాయండి?
9. భారతీయ ఇస్రో శాస్త్రవేత్తలను గురించి తెలపండి?
10. ఎ.పి.జె.అబ్దుల్ కలాం గురించి రాయండి?
11. ప్రాచీన భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తలను పేర్కొనండి.
12. ఆధునిక భారతీయ శాస్త్రవేత్తలను గురించి రాయండి?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వ్యాకరణం

# విభాగం 4

# 4.5. అలంకారాలు

## అలంకారాలు

మానవులకు బంగారు ఆభరణాలు ఏ విధంగా అందాన్ని కలిగిస్తాయో అదే విధంగా మన కావ్యాలకు అలంకారాలు అందాన్ని చేకూరుస్తాయి. అలంకారాలు ప్రధానంగా రెండు రకాలు.

1. శబ్దాలంకారం 2. అర్థాలంకారం

పై రెండింటిలో అర్థాలంకారాలకు చెందిన మూడింటిని ప్రధానంగా ఇక్కడ తెలుసుకుందాం.

**అర్థాలంకారాలు :-** అర్థం ప్రధానంగా గల వాటిని అర్థాలంకారాలు అంటారు. ఇందులో చాలా రకాలున్నాయి.

**1. ఉపమాలంకారం :-** ఉపమాన ఉపమేయాలకు మనోహరంగా సాదృశ్యం చెప్పడాన్ని ఉపమాలంకారం అంటారు. ఇందు ఉపమేయం, ఉపమానం, ఉపమావాచకం, సమానధర్మం అనే నాలుగు అంశాలు ప్రధానమైనవి.

- వర్ణింపబడునది ప్రస్తుతమైనది ఉపమేయం.
- వర్ణింపబడుదానికి పోలికకై చెప్పబడునది అప్రస్తుతమైనది ఉపమానం.
- ఉపమాన, ఉపమేయాలకు పోలికలను చెప్పే పోలెన్, రీతిగన్, భంగిన్, విధముగన్ మొదలైన పదాలలో ఏదైనా ఒకటి ఉంటే అది ఉపమావాచకం.
- ఉపమాన, ఉపమేయాలలో గల సాదృశ్యం సమానధర్మం అవుతుంది.

ఉదా॥ సీత ముఖం చంద్రబింబం వలె ప్రకాశించుచున్నది.

| | | | |
|---|---|---|---|
| ఉపమేయం | సీత ముఖం | ఉపమావాచకం | వలె |
| ఉపమానం | చంద్రబింబం | సమానధర్మం | ప్రకాశించుట |

ఇచ్చట సీత ముఖాన్ని చంద్రబింబంవలె ప్రకాశించుచున్నది అని పోల్చి చెప్పడంతో ఇది ఉపమాలంకారమైంది.

**2. రూపకాలంకారం :-** ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పడం రూపకాలంకారం.

ఉదా॥ ఆ సీత ముఖం చంద్రబింబం

| | | | |
|---|---|---|---|
| ఉపమేయం | సీత ముఖం | ఉపమానం | చంద్రబింబం |

ఇచ్చట సీతముఖమే చంద్రబింబం... చంద్రబింబమే సీతముఖం అని ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పడంతో ఇది రూపకాలంకారం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

**3. అతిశయోక్తి అలంకారం:-** ఒక వస్తువును గురించి మిక్కిలి గొప్పగా వర్ణించి చెప్పడం అతిశయోక్తి అలంకారం అవుతుంది. (గోరంతను కొండంత చేసి చెప్పడం)

ఉదా॥ ఆ నగర మందలి మేడలు ఆకాశాన్ని తాకుచున్నాయి.

ఇచ్చట మేడలు చాలా ఎత్తుగా ఉన్నాయని చెప్పడానికి బదులుగా, ఆకాశాన్ని తాకుచున్నాయి అని గొప్పగా వర్ణించి చెప్పడంతో ఇది అతిశయోక్తి అలంకారమైంది.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

పద్యభాగం

# విభాగం 5

# 5.1 తల్లి దాస్య విముక్తి


– నన్నయ

## అభ్యసన లక్ష్యాలు

- తల్లి గొప్పతనాన్ని తెలుసుకోవడం.
- తల్లిదండ్రుల పట్ల పిల్లలకు గల బాధ్యతలను తెలుసుకోవడం.
- ఆదికవి నన్నయను గూర్చి తెలుసుకోవడం.


## కవి పరిచయం

ఆదికవి, వాగనుశాసనుడని బిరుదులు పొందిన నన్నయ 11 వ శతాబ్దానికి చెందిన కవి. రాజమహేంద్రవరం రాజధానిగా ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన రాజరాజనరేంద్రుని ఆస్థానకవి. వ్యాసుడు సంస్కృతంలో రచించిన మహాభారతాన్ని తెలుగులో రచించిన కవిత్రయంలో మొదటి వాడు నన్నయ.



నన్నయ భారతంలో ఆది, సభా, అరణ్య పర్వం 4వ ఆశ్వాసంలో 142 పద్యాల వరకు ఆంధ్రీకరించారు. ఇతని ఇతర రచనలు చాముండికా విలాసం, ఇంద్ర విజయం, ఆంధ్ర శబ్ద చింతామణి.

ఈ పాఠం నన్నయ రాసిన శ్రీమదాంధ్ర మహాభారతంలోని ఆదిపర్వం ద్వితీయాశ్వాసంలోనిది.




కద్రువ, వినత కశ్యప ప్రజాపతి భార్యలు. పెద్ద భార్య కద్రువకు కశ్యపుని వరం వల్ల వెయ్యి మంది కుమారులు పుట్టారు. వారే కర్కోటకాది సర్పాలు. వినతకు అనూరుడు మరియు గరుత్మంతుడు పుట్టారు. అనూరుడు సూర్యుని రథసారథి. వినత పందెంలో ఓడిపోయి కద్రువకు దాసి అయ్యింది. తల్లితో పాటు గరుత్మంతుడు కూడా కద్రువ కుమారులకు సేవ చేస్తూ ఉండేవాడు.

మహాశక్తిమంతుడైన గరుత్మంతుడు తల్లి దాస్యానికి కారణం తెలుసుకోవడానికి, కద్రువ దగ్గరకు వెళ్ళి బానిసత్వాన్ని తెలుసుకొని, తన "తల్లి దాస్య విముక్తి" ని తొలగించు సందర్భంలోనిది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com





1. ఉ. * ఆయత పక్షితుండహతి నక్కులశైలము తెల్ల నుగ్గుగా
జేయు మహాబలంబును బ్రసిద్ధియునుం గల నాకు నీపనిం
బాయక వీపునం దవుడు బాముల మోవను,వారికిం బనుల్
సేయను నేమి కారణము సెప్పుము దీని బయోరుహాననా!

2. వ. అని యడిగిన వినత తనకుం గద్రువతోడి పన్నిదంబున నైన
దాసీత్వంబును,జెప్పి యిట్లనియె
ప్రాకటముగ బాయు ననిన పలు కెడలోనం
జేకొని, యూఱడి నిర్గత
శోకస్థితి నున్నదానఁ జూవె ఖగేంద్రా!

4. వ కొడుకులు సమర్థులైనం దల్లిదండ్రుల యిడుమలు వాయుట యెందునుం గలయది గావున
నీయట్టి సత్పుత్రుం బడసియు దాసినై యుండుదాననే; యనిన విని వైనతేయుండు దద్దయు
దుఃఖితుండై, యొక్కనాడు కాద్రవేయుల కిట్లనియె.

5. కం. మా యీ దాస్యము వాయు ను
పాయము సేయుండు, నన్ను బనుపుం డిష్టం
బేయది దానిన తెత్తు న
జేయుఁడనై యమరవరులఁ జేకొనియైనన్.

6. వ. అనిన నయ్యురగులు కరుణించి గరుడుని కిట్లనిరి,

7. చం. * "అమిత పరాక్రమంబును, రయంబును, లావును గల్గు ఖేచరో
త్తముఁడవు నీవు; నీదయిన దాస్యము వాపికొనంగ నీకుఁ జి
త్తము గలదేని,భూరిభుజదర్పము శక్తియు నేర్పడంగ మా
కమృతముఁ దెచ్చియి'మ్మనిన నవ్విహగేంద్రుఁడు సంతసంబునన్



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

8. వ. 'అట్ల చేయుదు, నమృతంబు దెచ్చి మీ కిచ్చి, యేనునుం
దల్లియు దాస్యంబువలన విముక్తుల మగువార' మని నొడివి
తద్వృత్తాంతం బంతయుం దల్లికిం జెప్పి యమృతహరణార్థం బరిగెద
నని మ్రొక్కి, తల్లి దీవనలు గైకొని గమనోన్ముఖుండై



9. మ.* వితతోల్కాశనిపుంజ మొక్కొ యనఁగా విస్ఫీథి విక్షిప్త ప
క్షతి వాతాహతిఁదూలి, తూల శకలాకారంబు లై వారిద
ప్రతతుల్ సాల్పడి నల్గడం జెదరఁగాఁ బాఱెన్ మనోవేగుఁడై
పతగేంద్రుం డమృతాంతికంబునకుఁ దత్పాలుర్ భయం బందఁగన్

10. వ. అంత



11. ఉ. ఘోరవికార సన్నిహిత కోపముఖంబులు, దీప్తవిద్యుదు
ల్కారుణ దారుణాక్షములునై, నిజదృష్టి విషాగ్ని నన్యులం
జేరఁగనీక యేర్చుచుఁ బ్రసిద్ధముగా నమృతంబు చుట్టు ర
క్షారతి నున్న యుగ్రభుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్.

12. వ. అయ్యురగంబులం దనపక్షరజోవృష్టి నంధంబులం జేసి, వాని
శిరంబులు ద్రొక్కి, పరాక్రమం బెసంగ నమృతంబు గొని,
గరుడుండు గగనంబున కెగసి ... యురగుల యొద్దకు
వచ్చి, మరకతహరితంబైన
కుశాస్తరణంబున నమృతకలశంబు
నిలిపి, యురగులకుం జూపి యిట్లనియె

13. కం. అనిమిషనాథ సుగుప్త మ
యిన యమృతము దెచ్చి మీకు నిచ్చితి, నస్మ
జ్జననీదాస్యము వాసెను,
దినకరపవనాగ్నితుహినదీప్తుల కరిగాన్

**ఆలోచించండి – చెప్పండి**

- గరుత్మంతుడు అమృతం తేవడానికై ఎక్కడకు వెళ్ళాడో చెప్పండి.
- కశ్యప ప్రజాపతికి ఎందరు భార్యలు? వారి పేర్లను తెలపండి.
- సూర్యుని రథసారథి ఎవరో చెప్పండి.
- అమృతం తేవడానికి పక్షిరాజు ఎలా ఆకాశంలో పయణించాడో వివరించండి.

## భావాలు

1. పద్మం వంటి ముఖం గల తల్లీ! విశాలమైన రెక్కలతో, వాడి అయిన ముక్కుతో కులపర్వతాలన్నిటినీ పిండిగా చేయగల గొప్పబలం, కీర్తి గల నేను, నీచమైన పాములను ఎల్లకాలం వీపు మీద మోయడానికి, వాటికి సేవలు చేయడానికి గల కారణమేమిటో చెప్పు.
2. అని గరుడుడు అడగగా, వినత తన సవతి అయిన కద్రువతో పందెంలో తాను ఓడిపోయినందువల్ల కలిగిన దాసీతనాన్నీ గురించి కొడుకుతో స్పష్టంగా చెప్పి ఇలా అన్నది.
3. 'ఓ పక్షి శ్రేష్ఠుడా! నీ కారణంగా నా దాసీతనం పోతుందని అనూరుడు చెప్పిన మాటలను మనస్సులో ఉంచుకొని, సమాధానపడి దుఃఖం పోగొట్టుకొని ఉన్నాను.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4. 'కొడుకులు శక్తిమంతులైతే తల్లిదండ్రుల కష్టాలు తొలగిపోవడం సహజమే. కాబట్టి నీ వంటి యోగ్యుడైన కుమారున్ని పొంది, నేను ఇంకా దాసీగానే ఉండాలా? అనగా గరుడుడు దుఃఖించి, కద్రువ పుత్రులైన పాములతో ఒకనాడు ఇలా అన్నాడు.
5. 'నా తల్లికి, నాకు దాస్యం పోవడానికి ఆలోచన చేయండి. దీని కోసం మీకు ఇష్టమైనదేదో ఆజ్ఞాపించండి. దేవతాశ్రేష్ఠులను లోబరచుకొనైనా దాన్ని సాధిస్తాను'.
6. అని గరుడుడు అడగగా ఆ పాములు (కద్రువ కుమారులు) జాలిపడి గరుడునితో ఇలా చెప్పాయి.
7. 'నీవు అంతులేని పరాక్రమాన్ని, వేగాన్ని, బలాన్ని కల్గిన పక్షిశ్రేష్ఠుడివి. నీకు దాస్యం పోగొట్టుకోవాలనే కోరిక ఉంటే భుజబలం, సామర్థ్యం తెలిసేలా మాకు అమృతాన్ని తెచ్చి ఇవ్వమన్నారు.' అప్పుడు గరుత్మంతుడు సంతోషంతో........
8. "అలాగే చేస్తాను. స్వర్గం నుంచి అమృతం తెచ్చి మీకు ఇచ్చి, నేనూ, నా తల్లి వినతను దాస్యం నుంచి విముక్తిని చేస్తాను" అని పలికి, ఆ విషయమంతా తల్లికి చెప్పి "అమృతం తేవటానికి వెళ్తున్నా" నని పలికి నమస్కరించి తల్లి ఆశీస్సులు పొంది, వెళ్ళటానికి సిద్ధమై...........
9. పక్షిరాజు మనోవేగంతో బయలుదేరాడు. అప్పుడతను ఉల్కలాగ ప్రకాశిస్తున్నాడు. ఆకాశంలో కదులుతూ ఉన్నప్పుడు అతని రెక్కల గాలివల్ల మేఘాలు దూదిపింజలై చెదిరిపోతున్నాయి, అమృతాన్ని రక్షిస్తున్నవారు భయపడేటట్లుగా గరుత్మంతుడు మనోవేగంతో అమృతమున్న చోటుకు వెళ్ళాడు.
10. అప్పుడు
11. అమృతాన్ని రక్షిస్తున్న భయంకరమైన రెండు సర్పాలను గరుత్మంతుడు చూశాడు. అవి ఆ సమీపానికి ఎవరినీ రానీయడం లేదు. వాటి ముఖాలు కోపాన్ని వెలిగక్కుతున్నాయి. చూపులు విషమనే అగ్నిని చిమ్ముతున్నాయి.
12. గరుడుడు తన రెక్కలవల్ల రేగిన దుమ్ముతో వాటికళ్ళు కనబడకుండా చేశాడు. వాటి తలలను తొక్కి పట్టాడు. అమృతాన్ని తీసుకొని ఆకాశానికి ఎగిరాడు. కద్రువ కుమారుల దగ్గరకు వచ్చాడు. మరకతమణులలాగా పచ్చగా ఉన్న దర్భల పరుపుపై అమృతం ఉన్న పాత్రను పెట్టాడు. దాన్ని పాములకు చూపించి, ఇలా పలికాడు.
13. 'దేవేంద్రుడి రక్షణలో ఉన్న అమృతాన్ని తెచ్చి మీకు ఇచ్చాను. దీనికి సూర్యుడు, గాలి, అగ్ని, చంద్రుడు సాక్షులు. దీనితో నా తల్లి దాస్యం తొలిగిపోయింది' అన్నాడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| దాస్యం | = | బానిసత్వం |
| ఖగేంద్రుడు | = | పక్షిరాజు |
| శైలం | = | పర్వతం |
| చిత్తం | = | మనస్సు |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

| | | |
|---|---|---|
| అమృతం | = | మృతం లేనిది |
| దినకరుడు | = | సూర్యుడు |
| భుజదర్పం | = | భుజగర్వం |
| వైనతేయుడు | = | వినత కుమారుడు (గరుత్మంతుడు) |
| భుజగంబులు | = | పాములు |
| కాద్రవేయులు | = | కద్రువ పుత్రులు |
| అనిమిషులు | = | దేవతలు |
| పయోరుహాననధ | = | పద్మం వంటి ముఖం కలది |
| ఇడుములు | = | కష్టాలు |
| ఉరగం | = | పాము |

## పర్యాయ పదాలు

1. జనని – తల్లి, మాత, అమ్మ
2. కరం – చేయి, హస్తం
3. శైలం – పర్వతం, నగం, కొండ
4. ఉరగం – పాము, సర్పం, భుజగం
5. ఖేచరం – పక్షి, విహంగం, పులురు

## సంధులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శకలాకారం | = | శకల | + | ఆకారం | – | సవర్ణదీర్ఘ సంధి |
| 2. | ఖగేంద్రుడు | = | ఖగ | + | ఇంద్రుడు | – | గుణ సంధి |
| 3. | గమనోన్ముఖుండై | = | గమన | + | ఉన్ముఖుండై | – | గుణసంధి |
| 4. | ప్రథమైక | = | ప్రథమ | + | ఐక | – | వృద్ధిసంధి |

## సమాసాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | దినకరపవనాగ్నితుహిన | – | సూర్యుడును, గాలియును, అగ్నియును మరియు చంద్రుడును | – | బహుపద ద్వంద్వ సమాసం |
| 2. | అమిత పరాక్రమం | – | అమితమైన పరాక్రమం | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం. |
| 3. | అమృతం | – | మృతం లేనిది | – | నఞ్ తత్పురుష సమాసం. |
| 4. | భూరి భుజ దర్పం | – | గొప్పదైన భుజ బలం | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రశ్నలు

1. గరుడుడు తల్లిని ఏమని ప్రశ్నించాడు?
2. కద్రువ కుమారున్ని ఏమని అడిగింది?
3. అమృతాన్ని ఎవరు, ఎలా రక్షిస్తున్నారు?
4. అమృతం తెచ్చిన గరుడుడు కద్రువ కుమారులతో ఏమని చెప్పాడు?

## విద్యార్థులకు సూచన

1. మీరు తల్లిదండ్రులను ఏ విధంగా గౌరవిస్తారో, సహ విద్యార్థులతో చర్చించండి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. అమ్మను మించిన దైవం లేదు వంటి సూక్తులు కొన్నింటిని సేకరించి విద్యార్థులకు చెప్పండి.
2. పాఠ్యాంశంలోని నక్షత్ర గుర్తు కల్గిన పద్యాలను విద్యార్థుల దగ్గర కంఠస్థం చేయమని చెప్పండి.

## ప్రణాళికా పని

**కింద ఇచ్చిన పదాల సహాయంతో గడులలోని ఖాళీలను పూరించండి.**

| | | |
|---|---|---|
| 1. | 18 పర్వాలు | |
| 2. | సంస్కృత భారతం | |
| 3. | వ్యాసుడు | |
| 4. | నన్నయ, తిక్కన, ఎర్రన | |
| 5. | 11, 13, 14 శతాబ్దాలు | |
| 6. | పంచమ వేదం | |

భారతం ఎన్నో వేదం

ఎన్ని పర్వాలు

కవిత్రయం వారి కాలం

ఆంధ్రమహాభారతం

మూలగ్రంథం

తెలుగులోకి భారతాన్ని అనువదించిన కవులు

మూలగ్రంథాన్ని రాసిన రచయిత

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

# విభాగం 5

# 5.2 విద్యలో రాణించిన నారీమణులు

## అభ్యసన లక్ష్యాలు

- స్త్రీ విద్యా ప్రాముఖ్యతను తెలుసుకోవడం.
- స్త్రీ విద్యకై కృషిచేసిన మహనీయులను గుర్తించడం.
- వివిధ రంగాలలో రాణించిన స్త్రీలను గుర్తించడం.

## ముందుమాట

మన దగ్గర ఉన్న ధనం కన్నా మనం నేర్చుకున్న విద్య జీవితాంతం తోడుగా ఉంటుంది. స్త్రీలకు అందాన్నిచ్చేది విద్య మాత్రమే. వేదకాలంలో విద్యలో రాణించిన స్త్రీ, తర్వాతి కాలంలో రాజకీయ, సామాజిక కారణాలచే నిర్లక్ష్యం చేయబడి కేవలం వంటింటికే పరిమితం చేయబడింది. కానీ స్త్రీ విద్యను ప్రోత్సహించడానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది కృషి చేశారు. స్త్రీ విద్యకు బాటలు వేశారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ముత్తులక్ష్మి మొదలు ఇప్పటి మలాలా వరకు వారు సాధించిన విజయాల వెనక ఎన్నో ఆటంకాలను, కష్టాలను ఎదుర్కొన్నారు. స్త్రీ విద్య వేళ్ళూని అభివృద్ధి చెందిన విధానాన్ని మనం బుర్రకథ ద్వారా విందాం.



బుర్రకథ
పాల్గొనువారు: బుర్రకథ బృందం

బృంద నాయకుడు : తందనానా....... తాన తందనానా! తందనానా ..... దేవ తందనానా!

వంత పాటగాళ్ళు : తందనానా..... దేవ తందనానా!

బృంద నాయకుడు : తెలుగుతల్లి మమ్మల్ని అనుగ్రహించు!

వంత పాటగాళ్ళు : సోదరా.....! ఈరోజు ఏ విషయం గురించి పాడబోతున్నాం?

బృంద నాయకుడు : మన దేశాన్ని భరతమాత అని, ప్రవహించే నదిని గంగాదేవి అని, మాట్లాడే భాషని



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## డాక్టర్ ముత్తులక్ష్మిరెడ్డి



తమిళనాడులో మొట్టమొదటి మహిళా వైద్యురాలు. భారతదేశ మహిళా సంఘానికి నాయకురాలు వీరు చెన్నై మాగాణానికి మొట్టమొదటి అసిస్టెంట్ మేయరుగా పనిచేశారు. శాసనసభకు ఎన్నికైన మొట్టమొదటి మహిళా సభ్యురాలు. దేవదాసీల నిషేధ చట్టం, బహు భార్యత్వం, మహిళల ఆస్తి హక్కుల చట్టం, బాల్య వివాహ చట్టం మొదలైనవాటిని అమలుపరచడానికి కృషి చేశారు.

మాతృభాష అని, భూమిని భూమాత అని పిలుస్తుంటాం కదా!

వంత పాటగాళ్ళు : త్వరగా అసలు విషయాన్ని చెప్పు సోదరా!

బృంద నాయకుడు : ఇలా అన్నింటిలో స్త్రీని దర్శిస్తూ, పూజిస్తున్న మనం ఇంట్లో ఉన్న స్త్రీలను గౌరవిస్తున్నామా?

వంత పాటగాళ్ళు : గౌరవించడమంటే ఏంటి సోదరా? అందరి ఇండ్లలో జరిగేదే కదా!

బృంద నాయకుడు : సరి....... ఇదే ఒక మహిళా నాయకురాలు ఇక్కడికి వస్తే ఏం చేస్తావు?

వంత పాటగాళ్ళు : ఇదేం ప్రశ్న సోదరా! వెంటనే లేచి నిలబడి నమస్కారం అంటాను.

బృంద నాయకుడు : అంటే........ ఒక స్త్రీ చదువుకుని పెద్ద పదవి చేపట్టినప్పుడే గౌరవమర్యాదలు వెతుక్కుంటూ వస్తాయి.

వంత పాటగాళ్ళు : అంతేకదా మరి!

బృంద నాయకుడు : అందుకే స్త్రీ విద్య ఆవశ్యకతను, విద్యలో రాణించిన ప్రముఖ స్త్రీలను ఈ రోజు బుర్రకథలో తెలుసుకుందామా! చదువుకోవాలి తల్లీ....... అప్పుడే ప్రపంచమంతా పొగుడుతుంది నిన్ను...... స్వంతంగా ఆలోచింపజేసేది విద్య, స్వంతకాళ్ళ మీద నిలబడుటకు సహకరించేది విద్య.

వంత పాటగాళ్ళు : ప్రపంచమంతా పొగుడుతుంది నిన్ను......
తందనానా..........తాన తందనానా.!!!

బృంద నాయకుడు : నీకు అనుభవం చాలదు సోదరా! నేను చెపుతానువిను, రాతియుగం నుండి అభివృద్ధి చెందిన ఆంధ్రుడు స్వర్ణయుగమంటూ పొగడబడిన కాలం ఏ కాలం...? అది ఏ కాలం.....?
ప్రాచీన కాలం...... అది ప్రాచీన కాలం.
చానమ్మ ప్రోలమ్మ వంటి కవయిత్రులు చెప్పారు చాటువులు వీరందరూ మనకు ఆదర్శ నారీమణులు......!!

వంత పాటగాళ్ళు : ఓహో! ప్రాచీనకాలంలో కవయిత్రులు చాలామంది ఉన్నారని చెపుతున్నారా! అయితే సోదరా! ఇంకా చెప్పండి, నేనూ తెలుసుకుంటాను. మన ప్రజలు తెలుసుకుంటారు.

బృంద నాయకుడు :
కవయిత్రీమణులు వచ్చారు.....
స్త్రీ తత్త్వాన్ని పాటలలో పాడారు..........
మగువ మాంచాల, మల్లమ్మ, నాగమ్మ.....
ఇలా ఎందరో రాజకీయాలు నడిపారు.....



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

తెలుగుజాతి చరిత్రలో నిలిచిపోయారు.......

**వంత పాటగాళ్ళు :** చదువుకున్న స్త్రీల గొప్పదనాన్ని ఇంకా చెప్పు సోదరా! ఇంకా ఎవరెవరు చదువుకొని ఉన్నతిని సాధించారు?

**బృంద నాయకుడు :** వాగ్గేయకారులనగానే అన్నమయ్య, త్యాగయ్య వంటివారి గురించి విన్నాం కాని స్త్రీ కవితామణులు గురించి మీకు తెలుసా? భక్తి ఉద్యమ కాలంలో తాళ్ళపాక తిమక్క, తరిగొండ వెంగమాంబ, మొల్ల వంటి స్త్రీలు భగవంతుడికి తమ కవితలలో మాలలు అల్లారు. (దండలు కట్టారు)

**వంత పాట గాళ్ళు :** అవును సోదరా! నేను వారి గురించి విన్నాను. నాకు మళ్ళీ ఒక సందేహం వచ్చింది. ఇంత మంది చదువుకున్న స్త్రీలు ఉన్న మన దేశంలో గత కొన్ని శతాబ్దాలుగ స్త్రీలను బానిసలుగా ఎందుకు చూస్తున్నారు?

**బృంద నాయకుడు :** మంచి ప్రశ్న వేశావు సోదరా! చెబుతాను విను.
ప్రకృతిరీత్యా ఆడా, మగా
సమానమనే అన్నారు... పెద్దోళ్ళు
మధ్యలో ప్రవేశించాయి మూఢ నమ్మకాలు
ఆడవాళ్ళని అణచివేశాయి.
సమానత్వాన్ని సమాధి చేశాయి........!!

**వంత పాట గాళ్ళు :** అది సరే సోదరా! ఈ రోజు స్త్రీలు బాగా చదువుకొని ఉన్నత పదవులలో ఉన్నారు. అంతే కాక దేశాధినేతలుగా కూడా రాణిస్తున్నారు. ఈ మార్పు ఎలా వచ్చింది?

### దుర్గాభాయి దేశముఖ్



దుర్గాబాయి 1909 జూలై 15 న రాజమండ్రిలో జన్మించారు. ఆమె హిందీలో పాండిత్యం గడించారు. హిందీ పాఠశాలలో పాటలు, పద్యాలు, నాటికలు, కోలాటాలు, దేశభక్తి గేయాలు నేర్పించేవారు. వీణా వాయిద్యంలో దిట్ట అనిపించుకున్నారు. మహిళలకు వెలుగు చూపాలని స్త్రీల కోసం ప్రత్యేక సభ ఏర్పాటు చేశారు. గాంధీజీగారి ఉపన్యాస ప్రభావంతో మహిళలు చైతన్యం పొంది స్వాతంత్ర్య పోరాటానికి తమ బంగారు గాజులు, ఆభరణాలు, పాతికవేలు నగదు సమర్పించారు. ఆమె ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి నాయకులు ఆమెను రాజ్యాంగ సభ సభ్యురాలిగ ఎన్నుకొన్నారు. డాక్టర్ అంబేద్కర్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, బి. ఎన్. రావు వంటి ఉద్దండులతో కలిసి ప్రాథమిక హక్కులు, స్త్రీలకు ఆస్తిహక్కులు మొదలైన అంశాలను రాజ్యాంగంలో చేర్పించారు.

**బృంద నాయకుడు :** ఈ మార్పు రావడానికి ఒక శతాబ్ద కాలం పట్టింది. స్త్రీలు ఈనాటి స్థితిని పొందడానికి చాలా కష్టాలను ఎదుర్కొన్నారు.

**వంత పాట గాళ్ళు :** కొంచెం వివరంగా చెప్పండి సోదరా!

**బృంద నాయకుడు :** వంటింటి కుందేలు..... ఆడదానికి చదువెందుకు.....
అని పొగరుగా అడిగిన వారికి చెంపపెట్టుగా.......



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వంత పాట గాళ్ళు : తందనానా......... దేవతందనానా......

బృంద నాయకుడు : తమిళనాడు రాష్ట్ర మొదటి మహిళా వైద్యురాలుగా ఆమె చరిత్ర సృష్టించారు.

వంత పాట గాళ్ళు : అవునూ!..... ముత్తులక్ష్మి కదూ!

వంత పాట గాళ్ళు : ఆహా! ఎంత మంచి మాట చెప్పారు?
ఆమె ఇంకా ఏమేమి సాధించారు?

బృంద నాయకుడు : సంఘ సేవకు వచ్చారు.
సంస్కరణలెన్నో తెచ్చారు.
మొదటి మహిళా శాసన మండలి
సభ్యురాలిగా చరిత్ర సృష్టించారు.
ఆడవారిపై అన్యాయాలను
ఆక్రోశంతో ఎదుర్కొన్నారు
మనుష్యులలో మాణిక్యంలా
మనందరి మనస్సుల్లో నిలిచారు.

వంత పాట గాళ్ళు : ఎంతైనా చదువుకున్నాళ్ళు...... చదువుకున్నోళ్ళే......!

బృంద నాయకుడు : డా॥ ముత్తులక్ష్మిగారి లాగానే శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ కూడా బాగా చదువుకున్నారు. ఆమె కూడా సంఘసేవ చేస్తూ స్త్రీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. పురుషులతో సమానంగా స్త్రీలు కూడా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారన్న విషయం ఇప్పుడు చాలామందికి తెలియదు. అటువంటి వారిలో ముఖ్యులు దువ్వూరి సుబ్బమ్మ.

### మలాలా యూసుఫ్ జా



ఈ తరం బాలికల నూతన స్ఫూర్తికి ప్రతినిధి మలాలా. పాకిస్థాన్‌లోని స్వాత్‌లోయ మింగోరా పట్టణంలో 12 జూలై, 1997లో జన్మించింది. చిన్నప్పటి నుండి చదువంటే చాల ఆసక్తిగల మలాలా తమ ప్రాంతంలోని ప్రతికూల పరిస్థితులకు ఎదురు నిలిచి పోరాడింది. అక్కడి ప్రభుత్వంపై ఆధిపత్యం వహిస్తున్న తాలిబాన్ ఛాందసవాదులు బాలికలు పాఠశాలకు వెళ్ళి, చదువుకోవడంపై నిషేధం విధించారు. మలాలా ఏమాత్రం భయపడకుండా చదువుకుంటూనే తనతోటి బాలికలకు చదువుపై ఆసక్తిని పెంచి పాఠశాలకు వెళ్ళేటట్లుగా ప్రోత్సహించింది. దీంతో ఆగ్రహించిన తాలిబాన్లు మలాలాపై 9 అక్టోబర్ 2012న కాల్పులు జరిపారు. ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళింది. తీవ్ర చికిత్స చేసిన తరువాత ఆమె బతికింది. ప్రస్తుతం లండన్‌లో విద్యనభ్యసిస్తూ బాలికల చదువు కోసం తీవ్ర కృషి చేస్తుంది. ఆమె కృషికి ఫలితంగా "నోబుల్" పురస్కారం లభించింది.

వంత పాట గాళ్ళు : ఇంకా ఎవరెవరు మహిళల అభివృద్ధి కోసం పాటుపడ్డారు సోదరా?

బృంద నాయకుడు : చెపుతాను విను సోదరా!
ఆడది అబలకాదు సబల అని



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చెప్పినది ఎవరు.......?
పెరియార్.
స్త్రీలకు చీకటి రోజులే అనిచేసిన
హేళనను అబద్ధమని నిరూపించిన దెవరు?
భారతియార్.
మూఢనమ్మకాల సంకెళ్ళ నుండి స్త్రీకి విముక్తి కల్పించినదెవరు?
కందుకూరి వీరేశలింగం .

వంత పాట గాళ్ళు : ఇన్ని విషయాలు తెలుసుకొన్నాం. మరి స్త్రీ విద్య కోసం మన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నదో చెప్పండి సోదరా!

బృంద నాయకుడు : స్త్రీ విద్యాభివృద్ధి కోసం ఇప్పటి ప్రభుత్వాలే కాదు అప్పటి ఆంగ్ల ప్రభుత్వం కూడా ఎన్నో చట్టాలు చేసింది సోదరా!

వంత పాట గాళ్ళు : నిజంగానా సోదరా! నమ్మలేకపోతున్నాను. ఆంగ్ల ప్రభుత్వం కూడా చట్టాలు చేసిందా?అర్థం అయ్యేటట్లు చెప్పండి?

బృంద నాయకుడు : సోదరా చెపుతాను విను, మొట్టమొదట క్రీ.శ. 1882 లో హంటర్ సంఘం స్త్రీ విద్యను ప్రోత్సహించాల్సిందిగా సిఫార్సు చేసింది. ఆ సిఫార్సు ఆధారంగా మహారాష్ట్రలో జ్యోతీరావ్ పూలే, సావిత్రీరావ్ పూలే కలిసి మొట్టమొదటిసారిగా స్త్రీలకు పాఠశాలను స్థాపించారు.

వంత పాట గాళ్ళు : ఇంత వరకు నాకీ విషయం తెలియదు.

బృంద నాయకుడు : ఆ తర్వాత మహిళలు విద్యనభ్యసించడానికి పలు ఉన్నత విద్యా సంస్థలను ప్రభుత్వం స్థాపించింది.

వంత పాట గాళ్ళు : అప్పటి ఆంగ్ల ప్రభుత్వం స్త్రీ విద్యాభివృద్ధికోసం చేసిన చర్యలను గురించి చెప్పారు సోదరా! మరి స్వాతంత్ర్యానంతరం స్త్రీ విద్య కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేసాయో చెబుతారా!

బృంద నాయకుడు : చెప్పకుండా ఉంటానా సోదరా!
మహిళ చదువు కోవాలని
ముక్త కంఠంతో కోరింది ప్రభుత్వం.
విద్యాభివృద్ధే దేశాభివృద్ధికి మూలం
ఆడవారే పాఠశాలను స్థాపించారు
ఆడవారే చదువుకుని ఎదిగిపోయారు.

వంత పాట గాళ్ళు : మన ప్రభుత్వం చాలా మంచి పథకాలే అమలుపరుస్తోంది సోదరా!

బృంద నాయకుడు : అవునవును సోదరా.....! ప్రభుత్వం పథకాలేకాదు, సమాజంలో ఉన్న కొందరు వ్యక్తిగతంగా కూడా ఎంతో శ్రద్ధ తీసుకుని ఎన్నో మంచి పనులు చేసినవారున్నారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మనదేశంలో బాలబాలికల సంక్షేమం కోసం ఒక సంస్థను స్థాపించి దాని ద్వారా ఇంతవరకు 80,000 మంది బాలలను విద్యావంతులను చేసిన వ్యక్తి ఉన్నారు.

వంత పాట గాళ్ళు : అంత గొప్ప వ్యక్తి ఎవరు సోదరా....!

బృంద నాయకుడు : ఆయన పేరు కైలాష్ సత్యార్థి. ఈయన చేసిన సేవకుగాను 2014 వ సంవత్సరంలో నోబుల్ పురస్కారం లభించింది.

వంత పాట గాళ్ళు : ఎన్నో విషయాలను మాకు తెలియ జేశారు సోదరా! ఇంకా ఏవైనా......

బృందం నాయకుడు : ఉండు సోదరా......! చెబుతాను స్త్రీ విద్య ఆవశ్యకతను గుర్తించి అందుకోసం బాల్యం నుంచి పోరాటం చేసిన సాహస బాలిక 'మలాలా'. ఆ అమ్మాయి చేసిన కృషికి గుర్తింపుగా 'నోబుల్' పురస్కారం లభించింది తెలుసా.....?

వంత పాట గాళ్ళు : అవును సోదరా........ నేను కూడా ఈ విషయం విన్నాను.

బృంద నాయకుడు : ఇంతవరకు బుర్ర కథ ద్వారా నువ్వు ఏం తెలుసుకున్నావు సోదరా? ఒకసారి క్లుప్తంగా చెప్పు.

వంత పాట గాళ్ళు : మహిళలు బాగా చదవాలి..... దేశానికి కనువిప్పు కలిగించాలి. ఇంకా బాగా చదవాలి...... ఉన్నత స్థాయికి ఎదగాలి స్త్రీ పురుషులు సరి సమానమేనని సమాజానికి తెలియజేయాలి. ప్రేమతోనే శాంతి విరబూస్తుందనే నిజం చెప్పాలి.

బృంద నాయకుడు : పర్వాలేదు సోదరా! నువ్వు బాగానే అర్థం చేసుకున్నావు. ఇన్ని పోరాటాల తర్వాతే ఈ నాడు స్త్రీలు చదువుకోవడానికి అధిక సంఖ్యలో ముందుకు వస్తున్నారు. అన్ని రంగాలలో ప్రవేశించి తమ సత్తా చాటుతూ, రాకెట్ వేగంతో దూసుకెళ్తూ, తమకు తామే సాటి అని నిరూపిస్తున్నారు.

వంత పాట గాళ్ళు : అవును సోదరా! ఇది నిజంగా చాలా గొప్ప విషయం. మీరు స్త్రీ విద్య గురించి చెపుతుంటే సమయం గడిచిందే తెలియలేదు.

బృంద నాయకుడు : సరి అయితే ఇంతటితో ముగించేద్దామా?

**కవయిత్రులు : చాన్నమ్మ, ప్రోలమ్మ**

తెలుగులో చాటువులను చెప్పిన ఖడ్గతిక్కన భార్య చాన్నమ్మ, అతని తల్లి ప్రోలమ్మ అత్తాకోడళ్ళైన వీరిరువురు తొలి తెలుగు రచయిత్రులని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారు భావించారు. చానమ్మ వీరవనిత, యుద్ధభూమిలో పరాజితుడై ఇంటికి వచ్చిన తనభర్తకు నులక మంచం చాటున పసుపాడమని ఏర్పాటు చేసింది. ఆ అవమానానికి అతడు బాధపడ్డాడు. భోజన సమయంలో ఖడ్గతిక్కనకు విరిగిన పాలు వడ్డించి అతని తల్లి ఖడ్గతిక్కనకు పరాభవం గావించడంతో ఉద్రిక్తుడైన ఖడ్గతిక్కన తిరిగి యుద్ధభూమికి వెడలి విజయుడై వీరస్వర్గాన్ని అలంకరించాడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

అందరూ కలిసి : మహిళాలోకం వర్ధిల్లాలి!
మహిళల చదువు వర్ధిల్లాలి
స్త్రీ పురుషుల సమానత్వం వర్ధిల్లాలి!
లోక సంక్షేమం కోసం
లోక కళ్యాణం కోసం
మహిళలు చదవాలి
మహిళలు ఎదగాలి
మహిళా లోకం వర్ధిల్లాలి!!

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| శతాబ్దాలు | = | వంద సంవత్సరాలు |
| ఉద్దండులు | = | నైపుణ్యం గలవారు |
| పరాజితుడు | = | అపజయం పొందినవాడు |
| నులక మంచం | = | సన్నని దారంతో అల్లిన మంచం |
| హేళన | = | పరిహాసం |

### పర్యాయ పదాలు

1. శాంతి – శమం, నిరుద్వేగం, ప్రశాంతం
2. పురస్కారం – గౌరవం, సన్మానం, మర్యాద
3. శ్రద్ధ – అక్కర, ఆసక్తి

### సంధులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. విద్యాభివృద్ధి | = | విద్య | + | అభివృద్ధి | – | సవర్ణదీర్ఘసంధి |
| 2. స్వాతంత్ర్యానంతరం | = | స్వాతంత్ర్య | + | అనంతరం | – | సవర్ణదీర్ఘసంధి |
| 3. వీరిరువురు | = | వీరు | + | ఇరువురు | – | ఉకారసంధి |
| 4. పసుపాడమని | = | పసుపు | + | ఆడమని | – | ఉకారసంధి |

### సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. గౌరవమర్యాదలు | – | గౌరవమును, మర్యాదయును | – | ద్వంద్వ సమాసం |
| 2. ప్రతిభాసామర్థ్యాలు | – | ప్రతిభయును, సామర్థ్యమును | – | ద్వంద్వ సమాసం |
| 3. స్వాతంత్ర్య పోరాటం | – | స్వాతంత్ర్యం కొరకు పోరాటం | – | చతుర్థీ తత్పురుష సమాసం |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4. దేశాధినేతలు – దేశానికి అధినేతలు – షష్ఠీ తత్పురుష సమాసం

## ప్రశ్నలు

1. డా॥ ముత్తు లక్ష్మిరెడ్డి గురించి రాయండి?
2. స్త్రీ విద్య కోసం అప్పటి ఆంగ్ల ప్రభుత్వం ఏం చేసింది?
3. కైలాష్ విద్యార్థికి లభించిన పురస్కారం ఏది? వివరించండి.
4. 'సాహస పుత్రిక' మలాలాను తెలపండి.
5. దుర్గాబాయి దేశ్‌ముఖ్ గురించి వివరించండి.

## విద్యార్థులకు సూచన

1. సాహస నారీమణుల చిత్రపటాలను సేకరించండి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. కొన్ని జానపద కళలను గూర్చి విద్యార్థులకు తెలపండి.

## ప్రణాళికా పని

**జతపరచండి**

| | | | |
|---|---|---|---|
| 1. ముద్దుపళని | – | సత్యాపత్రాదానం | ( ) |
| 2. మొల్ల | – | మన్నారు దాస విలాస నాటకం | ( ) |
| 3. చాన్నమ్మ, ప్రోలమ్మ | – | అన్నలారా నా తప్పేంటి? | ( ) |
| 4. రంగాజమ్మ | – | రాధికాసాంత్వనం | ( ) |
| 5. బండారు అచ్చమాంబ | – | బలిపీఠం | ( ) |
| 6. తరిగొండ వెంగమాంబ | – | చాటువులు | ( ) |
| 7. తాళ్ళపాక తిమ్మక్క | – | నవలా మంజరి | ( ) |
| 8. ముప్పాళ్ళ రంగనాయకమ్మ | – | సుభద్రా కళ్యాణం | ( ) |
| 9. కె.రామలక్ష్మి | – | రామాయణం | ( ) |
| 10. మాలతీచందూర్ | – | నృసింహ శతకం | ( ) |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

గేయం

విభాగం 5

# 5.3 మట్టిమనిషి

- నాయని కృష్ణకుమారి.



## అభ్యసన లక్ష్యాలు

- రైతుకు మట్టికి ఉన్న అనుబంధాన్ని తెలుసుకోవడం.
- నేలతల్లి కూడా కన్నతల్లితో సమానమని తెలుసుకోవడం.
- భావకవిత్వ సౌందర్యాన్ని ఈ పాఠాన్ని చదివి ఆస్వాదించడం.

## కవి పరిచయం

నాయని కృష్ణకుమారి 20 వ శతాబ్దానికి చెందిన ఆధునిక కవయిత్రులలో ఒకరు. ఈమె ఆధునిక భావాలతో కావ్యాలను రాశారు. నాయని కృష్ణకుమారిగారిపై భావకవిత్వ ప్రభావం ఉన్నది. జానపద సాహిత్యంలో ఆమె విశేష కృషి చేశారు. ఈమె అనేక కథానికలు, యాత్రాకథలు, పరిశోధనావ్యాసాలు, కవితలు అనేకం రాశారు. 'అగ్నిపుత్రి' కవితా సంకలనం నుండి ప్రస్తుత పాఠ్యభాగం మట్టి మనిషి గ్రహించబడింది.

1. ఇది నాగలి పట్టిన చేయికాదు
మట్టిని పదును చేసి చాళ్ళు తీర్చి
విత్తనాల్ని ఎద పెట్టిన చేయికాదు
ఇది మట్టిని అద్దిన చేయికాదు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పదిలంగా నారుపోసి నీరుచల్లి
అదనెరిగిన పంటను అందుకున్న చేయికాదు
నేను మట్టి మనిషిని కానా
నేను వుట్టి మనిషిని మాత్రమేనా?
మరి యీ మట్టికి నాకూ మధ్య
పిరి చుట్టిన అనుబంధపు రాపిడి
చిత్రంగా ఇది ఏమిటి?

2. మట్టి నా కళ్ళముందు
ఎప్పుడు కదలాడినా
గట్టిగా కంటిపాపలా
స్పష్టంగా మా అమ్మబొమ్మ
ఉండలు చుట్టుకున్న నల్లని మట్టిని చూచి
కండ్లల్లో అందంగా కదిలే
నిండైన అమ్మ నీలికురుల రింగులు!
ఎంత కరుణాచ్ఛ ప్రవాహాన్నో
మరెంత దయారస ప్రసారాన్నో
చప్పుచప్పున తనువెల్లా నిండించుకునే
అమ్మ ఆంతర్యం లాంటి
చెమ్మలూరే ఇసుక పొరలు!

3. చిలిపి పిల్లలు చిలుకల్లా చెదిరి
చేతికందక కవ్విస్తూ ఆలపిస్తూ
అమ్మ బుగ్గలోకి
ఆ మీద
కళవళించే కన్నుల్లోకి
కాలి రంగును తెచ్చి పెడితే
ఏమి సొగసు?
అదే సుమా
అతి ఎర్రగా
చిట్లి రేగే చిన్న చిన్న రవ్వల్లాగా
వలయాలు తప్పుకుంటూ
చుట్టుకున్న పిశంగ వర్ణబంధం లాగా
ఒక్కుమ్మడి చెలరేగే
ఎర్రమట్టి పొరల అందం!

**ఆలోచించండి – చెప్పండి**

- వర్షపు చినుకులకి ఏర్పడే బుడగల్ని చూస్తుంటే ఏం గుర్తుకొచ్చిందని కవయిత్రి చెప్పింది.
- శీతాకాలంలో నడుస్తున్నప్పుడు ఎలా ఉంటుందని కవయిత్రి భావించింది.
- అమ్మ హృదయం ఎప్పుడు ఎగసిపడుతుందో చెప్పండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4. పిల్లల ఆటలకు తనిసి
పల్లవించే వాళ్ళ ఊహల తారుణ్యానికి విరిసి
అమ్మ కనుగొనల కెంత అందం!
ద్యుమణి కాంతుల చీలికల్ని మింగి
మణి శకలాలుగా మారి మెరిసే
గులకరాళ్ళ పులకరింతల
పలకరింతలు!
ఈ మట్టి
తొలకరి తడువుకు
చిలకరించిన వానల చిక్కదనంలో
బుడగల్ని పూరించి తేరించిన విలాసంలో
అమ్మ మనసులోని
అభ్యుదయ భావనా లీల!

5. ఈ మట్టి ప్రభంజనార్భటికి లొంగి
చివ్వున లేచి చక్రాలు తిరిగే ఔద్ధత్యంలో
అమ్మ మనసున నర్తించే
అన్యాయ విచ్ఛేదన ప్రళయకీల
ఈ మట్టి
నరాలు కోరికే నడిసీతున
కాలి కింద గిలిగింతలు పెట్టే
చిలిపి తనపు పోకిళ్ళలో
అమ్మ గుండెల్లో పొంగే
ఆనందం రస వాహినీ హేల
మట్టికి మా అమ్మకూ మధ్య
అడ్డుగీతలు
నేనెవరిని!
నన్ను కన్న తల్లి ఆంతర్యంలో
నా నేల తల్లి ఆధిక్యాన్ని కొలిచే
నే నింకెవరిని!
మట్టి మనిషిని
నేను మట్టి మనిషిని

**ఆలోచించండి - చెప్పండి**

- నేల తల్లి కూడా కన్నతల్లితో సమానమే - అనే అంశంపై మీ అభిప్రాయాలను వెల్లడించండి.
- చిలిపి పిల్లల స్వభావమెట్టిదో తెలపండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1. నాది నాగలి పట్టిన చేయికాదు. నేలనుదున్ని, చదునుచేసి విత్తనాల్ని నాటలేదు. మట్టిని తాకి నీరుచల్లి, జాగ్రత్తగా నారునాటి పంటను చేతికి అందుకోలేదు. అంతమాత్రం చేత నేను మట్టి మనిషిని కానా? లేదా నేను కేవలం వట్టి మనిషినేనా!
2. మరి ఈ మట్టికి నాకు మధ్య పెనవేసుకున్న చిత్రమైన బంధం ఏమిటి? ఎప్పటిలా నా కళ్ళముందు స్పష్టంగా నా తల్లి ప్రతిరూపం కనిపిస్తుంది. ఊడలు కట్టిన ఈ నల్లని మట్టిని చూస్తున్నప్పుడు, నా తల్లి నల్లని రంగు జుట్టు అందంగా నా కనుల్లో మెదలుతోంది. దయ, కరుణ భావాలతో మూర్తీభవించిన మా అమ్మ హృదయంలా ఈ నేలకూడా పొరలు పొరలుగా చెమ్మలూరుతుంది.
3. చిలిపి పిల్లలు చిలకల్లా అమ్మ చేతికి అందకుండా ఎగురుతూ త్రుళ్ళుతూ ఆడి అలిసిపోతారు. గులాబి రంగులా కందిపోయిన వారి కాళ్ళరంగు అమ్మ కళ్ళలో ఎంత అందంగా ప్రస్ఫుటమవుతోందో! అలాగే నాగలితో దున్నినపుడు ఎర్రటి నేలలో ఏర్పడే పగళ్ళ మధ్య నుంచి ఎర్రటి దుమ్ము పొరలు పొరలుగా పైకి రేగుతూ ఆ ఎర్రని సింధూర వర్ణ కాంతులతో నేల తల్లికూడా అందంతో మెరిసిపోతుంది.
4. పిల్లలు ఆటలకు, చిలిపి చేష్టలకు మురిసిపోయే మా అమ్మ కళ్ళలో ఎంత అందం తొణికసలాడుతుందో! సూర్యకిరణాలు పడి గులకరాళ్ళు కూడ వింత కాంతులతో విలువైన రత్నాల రాళ్ళలా మెరిసిపోతున్నప్పుడు నేల తల్లి కూడా ఆనందంతో పులకరించిపోతుంది.

   తొలకరి జడివానకి మట్టి తడిసి బురద చిక్కబడుతుంది. వర్షపు చినుకులకి ఏర్పడే బుడగల్ని చూస్తుంటే...... నా తల్లి మనసులోని అభ్యుదయ భావాలు గుర్తుకువచ్చి భవిష్యత్తు పై ఆశలు చిగురింపజేస్తాయి.
5. సమాజంలో జరిగే అన్యాయాన్ని అంతం చేయ్యాలనే భావన అమ్మ గుండెల్లో ఏ విధంగా అగ్నిలా ఎగసిపడుతుందో అలాగే ఈ ఈదురుగాలికి నేలమీది మట్టి చక్రాల్లా సుడులు తిరుగుతూ పైకి బలంగా లేస్తోంది. అంతేకాదు నరాలు కొరికే శీతాకాలంలో నడుస్తున్నప్పుడు కాలి కింద మట్టి గిలిగింతలు పెట్టినట్లు అమ్మ గుండెల్లో ఆనంద రసవాహిని పొంగి పొరలుతుంది.

   ఈ నేల తల్లికి, నా తల్లికి మధ్య ఎంత పోలిక? వీరిద్దరి మధ్య అడ్డుగీతలు పెట్టి వేరు చేయడానికి నేనెవరిని? నా కన్న తల్లి భావనలో నా నేల తల్లి ఆధిక్యాన్ని కొలిచే నేను ఇంకెవరిని? నేను మట్టిమనిషినే! వెరసి మట్టిమనిషినే!

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| తనువు | = | శరీరం | పిశంగ వర్ణం | = | సింధూర వర్ణం |
| ఆంతర్యం | = | మనస్సు | ద్యుమణి | = | సూర్యుడు |
| శకలాలు | = | ముక్కలు | ప్రభంజనం | = | బలమైన గాలి |
| ప్రళయ కీలలు | = | జ్వాలా శిఖలు | సీతు | = | చలి |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## పర్యాయ పదాలు

1. కాంతి = జ్యోతి, రుచి, వెలుగు, వన్నె, దీప్తి.
2. అమ్మ = జనని, తల్లి, మాత, ధాత్రి.
3. సీతు = చలి, శీతం, జడం.
4. గుండె = కందనకాయ, గుండెకాయ, గుండియ
5. దయ = కటాక్షం, కరుణ, కారుణ్యం, అనుగ్రహం.
6. ప్రభంజనం = గాలి, ప్రకంపనం. పవనం, గాడ్పు.

## ప్రకృతి - వికృతి

1. గుండె - గుండియ
2. వర్ణం - వన్నె
3. మనిషి - మనిసి

## నానార్థాలు

1. వాహిని = నది, సేన
2. వర్ణం = అక్షరం, రంగు, ఆకాశం, జాతి, కులం, గుణం.
3. శకలం = తునుక, చేప, పక్షి, నారచీర.

## సంధులు

1. చెమ్మలూరె = చెమ్మలు + ఊరె (ఉకార సంధి)
2. నేనెవరిని = నేను + ఎవరిని (ఉకార సంధి)
3. ప్రభంజనార్భటి = ప్రభంజన + ఆర్భటి (సవర్ణదీర్ఘ సంధి
4. నిండైన = నిండు + ఐన (ఉకార సంధి)

## సమాసాలు

1. దయారసం = దయ అనెడి రసం - రూపక సమాసం
2. అమ్మబొమ్మ = అమ్మ యొక్క బొమ్మ - షష్ఠీ తత్పురుష సమాసం
3. నల్లనిమట్టి = నల్లనైన మట్టి - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. ఇసుకపొరలు = ఇసుక యొక్క పొరలు - షష్ఠీ తత్పురుష సమాసం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రశ్నలు

1. తాను 'వట్టిమనిషి' నని కవయిత్రి ఎందుకు బాధపడెను?
2. నల్లని మట్టిని చూస్తున్నప్పుడు కవయిత్రికి ఏమనిపించింది?
3. నేలతల్లి ఏ రంగులో మెరుస్తూ కనిపించింది?
4. నేలతల్లి ఎందుకు పులకరించింది?
5. నేల తల్లికి, తన తల్లికి కవయిత్రి ఏమని పోలిక చెప్పింది.

## విద్యార్థులకు సూచన

1. విద్యార్థులు నేల తల్లి గొప్పతనాన్ని, వ్యవసాయాన్ని తెలుసుకోవాలి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. విద్యార్థులకు మన భూమి (నేల) గొప్పతనాన్ని వివరించాలి.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 5

# 5.4 గురుకటాక్షం



గురుకటాక్షంతో పామరులు, కఠినాత్ములు కూడా పరమోన్నతులుగా మారగలరు. అందుకు వాల్మీకి, శబరి జీవితాలే నిదర్శనం. నారదమహర్షి అనుగ్రహం వల్ల రత్నాకరుడనే బోయవాడు వాల్మీకి మహర్షిగా మారాడు. మతంగముని అనుగ్రహంతో శబర బాలిక తాపసిగా మారింది.

రామాయణంలోని అరణ్యకాండలో శబరి ప్రస్తావన వస్తుంది. అడవిలో కోయలు, కొండలు, చెంచులు, కిరాతకులు, బోయలు, శబరులు అనే తెగలవారు వేట, వ్యవసాయం చేసుకొని జీవించేవారు. పద్నాలుగు సంవత్సరాల శబరి అనే బాలిక ప్రతిరోజు విల్లంబులతో పక్షులను కొట్టి పట్టుకొని, బుట్టలో వేసుకొని వెళుతూ ఉండేది.

ఆ అడవిలో నది ఒడ్డున వటవృక్షం దగ్గర మతంగ మహాముని ఆశ్రమం ఉంది. ముని నిత్యం నదీ స్నానం చేసి, సూర్య భగవానున్ని ఆరాధించేవాడు. ఆయన ఆశ్రమానికి వచ్చే దారిలో తరచూ వృక్షాల మీద ఉన్న పక్షుల్ని వేటాడుతూ మునికి కనిపించేది శబరి. ఆ బాలిక విడిచిన బాణం తగిలిన పక్షి గిలగిలా కొట్టుకొని కింద పడిపోతే, రెక్కలు రాని దాని పిల్లలు, ఇతర పక్షుల రోదన ముని మనస్సును కకలావికలం చేసేది. ధ్యానం కుదిరేది కాదు. శబరి చేత ఈ హింసను మాన్పించడమెలాగా అని ముని ఆలోచిస్తుండగా ఒక రోజున దైవ సంకల్పం వల్ల ఒక దృశ్యం కనిపించింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఓ పెద్ద చెట్టు కింద ఓ సింహం బాధతో మూలుగుతూ, నోరు తెరుచుకొని పడుకొని ఉంది. ఒక కొంగ తన ముక్కుతో సింహం నోటిలో గుచ్చుకొని ఉన్న ముళ్ళను తీస్తోంది. ఈ దృశ్యం చూసిన ముని ఆశ్చర్యచకితుడయ్యాడు. వెంటనే ఆయన మనస్సులో ఒక ఆలోచన కలిగింది. శబరికి ఈ దృశ్యం చూపించి ఆమెలోని హింసాప్రవృత్తిని తొలగించాలని నిశ్చయించుకున్నాడు.



అప్పుడు మతంగముని బాణంతో పక్షిని కొడుతున్న శబరిని పిలిచి కొంగ, సింహానికి చేస్తున్న సహాయాన్ని చూపిస్తూ “అమ్మా శబరీ! సింహం క్రూర జంతువు అయినప్పటికీ, కొంగ తన బాధను నివారిస్తుందనే భావంతో దానివైపు కృతజ్ఞతాపూర్వకంగా చూస్తోంది. సింహం వల్ల తనకు ప్రాణాపాయం ఉన్నప్పటికీ కొంగ సింహం నోటిలో గుచ్చుకున్న ముళ్ళను ముక్కుతో తీసి, దాని బాధ నివారణ చేస్తోంది.

దీనివల్ల మనం తెలుసుకోవలసినది ఏమిటంటే బాధలో ఉన్నవారి బాధను నివారణ చేయడం ధర్మం, బాధించడం అధర్మం. కొంగ తన మృత్యుభయాన్ని లెక్కచేయకుండా ప్రాణంపోయినా ఫరవాలేదనుకొని సింహం బాధను నివారణ చేస్తున్నది. సింహం తనకు ఆహారమైన కొంగని తన బాధను నివారణ చేస్తున్నదనే కృతజ్ఞతాపూర్వక వాత్సల్యంతో చూస్తోంది.

ఆహారం కోసం నోరులేని పక్షుల్ని కొట్టడం అమానుషం. మనకు చెట్లద్వారా లభించే ఫలాలు, భూమి ద్వారా లభించే దుంపలు, గోక్షీరాలు, నదీజలాలు ఆహారంగా చాలవా? మృగాలు పక్షులలో ఉండే కరుణ మనలో ఉండవద్దా? ఆహారం కోసం జీవుల్ని బాధించడం ఘోరపాపం?

ముని వాక్కుల వల్ల శబరిలో వెంటనే మార్పు వచ్చింది. విల్లంబులు పారవేసి, మునికి పాదాభివందనం చేసింది. మీకు సేవ చేస్తూ జీవించే భాగ్యాన్ని కల్పించమని వేడుకుంది. మతంగముని ఆమెలో కలిగిన మార్పు చూసి ఆమెకు రామమంత్రాన్ని ఉపదేశించాడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

శబరికి గురుబోధ, గురుకటాక్షం, గురుశుశ్రూష, మంత్రదీక్ష లభించింది. అప్పటి నుండి ఆమె మతంగముని శిష్యురాలై తాపసిగా జీవనం గడపసాగింది. కొంతకాలం గడిచాక మతంగముని శబరిని పిలిచి "అమ్మా! నాకు అవసానదశ వచ్చింది. నేను ఈ కన్నులతో శ్రీరామున్ని దర్శించలేకపోయాను. కానీ నీకు మాత్రం రాముని దర్శనభాగ్యం తప్పక కలుగుతుంది." అని ఆశీర్వదించి దేహత్యాగం చేశాడు. గురువాక్యం నిజం కాకుండా ఉంటుందా! అరణ్యవాస సమయంలో శ్రీరాముడు శబరి ఆశ్రమానికి వచ్చి ఆమెను తరింపజేశాడు. గురుకటాక్షం లభిస్తే మానవజన్మ ధన్యమైనట్లే కదా!

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. శబరి ఎవరు?
2. మతంగమునికి చెట్టు కింద ఏ దృశ్యం కనిపించింది?
3. శబరిలో ఉన్న హింసాప్రవృత్తిని పోగొట్టడానికి మతంగముని ఏమి చేశాడు?
4. మతంగముని శబరికి ఏ మంత్రాన్ని ఉపదేశించాడు?
5. శబరి ఎవరిని దర్శించగలదని మతంగముని చెప్పాడు?
6. మతంగముని దేనిని ఘోరపాపమని శబరికి చెప్పాడు?

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వ్యాకరణం

# విభాగం 5

# 5.5 క్రియలు – రకాలు

## క్రియలు – రకాలు

చేసే పనిని క్రియ అంటారు. రాముడు పాట పాడాడు. ఇందులో పాడాడు క్రియ.

## I. సమాపక క్రియలు

1. **ప్రేరణార్థకం** : పని చేయడానికి ఇతరులను ప్రేరేపించుట.
   ఉదా॥ చదివించు, నడిపించు.
2. **ప్రార్థనార్థకం** : పనిచేయుటకు ఇతరులను ప్రార్థించుట.
   ఉదా॥ కాపాడవే! బ్రోవవే!
3. **ఆశీరాద్యార్థకం** : ఆశీస్సులను తెలిపేది.
   ఉదా॥ దేవుడు నిన్ను రక్షించుగాక! మేలుకావుత.
4. **వ్యతిరేక్వార్థకం** : వ్యతిరేకార్థాలను తెలిపేది.
   ఉదా॥ చదువడు, పాడడు, వెళ్ళడు.
5. **ఆత్మనేపదం** : క్రియా ఫలం కర్తకు చెందుట.
   ఉదా॥ చదువుకొంటున్నాడు, పాడుకొంటున్నాడు.

## II. అసమాపక క్రియలు

1. **క్త్వార్థకం** : భూతకాలిక అసమాపక క్రియ. దీనిలో ధాతువుకి 'ఇ' చేరుతుంది.
   ఉదా॥ తిని, చదివి, ఆడి
2. **వ్యతిక్త్వార్థకం**: క్త్వార్థకానికి వ్యతిరేకంగా ఉండేది. దీనిలో ధాతువుకు 'అక' ప్రత్యయం చేరుతుంది.
   ఉదా॥ పాడక, వినక, తినక
3. **తుమున్నాద్యర్థకం** : ఒక పనికి కారణమైన కార్యాన్ని, సమయాన్ని తెలియజేసేది. ఇందులో ధాతువునకు **"అన్"** చేరును.
   ఉదా॥ చేయన్, చదువన్, వండన్
4. **చేదర్థకం** : అగుచే, అయినచో అనే అర్థాన్ని తెలిపేది. దీనిలో ధాతువునకు "ఇనన్" చేరుతుంది.
   ఉదా॥ కురిసినన్, చదివినన్.
5. **అనంతరార్థకం** : అనంతరం అనే అర్థాన్ని ఇచ్చేది. దీనిలో ధాతువుకు "డున్" చేరుతుంది.
   ఉదా॥ సూర్యుడు ఉదయించుడున్, బద్మములు వికసించుడున్.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

**6. శత్రర్థకం :** వర్తమానకాల అసమాపక క్రియ. దీనిలో క్రియకు చివర 'చున్' చేరుతుంది.
ఉదా॥ వినుచున్, చదువుచున్.

## III. వ్యాకరణాంశాలకు సంబంధించిన ప్రశ్నలు

1. క్రియలు అనగా నేమి?
2. క్రియలు ఎన్ని రకాలు? అవి ఏవి?
3. సమాపక క్రియల రకాలను వివరించండి.
4. అసమాపక క్రియల రకాలను వివరించండి.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

# విభాగం 6

# 6.1 పద్యరత్నాలు

– బద్దెన





బద్దెన

## అభ్యసన లక్ష్యాలు

- శతక పద్యాలను తెలుసుకోవడం.
- నీతికి సంబంధించిన విషయాలను పద్యాల ద్వారా నేర్చుకోవడం.
- మానవ స్వభావాలను పద్యాల రూపంలో గుర్తించడం.



## కవి పరిచయం

బద్దెన మహాకవి 13వ శతాబ్దానికి చెందిన కవి. ఇతడు సుమతి శతకాన్ని రచించాడు. సుమతి శతకంలో సమాజ శ్రేయస్సుకు, నైతిక విలువలకు సంబంధించిన అనేక విషయాలు పేర్కొనబడ్డాయి. ప్రస్తుత పాఠ్యభాగం బద్దెన మహాకవి రచించిన సుమతి శతకం నుండి గ్రహింపబడింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## పద్యరత్నాలు

1.కం. * ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

2.కం. ఉడుముండదె నూఱేండ్లును
బడియుండదె పేరిఁ బాము పది నూఱేండ్లున్
మడువునఁ గొక్కెర యుండదె
కడునిలఁ బురుషార్థపరుడు గావలె సుమతీ!

3.కం. ఏఱకుమీ కసుగాయలు
దూఱకుమీ బంధుజనుల దోషము సుమ్మీ
పాఱకుమీ రణమందన
మీఱకుమీ గురువులాజ్ఞమేదినీ సుమతీ!

4.కం. * తనకోపమే తన శత్రువు
తన శాంతమే తనకు రక్ష దయచుట్టంబౌ
దన సంతోషమే స్వర్గము
తన దుఃఖమే నరకమండ్రు తథ్యము సుమతీ!

5.కం. . వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపఁదగున్
గనికల్ల నిజముఁ దెలిసిన
మనుజుఁడె పో నీతిపరుడు మహిలో సుమతీ!

**ఆలోచించండి – చెప్పండి**

- శతకమనగానేమో చెప్పండి.
- పురుషార్థాలేవో మీ మాటలతో చెప్పండి.
- పాఠం ఆధారంగా ఏది గొప్ప విషయంగా చెప్పబడిందో తెలపండ?
- ఏ జంతువులను కవి కలకాలం జీవించగలవని చెప్పాడు?

## భావాలు

1. సుమతీ! మేలు చేసినవానికి మేలుచేయుట గొప్ప విషయం గాదు. కీడు చేసినవానికి కీడు మాని మేలు చేయుట మిక్కిలి తెలివైన కార్యం.
2. ఉడుము, పాము, కొంగ కలకాలం జీవించుచుండుట లేదా? దీర్ఘ జీవితం వలనగాక మానవుడు పురుషార్థాలను గడించుటలో మేటి కావాలి.
3. సుమతీ! పచ్చికాయలను కోయరాదు. చుట్టాలను తిట్టరాదు. యుద్ధం నుండి పారిపోరాదు. గురువు మొదలైన పెద్దల మాటలు దాటరాదు.
4. కోపాన్ని మించిన శత్రువును, శాంతిని మించిన రక్షణ, దయను మించిన చుట్టం, సంతోషాన్ని మించిన స్వర్గసుఖం, దుఃఖాన్ని మించిన నరకబాధ లేదను మాట నిజం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

5. ఎవరు చెప్పిన మాటనైనా పూర్తిగా విని, తొందరపడక, దాని బాగోగులు విచారించి తెలిసికొనినవాడే నీతి నీతిపరుడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| అపకారికి | = | కీడుచేసిన వానికి |
| నెపమెన్నక | = | దోషం పట్టకుండా |
| మడువు | = | కొలను |
| కొక్కెర | = | కొంగ |
| ఇల | = | భూమి |
| కసుగాయలు | = | పచ్చికాయలు |
| దూఱకు | = | దూషించకు |
| రణం | = | యుద్ధం |
| పాఱకు | = | పఱుగిడకు |
| కని | = | చూచి |
| కల్ల | = | అబద్ధం |
| మహి | = | లోకం |

### పర్యాయ పదాలు

1. మహి – భూమి, అవని, ధరణి
2. కొక్కెర – కొంగ, బకం
3. రణం – యుద్ధం, పోరు, కదనం
4. హయం – గుఱ్ఱం, అశ్వం

### సంధులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | గురువులాజ్ఞ | = | గురువులు | + | ఆజ్ఞ | – | ఉకారసంధి |
| 2. | పురుషార్థం | = | పురుష | + | అర్థం | – | సవర్ణదీర్ఘసంధి |
| 3. | నెపమెన్నక | = | నెపము | + | ఎన్నక | – | ఉకార సంధి |
| 4. | నూతేండ్లు | = | నూఱు | + | ఏండ్లు | – | ఉకార సంధి |
| 5. | నరకమంద్రు | = | నరకము | + | అంద్రు | – | ఉకార సంధి |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## సమాసాలు

1. గురువులాజ్ఞ - గురువుల యొక్క ఆజ్ఞ - షష్ఠీ తత్పురుష సమాసం
2. నూఱేండ్లు - వంద సంవత్సరాలు - ద్విగు సమాసం
3. కసుగాయలు - పచ్చివైన కాయలు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. నీతి తెలిసిన వాడెవడు?
2. ఉత్తముడు ఎవడు?
3. నేర్పరి ఎవరు?
4. నీతిమాలిన పనులేమిటి?
5. మనిషికి నిజమైన శత్రువెవరు?

## విద్యార్థులకు సూచన

1. శతక పద్య లక్షణాలను తెలుసుకోండి.
2. తెలుగులో శతకాలను రచించిన కవుల పేర్లను సేకరించండి.

## ప్రణాళికా పని

**కింద గల వేమన పద్యాన్ని పాదభంగంలేకుండా పదాలను కూర్చి రాయండి.**

ఆత్మశుద్ధిలేని యాచారమేల
భాండశుద్ధిలేని పాకమేల?
చిత్త శుద్ధిలేని శివపూజ లేలరా?
విశ్వదాభిరామ వినురవేమ.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

గేయం

విభాగం 6

# 6.2 పలనాడు వెలలేని మాగాణిరా!

– పి.వి.శివయ్య



www.Padasalai.Net

## అభ్యసన లక్ష్యాలు

- పలనాటి రాజుల పౌరుషాన్ని తెలుసుకోవడం.
- పలనాటిసీమలోని స్థితిగతులను తెలుసుకోవడం.
- స్వాతంత్ర్యయోధుడు కన్నెగంటి హనుమంతును గూర్చి తెలుసుకోవడం.

## కవి పరిచయం

పులిపుల వెంకట శివయ్య కాకలతీరిన కమ్యూనిస్టు యోధుడు. యోజన, కార్మిక ఉద్యమనేత 1962వ సం॥ వినుకొండ నియోజకవర్గం నుండి కమ్యూనిష్టు పార్టీ ఇండియన్ సి.పి.ఐ. తరపున ఎమ్.ఎల్.ఎ.గా గెలుపొందాడు. ఉత్తేజకరమైన పాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పాటలుగా కట్టి సమాజంలో చైతన్యం తీసుకొని రావడానికి ప్రయత్నం చేశాడు. ప్రస్తుత పాఠ్యభాగం "పలనాడు వెలలేని మాగాణిరా" శ్రీపులిపుల వెంకట శివయ్యచే రచించబడింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1. శాతవాహన తెలుగు చక్రవర్తుల శౌర్య
మిదె బ్రహ్మమిదె క్షాత్రమన్న గర్జాఘోష
పులకలే ఎత్తించెరా పలనాటి
పౌరుషమ్మే పొంగెరా॥

2. బుద్ధ నాగార్జునుడి బోధ ముద్రాజ్యోతి
వర "మహాయానమై" వసుమతిని ప్రవహించి
హెచ్చు తగ్గులు సమసెరా పలనాట
విజ్ఞాన ప్రభ వెలిగెరా॥

3. తొలిసంజ దీక్షతో తెలుగు శిల్పులచేతి
పోగరలు మలిచిన బుద్ధయుగ జీవితము
నవశిల్ప రతనంబురా పలనాటి
నాగార్జునుడి కొండరా॥



4. వర్ణధర్మాలన్న ఉక్కు చట్టము పగిలి
మాలకన్నమదాసు మనసైన సుతుడుగా
వీరవైష్ణవ మొచ్చురా
పలనాట బ్రహ్మన్న "కవి" గీతలో

5. మగువ నాగమ్మతో మాయయుద్ధము వచ్చె
మగువ మాంచాల తా మగని రణమున కంపె
వీరవనితలు పుట్టిరీ పలనాట
శౌర్యముగ్గులు పెట్టిరీ ॥

6. బాలచంద్రుడి కత్తిపదును మెరుపులు మెరిసి
తెరలి కారెంపూడి ధర్మ రణరంగాన
వీర రక్తము చిందెరా పలనాట
నాగులేర్లై పారెరా ॥

7. బాలచంద్రుని కదన కౌశలము కథలల్లి
శ్రీనాథ కవిరాజు చంద్రవంకకు చెప్ప
ఎదకరిగి ప్రవహించెరా పలనాట
"ఎత్తిపోతల" దూకెరా ॥



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

8. కృష్ణరాయల సభా కవి దిగ్గజాలలో
"ఘటికా శతగ్రంథ కరుణధుర్యం"డైన
భట్టుమూర్తే వెలసెరా పలనాట
ప్రౌఢశ్లేషలు పల్కేరా ॥



9. కలిమి బలిమీగల్గు కర్షకుల సీమలో
కానికాలము వచ్చి కలహములు చెలరేగ
కంపినీ వాడొచ్చెరా పలనాట
ఖైదుకొట్టులు కట్టెరా ॥

10. దాస్యమూ దోపిడీ దారిద్రమూ హెచ్చి
పాడిపంటల మేలిబంగారు నాతల్లి
కరువు కాపురమయ్యెరా పలనాడు
కంటనీరే బెట్టెరా ॥

11. ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరితోర్వి
స్వాతంత్ర శంఖము సింహనాదము చేయ
మేరువై నిలిచిందిరా పలనాడు
ముందుండి పోరిందిరా ॥

12. కన్నెగంటి హనుమంతు కోరమీసము ద్రిప్పి
పలనాటి ప్రజలచే పన్ను లెగబెట్టించె
బలియిచ్చె హనుమంతునూ పలనాడు
పరప్రభుత్వపు గుండ్లకూ ॥

13. ఆనాటి పౌరుషాలనాటి విక్రమా
లానాటి వైభవాలానాటి సంస్కృతు
లీనాటికీ చరితలో పలనాడు
విరచించె బంగారుతో ॥

14. వెనుకతరముల వారి వీరచరితల సిరులు
నార్పోసి త్యాగంపు నీర్వెట్టి పెంచరా
విరిసి సుఖములు పండురా పలనాడు
వెలలేని మాగాణిరా ॥



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

**భావాలు:**

1. శాతవాహన తెలుగు చక్రవర్తుల శౌర్యమిదే బ్రహ్మదత్తమైనది. వారి క్షత్రియ పరాక్రమం కదనరంగ గర్జన ఘోష వంటిది. చూపరుల మేను పులకరింపజేస్తుంది. యుద్ధరంగంలో పలనాటి పౌరుషం పొంగి ప్రవహించింది.
2. బౌద్ధుడైన నాగార్జునుని బోధనలు జనుల హృదయాల్లో ముద్రాజ్యోతులవగ, అది బౌద్ధంలోని మహాయానంగా భూమిలో వ్యాపించింది. తద్వారా సమాజంలోని అసమానతలు సమసిపోయి పల్నాటి సీమలో విజ్ఞాన జ్యోతి వెలిగింది.
3. ప్రాతఃకాల దీక్షతో తెలుగు శిల్పుల చేతి చిత్రిక పనిముట్లతో బుద్ధుని జీవిత చరిత్రను నూతన శిల్ప రత్నంగా మలచినదే ఈ పలనాటి నాగార్జున కొండ.
4. హరిజనుడైన మాల కన్నమదాసుని ప్రియపుత్రునిగ స్వీకరించి బ్రహ్మనాయుడు పల్నాడులో వర్ణధర్మాలన్న ఉక్కు చట్టాన్ని పగలగొట్టెను. పల్నాడులో వీరవైష్ణవం వెలుగొందినదని కవి"గీత" లో ప్రస్తుతించారు.
5. రాజకీయ చతురత గల మగువ నాగమ్మ వలన మోసపూరితమైన పల్నాటి యుద్ధం చేయాల్సి వచ్చింది. ఆ యుద్ధంలో పాల్గొనటానికి మాంచాల తన భర్తను యుద్ధభూమికి పంపింది. ఈ పలనాటిలో వీరవనితలు పుట్టి అక్కడ శౌర్య రంగవల్లులు దిద్దారు.
6. బాలచంద్రుడి కత్తి పదును మెరుపులై మెరసి కారెంపూడి ధర్మ యుద్ధంలో రక్తం నాగులేరులై ప్రవహించింది.
7. బాలచంద్రుని యుద్ధ నైపుణ్యాన్ని శ్రీనాథ మహాకవి కథలల్లి శివుని జటాజూటాన ఆభరణంగా నిలిచిన చంద్రవంకకు వినిపించగా అతని హృదయం కరిగి భూమిపైకి "ఎత్తిపోతలు"గా దూకి పల్నాడు ప్రాంతంలో ప్రవహించింది.
8. దురంధరుడైన రామరాజు భూషణుడుగ పిలువబడు భట్టుమూర్తి పలనాడులో జన్మించి అనేక ప్రౌఢ శ్లేషలు గల గ్రంథాలను వెలయించెను.
9. ఐశ్వర్యం, శ్రమించెడి శక్తి కల్గిన పల్నాటిసీమ రైతులకు చెడుకాలం వచ్చి సీమలో కలహాలు చెలరేగాయి. ఆంగ్లేయుల తూర్పు ఇండియా వర్తక కంపెనీ దొరలు వచ్చి పల్నాడులో చెఱసాలలు నిర్మించారు.
10. పల్నాడు సీమలో ఒక వైపు ఆంగ్లేయుల దాస్యం, మరోవైపు వ్యాపార నెపంతో దోపిడీలు, కరువులతో పేదరికం పెరిగింది. పాడి పంటలతో కళకళలాడాల్సిన బంగారం వంటి పల్నాటి తల్లి కరువు, కాటకాలతో కాపురం చెయ్యలేక కంటనీరు పెట్టింది.
11. భారతదేశపు దాస్యశృంఖలాలను తొలగించడానికి జరిగిన స్వాతంత్ర్య సమర పోరాటంలో ఒకానొక సుముహూర్తంలో పలనాడు మేరు పర్వతంగా తలెత్తి నిలిచి ముందు నిలబడి స్వాతంత్ర సమరంలో పోరాటం చేసింది.
12. కనెగంటి హనుమంతరావు విప్లవవీరుడు. అతడు పౌరుషంతో మీసం త్రిప్పి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పలనాటి ప్రజలచే పన్నులు ఎగగొట్టింపజేశాడు. అందుకు ప్రతీకారంగా ఆంగ్ల ప్రభుత్వం హనుమంతరావును కాల్చి చంపింది. ఇలా పల్నాడు ఒక వీరుడ్ని బలి ఇచ్చింది.
13. ఆనాటి పౌరుషాలు, ఆనాటి విక్రయాలు, ఆనాటి వైభవాలు, ఆనాటి సంస్కృతులు ఈనాటికి పల్నాడు చరిత్రలో సువర్ణాక్షరాలలో పొందుపరచబడింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

14. వెనుక తరాల పల్నాటి వీరుల చరిత్ర సంపదను నారుపోసి త్యాగమనే నీరు పెట్టి పెంచవలసిన బాధ్యత మనందరిది. అలా చేసినపుడే శాంతి సౌభాగ్య కుసుమాలు విరిసి పలనాట సుఖాలు పండుతాయి. ఈ పలనాడు విలువ కట్టలేని బంగారు మాగాణి వంటిది.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| చక్రవర్తి | = | మహారాజు |
| శౌర్యం | = | పరాక్రమం |
| జ్యోతి | = | వెలుగు |
| వసుమతి | = | భూమి |
| మగువ | = | స్త్రీ |
| రణం | = | యుద్ధం |
| కర్షకుడు | = | కష్టపడేవాడు (రైతు) |
| కలహం | = | జగడం |
| సుముహూర్తం | = | మంచిముహూర్తం |
| బంగారం | = | హేమం |
| సుతుడు | = | పుత్రుడు |
| మాగాణి | = | సారవంతమైన పంట పొలం |
| ఉర్వి | = | భూమి |

### పర్యాయ పదాలు

1. భూమి – పుడమి, అవని, వసుంధర
2. మగువ – స్త్రీ, వనిత, మహిళ, కొమ్మ
3. రణం – కదనం, యుద్ధం, పోరు
4. బంగారం – హేమం, పసిడి, సువర్ణం

### సంధులు

1. కాపురమయ్యెరా = కాపురము + అయ్యెరా – ఉకార సంధి
2. బ్రహ్మ్యమిదె = బ్రహ్మ్యము + ఇదె – ఉకార సంది

### సమాసాలు

1. చక్రవర్తుల శౌర్యం – చక్రవర్తుల యొక్క శౌర్యం – షష్ఠీ తత్పురుష సమాసం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

2. సుముహూర్తం – మంచిదైన ముహూర్తం – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
3. కత్తిపదును – కత్తి యొక్క పదును – షష్ఠీ తత్పురుష సమాసం.

## ప్రశ్నలు

1. ఎవరి పౌరుషత్వం మనసులో పొంగుతూ ఉంది?
2. నాగార్జునుని బోధనలు ఎలాంటివి?
3. వీర వైష్ణవం ఎవరి చేతిలో వర్ధిల్లింది.
4. కన్నెగంటి హనుమంతుని గురించి రాయండి.

## విద్యార్థులకు సూచన

1. మీరు నివసించు ప్రాంత ప్రత్యేకతలను తెలుసుకొనండి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. బాలచంద్రుని లాంటి అనేక యుద్ధవీరులను గురించి విద్యార్థులకు తెలియజేయండి

## ప్రణాళికా పని

పల్నాటి యుద్ధం, ఆంధ్రదేశంలోని పల్నాడు ప్రాంతంలో 1182వ సంవత్సరంలో జరిగింది. మహాభారతానికి పల్నాటి వీరుల చరిత్రకు దగ్గరి పోలికలు ఉండటం చేత దీనిని 'ఆంధ్రభారతం' అని కూడా అంటారు. పల్నాటి యుద్ధం 12వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో రాజకీయ, సాంఘిక, మత మార్పులకు దోహదం చేసిన కీలక యుద్ధం. ఈ యుద్ధం తీరాంధ్రలోని రాజవంశాలన్నింటిని బలహీనపరచి "కాకతీయ" సామ్రాజ్య విస్తరణకు మార్గం సుగమం చేసింది.

**పై విషయాన్ని చదివి ఖాళీలను పూరించండి.**

1. పల్నాటి యుద్ధం – పల్నాటి యుద్ధం, ఆంధ్రదేశంలోని పల్నాడు ప్రాంతంలో 1182వ సంవత్సరంలో జరిగింది.
2. పోలిక –
3. మార్పు –
4. కాకతీయ –



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

విభాగం 6

# 6.3 శ్రమ జీవులు

## అభ్యసన లక్ష్యాలు

- వివిధ వృత్తులను తెలుసుకోవడం.
- కృషితోదేన్నయినా సాధించవచ్చని తెలుసుకోవడం.
- "రైతు దేశానికి వెన్నముక" అని తెలుసుకోవడం.

ప్రతిరోజూ మనం ఎన్నో విషయాలను చూస్తుంటాం. వాటిలో కొన్నింటిని పట్టించుకుంటాం. కొన్నింటిని పట్టించుకోం. కానీ కొద్దిగా దృష్టి పెడితే కొన్ని విషయాలలో ఆశ్చర్యం వేస్తుంది. మర్రి విత్తనాన్ని చూశారా? ఎంత చిన్నగా ఉంటుంది! పరిశీలించి చూస్తే తప్ప గుర్తుపట్టలేనంతగా ఉంటుంది. కానీ దీనిలో నుండే పెద్ద మర్రిచెట్టు వస్తుంది. అంటే అంత చిన్న గింజలో ఇంత గొప్ప శక్తి ఉందన్నమాట. ఇలాగే మన చుట్టూ ఉన్నవాళ్ళలో కూడా ఏదో ఒక గొప్పతనముంటుంది. సామాన్యులుగా కనిపించేవాళ్ళలో కూడా అసామాన్యమైన ప్రతిభ దాగి ఉంటుంది. దాన్ని గుర్తించాలి, గౌరవించాలి.

"ఆకాశంలో హాయిగా ఎగరగలిగే విమానాన్ని ఎవరు కనుగొన్నారు? ప్రపంచంలోని విషయాలను క్షణాలలో మనకు చూపించే టి.వి.ని కనిపెట్టిందెవరు? సమాచార వ్యవస్థలో సాంకేతిక విప్లవాన్ని తెచ్చిన సెల్‌ఫోన్ రూపశిల్పి ఎవరు?" అని తరుచూ ప్రశ్నిస్తుంటాం. కాని ఈ సుఖాలు, విలాసాలకన్నా ముందు జీవిత అవసరాలను తీర్చుకొనే మార్గం చూపిన మహాపురుషుల గురించి ఎప్పుడైనా దృష్టి సారించామా? వాళ్ళ కృషిని, త్యాగాన్ని ఎన్నడైనా తలచుకొంటున్నామా?

"అన్నమయముల్లైన వన్ని జీవమ్ములు – కూడులేక జీవకోటి లేదు" అన్నారు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి. ఆహారం లేకుంటే ఏ ప్రాణీ బతకదు. ఇంత ప్రాధాన్యమున్న ఆహార విషయాలను గురించి మనకు మొదట తెలిపినవారు ఆదివాసులు. అడవులే అమ్మఒడిగా, కొండకోనలే తోడునీడగా జీవిస్తారు. వాళ్ళు రేయింబవళ్ళు ప్రకృతితోనే కలిసి ఉన్నారు. ప్రకృతిని బాగా పరిశీలించారు. ఏవి తినాలో, ఏవి తినగూడదో చెప్పారు. అలా చెప్పడానికి వాళ్ళు ఎన్నో ప్రయోగాలు చేశారు, వాటిని రుచి చూశారు.

ఈ ప్రయోగాలలో కొన్ని సందర్భాలలో కొందరు ప్రాణాలు కూడా వదిలారు. జంతువుల మాంసం తినడానికి ముందు ఆయా జంతువులను పరిశీలించారు. ఆ జంతువుల ఆహారపు అలవాట్లపై దృష్టి పెట్టారు. అప్పుడు ఇది తినవచ్చు, ఇది తినగూడదని చెప్పారు. వాళ్ళ పరిశీలన, శ్రమ, త్యాగం ఎంత గొప్పవో! కోయలు, గోండ్లు, చెంచులు మొదలైన గిరిజన జాతులకున్న ప్రకృతి విజ్ఞానం ఎంతో గొప్పది. చెట్లను గురించి వాళ్ళకు తెలిసినంతగా ఎవరికీ తెలియదనడం అతిశయోక్తి కాదు. వాళ్ళు శాస్త్రజ్ఞులే. రోగాల బారిన పడినపుడు చెట్లమందులతోటే ఆరోగ్యాన్ని తిరిగి పొందారు. ఈ విషయాలలో గురువులై వారు తరువాతి తరాలకు తోవచూపారు.

ఆదివాసులే కాదు, పల్లె తల్లి ఒడిలో బతికే జానపదుల జ్ఞానం కూడా తక్కువేమి కాదు. పల్లెటూరి వారి పనితనాన్ని తెలిపేలా, వివరించేలా ఎన్నో పాటలు కూడా ప్రాచుర్యంలో ఉన్నాయి. గ్రామంలోని వివిధ పనులు,



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వృత్తులు చేసేవారు ఒకరిపై ఒకరు ఎలా ఆధారపడతారో వివరించే పల్లెపాటలు మనకు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. నిత్యం మనం వాడుకొనే ఒక వస్తువు అది కంచం కావచ్చు, మంచం కావచ్చు, టేబుల్ కావచ్చు. వీటిని తయారుచేయాలంటే వడ్రంగి, కుమ్మరి, ఇతర పనివారు కృషి చేయాల్సి ఉంటుంది.

ఇలా వృత్తులన్నీ ఒకదానిమీద మరొకటి ఆధారపడడం గుర్తించండి .... అలాగే ఒక 'సోల' తయారుకావడానికి వెనుక ఎందరు వృత్తి పనివాళ్ళ కష్టం దాగుందో ఆలోచించండి.

ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉంటే తప్ప సమాజం సజావుగా సాగదు. ప్రతి వృత్తీ పవిత్రమైనదే. ప్రతి వృత్తి పనిలోనూ ఎంతో కష్టం, నైపుణ్యం, త్యాగం కలగలిసి ఉంటాయి. కాంతిని చూసి మురిసిపోతాం. కానీ ఆ కాంతినివ్వడానికి కరిగిపోయే కొవ్వొత్తిని గురించి ఎప్పుడైనా ఆలోచిస్తున్నామా?



ఎండాకాలం వచ్చిందంటే చాలు కుండలకు, కూజాలకు మహా గిరాకీ. అటికెలు, గురుగులు మన అవసరాలను తీరుస్తున్నాయి. భక్తి జీవితంలో భాగమైనవి ప్రమిదలు, ఇవన్నీ చకచకా ఎలా వచ్చేస్తున్నాయి? కుమ్మరి చక్రం నుంచి, బంకమట్టి నుంచే. బంకమట్టి ఊరకే తయారవుతుందా? మెత్తటి మట్టి, బూడిద లేదా రంపపు పొట్టు, సన్న ఇసుకను కలిపి దీన్ని తయారుచేస్తారు. ఈ మూడింటిని కలిపి కాళ్ళతో బాగా తొక్కుతారు. చెమటోడ్చి సిద్ధంచేసిన ఈ బంకమట్టిని బండి చక్రంలాంటి సారెమీద పెడతారు. చక్రం మాత్రం ఊరికే తయారైందా? కుమ్మరి, వడ్రంగి వాళ్ళ నైపుణ్యం కలగలిసి ఏర్పడింది. ఇందులో ఎంతో ఇంజనీరింగ్ నైపుణ్యం తొంగి చూస్తుంది. చక్రం తాను తిరగడమే కాదు, సమాజగతినే తిప్పేసింది. ఇదొక అద్భుత ఆవిష్కరణ.

చక్రం తిప్పుతూ చక్రం మీద పెట్టిన బంకమట్టిని చేతివేళ్ళకొనలతో చాకచక్యంగా నొక్కుతారు. అత్యంత ఆశ్చర్యకరంగా, అనుకున్న రూపాలు అమాంతంగా వచ్చేస్తూంటాయి. ఆ చేతుల్లో ఇంద్రజాల విద్య ఉందా? అని అనిపించకమానదు. తయారైన మట్టిపాత్రలను ఆరబెడతారు. తరువాత 'కుమ్మర ఆము'లో పెట్టి బురదమట్టితో కప్పేస్తారు. దీనివల్ల కొలిమిని మండిస్తే బాగా కాలి గట్టిగా తయారవుతాయి. మనం ఉపయోగించుకొనే మట్టిపాత్రల వెనక ఇంత తతంగముంది.

నగలంటే ఇష్టంలేని వాళ్ళెవరైనా ఉంటారా? మెడలో హారాలు, చేతులకు కడియాలు, గాజులు, చెవిలో కమ్మలు, ముక్కుపుడక, సిగబిళ్ళ, నడుముకు ఒడ్డాణం, కాళ్ళకు కడియాలు, గజ్జెలు, వేళ్ళకు ఉంగరాలు ..... ఇలా



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఎన్నెన్నో ఆభరణాలు ఆపాదమస్తకం ధరిస్తారు. ఒకప్పుడు రాణులు ఏడు వారాల నగలు ధరించేవారట. ఆధునిక కాలంలో మరెన్నో రకాల వస్తువులు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కొక్క ఆభరణాన్ని ఎన్నోరకాలుగా తీర్చిదిద్దుతారు. ముద్దగా ఉన్న బంగారాన్ని ముద్దుగా తీర్చిదిద్దడంలో ఎంత శ్రమ దాగి ఉందో తెలిస్తే ముక్కుమీద వేలువేసుకొంటాం. బంగారం అంత సులభంగా కరగదు. బంగారాన్ని మూసలో పెట్టి బొగ్గుల కొలిమిలో ఉంచి కరిగిస్తారు. నిప్పు రాజేయడానికి, నిప్పులు కణకణలాడేలా మండడానికి బాగా ఊదాలి. బంగారం పనిచేసే వాళ్ళు (స్వర్ణకారులు) ఇలా ఊది ఊది అనారోగ్యపు బారినపడిన సందర్భాలు ఎన్నో.

బంగారమే కాదు మనం నిత్య జీవితంలో వాడే వెండి వస్తువుల తయారీలో కూడా ఎంతో కళాదృష్టి, నైపుణ్యం కనిపిస్తాయి. బంగారాన్ని వెండిని వివిధ ఆకృతులుగా  తీర్చిదిద్దడంలోగానీ, రత్నాలను పొదగడంలోగానీ సున్నితమైన పనితనం కనిపిస్తుంది. సన్నని వస్తువును తయారుచేసేటప్పుడు వాళ్ళ కళ్ళు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతాయి. అయినా మన కళ్ళకు ఆనందాన్నిచ్చేలా ఆభరణాలను అందించడానికి శ్రమిస్తున్నారు.

ఇనుంతో నిత్యం సహవాసం చేసే కమ్మరులు తమ శ్రమను, నైపుణ్యాన్ని సమాజం కోసం త్యాగం చేస్తున్నారు.



ఇనుంతో వాళ్ళు చేసే నాగటి'కర్రు' భూమిని దున్నడానికి ఉపయోగపడుతుంది. అలాగే పార, గొడ్డలి, గడ్డపార, కొడవలి, సుత్తి మొదలైనవి వ్యవసాయానికి చాలా అవసరమైన పనిముట్లు, వీటితోపాటు బండి చక్రపు పట్టాను కూడా తయారుచేసేవారు. ఇదొక గొప్ప ఇంజనీరింగ్ ప్రక్రియ. వీటన్నింటికీ ఉత్పత్తి కేంద్రం కమ్మరి కొలిమి. అది నిప్పులతో కణకణ మండుతూ ఉంటుంది. ఆ సెగను భరిస్తూ ఇనుమును కాల్చి సుత్తితో కావలసిన వస్తువుల రూపాలను తీర్చిదిద్దుతారు. ఇలా చేయడానికి చాలా కష్టపడవలసి ఉంటుంది.

ఇక వడ్రంగుల పనితనాన్ని ఒకసారి చూద్దాం. మనకు ఆహారం కావాలంటే భూమిని దున్నాల్సిందే. అందుకు ప్రధాన సాధనం నాగలి. దీన్ని రూపొందించేవాళ్ళు వడ్రంగులు. ఇదే కాదు గుంటక, గొర్రు వంటి పనిముట్లు కూడా వ్యవసాయంలో కీలకమైనవి. వీటిని తయారుచేయాలంటే ఏ చెట్టు కలప సరిపోతుందో పరిశీలిస్తారు. తాతముత్తాతల కాలంలో వాళ్ళు ఎంతో పరిశోధించారు. కొయ్యను సరైన రూపాలలోకి తీసుకురావడం వెనక ఎంతో శ్రమ ఉంటుంది. చెట్టు కొట్టాలి, కొయ్యాలి, చెక్కాలి, దువ్వోడ(చిత్రిక) పట్టాలి, తొలికొట్టాలి, అందులో బిగించాలి..... ఇలా ఎన్నెన్నో దశలు. వడ్రంగులు సమాజానికి అందించిన మరో సౌకర్యం బండి. ఇది వ్యవసాయానికే కాదు, ప్రయాణానికి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

కూడా పనికి వస్తుంది. అలాగే మొన్నమొన్నటి వరకు ఇండ్లను కట్టెల (కలప)తోనే నిర్మించేవారు. దూలాలు, వాసాలు, కిటికీలు, తలుపులు ఇవన్నీ వడ్రంగుల పనితనం మూలంగానే అందంగా, ఆకర్షణీయంగా తయారవుతాయి. మనం వాడుకొనే మంచాలు, కుర్చీలు, బెంచీలు, టేబుళ్ళు, అలమారలు ..... ఇలాంటివెన్నో వడ్రంగుల చేతుల్లో రూపొందినవే! అందుకే వాళ్ళను "దారు శిల్పుల"ని అంటారు. ఇవన్నీ మనం డబ్బుతో కొనుక్కొంటే వస్తున్నాయని అనుకుంటాం! అయితే వీటినే తయారుచేసినపుడే కదా ఎవరైనా కొనుక్కొనేది. ఇంటి సామగ్రి, వస్తు సామగ్రి, వ్యవసాయ సామగ్రి వంటివి చూస్తున్నప్పుడు వడ్రంగులను తలచుకోవడం మన ధర్మం. వాళ్ళ నైపుణ్యాన్నీ, గొప్పదనాన్నీ గౌరవించడం మన బాధ్యత.



తెల్లవారినప్పటినుంచి అడుగు బయటకు వేయాలంటే చెప్పుల్లో కాళ్ళు పెట్టాల్సిందే. చెప్పుల చరిత్రను చెప్పుకొంటే ఆవేదన, ఆశ్చర్యం కలుగుతాయి. ఏదైనా జంతువు చనిపోతే దాన్ని చూసి దూరంగా వెళతాం. కాని తోలు పనివాళ్ళు ఆ జంతువు చర్మాన్ని ఒడుపుగా ఒలుస్తారు. శుభ్రంచేస్తారు. దానితోనే చెప్పులు తయారుచేస్తారు. ఒక వ్యర్థ పదార్థం నుంచి అందరికీ ఉపయోగపడే వస్తువును సృష్టించిన వారి తెలివి ఎంతో గొప్పది. అందుకు వాళ్ళు పడే శ్రమ ఎంతో విలువైంది. అసలు దీనికి వెలకట్టగలమా? వీరి ఔదార్యాన్ని చాటుతున్న ఈ పద్యం చదవండి.

"ముప్పు ఘటించి వీని కులమున్, గలిమిన్ గబళించి దేహమున్
బిప్పి యొనర్చు నీ భరతవీరుని పాదము కందకుండగా
జెప్పులు గుట్టి జీవనము సేయును గాని నిరాకరింప లే
దెప్పుడు నప్పువడ్డది సుమీ భరతావని వీనిసేవకున్".

– గుఱ్ఱం జాషువ

జంతు చర్మాన్ని అనేక రకాలుగా మలచడంలో వీరి ప్రతిభ కనిపిస్తుంది. చర్మంతో 'డప్పు'లాంటి వాద్యాలను తయారుచేశారు. ఇప్పటికీ ఊళ్ళలో ఏదైనా విషయం చాటింపు వేయాలంటే డప్పు కొట్టాల్సిందే. చివరకు మనిషిని కాటికి పంపడానికి కూడా డప్పే ముందుంటుంది. ఒకప్పుడు వ్యవసాయ బావిలోని నీటిని పైకి తోడడానికి పెద్ద బొక్కెనలుండేవి. వాటి తొండాలను కూడా చర్మంతో వీరే తయారుచేసేవారు.

సంఘంలో క్షురకుల సేవలు మరవరానివి. (క్షురమంటే కత్తి, తల వెంట్రుకలను కత్తిరించేవాడు క్షురకుడన్నమాట) ప్రజలు ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో వారి భాగస్వామ్యం ఉంది. కత్తి, కత్తెరలతో వారు చూపే పనితనం నాణ్యమైనదే కాదు, సున్నితమైంది కూడా. క్షురకులకు తరతరాలుగా తెలిసిన మరొక విద్య దేశీయమైన



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వైద్యం. చెట్ల వేళ్ళతో, ఆకులతో, చేపలతో చేసే మందులను గురించి కూడా వీళ్ళకు చక్కటి అవగాహన ఉంటుంది. పేను కొరకడం, శరీరానికి గాట్లుపడడం వంటి సందర్భాలలో బయటపడే చిట్కాలు వీరి దగ్గర అనేకం ఉంటాయి. తైలంతో శరీర మర్ధనం (మాలిష్) చేయడంలో గొప్ప నైపుణ్యం ఉంది. ఈ సేవలన్నీ చూడడానికి చిన్నవిగా అనిపించినా ఆరోగ్యకర సమాజానికి అవసరమైనవే.

శరీరాన్ని రక్షించుకోవాలంటే వాటిని బజారుకు వెళ్ళి కొని తెచ్చుకుంటున్నాం. కాని అవి తయారుకావడానికి పరిశ్రమిస్తారు. వాళ్ళు బట్టలు నేసే మగ్గాన్ని ఎప్పుడైనా చూశారా! దాని వెనక ఎంతో సాంకేతిక పరిజ్ఞానం వుంది. మగ్గంలో వాళ్ళు దారాలను ఏర్పరుచుకున్న తీరు, నేసేటప్పుడు వారు చూపే నైపుణ్యం ఇంతంతనరానివి. ఒకప్పుడు మన దేశంలో నేతపనివారు అగ్గిపెట్టెలో పట్టేటంత చీరను నేసినారంటే ఆశ్చర్యం గలగడం లేదూ? ఇదంతా ఆషామాషీ వ్యవహారం కాదు. పత్తి నుంచి దారం తీయటం, రంగులద్దడం, అవసరమైన పద్ధతిలో గుడ్డను తయారుచేయడం ..... ఇదొక సుదీర్ఘ ప్రక్రియ.



గొర్రెల బొచ్చు కత్తిరించి ఉన్నిదారం వడికి దానితో గొంగడి (కంబళి)ని తయారుచేసే కురుమల శ్రమ ఎందరికో వెచ్చదనాన్ని కలిగిస్తుంది. మురికి బట్టలను శుభ్రంచేసే రజకుల కాయకష్టం మనకు ఆరోగ్యాన్ని అందిస్తున్నది. శుభాశుభ కార్యక్రమాలు వీరి ప్రమేయం లేకుండా జరగవు.

ఈ వృత్తులవారందరూ చూపిన నైపుణ్యం తరువాతి కాలంలో అద్భుతమైన ఆవిష్కరణలకు దారితీసింది. వీరి ఆలోచన, నైపుణ్యం ఎందరినో కదిలించింది. వీటిని ఆధారంగా చేసుకొని కొత్తవాటిని కనుక్కోవడానికి ప్రేరణ కలిగించింది.

ఒకరోజు ఆహారం లేకుంటే తల్లడిల్లుతాం. పిడికెడు మెతుకుల కోసం పడరాని పాట్లు పడేవాళ్ళెందరో ఉన్నారు. ఎవరేపని చేసినా కడుపునింపుకోడానికే. మనం తినే అన్నం,కూరగాయలు, పండ్లు వంటివేవీ సులవుగా వచ్చిపడేవికావు. చెమటోడ్చి పనిచేసిన రైతుల కృషి ఫలాలవి. ఎండనక, వాననక, రేయింబగళ్ళు రెక్కలు ముక్కలు చేసుకొని రైతు శ్రమిస్తేనే మనం హాయిగా తినగలుగుతున్నాం. భారతదేశపు మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రిగారు "జై జవాన్, జై కిసాన్" అన్న నినాదమిచ్చారు. సమాజానికి రైతు చేసే సేవ ఎంత గొప్పదో తెలుపుతున్న ఈ గేయాన్ని చదవండి.

రైతు దేశానికి వెన్నెముక
అతడలిగితే లేదు మనకు అన్నమిక
కోటి విద్యలు అన్ని కూటికొరకన్నారు
నడుమొంచి కష్టించి పాడిపంటలు పెంచి
పొట్టచల్లగుండంగ పోషించు అన్నదాత



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తానేమొ పస్తులుండి తిండి పెడుతాడు
సమాజ గమనానికి సాయపడుతున్నాడు
రాత్రనక పగలనక ఆత్రంగ పనిచేస్తూ
సోమరితనమొద్దని చాటిచెప్పే ధీరుడు
ఎండకు ఎండినా వానలో తడిసినా
చలిలో వణికినా సమస్యలతో నలిగినా
సడలని స్థైర్యంతో సస్యములనందిస్తూ
**జాతిసేవలో పునీతుడైనిలిచిన రైతే॥** ॥రైతే॥

తెలిసిందిగా రైతుల త్యాగం, కృషి ఎటువంటిదో! ఇలా చూస్తూ పోతే ప్రతి వృత్తిలోనూ ఎంతో కొంత శ్రమ నైపుణ్యం తొంగిచూస్తాయి. ప్రతి వృత్తీ పవిత్రమైనదే. దేన్నీ చిన్నచూపు చూడాల్సిన పని లేదు. ఎవరి ఇంట్లో శుభకార్యం జరగాల్సి ఉన్నా మంగళవాద్యాలు, కుండలు, ప్రమిదలు, ఆభరణాలు, వస్త్రాలు మొదలైనవన్నీ కావాలి. అంటే ఇన్ని వృత్తులవారూ సహకరిస్తేనే ఏ కార్యాలైనా జరుగుతాయి. ఇలా అందురూ పరస్పరం సహకరించుకొంటేనే సమాజం నడుస్తుంది. అంతే కానీ "ఎవరికి వారే యమునా తీరే" అన్నట్లుగా ఉంటే సమాజ అభివృద్ధి కుంటుబడుతుంది. ఇందులో ఎక్కువ తక్కువ తేడాలు మన మనస్సుల్లో ఉండగూడదు. శరీరంలో కళ్ళు, చెవి, ముక్కు, కాళ్ళు, చేతులు ..... వీటిలో ఏవి గొప్పవి అంటే? అన్నీ కలిసి ఉంటేనే శరీరం. అలాగే అందరూ కలసి ఉంటేనే సమాజం. ఒకప్పుడు గ్రామాలు స్వయంసమృద్ధంగా వెలిగాయి. గ్రామజీవనానికి అవసరమైన వస్తువులను అన్ని వృత్తులవారూ కలసిమెలసి తయారుచేసుకొనేవారు. ఒకరి అవసరాలకు మరొకరు చేదోడువాదోడుగా నిలిచేవారు. కులాలను పక్కకు పెట్టి అక్క, బావ, మామ, అత్త, అన్న అని పిలుచుకొనే ఆత్మీయ సంబంధం వాళ్ళది. మానవత్వాన్ని చాటిన మధురజీవనం వాళ్ళది. కలసి ఉండడం, ఒకరిమీద ఒకరు ఆధారపడడం, ఒకరికొకరు సహకరించుకోవడం, మన సంస్కృతిలోని గొప్ప విలువలు. వీటిని అలవరచుకోవడం, పాటించడం, కాపాడుకోవడం మనందరి ధర్మం.

**ఆలోచించండి – చెప్పండి**

- రామరాజభూషణుడని ఎవరిని పిలుస్తారో చెప్పండి..
- పాఠం ఆధారంగా విప్లవవీరుడెవరో చెప్పండి.
- నాగార్జునకొండ శిల్పవైశిష్ట్యాన్ని మీ మాటలతో తెలపండి.
- పల్నాటి తల్లి ఎందుకు కంటనీరు పెట్టిందో చెప్పండి.
- బాలచంద్రుని యుద్ధ నైపుణ్యాన్ని కథలల్లిన కవి ఎవరో తెలపండి.

మనిషిని మనిషిగా గౌరవిద్దాం. అతనిలో దాగున్న ప్రతిభను అభినందిద్దాం. ఆ గొప్పదనాన్ని మనం అందుకోడానికి ప్రయత్నిద్దాం.

"శ్రమ" పునాదిపైనే "అభివృద్ధి" భవనం ఆధారపడి ఉంటుంది. శ్రమించడానికి ఎవరూ సిగ్గుపడగూడదు. సోమరితనంతో శ్రమించకపోతేనే సిగ్గుపడాలి. శ్రమైక జీవన సౌందర్యాన్ని చూడగలగాలి. శ్రమను గౌరవంగా భావించడం నేర్చుకోవాలి. శ్రమ సంస్కృతిలో జీవించడం నేర్చుకోవాలి.





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## అభ్యాస వేదిక

### అర్థాలు

దృష్టి = చూపు

ప్రతిభ = తెలివి

స్వర్ణకారులు = బంగారు పనిచేసేవాళ్ళు

వడ్రంగులు = కొయ్యపని చేసేవాళ్ళు

ప్రమిదలు = మట్టితో తయారుచేసిన దీపం ఉంచే పాత్ర

జీవకోటి = ప్రాణకోటి

కుమ్మరి = కుండలు తయారుచేసేవాడు

### పర్యాయ పదాలు

1. కిటికి – వాతాయనం, గవాక్ష, జాలకం
2. శ్రమ – సేద, అలసట, బడలిక
3. ఆకాశం – అంబరం, నింగి, మిన్ను

### నానార్థాలు

1. చక్రం – కుమ్మరిసారె, చక్రవాహ పక్షి, లోహం
2. వ్యవసాయం – కృషి, పట్టుదల, వృత్తి, పని, వర్తకం

### సంధులు

1. బొక్కెనలుండేవి = బొక్కెనలు + ఉండేవి – ఉకారసంధి
2. వీరబ్రహ్మేంద్ర = వీరబ్రహ్మ + ఇంద్ర – గుణసంధి
3. ప్రత్యక్షం = ప్రతి + అక్షం – యణాదేశసంది

### సమాసాలు

1. అక్కాబావలు – అక్కయును, బావయును – ద్వంద్వ సమాసం
2. అన్నాతమ్ములు – అన్నయును, తమ్ముడుయును – ద్వంద్వ సమాసం
3. వస్త్రాభరణాలు – వస్త్రములును, ఆభరణములను – ద్వంద్వ సమాసం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ప్రశ్నలు

1. "ఆదివాసులు మనందరికీ మార్గదర్శకులు" దీనిని వివరించి రాయండి.
2. కుమ్మరివారి గొప్పతనాన్ని గూర్చి వివరించండి.
3. "వడ్రంగివారు నేటి ఆధునిక ఇంజనీర్లు" దీన్ని వివరించండి.
4. "రైతులు మన అన్నదాతలు" వివరించండి.
5. దేహానికి అవయవాలు ఎంత ముఖ్యమో, సమాజానికి అన్ని వృత్తులవాళ్ళు అవసరం" సమర్థిస్తూ వ్యాసం రాయండి.
6. "ఒకరి మీద ఒకరు ఆధారపడడం" అనేది మన సంస్కృతిలో చాలా గొప్పది. ఎందుకు? దీన్ని వివరించండి రాయండి.

## విద్యార్థులకు సూచన

1. శ్రమజీవుల కష్టనష్టాలను గూర్చి బృందంగా ఏర్పడి చర్చించండి

## ఉపాధ్యాయులకు సూచనలు

1) విద్యార్థులకు కొన్ని వృత్తులను గూర్చి వివరించి చెప్పండి..

2) శ్రమ సౌందర్యాన్ని గూర్చి ఒక వ్యాసం రాయమని చెప్పండి.

## ప్రణాళికా పని

కింది గేయాన్ని రాసిన కవిని తెలిపి భావాన్ని మీ వాక్యాల్లో రాయండి.

కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం
జాలరి పగ్గం, సాలెల మగ్గం
శరీర కష్టం స్ఫురింపజేసే
గొడ్డలి, రంపం, కొడవలి, నాగలి
సహస్ర వృత్తుల సమస్త చిహ్నాల్
నా వినుతించే
నా విరుతించే
నా వినిపించే నవీన గీతికి
నా విరచించే నవీన రీతికి,
భావం!
భాగ్యం!
ప్రాణం!
ప్రణవం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

విభాగం 6

# 6.4 ఇద్దరు వర్తకులు

ఐరావతి అనే పట్టణంలో సుదర్శనగుప్తుడు, నందిగుప్తుడు అనే ఇద్దరు వర్తకులు ఉన్నారు. వారిద్దరి మధ్య గట్టి స్నేహముంది. ఆ ఇద్దరు వర్తకులు విడివిడిగా వ్యాపారాలు చేస్తూ బాగా ధనం సంపాదించి దాచుకున్నారు. తమతోబాటు ఎందరో వచ్చి వీరితో వ్యాపారం చేయసాగారు. ఆ ఇద్దరు బాగా సంపాదించి కొన్నాళ్ళ తరువాత తమ పట్టణ సమీపానికి వచ్చారు.

ఒకనాడు నందిగుప్తుడు తన మిత్రునితో మిత్రమా! సుదర్శనా! మనం పట్టపగలు ఇంత ధనంతో వెళ్ళడం మంచిది కాదు. "మన పట్టణంలో అనేకమంది అసూయాపరులు ఉన్నారు. కాబట్టి మనం సంపాదించిన ధనాన్ని ఇక్కడే ఎక్కడైనా దాచి వెళదాం. ఆతర్వాత ఎప్పుడైనా వచ్చి తీసుకువెళదాం" అన్నాడు. సలహా నచ్చటంతో సుదర్శనగుప్తుడు అలాగే చేద్దామని అన్నాడు. ఆ తరువాత ఆ ఇద్దరు స్నేహితులు తమ దగ్గర ఉన్న ధనాన్ని ఒక బిందెలో భద్రంగా ఉంచి ఆ బిందెను మర్రి చెట్టు కింద గొయ్యి తీసి ఆ గోతిలో పాతిపెట్టారు. ఆ పని పూర్తి అయ్యాక ఇద్దరు తమ ఇళ్ళకు వెళ్ళారు. కాని నందిగుప్తునికి ఆ ధనం మీద అత్యాశ కలిగింది. దానిని గోతిలో నుంచి తీసి ఎత్తుకుపోయాడు. ఈ పని చేసిన కొంతకాలానికి నందిగుప్తుడు ఏమీ ఎరగని వాడిలా సుదర్శనగుప్తుడి దగ్గరకు వెళ్ళాడు.



'మిత్రమా! మనం వ్యాపారంలో నష్టపోయి తిరిగివచ్చామని జనం అనుకుంటున్నారు. మనకు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఇక దొంగల భయంలేదు. మనం ఈ రోజే దాచుకొన్న ధనాన్ని తెచ్చుకుందాం' అన్నాడు నందిగుప్తుడు.

ఇద్దరు ఆ ధనం దాచిన చోటుకు వెళ్ళారు. కాని ఆ చెట్టుకింద ఎంత తవ్వినా ధనం ఉన్న బిందె కనిపించలేదు. నందిగుప్తుడు అనుమానంగా సుదర్శనగుప్తుడిని చూసాడు. "ఇక్కడ మనం దాచిన బిందె ఏమైంది?" అడిగాడు నందిగుప్తుడు. నాకేమీ తెలియదన్నాడు సుదర్శనగుప్తుడు.

'ఎప్పుడో దొంగలించి' ఉంటావు అన్నాడు నందిగుప్తుడు. సుదర్శనగుప్తునికి కోపం వచ్చింది. "మిత్రమా! అన్యాయంగా నాకు దొంగతనాన్ని అంటగట్టకు. ఒట్టువేసి చెబుతున్నాను, ఆ బిందెను నేను దొంగలించలేదు" అన్నాడు సుదర్శనగుప్తుడు.

సుదర్శనగుప్తుడు మంచిగా మాట్లాడినకొద్దీ నందిగుప్తుడు రెచ్చిపోతున్నాడు. మర్యాదగా ఆ ధనంలో నా భాగం నాకివ్వు. నువ్వు అలా ఇవ్వకపోతే రాజుగారి వద్ద ఫిర్యాదు చేస్తాను అన్నాడు నందిగుప్తుడు.

"నందిగుప్తా! నిజం చెప్పినా నమ్మకపోతే నేనేమి చేయగలను" నువ్వు ఏమి చేయాలనుకుంటే అదే చేయి. ధర్మం జయించకపోదు, అన్నాడు సుదర్శనగుప్తుడు.

నందిగుప్తుడు వెంటనే రాజుగారి వద్దకుపోయి సుదర్శనగుప్తుని మీద ఫిర్యాదు చేసాడు. రాజుగారు సుదర్శనగుప్తుని పిలిపించాడు.

"మహారాజా! మేము బిందెలో ధనాన్ని ఉంచి చెరువు దగ్గర మర్రిచెట్టు కింద దాచిన మాట నిజం, కాని ఆ బిందె అక్కడనుంచి ఎలా మాయమయిందో నాకు తెలియదు" అన్నాడు సుదర్శనగుప్తుడు.

ఆ ధనాన్ని సుదర్శనగుప్తుడే దొంగలించాడని అంటానికి సాక్ష్యం ఏమైనా ఉందా? అని అడిగాడు మహారాజు.

ఆ మర్రిచెట్టే సాక్ష్యం మహారాజా! సుదర్శనగుప్తుడు ఆ బిందెను అపహరించాడని ఆ చెట్టే సాక్ష్యం ఇవ్వగలదు అన్నాడు నందిగుప్తుడు. అతని మాటలను విని మహారాజు ఆశ్చర్యపోయాడు. "చెట్టు సాక్ష్యం ఇచ్చాక తీర్పు చెబుతాను" అన్నాడు.

నందిగుప్తుడు ఇంటికి వెళ్ళాడు. తండ్రిని పిలిచి రాజు సమక్షంలో జరిగిందంతా వివరించాడు.

"నాన్నా! చేజిక్కిన ధనాన్ని వదులుకోవడం ఎందులకు? కులం, గుణం, రూపం ఏమీ లేనివాడైనా ధనవంతుడు అయితే చాలు. అతనిని లోకులు గొప్పవాడని అంటారు". నేను చెప్పిన విధంగా చేస్తే ఈ ధనం అంతా మన సొంతం అవుతుంది. అందరం ఎంతో హాయిగా బతకవచ్చు. నువ్వు ఈ రాత్రి వెళ్ళి చెట్టు తొర్రలో రహస్యంగా దాక్కుని కూర్చో. రేపు రాజుగారు వచ్చినప్పుడు సుదర్శనగుప్తుడే ధనాన్ని దొంగలించాడని చెప్పు అన్నాడు నందిగుప్తుడు.

కొడుకు దుర్బుద్ధి చూసి తండ్రికి కోపం వచ్చింది. "నీకు చెడ్డకాలం దాపురించింది. ఇంత కాలానికి చెడు బుద్ధులు పుట్టాయి," అని ఎంత చెప్పినా నందిగుప్తుడు తండ్రి మాటలను వినలేదు. పైగా తను చెప్పినట్లు చేయమని తండ్రిని బలవంతంగా ఒప్పించాడు. చేసేది లేక కొడుకు చెప్పిన విధంగా తండ్రి చెట్టు తొర్రలో దాక్కున్నాడు.

"వృక్షరాజమా! ఈ చెట్టు క్రింద దాచిన ధనాన్ని ఎవరు తీసారు" అని ప్రశ్నించాడు రాజు.

'ధనాన్ని సుదర్శనగుప్తుడు తీశాడు' అని మాటలు వినిపించాయి. చెట్టు మాట్లాడటం చూసి అందరూ ఆశ్చర్యపోయారు.

'మహారాజా! చెట్టు ఎక్కడైనా మాట్లాడుతుందా? సాక్ష్యం చెబుతుందా? ఇందులో ఏదో మోసం ఉంది. ఒకసారి చెట్టును పరీక్షించమన్నాడు' సుదర్శనగుప్తుడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

మహారాజు అంగీకరించాడు, సేవకులు చెట్టును పరీక్షించి ఆ చెట్టుకి పెద్ద తొర్ర ఉందని చెప్పారు. అయితే అందులో గడ్డి దూర్చి నిప్పు అంటించండి అన్నాడు రాజు. ఆయన చెప్పినట్లు చేసారు భటులు.

ఆ మంటల బాధలకు ఆగలేక ఉక్కిరిబిక్కిరి అవుతూ చెట్టు తొర్రలోంచి ముసలివాడు బయటికి వచ్చాడు. నీవు ఎవరు? చెట్టు తొర్రలో ఎందుకు ఉన్నావు? అని ప్రశ్నించాడు రాజు.

"మహారాజా! నేను నందిగుప్తుడి తండ్రిని ధనాన్ని తస్కరించింది నా కుమారుడే. కొడుకుమాట కాదనలేక సుదర్శనగుప్తుడికి హాని చేయదలచినందున నాకు శిక్షపడవలసిందే అని చెబుతూ నందిగుప్తుడి తండ్రి కన్నుమూశాడు.

దురాశతో మిత్రద్రోహం చేయడమే కాక జన్మనిచ్చిన తండ్రి చావుకు కూడా కారణమైన నందిగుప్తుని చూసి మహారాజుకి ఆగ్రహం వచ్చింది.

"మిత్రద్రోహి! పితృద్రోహి అయిన ఈ నందిగుప్తునికి కఠినకారాగార శిక్ష విధిస్తున్నాను" అన్నాడు మహారాజు.

రాజభటులు వెంటనే నందిగుప్తుడిని బంధించారు. వెంట తీసుకుపోయారు. సుదర్శనగుప్తుడికి నందిగుప్తుని ధనం అంతా లభించింది.

**నీతి :** ఒకరిని మోసగిస్తే నీవే మోసగింపబడతావు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. సుదర్శనగుప్తుడు, నందిగుప్తుడు ఎలాంటివారు?
2. ఎవరికి దురాశ కలిగింది?
3. గోతిలో నుంచి ధనాన్ని ఎవరు తీసుకెళ్ళారు?
4. పాతిపెట్టిన ధనాన్ని ఎవరు తీశారని నందిగుప్తుడు చెప్పాడు?
5. నందిగుప్తుని తండ్రి ఏమని హితబోధ చేశాడు?
6. సుదర్శనగుప్తుడు ఉపాయంతో ఎలా తప్పించుకున్నాడు?

### విద్యార్థులకు సూచన

1. నీతి కథలను చదివి దాని ప్రాముఖ్యతను తెలుసుకోండి.

### ఉపాధ్యాయులకు సూచనలు

1. పంచతంత్రంలోని కొన్ని కథలను విద్యార్థులకు పరిచయం చేయండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రణాళికా పని

కింది విషయాన్ని చదివి ఖాళీలను పూరించండి.

ఒక అడవిలో వేటగాడు వేటకోసం వచ్చి చెట్లను, పొదలను తొలగిస్తున్నాడు. ఆ పొదల్లోంచి ఒక పాము బయటకు వచ్చి చెట్లను నరకవద్దు. నీకు సహాయం చేస్తానని చెప్పి ఒక రత్నం ఇచ్చింది. దాన్ని అతడు ఎక్కువ ధరకు అమ్మి ధనవంతుడయ్యాడు. చేసిన మేలు మరచి అతడు పాముకు ఇన్ని మణులెక్కడివని ఆలోచించి పుట్టను కనుక్కొని అందులో ఎండు గడ్డివేసి మంట పెట్టాడు. ఆ మంటలకు పాము చనిపోయింది. మణులకోసం పుట్టను తవ్వుతుండగా మిగతా పాములు కరచి అతడు చనిపోయాడు. 'కృతజ్ఞత'లేని నరుడు క్రూరమైనవాడు కదా!

కింద ఇచ్చిన పదాల సహాయంతో ఖాళీలను పూరించండి.

1. అడవిలో --- వేట కోసం వచ్చాడు.
2. పాము వేటగాడికి ---- ఇచ్చింది.
3. వేటగాడు పుట్టను కనుక్కొని --- ఎండు గడ్డి వేసి మంట పెట్టాడు.
4. ---- కోసం వేటగాడు పుట్టను తవ్వుతుండగా పాములు కాటు వేశాయి.
5. --- లేని నరుడు క్రూరమైనవాడు.

(వేటగాడు, రత్నం, ఎండుగడ్డి, మణులు, కృతజ్ఞత)

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వ్యాకరణం

విభాగం 6

# 6.5 వాక్యాలు – రకాలు

## వాక్యాలు

కొన్ని పదాల సమూహాన్ని వాక్యమని అంటారు. ఇవి ఆరు రకాలు.

1. **సామాన్య వాక్యం :** అసమాపక క్రియలు లేక ఒకే ఒక సమాపక క్రియను కలిగినది.

   ఉదా॥ చేతన బడికి వెళ్ళెను.

2. **సంశ్లిష్ట వాక్యం :** ఒకటి గాని అంతకన్నా ఎక్కువ అసమాపక క్రియలను కలిగి ఒకే ఒక సమాపక క్రియను కలిగినది.

   ఉదా॥ చేతన బడికి వెళ్ళి, బాగుగా చదివెను.

3. **మహా వాక్యం లేదా సంయుక్త వాక్యం :**

   సామాన్య వాక్యంతోను, సంశ్లిష్ట వాక్యంతోను కూడినది సంయుక్త వాక్యం. దీనిని మహావాక్యమని కూడా అంటారు.

   ఉదా॥ హరీష్ కళాశాలకు వెళ్ళి, బాగా చదివి, అనేక బహుమతులను పొందాడు.

4. **కర్త్రర్థక వాక్యం:** కర్తను ప్రధానంగా కలిగినది.

   ఉదా॥ రాముడు విభీషణుని రక్షించెను.

5. **కర్మార్థక వాక్యం:** కర్మను ప్రధానంగా కలిగినది.

   ఉదా॥ విభీషణుడు రామునిచేత రక్షింపబడెను.

6. **ప్రేరణార్థక వాక్యం:** ఒకడు మరొకనిచే చేయించు పనిని తెలిపేది.

   ఉదా॥ ఉపాధ్యాయుడు విద్యార్థులచే పాఠాలు చదివించెను.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

పద్యభాగం

# విభాగం 7

# 7.1 మధువనంలో వానరులు

– ఆతుకూరి మొల్ల

## అభ్యసన లక్ష్యాలు

- ప్రాచీన పద్య సాహిత్యాన్ని పరిచయం చేయడం.
- మొల్ల కవిత్వంలోని భావగాంభీర్యాన్ని తెలుసుకోవడం.

## కవి పరిచయం

రామాయణాన్ని తెలుగులోకి అనువదించినవారిలో మొల్ల ప్రథమరాలు. ఈమె నెల్లూరు సమీపంలో గల గోపవరం గ్రామంలో జన్మించారు. ఈమె తండ్రి ఆతుకూరి కేసన. ఆతుకూరి మొల్ల 16వ శతాబ్దానికి చెందినవారై ఉండవచ్చని సాహిత్య, చరిత్రకారుల అభిప్రాయం. మొల్ల తాను గోపవరం శ్రీకంఠమల్లేశుని అనుగ్రహం చేత చక్కని కవిత్వం రాయగలిగినట్లు చెప్పుకొన్నది. మొల్ల తన రామాయణాన్ని శ్రీరామచంద్రునికే అంకితం చేసింది.

సంస్కృతంలో వాల్మీకి రచించిన రామాయణానికి అనువాదంగా మొల్ల రామాయణం స్వతంత్ర కావ్యంగా అలరారుతున్నది. "తేనె సోకు నోరు తీయన" – అన్నట్లు కావ్యం చదవగానే భావం స్ఫురించాలని, పదాడంబరం, నిగూఢాలయిన మార్పులు పనికిరావని మొల్ల తన కావ్యంలో చెప్పారు. తాను చెప్పినట్లుగానే సందర్భోచితమైన నానుడులు, సామెతలు, జాతీయాలను తన రచనలో ఉపయోగించిన విదుషీమణి మొల్ల. ప్రస్తుత పాఠ్యభాగం మొల్ల రామాయణంలోని "సుందరకాండ" నుండి గ్రహించబడింది.

## పాఠ్యాంశ నేపథ్యం

లంకలో ఉన్న సీతమ్మ జాడను తెలుసుకొని వచ్చాడు హనుమంతుడు. జాంబవంతునికి, అంగదాదులకు తాను చూసి వచ్చిన విషయాలను తెలిపాడు. ఆ మరునాడు ఉదయాన, ఆకలితో ఉన్న కపివీరులందరూ సుగ్రీవుని మధువనంలోనికి ప్రవేశించారు. ఆ మధువనంలో కోతులు చేసిన వింత చేష్టలను, ఆ తరువాత జరిగిన పరిస్థితులను ఈ పాఠంలో వర్ణించారు

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com



వ॥ "సుగ్రీవుని మధువనంబున నుండెడు, ఫలంబులం బరితృప్తులమై, రాముని సన్నిధానంబున కేగుట లెస్స" యని, యంగద హనుమంతులు పల్క, జాంబవంతుడును నత్యుత్సాహంబున నంగీకరించి, కపులం బురస్కరించు కొని, మధువనంలో ప్రవేశించి నంత

1.సీ. ఒక్కఁడాఁకొని కొమ్మ సూఁచినఁ బండ్లెల్లఁ
జేకొని తేర భక్షించు నొకఁడు
ఒక్కఁడాఁకొని రేఁపుచున్నట్టి తేనియల్
తడయక కొల్లాడి త్రాగు నొకఁడు
ఒక్కఁడాఁకొని కోయుచున్నట్టి కాయలు
మిన్నక యూటాడి మ్రింగు నొకఁడు
ఒక్కఁడాఁకొని గోళ్ళ నొలిచినట్టి చివుళ్ళఁ

2.తే.గీ. తరువుపైనుండి తరువుకు దాఁటు నొకఁడు
పండ్ల కెటువంటి మ్రాఁకైన బ్రాకు నొకఁడు
దిగువఁ గూర్చుండి తరువున కెగరు నొకఁడు
పెద్ద పొడవుననుండి కుప్పించు నొకఁడు

3.ఉ॥ కాయలు వ్రేటులాడుచును, గంతులు వైచుచుఁ, బూవుదీవులం
దూయల లూగుచున్, దరువు లూఁపుచుఁ బండ్లను బొట్టనిండుగా
మేయుచు, వెక్కిరింపుచును, మిన్నక దాఁటుచు, దోఁక లెత్తుచుం
గూయుచు నేల దూఁకుచును, గుంపులు గూడి కపీంద్రు లెంతయున్

4.కం॥ వన మెల్ల గాసి చేయఁగ
వనపాలకు లేఁగుదెంచి, వడిఁగోపముతో
డను నదలించిన వారల
హనుమంతుఁడు మొదలుగాఁగ నగచరులెల్లన్



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

5. కం॥ మెడఁబట్టి వనము లోపల
వెడలంగ నటు పాఱద్రొబ్బి, వెడలుండన్నన్
దడయక దధిముఖుఁడను తమ
యొడయని కడ కేఁగి వార లుగ్రముగాఁగన్

6. వ॥ విన్నవించిన యంతనే

7. చం॥ దధిముఖుఁ, డల్గి మండిపడి, తాఁ దనవారలఁ గూడి వచ్చి, బల్
విధముల సంచరించు కపివీరులఁ గోపముతోడఁ జూచి, యీ
మధువన మెల్లఁ గొల్లగొన, మర్కటవల్లభు నాజ్ఞఁ ద్రోయ,మ
మ్మధములఁ జేయ, నెంత ఘనులంచును బాఱఁగ వారి నుద్ధతిన్.

8. వ॥ ఇట్లు దండింపుచున్న దధిముఖునిపై నంగదాది వనచరులు గదిసి యాగ్రహంబున

9. క॥ కొందఱఁ గఱచియుఁ బొడిచియుఁ,
గొందఱఁ దలపట్టి యీడ్చి కొట్టియు, గోళ్ళన్
గొందఱ వ్రచ్చియు, దన్నియు,
నందఱ నొప్పింప వార లాగ్రహ వృత్తిన్.

10. కం॥ వ్రయ్యలు వాఱగ వ్రచ్చినఁ
గ్రయ్యగ రక్తములు గ్రమ్మఁగ్రై వడితోడన్
'గయ్యో! మొఱ్ఱో యని,' వా
రయ్యెడ సుగ్రీవుకడకు నరిగిరి భీతిన్.

**ఆలోచించండి – చెప్పండి**

- కమల ప్రియుడు, కమల బాంధవుడని ఎవరినంటారో చెప్పండి.
- పద్మినికి, సూర్యునికి మధ్య గల సంబంధం ఎలాంటిదో తెలపండి.
- వెన్నెల ఎక్కడనుండి పుట్టిందో చెప్పండి.
- రాత్రిపూట వెన్నెలను చూస్తే ఏమనిపిస్తుందో మీ మాటలతో వివరించండి.

## భావాలు

1. సుగ్రీవుని 'మధువనం'లోకి ప్రవేశించి అక్కడి పండ్లను తిని, ఆకలి తీర్చుకొని రాముని దగ్గరకు వెళ్ళటం మంచిదని అంగదుడు, హనుమంతుడు పలికారు. జాంబవంతుడు ఆ మాటలు విని, అంగీకరించి కపులందరితో మధువనంలోకి ప్రవేశించాడు.
2. ఆకలితో ఉన్న ఒక మర్కటం, కొమ్మను ఊపగా మరొక మర్కటం పండ్లను చేతితో పట్టుకొని తింటున్నది. ఒక కోతి తేనె పట్టును రేపుచుండగా మరొక కోతి ఆలస్యం కాకుండా తేనెలను తాగుచున్నది. ఒక కపి కాయలను కోస్తుంటే మరొక కపి హడావిడిగా మింగుతున్నది. ఒక వనచరం గోళ్ళతో చివుళ్ళను చీల్చుతుంటే ఇంకొక వనచరం బుగ్గలు నిండేటట్లుగా బొక్కుతున్నది. ఒక వనచరం చెట్టు పైనుంచి మరొక చెట్టుపైకి దాటుతున్నది. కోతి ఒకటి పండ్లకోసం ఎటువంటి చెట్టుపైకైనా పాకుతున్నది. ఒక వానరం కింద కూర్చొని చెట్టుపైకి ఎగురుతున్నది. మరొక వానరం చాలా దూరం నుండి కుప్పించి దూకుతున్నది.
3. కాయలతో దెబ్బలాడుతూ, గంతులు వేస్తూ, పూల తీగలతో ఊయలలూగుతూ, చెట్లను ఊపుతూ, పండ్లను పొట్టనిండుగా తింటూ, మూతి తిప్పుతూ వెక్కిరిస్తూ, ఊరకనే అటు, ఇటు దాటుతూ తోకలు ఎత్తుకొంటూ, కేకలు వేస్తూ, నేల పైకి దూకుతూ శ్రేష్ఠమైన ఆ కోతులు గుంపులుగా కలుస్తూ ....



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

4. ఆ మధువనమంతా పాడుచేయగా వనాన్ని కాపాడేవాళ్ళు వచ్చి కోపంతో వాటిని అదిలించగా హనుమంతుడు మొదలైన వానరులందరూ ....
5. మెడబట్టి వనం లోపలినుండి ఆ వనపాలకులను బయటకు తోసి 'పొండి' అన్నారు. అప్పుడు వాళ్ళు ఆలస్యం చేయకుండా తమ నాయకుడైన దధిముఖుడనే వాని దగ్గరకు వెళ్ళారు.
6. మధువనంలో జరిగిన విషయమంతా విన్నవించారు.
7. దధిముఖుడు కోపంతో మండిపడి తనవాళ్ళందరితో కలిసి మధువనానికి వచ్చి, అనేక విధాలుగా అల్లరిచేస్తూ తిరుగుతున్న కపివీరులను చూసి, "ఈ మధువనమంతా పాడుచేయడానికి, సుగ్రీవుని ఆజ్ఞను ధిక్కరించడానికీ, మమ్మల్ని చేతగానివాళ్ళుగా చేయడానికి పూనుకున్నారా?" అని మర్కటాలను ఎదిరించి బాధించసాగాడు.
8. ఈ విధంగా దండిస్తున్న దధిముఖునిపైకి, అంగదుడు మొదలైనవాళ్ళు కోపంతో విజృంభించారు.
9. కొందరిని నోటితో కొరికారు. కొందరిని పొడిచారు. కొందరిని జుట్టుపట్టి ఈడ్చికొట్టారు. మరి కొందరిని గోళ్ళతో రక్కారు. కొందరిని తన్నారు. ఈవిధంగా వానరులు వనపాలకులను బాధించారు.
10. శరీరం చీలికలై రక్తాలు కారుతూండగా, 'కుయ్యో మొర్రో' అంటూ, వాళ్ళు భయంతో వేగంగా సుగ్రీవుని దగ్గరకు పారిపోయారు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| భీతి | = | భయం |
| మర్కటం | = | కోతి |
| తరువు | = | చెట్టు |
| పుక్కిళ్ళు | = | బుగ్గ లోపలి భాగం |
| కపి | = | కోతి |
| ఆగ్రహం | = | కోపం |
| వనచరులు | = | వనంలో చరించువారు |

### పర్యాయపదాలు

1. తేనె – మధువు, పుష్పరసం, పవిత్రం
2. కాయ – పిందె, శమి, కనుగాయ
3. చిగురు – అంకురం, లేత ఆకు, ఇగురు

### నానార్థాలు

1. రక్తం – నెత్తురు, కుంకుమ పువ్వు, రాగి
2. ఫలం – పండు, ప్రయోజనం, ధనం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ప్రకృతి - వికృతి

1. రక్తం - రత్తం
2. భీతి - బీతి

## సంధులు

1. కపీంద్రుడు = కపి + ఇంద్రుడు - సవర్ణదీర్ఘసంధి
2. తరువులూపుచున్ = తరువులు + ఊపుచున్ - ఉకారసంధి
3. అత్యుత్సాహం = అతి + ఉత్సాహం - యణాదేశసంధి

## సమాసాలు

1. కపీంద్రుడు - కపులలో ఇంద్రుడు - షష్ఠీ తత్పురుష సమాసం
2. వనచరులు - వనాలలో చరించువారు - షష్ఠీ తత్పురుష సమాసం
3. మధువనం - మధువు అను పేరుగల వనం - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. మధువనంలోకి ఎవరెవరు ప్రవేశించారు?
2. మధువనంలో ఆకలితో కోతులు ఏవిధంగా అల్లరిచేశాయి?
3. దధిముఖుడు మర్కటాలతో ఏమన్నాడు?
4. సుగ్రీవుని దగ్గరకు ఎవరు వెళ్ళారు?

## విద్యార్థులకు సూచన

1. "తాఁజెడ్డ కోతి - వనమెల్లా చెరిచింది" అనే సామెతకు సరిపోయే విధంగా ఒక కథ రాయండి.
2. బాలల బొమ్మల రామాయణాన్ని చదవండి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. రామాయణానికి సంబంధించిన పాటలు, పద్యాలు, గేయాలను విద్యార్థులకు నేర్పించండి.
2. ఇతర కవులు రాసిన రామాయణాలు, వారి కాలాలు, బిరుదులు, వారి ఇతర రచనలను సేకరించి ఆల్బమ్‌ను విద్యార్థులచే తయారుచేయించండి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ప్రణాళికా పని

**కింది పేరా చదవండి, ప్రశ్నలకు సరియైన జవాబును గుర్తించండి.**

హనుమంతుడు శ్రీరాముని సేవకుడైన వానరుడు. ఇతని తల్లి అంజన, తండ్రి కేసరి. ఇతడు మహాబుద్ధిమంతుడు, బలవంతుడు, గొప్పపండితుడు. శ్రీరామునితో సుగ్రీవునికి స్నేహం కూర్చినవాడు ఇతడే. సముద్రాన్ని దాటి లంకలో ప్రవేశించి సీత జాడ తెలుసుకొన్నవాడు ఇతడే. యుద్ధంలో రావణ సైన్యంలోని వీరులను సంహరించాడు. లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు సంజీవని పర్వతాన్ని తెచ్చి అతని ప్రాణాన్ని కాపాడాడు. యుద్ధంలో శ్రీరాముడు విజయం పొంది, తిరిగి వస్తున్న విషయాన్ని ముందుగా భగవంతుడికి తెలిపినవాడు ఇతడే. శ్రీరామ పట్టాభిషేక సమయంలో సీతారాముల అనుగ్రహాన్ని పొందిన ధన్యుడితడు. నిరంతరం రామనామాన్ని జపించే హనుమంతుడు చిరంజీవులలో ఒకడు.

1) పై విషయం ఎవరిని గురించి చెప్తుంది ( )

అ) రాముడు ఆ) లక్ష్మణుడు ఇ) ఆంజనేయుడు

2) హనుమంతుడు ( )

అ) మానవుడు ఆ) వానరుడు ఇ) రాక్షసుడు

3) హనుమంతుడు దేనిని దాటాడు? ( )

అ) నది ఆ) సరస్సు ఇ) సముద్రం

4) సీత జాడను తెలుసుకున్నది ఎవరు? ( )

అ) హనుమంతుడు ఆ) లక్ష్మణుడు ఇ) భరతుడు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

విభాగం 7

# 7.2 ఆంధ్రుల శిల్పకళా వైభవం

**అభ్యసన లక్ష్యాలు**

- శిల్పకళను గుర్తించడం.
- అమరావతి శిల్పకళను తెలుసుకోవడం.
- కాకతీయ శిల్పకళా వైభవాన్ని తెలుసుకోవడం.

శిల్పకళ మానవ జీవితానికి వినోదాన్ని విజ్ఞానాన్ని, అందించే ఒక అద్భుతమైన కళ. భారతీయ సంస్కృతికి గొప్ప వైభవాన్ని సమకూర్చిన ప్రధానాంశం ఈ శిల్పకళే. ఆది మానవుడు తాను నివసించిన గుహలలో బండలపై వేట దృశ్యాలు, జంతువుల బొమ్మలు చిత్రించి తన జీవన విధానం, మృగాల నుండి రక్షించుకొనే విధానం, వేటాడుట మొదలైన వాటిని బొమ్మల ద్వారానే నేర్చాడు. ప్రాచీన మానవుడు భాష నేర్వకముందు అతనికి ఈ కళే అనుసంధాన భాషగా ఉపయోగపడింది. మొదట మట్టితో దేవతా విగ్రహాలను తయారు చేశాడు. సింధూ నాగరికత స్థావరాల్లో మట్టితో చేసిన దేవతా విగ్రహాలు లభించాయి. తరువాత విగ్రహాలు తయారు చేసుకోవడానికి రాతిని ఉపయోగించుకున్నాడు. తరువాత మానవ రూపాలు, జంతువులు, పక్షులు, స్త్రీల బొమ్మలను చిత్రించుకొని ఆనందించాడు. ఈ విధంగా మానవ జీవితంలో శిల్పం, చిత్రలేఖనం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. వాటిలో శిల్పకళ భారతదేశంలో తప్ప మరెక్కడా కనిపించదు. భారతదేశంలో శిల్పకళ ఒక అద్భుత కళగా అభివృద్ధి చెంది భారతీయ సంస్కృతిని సుసంపన్నం చేసింది.

ప్రాచీన కాలంలో బౌద్ధమతం గాంధారం, మధుర, అమరావతి శిల్ప శైలితో అద్భుత శిల్పాలను సృష్టించి ప్రాచీన ప్రపంచంలో సంచలనం సృష్టించింది. భారతదేశ శిల్పకళా ఖండాలను సందర్శించడానికి విదేశీయులు తండోపతండాలుగా వచ్చేవారు.

శిల్పకళలో వాస్తు, శిల్పం, చిత్రకళ అని మూడు భాగాలుంటాయి. దేవాలయాలను నిర్మించే శైలిని వాస్తు అని, దేవాలయాలలో ప్రతిష్టించే విగ్రహాలను శిల్పం అని, దేవాలయ గోడల మీద చిత్రించే చిత్రాలను చిత్రకళ అని అంటారు.

బౌద్ధులు తమ మత ప్రచారానికి కళను ఒక సాధనంగా ఉపయోగించుకోవడంతో వాస్తు శిల్పకళలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. అశోకుడు బౌద్ధుడై బౌద్ధ స్థూపాల నిర్మాణాన్ని చేపట్టడం ద్వారా భారతీయ శిల్ప కళకు నాంది పలికాడు. తరువాత వెయ్యి సంవత్సరాలు బౌద్ధమతం భారతీయ శిల్పకళా రంగాన్ని మహోన్నతంగా వెలిగించింది.

బౌద్ధ వాస్తు నిర్మాణాలు, స్థూపాలు, చైత్యగృహాలు, విహారాలు అని మూడు రకాలుగా ఉంటాయి. స్థూపం బుద్ధుని మహాపరి నిర్యాణానికి చిహ్నం, విహారాలు బౌద్ధ బిక్షువులు నివసించే స్థావరాలు, చైత్యాలు బౌద్ధులు ప్రార్థనలు జరుపుకునే మందిరాలు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

**ఆంధ్ర శిల్పకళా వైభవం :** బౌద్ధ మతం జన్మించకముందే ఆంధ్రదేశంలో "రాక్షస గుళ్ళు" అనే గొప్ప నిర్మాణాలు జరిగాయి. పది టన్నుల బరువైన రాళ్లను కప్పి గుడిపై కప్పులుగా పేర్చేవారు. ఇవి వరంగల్, ఖమ్మం, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో కనిపిస్తాయి. దీని తర్వాత బౌద్ధమతం ఆంధ్రదేశంలో ప్రవేశించింది. ఆంధ్ర శిల్పకళకు బౌద్ధ శిల్పకళ మూలాధారం. ఆ తర్వాత జైనమతం, హిందూమతాలు కూడా తమ తమ శైలిలో గొప్ప నిర్మాణాలు చేపట్టాయి. తద్వారా ఆంధ్ర దేశం కూడా గొప్ప శిల్పకళా క్షేత్రంగా మారింది. అశోకుని కృషి వలన బౌద్ధమతం ఆంధ్రదేశంలో వేయి సంవత్సరాలు స్థిరంగా నిలబడింది. బౌద్ధ స్థూపాలు, విహారాలు నిర్మించారు. శాతవాహనుల, ఇక్ష్వాకుల కాలంలో బౌద్ధమతం ఆంధ్రదేశంలో స్వర్ణయుగాన్ని అనుభవించింది. అమరావతి, నాగార్జునకొండ అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రాలుగా అభివృద్ధి చెందాయి. ఆంధ్ర దేశం మొత్తం బౌద్ధ శిల్పకళా ఖండంగా మారిపోయింది. ఇప్పటికి 120కి పైగా బౌద్ధక్షేత్రాలు బయల్పడ్డాయని పరిశోధనలో తెలిసింది.

## అమరావతి–అపురూప శిల్పకళ:

ప్రాచీన ఆంధ్ర సంస్కృతి, శిల్పకళా వైభవానికి నిలయాలు అమరావతి, నాగార్జునకొండ. ఈ రెండు పట్టణాలను లోతుగా అధ్యయనం చేయకుండా ఎవరూ ఆంధ్ర సంస్కృతీ వైభవాన్ని గ్రహించలేరు. అమరావతి శాతవాహనుల కాలంనాటి అద్భుత నగరం. ఇది రాజధానిగా విలసిల్లింది. నాగార్జునకొండ ఇక్ష్వాకుల కాలంనాటి మహోన్నత పట్టణం.



క్రీ.శ. 4వ శతాబ్దంలో అమరావతిలో స్థూపం నిర్మించడంతో ఆంధ్రదేశంలో బౌద్ధ శిల్పకళ వాస్తు ప్రారంభమైంది. ఆంధ్రదేశంలోనే కాక మొత్తం భారతదేశంలోనే ఇంత పెద్ద స్థూపం లేదు. ఈ స్థూపం యొక్క వైశాల్యం 16,800 అడుగులు. ఈ స్థూపం ఇటుకలతో నిర్మించబడింది. దీని వేదిక వర్తులాకారంతో 162 అడుగుల వ్యాసంతో ఉన్నది. ప్రాకారానికి నాలుగు దిక్కులలోను సింహద్వారాలున్నాయి. ద్వార స్తంభాలపై సింహం బొమ్మలున్నాయి. నాలుగు ద్వారాలకు ఎదురుగా స్థూప వేదికకు ఆనించి బయటకు చొచ్చుకొని వచ్చినట్లు చతురస్రాకారపు వేదికలను ప్రత్యేకంగా నిర్మించారు. ఒక్కొక్క వేదిక మీద 5 ఆయక స్తంభాలను ప్రతిష్టించారు. వీటిని ఇటుకలతో నిర్మించారు. ఈ స్తంభాలకు పాలరాతి శిలాఫలకాలను కూర్చి వాటిపై బుద్ధుని జీవిత గాథలను, జాతక కథలను చిత్రించారు. ఇవి బుద్ధుని జీవితంలోని ప్రధాన ఘట్టాలకు చిహ్నాలు. క్రీస్తుశకం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

2వ శతాబ్దంలో ఆచార్య నాగార్జునుడు ఐదారు అడుగుల ఎత్తుగల ఊర్ధ్వ పట్టికతో వెడల్పాటి అడ్డ పట్లెతో ఈ స్థూపం చుట్టూ 600 అడుగుల ప్రాకారాన్ని నిర్మించాడు. శిల్పకళా పరిశోధనలో విశేష నైపుణ్యం గల "ఫెర్గుసన్" ప్రపంచ శిల్ప సంపదలో అమరావతి శిల్పాలు అత్యున్నత శ్రేణిలో ఉన్నాయని తన పరిశోధన పత్రంలో రుజువులతో సహా పేర్కొన్నారు. అమరావతి శిల్పంలో ఆనందం, విషాదం, క్రోధం, కరుణ, దయ, ప్రేమ, వీరత్వం, ఆరాధన వంటి భావాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

అందచందాలు చిందాడు బౌద్ధ స్తూప
    శిల్ప లక్ష్మీ స్మిత స్త్రీల యందు
శాతవాహన మహా చక్రవర్తుల ఆంధ్ర
    జాతీయ కేతనాంచలము లందు
ఖండ ఖండాంతరాగత మహాయన బౌ
    ద్ధాచార్య వాక్ ప్రవాహముల యందు
అమరేశ్వర స్వామి ఆలయమ్మున మ్రోగు
    కంచు ఘంటల ఘణంఘణలయందు
విశ్వవిద్యాలయాంగణ వేదులందు
బౌద్ధ వైదిక మత కరస్పర్శలందు
"మూడు పూలారు కాయలై" ముద్దులాడే
దిగ్ దిగంతాల అమరావతే ప్రశస్తి

– కరుణశ్రీ

వీరి తర్వాత ఆంధ్రదేశాన్ని క్రీ.శ. 300 నుండి క్రీ.శ. 1000 వరకు శాలంకాయనులు, కళింగ గాంగులు, విష్ణుకుండినులు, తూర్పుచాళుక్యులు, వెలనాటి చోడులు మొదలగు అనేక రాజవంశాలు పాలించాయి. ఈ రాజులందరు ఆంధ్రదేశంలో శిల్పకళను అనేక రీతులలో అభివృద్ధి చేశారు. వీరు నిర్మించిన అద్భుతమైన దేవాలయాలలోని శిల్పకళ ఆంధ్ర సంస్కృతీ వైభవానికి నిదర్శనాలుగా ఈనాటికీ నీరాజనాలు అందుకుంటుంది. తమిళదేశంతో పాటు ఆంధ్రదేశాన్ని కూడా పాలించిన పల్లవులు తమ శిల్పకళను ఈ రెండు ప్రాంతాలల్లో సమానంగా విస్తరించారు.

## కాకతీయుల శిల్పం

క్రీ.శ. 1000 – 1323 వరకు ఓరుగల్లును రాజధానిగా చేసుకుని ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలను పరిపాలించిన కాకతీయుల కాలంలో ప్రభవించి, వికసించిన గొప్ప శిల్పరీతి "కాకతీయ శిల్పం" అని చెప్పవచ్చు. అద్భుతమైన శిల్పకళా చాతుర్యాన్ని ప్రదర్శించి తమదైన ఒక ప్రత్యేకతను చాటిన వారు కాకతీయులు. కాకతీయులు నిర్మించిన దేవాలయాలు ఈనాడు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో పలు ప్రాంతాలలో కనిపిస్తున్నాయి. కాకతీయులు కొన్ని దేవాలయాలను రాజధాని ఓరుగల్లులో కాక ఆంధ్రదేశం నలుమూలలా నిర్మించారు. కాకతీయ సామ్రాజ్య పతనానంతరం 150 సంవత్సరాల తరువాత రాసిన ఏకామ్రనాథుని "ప్రతాపరుద్ర చరిత్ర"లో కాకతీయ రాజులు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వందల సంఖ్యలో దేవాలయాలను నిర్మించారని పేర్కొన్నాడు. కానీ నేడు కేవలం పదుల సంఖ్యలోనే కనిపిస్తాయి. కాకతీయుల గొప్ప శిల్పకళా వైభవానికి రామప్ప దేవాలయం, వేయి స్తంభాల గుడి గొప్ప తార్కాణాలుగా ఈనాటికీ నిలిచాయి. శివ, విష్ణు దేవాలయాలను ఒకే ప్రాంగణంలో నిర్మించి మత సామరస్య ధోరణులను ప్రజలలో వ్యాపింపచేశారు. ఆ విధంగా నిర్మించిందే హనుమకొండలోని రుద్రేశ్వర త్రికూటాలయం (వేయిస్తంభాలగుడి). ఈ గుడిలో ఒకే ప్రాంగణంలోనే రుద్రేశ్వర, వాసుదేవ, సూర్యదేవరలకు కలిపి మూడు ఆలయాలను కట్టించారు.

భారతీయ శిల్ప సంప్రదాయంలో విశిష్టమైన "వేసర శిల్పరీతి"ని కాకతీయులు అనుసరించారు. దేవాలయ పునాదుల నుంచీ శిఖరం వరకు గల కొలతల వివరాలు, గర్భాలయ రూపురేఖలు, స్తంభాల విన్యాసం, రంగ మండప, ఉప మండప నిర్మాణాలు అన్నీ ఒకే పద్ధతిలో కనిపిస్తాయి. ఆలయ నిర్మాణంలో ఉపయోగించిన శిల కఠినమైన నల్లరాయి. అయినా దానికి మనోహరమైన రూపకల్పన చేసి అద్దంలా మెరిసిపోయేటట్లు కాకతీయ శిల్పులు చేశారు.

## వేయిస్తంభాల గుడి

కాకతీయ దేవాలయాలలోని స్తంభాలన్నీ దాదాపు ఒకే పద్ధతిలో కనిపిస్తాయి. ఆ స్తంభాలు వాటిని చెక్కిన తీరు, అవి నిలిపిన పద్ధతిని బట్టి కూడా వాటిని కాకతీయ దేవాలయాలని గుర్తించవచ్చు.

కాకతీయుల దేవాలయాలలో గోడలు తక్కువ, స్తంభాలు ఎక్కువ. హనుమకొండలోని రుద్రేశ్వరాలయంలో అన్ని స్తంభాలే ఉండి, దానికి "వేయి స్తంభాల గుడి" అనే పేరును సార్థకం చేస్తున్నాయి. అంతేకాక గోడలు లేని



లోటును ఆ గుడిలో స్తంభాలే పూరిస్తున్నాయి. ఆలయం ప్రక్కనున్న శిథిల మండపంలోని పెద్ద పెద్ద స్తంభాలను ఆ రోజులలో ఎలా నిలబెట్టారో అని ఆశ్చర్యం కలుగుతుంది. వేయిస్తంభాలగుడి (రుద్రేశ్వరాలయం) శిథిల మండపం వెనుక భాగాన ఉన్న స్తంభాలను చూస్తే మరొక విశేషం కనిపిస్తుంది. ఇక్కడ నాలుగు స్తంభాలపైన ఒక పెద్ద కప్పు కనిపిస్తుంది. అంటే ఆ నాలుగు స్తంభాలను పై భాగాలతో కలుపుతూ చెక్కబడిన ఒక పెద్ద శిలాఫలకమిది. దాని క్రింద నాలుగు స్తంభాలకు మధ్య భాగంలో గుండ్రని చక్రాలు అమర్చబడినాయి. ఏదైనా ఒక స్తంభం విరిగిపోయినా లేదా కూలిపోయినా పైనున్న పెద్ద శిలాఫలకం వలన మిగిలిన మూడు స్తంభాలు మండపం పైనున్న కప్పు కూలిపోయినా కాపాడుతూ ఉంటాయి. ఈ విధంగా ఒక స్తంభం మధ్యనున్న పెద్ద రాతి చక్రం కోల్పోయినప్పటికి మిగిలిన మూడు స్తంభాలు పైకప్పును రక్షిస్తున్న దృశ్యం ఆ శిథిల మండపంలో నేటికీ



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కనిపిస్తుంది. ఇది కాకతీయ శిల్పుల దూరదృష్టికి మంచి నిదర్శనం అని చెప్పవచ్చు.

రుద్రేశ్వరాలయంలో (వేయిస్తంభాలగుడి) స్తంభాల మీద ప్రతి అంగుళంలోను వారి నైపుణ్యం కనిపిస్తుంది. ఆ స్తంభాలకు మధ్య శిల్పంలో సన్నని సందులు కనిపిస్తాయి. ఆ సందులలో సన్నని దారమో, గడ్డిపోచలో తప్ప మరేమీ దూరవు. అలాంటి అతి సున్నితమైన పనితనం చూపడానికి వారు ఉపయోగించిన పనిముట్లు ఎంత సున్నితమైనవో ఊహించుకోవచ్చు. ఆ స్తంభాలకు వారు పెట్టిన మెరుగు(పాలిష్) వర్ణనాతీతం. 8,9 వందల సంవత్సరాల తరువాత కూడా అవి అలాగే మెరుస్తూ ఉన్నాయంటే వాటిని ఎంత జాగ్రత్తగా వారు తీర్చిదిద్దారో విశదమవుతుంది.

మహాబలిపురంలోని శిల్పాలు పల్లవుల శిల్పకళా నైపుణ్యానికి చక్కని నిదర్శనాలు. సముద్ర తీరంలో రాతిని చెక్కి అద్భుతమైన నిర్మాణాలను చేపట్టారు. అక్కడ రూపొందించబడిన పంచపాండవుల రథాలలో అందమైన శిల్పాలు కనిపిస్తున్నాయి. పక్షులు, జంతువులు మొదలైన అనేక రూపాలు కలిగిన శిల్పాలు కూడా పల్లవుల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెపుతున్నాయి. మామల్లపురం, కాంచీపురం, తిరుచ్చిలోని మలైకోట్టై మొదలగు ప్రాంతాలలో కనిపించే పల్లవుల కాలపు శిల్పాలు మిక్కిలి కళా నైపుణ్యంతో చెక్కబడినవి.

## నాయకరాజుల కాలం నాటి శిల్పాలు



నాయక రాజులు అనేక ప్రాంతాలలో వేయి స్తంభాల మండపాలను నిర్మించారు. ఆ మండప స్తంభాలలో అందమైన శిల్పాలను చెక్కించారు. మధురై మీనాక్షి అమ్మాళ్ దేవాలయం, రామేశ్వరం పెద్ద దేవాలయం, తిరునల్వేలి నెల్లయప్పర్ ఆలయం, కృష్ణాపురం పెరుమాళ్ ఆలయం, దిండుకళ్ సమీపాన దాడి కొంబుల్‌లో ఉన్న పెరుమాళ్ ఆలయం, పేరూర్ శివాలయం మొదలగు ప్రాంతాలలో మిక్కిలి కళా నైపుణ్యంతో చెక్కబడిన శిల్పాలను చూడవచ్చు.

మధురై మీనాక్షి అమ్మాళ్ దేవాలయంలోని వేయిస్తంభాల మండప స్తంభాలలో కన్నప్పర్, కురవన్ కురత్తి మొదలైన శిల్పాలు కలవు. హరిశ్చంద్రుడు చంద్రమతి శిల్పాలలోని వస్త్రాభరణాలు కళాతృష్ణతో అలరారుచున్నాయి.

## కాంచీపురం

పల్లవుల కాలం నాటి శిల్పకళా సంపదకు నిలయం కాంచీపురం. కంచిలోని కైలాసనాథర్ ఆలయ ప్రాకారం పూర్తిగా శిల్పకళా నైపుణ్యంతో నిండి ఉంది. అదే విధంగా కంచి వైకుంఠ పెరుమాళ్ ఆలయం కూడా. దైవ విగ్రహాలు, ఇతర శిల్పాలు ఆలయం లోపల ప్రాకారంలో కనిపిస్తాయి. పల్లవుల కాలం నాటి దేవాలయంలో గోపురం ముఖద్వారం ఇరువైపుల ద్వారపాలకులు నిలబడి ఉన్న విధంగా శిల్పాలు చెక్కబడ్డాయి.





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| వైభవం | = | గొప్పతనం |
| తార్కాణం | = | ఉదాహరణ |
| నాంది | = | ప్రారంభం |
| తండోపతండాలు | = | గుంపులు గుంపులుగా |
| క్షేత్రం | = | గుడి |
| రుజువు | = | సాక్ష్యం. |

### పర్యాయపదాలు

1. శిల – పాషాణం, రాయి, ప్రస్తరం
2. విగ్రహం – ప్రతిమానం, ప్రతిమ, ప్రతిరూపం

### సంధులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | మహోన్నతం | = | మహా | + | ఉన్నతం | – | గుణ సంధి |
| 2. | అడుగులున్నవి | = | అడుగులు | + | ఉన్నవి | – | ఉకార సంధి |
| 3. | రుద్రేశ్వరాలయం | = | రుద్రేశ్వర | + | ఆలయం | – | సవర్ణదీర్ఘ సంధి. |
| 4. | గర్భాలయం | = | గర్భ | + | ఆలయం | – | సవర్ణదీర్ఘ సంధి |
| 5. | దేవాలయాలు | = | దేవ | + | ఆలయాలు | – | సవర్ణదీర్ఘ సంధి |

### సమాసాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | నాలుగు దిక్కులు | – | నాలుగు సంఖ్య గల దిక్కులు | – | ద్విగు సమాసం |
| 2. | వేయి స్తంభాల గుడి | – | వేయి స్తంభాలు అనే పేరు గల గుడి | – | సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం |
| 3. | శిల్పకళా వైభవం | – | శిల్పకళ యొక్క వైభవం | – | షష్ఠీ తత్పురుష సమాసం |
| 4. | ఆలయ నిర్మాణం | – | ఆలయం యొక్క నిర్మాణం | – | షష్ఠీ తత్పురుష సమాసం |

### ప్రకృతి – వికృతి

1. భాష – బాస

www.Padasalai.Net

2. దేవాలయం – దేవళం
3. కుడ్యం – గోడ
4. పట్టణం – పేట
5. దేశం – దేసం

## ప్రశ్నలు

1. ఆదిమానవుడు మనకు శిల్పకళను ఎలా నేర్పించాడు?
2. భారతీయ సంస్కృతిని సుసంపన్నం చేసిన ముఖ్యమైన అంశం ఏది?
3. శిల్పకళలో ఎన్ని విభాగాలు ఉన్నాయి?
4. బౌద్ధులు మత ప్రచారానికి దేనిని ఉపయోగించుకున్నారు?
5. ఆంధ్రుల శిల్పకళకు మూలాధారమైనది ఏది?
6. అమరావతి స్థూపాన్ని తెలపండి.
7. వేయి స్తంభాల గుడిని వర్ణించండి.

## విద్యార్థులకు సూచన

1. మహాబలిపురంలోని శిల్పాలను వీక్షించండి.
2. మీరు చూసిన శిల్పాలను గూర్చి సహ విద్యార్థులకు వివరించండి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. భారతదేశంలోని శిల్పకళలను గూర్చి విద్యార్థులకు వివరించండి

## ప్రణాళికా పని

మహాబలిపురంలోని శిల్పకళా శిక్షణ కేంద్రానికి వెళ్ళి ప్రభుత్వం ఈ కళకు ఇస్తున్న ప్రోత్సాహాన్ని వివరిస్తూ ఒక వ్యాసాన్ని రాయండి.

www.Padasalai.Net

గేయం

విభాగం 7

# 7.3 ప్రపంచ పదులు

– ఆచార్య సి.నారాయణ రెడ్డి

## అభ్యసన లక్ష్యాలు

* 'జ్ఞానపీఠ' అవార్డు గ్రహీత 'సి.నారాయణరెడ్డి'ని గూర్చి తెలుసుకోవడం.
* శ్రమైక జీవన సౌందర్యాన్ని గుర్తించడం.





## కవి పరిచయం

డాక్టర్ సి.నారాయణరెడ్డి 1931 లో జన్మించారు. ప్రముఖ ఆధునిక గేయకవి, వక్త, వ్యాఖ్యాత, పరిశోధకుడు. బహుభాషావేత్త. వీరి పరిశోధన గ్రంథం "ఆధునికాంధ్ర కవిత్వం – సంప్రదాయములు, ప్రయోగములు".

వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖలో ఆచార్యులుగా ఉన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి వైస్‌చాన్స్‌లర్‌గా పని చేశారు. నాగార్జున సాగరం, కర్పూర వసంత రాయులు, మధ్యతరగతి మందహాసం, విశ్వంభర మొదలైన కావ్యాలు నలభైకి పైగా ఉన్నాయి. జ్ఞానపీఠ బహుమతి అందుకున్నారు. పద్మభూషణ బిరుదు పొందారు. ప్రస్తుత పాఠ్యాంశం 'ప్రపంచపదులు' కావ్యం నుంచి గ్రహించబడింది. ఈ ప్రపంచ పదుల్లో మనిషినీ అతని సాధకబాధకాలను చిత్రించడమే కాకుండా మనిషి జీవితం సాఫీగా సాగడానికి తగిన పరిష్కారాలు, సూచనలను కూడా పేర్కొన్నారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఏ రాపిడి లేకుండా వజ్రం ఎలా మెరుస్తుంది?
ఏ అలజడి లేకుండా సంద్రం ఎలా నిలుస్తుంది?
నడిపించే చైతన్యం లేనిదే నడవదు ఈ సృష్టి
ఏ ప్రేరణ లేకుండా నాదం ఎలా పలుకుతుంది?
ఏ స్పందన లేకుండా హృదయం ఎలా బతుకుతుంది?

చీకటికి చురక పెడుతుందిలే చిన్ని మిణుగురు పురుగు
మొండి వానను ఆపుతుందిలే రెండు మూరల గొడుగు
మంచి ఏ కొంచెమైనా చాలు మార్పు తేవాలంటే
దూరాన్ని చెరిపివేస్తుందిలే బారు చీమల పరుగు
పాపాన్ని కడిగి వేస్తుందిలే పాల నవ్వుల నురుగు

కరగనిదే కొవ్వొత్తి కి కాంతి ఎలా పుడుతుంది?
చెక్కనిదే శిల కడుపున శిల్పమెలా పుడుతుంది?
ఫలితం అందేది తీవ్ర పరిణామంలోనే సుమా
మరగనిదే నీరు ఎలా మబ్బు రూపు కడుతుంది?
నలగనిదే అడుగు ఎలా నటన రక్తి కడుతుంది?

ఒక్క చినుకు చాలు మట్టి గుక్కను పలికించాలంటే
ఒక్క చెణుకు చాలు నవ్వు చుక్కలు మొలిపించాలంటే
ఊహల్లో గీసుకున్న వ్యూహాలకు విలువేముందీ
ఒక మెరుపు చాలు పుడమి రెక్కను ఎగిరించాలంటే

**ఆలోచించండి - చెప్పండి**

- మహాఋషిగా మారిన బోయవాడెవరో చెప్పండి.
- కొవ్వొత్తి ఎలా వెలుగునిస్తుందో మీ మాటలతో వివరించండి.
- శిల్పాన్ని చెక్కడంలో శిల్పి నైపుణ్యం ఎలాంటిదో చెప్పండి.

**ఆలోచించండి - చెప్పండి**

- నిద్రిస్తున్న మట్టిని మేల్కొలిపేదెవరో తెలపండి.
- మనిషి జీవితంలో మార్పు ఎలా వస్తుందో మీ మాటలతో వివరించండి.
- ఊహలు మాని దేనిని మొదలుపెట్టమని కవి అంటున్నాడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## భావాలు

మనిషన్నవాడు ఏ మంచి చేయాలన్నా 'కృషి' అవసరం. ఎందుకంటే రాపిడి లేకుండా వజ్రం మెరుస్తుందా? అలజడి లేకుండా సముద్రం నిలుస్తుందా? ప్రేరణ లేకుండా సంగీత నాదం పలకదు, కదలిక లేకుండా గుండె బతకదు.

చూశారా తమాషా! మిణుగురుపురుగు ఎంత చిన్నది అయినా చీకటిని చీల్చి వేయాలని ఓ చురక పెడుతుంది. అలాగే రెండు మూరల చిన్ని గొడుగు మనల్ని జడివాన తడపకుండా కాపాడుతుంది.

మేం చిన్న ప్రాణులం మేం ఏం చేయగలమని ఊరుకుంటున్నాయా చీమలు? తమ తమ చిట్టి పరుగులతో దూరాన్ని సైతం చెరిపివేయడంలేదూ! కృషితో దూరాన్ని, భారాన్ని జయించవచ్చన్నమాట. తప్పులు జరుగుతాయని భయమా?

తప్పులు చేయకూడదు. ఒకవేళ అనుకోకుండా చేసినా ఆ తప్పులను సరిదిద్దుకోవాలి. మళ్ళీ మళ్ళీ చేయకూడదు. నిర్మలంగా జీవించాలి. అప్పుడే మనిషిలో పాల వలె స్వచ్ఛమైన నవ్వులు పొంగుతాయి.

తాను కరుగుతున్నానని కొవ్వొత్తి విలపిస్తే కాంతి ఎలా పుడుతుంది. రాతిలోని అవసరంలేని భాగాలను ఉలితో చెక్కితీస్తేనే కదా అనుకున్న శిల్పం పుడుతుంది? తీవ్రమైన కృషితోనే ఫలితం లభిస్తుంది. ఎలాగంటారా! నీళ్లు బాగా కాగికాగి ఆవిరై ఆకాశంలోకి వెళితేనే కదా! మబ్బులు కట్టేవి, వానలు కురిసేవి. కాళ్ళు కంది పోతాయనుకుంటే, 'నాట్యం' రక్తి కడుతుందా? ఆనందం అందుతుందా?

బాగా నిద్రిస్తున్న మట్టిని మేల్కొల్పాలంటే ఒక్క చిట్టి చినుకు చాలదా? అలాగే ఒక్క విసురు విసిరితే చాలు నవ్వులనే చుక్కలు వేలకు వేలు పుట్టుకొస్తాయి. అలాగే ఒక్క మెరుపు మెరిస్తే చాలు ఆకాశంలోని మబ్బులు విరిగి పోతాయి. భూమాత రెక్కలు ఎగరాలంటే ఒక్క చరుపు చాలు, ఒక ప్రళయం చాలు, ఒక్క భూకంపం చాలు. అలాగే మనిషి జీవితంలో మార్పు రావాలంటే చినుకు లాంటి ఒక్క చిన్న అనుభవం చాలు.

ఇది చరిత్ర చెబుతున్న సత్యం. బోయవాడు ఒక్క చిన్న అనుభవంతోనే మహా ఋషి కాగలిగాడు. మీరు అనుకుంటే అలాగే అవుతారు. అలా గాక కేవలం పగటి కలల్లోనే తేలిపోతే, వ్యూహాలకు విలువే లేదంటారు. మహాకవి సి.నా.రె. కాబట్టి ఊహలు మాని పని మొదలు పెట్టండి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప్రేరణ | = | ప్రేరేపించడం | అలజడి | = | చింత |
| చైతన్యం | = | తెలివి, ప్రాణం | పుడమి | = | భూమి |
| ఇంగితం | = | తెలివి | నింగి | = | ఆకాశం |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## ప్రకృతి - వికృతి

1. సముద్రం - సంద్రం
2. హృదయం - ఎద
3. కావ్యం - కబ్బం

## పర్యాయపదాలు

1. అగ్ని - అనలం, నిప్పు
2. అధికారం - నాయకత్వం, ఆజ్ఞ
3. నాట్యం - నృత్యం, నటన
4. రైతు - వ్యవసాయకుడు, కర్షకుడు
5. వాన - చినుకులు, వర్షం

## సంధులు

1. ఆధునికాంధ్ర = ఆధునిక + ఆంధ్ర - సవర్ణదీర్ఘసంధి
2. శిల్పమెలా = శిల్పము + ఎలా - ఉకారసంధి
3. తేవాలంటే = తేవాలి + అంటే - ఇకారసంధి

## సమాసాలు

1. మిణుగురుపురుగు - మిణుగురు అను పేరు గల పురుగు - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం.
2. చీమలపరుగు - చీమల యొక్క పరుగు - షష్ఠీ తత్పురుష సమాసం
3. పుడమి రెక్కలు - పుడమి అను పేరు గల రెక్కలు - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం.

## ప్రశ్నలు

1. ప్రేరణ అంటే ఏమిటి?
2. చీమల బారు, పాల నవ్వుల నురుగు ఏం చేస్తుంది?
3. ఫలితం సాధించాలంటే ఏమి చేయాలి?
4. మార్పు ఏ కొంచమైనా చాలన్న సి.నా.రె. గారి మాటలను వివరించండి.

## విద్యార్థులకు సూచన

1. విద్యార్థులు గేయాన్ని రాగయుక్తంగా పఠించడానికి కృషిచేయాలి.

## ఉపాధ్యాయులకు సూచనలు

1. విద్యార్థులకు ఇతర గేయ రచయితలను పరిచయం చేయండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రణాళికా పని

దిన, వార పత్రికల ఆధారంగా మీకు నచ్చిన రెండు వచన కవితల్ని సేకరించి, వాటి ఆధారంగా కింది పట్టికను పూరించండి.

క్రమ సంఖ్య

కవితా శీర్షిక

పత్రిక తేది

కవితలో మీరు గుర్తించిన ప్రత్యేక అంశాలు

కవితలో మీకు బాగా నచ్చిన పంక్తులు

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 7

# 7.4 జానపద వాద్యాలు - డోలు

సంప్రదాయబద్ధమైన సంగీతం శాస్త్రీయ సంగీతమైనట్లే, పామరుల సంగీతం జానపద సంగీతం అని అనబడుతుంది.

శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః
కో వేత్తి కవితా తత్త్వం శివో జానాతి వా నవా

ఏడు స్వరాల సమ్మేళనంతో మహత్తరంగా మనసుకు ఆనందం కలిగించే శక్తి సంగీతానికి ఉంది. పసిపాప నుండి పశువు వరకు సంగీత మాధుర్యాన్ని అనుభవించని ప్రాణి లేదు. అన్నమయ్య, రామదాసు,త్యాగయ్య, ఎం.యస్.సుబ్బలక్ష్మి, బిస్మిల్లాఖాన్, పండిత రవిశంకర్, చిట్టి బాబు, శ్రీపాద పినాకపాణి, మంగళంపల్లి మొదలైనవారు సంగీత సాధనలో తరించారు.

ఎంతటి అలజడితో ఉన్న మనస్సైనా ఆహ్లాదభరితమైన సంగీతాన్ని వింటే అట్టే తేలికవుతుంది. అందుకుగాను వాద్యాలలో వివిధ రాగాలను కనిపెట్టారు. ఒక్కో రాగం ఒక్కో విధమైన భావాన్ని కలుగజేసి శరీరంలోని అన్ని అవయవాలను ఉత్సాహం పొందేలా చేస్తుందని మనో వైజ్ఞానికులు నిర్ధారించారు.

భారతదేశ సంప్రదాయ చర్మవాద్యాలలో డోలు వాద్యం చాలా గంభీరమైందే గాక ఎక్కువగా శబ్దం చేయగల వాద్యం. డోలు వాయించడంలో నైపుణ్యత సంపాదించటం కష్టసాధ్యమైన విషయం. డోలు వాయించేటపుడు వివిధ రకాలైన పలుకులు, ముక్తాయిలు, జతులు, త్రికాల ముక్తాయిలు చాలా ఇంపుగా ఉంటాయి. వాద్య సంగీత కళాప్రియులకు ఆనందంగా ఉంటుంది.

## డోలు

డోలు వాద్యం మిక్కిలి శక్తివంతమైన శుభప్రదమైన వాద్యం. దీనినే భారత దేశపు జానపద సంగీతంలో ఎక్కువ ప్రయోగిస్తారు. డోలు అనేది పలుచటి చర్మంచే తయారుచేయబడిన సంగీత వాద్యం. నాదస్వర సంగీత సభ డోలుతో ప్రారంభమవుతుంది. డోలు వాద్యంలో "తోంతోంతోంతోం" అంటూ నాదస్వరం కంటే ముందే డోలు ప్రారంభిస్తారు. ఎడమవైపు పుల్లతో "తోంతోంతోంతోం"లో ఓం ఓం అని వినిపిస్తుంది. ప్రారంభం "ఓం"కారంతో చేయడం భారతీయ సంస్కృతికే మకుటాయమానం.



ఓంకార నాదాన్ని పలికించగల వాద్యం కూడా ప్రపంచంలో డోలు ఒక్కటే. ఈ వాద్యాన్ని 'రాజ్య వాద్యం' అంటారు. రెండు డోళ్ళను 'దవినెలు' అంటారు.

దేవాలయాల్లో ఉత్సవాలకు ముందు వెనుక గరుడ కేతనాన్ని పైకి తీసినప్పుడు, దించినప్పుడు కూడా ఒక్క



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

డోలును మాత్రమే ఉపయోగిస్తారు.

తాళం సంగీతానికి అత్యంత ప్రధానమైంది. ధ్రువ తాళం, మఠ్య తాళం, రూపక తాళం, ఝంప తాళం, త్రిపుట తాళం, అట తాళం, ఏక తాళం అను ఈ సప్త తాళాలు మొత్తం 35 అభ్యసించిన డోలు విద్వాంసున్ని పూర్తిగా తాళవాద్యాలలో పూర్తి అర్హత సాధించినట్లు భావించవచ్చు.

నాదస్వర, డోలు వాద్యాలను కలిపి మంగళ వాద్యాలు అని పిలుస్తారు. ఈ వాద్యాల నుండి ఉత్పన్నమైన సంగీతాన్ని మంగళ గీతాలుగా పిలుస్తారు.

## పెళ్లి పాటలు:

వివాహ సమయంలో బాజా, భజంత్రీలు వాయించటం పద్ధతి. వధూవరులకు వివాహ సమయంలో చేసే వివిధ విధుల సమయంలో ఎవరైనా అశుభం మాట్లాడటంగాని, అశుభ వార్త వినటంగాని, తుమ్మటం వంటివి వినిపించకుండా బాజా, భజంత్రీల హోరును ఆయా సందర్భాలలో పెంచుతారు. బాజా, భజంత్రీలు లేని పెళ్ళి గాని ముఖ్యమైన శుభకార్యంగాని జరగదు. డోలు సన్నాయి వాద్యాలలో భద్రాచలం సీతా రాముల కల్యాణోత్సవం ఈ విధంగా సాగుతుంది.

పల్లవి: కళ్యాణం చూతము రారండీ.

అనుపల్లవి: భద్రాద్రీ రాముల పెళ్ళికి పోదాము రారండీ
ఎంతో దూరం లేనే లేదట,...
ముత్యాలు తాపిన మంగళ సూత్రం
ముద్దుగాను సీతకు ధరియింపించి
ముత్యాల పందిటిలోనూ
నవరత్నాల వానలు కురియా
రంగైనా ముత్యాలు రత్నాలు
సీతా రాముల వారి తలంబ్రాలట.

## డోలు గతులు:

జానపదులు వాయించే డోలు వాద్యాన్ని "మరడోలు"గా వ్యవహరిస్తారు. డోలు వాద్యం సన్నాయి వాద్యానికి తాళ సహకారాన్ని అందిస్తుంది. డోలు వాద్యంలో తాళం ప్రధానమైంది. తాళం లేని వాద్యం లేదు. డోలును సున్నితమైన నాదం వచ్చే వరకు శృతి చేసి వాయిస్తారు.

గంగిరెద్దుల కళాకారులు డోలు వాద్యాన్ని వాయించేందుకు రెండు పుల్లలను వాడతారు. వాటిని చిటికం పుల్ల, కొట్టుడు పుల్ల అని పిలుస్తారు. చిటికం పుల్ల సన్నగాను, వంపు తిరిగి ఉంటుంది. కొట్టుడు పుల్ల పెద్దదిగా ఉంటుంది.

శాస్త్రీయ డోలు వాద్యంలోనైతే ఎడమ పక్క మూతపై పుల్లతోను, కుడి పక్క చేతి వేళ్లతోనూ వాయిస్తారు. ఎడమ చేతి వేళ్ళకు "మెట్లు" అనే తొడుగులను వేసుకుంటారు. దీనివలన నాదం బాగా వినిపిస్తుంది. డోలు వాయించేటప్పుడు వాద్యాన్ని చేతుల వరకు వేలాడేట్లుగా మెడకు తగిలించుకుంటారు. కూర్చున్నప్పుడు ఎడమకాలి వైపు గాని, ముందు భాగంలో గాని పెట్టుకుంటాడు. అది కళాకారుడి అలవాటుపై ఆధారపడి ఉంటుంది.

డోలును లయాత్మకంగా కొట్టడం, గంగిరెద్దులాటలో ప్రధానం. మేళగాండ్లకు, డోలు కళాకారుడు కలిసి వాద్య గతులను వినసొంపుగా వినిపిస్తాడు. వాద్య కళాకారుడు మేళంలో రక రకాల రాగాలను వినిపిస్తుండగా, డోలు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

కళాకారుడు రాగానికి అనుగుణంగా గతిని కొట్టడంలో ప్రాధాన్యత చూపిస్తాడు.

**గంగిరెద్దు పాట :**

దూడూ దూడూ బసవన్న
దొడ్డ దొరండీ బసవన్న
అయ్యగారికి దణ్ణం పెట్టు
అమ్మగారికి దణ్ణం పెట్టు
కోటి లాభములు కలగాలండి
కోటి వేల్పుల దయగలగాలి
మా పై బో! మా బసవన్న.



డోలు వాద్యం మిక్కిలి ధన్యాత్మకమైన వాద్యం. సాధారణ శక్తితో వాయిస్తే సుమారు ఒక మైలు వినిపిస్తుంది.

**సి.యం. మునిరామయ్య**

**జననం :** 19–10–1923. **జన్మస్థలం:** చిత్తూరు జిల్లా, బొక్కిసంపాలెం గ్రామం.
**జననీ జనకులు:** శ్రీ చిందేపల్లి మునుస్వామి, శ్రీమతి వెంకమ్మ.

**విశేషాలు:** వీరి డోలు వాద్యం వినడానికి సొంపుగా ధ్వని పూరితంగా శాస్త్రీయమై ఉంటుంది. వీరి ప్రతి మాటను గాని, పాఠాన్ని గాని విన్న మాత్రం చేత 5 జతులలో నడుపుట వీరికి గల శక్తి. డోలు విద్యార్థులకు ఉపకరించే విధంగా వీరు ఒక గ్రంథాన్ని కూడా రచించారు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. వాయిద్యాలను పేర్కొనండి?
2. డోలుకు గల మారు పేర్లు ఏవి?
3. సంగీత సభలో డోలును ఎప్పుడు వాయిస్తారు?
4. మంగళ వాద్యాలు అని వేటిని పిలుస్తారు?
5. సప్త తాళాలను పేర్కొనండి?
6. గంగిరెద్దులాటలో డోలు ప్రాధాన్యత ఎట్టిది?
7. బాజాభజంత్రీల ప్రాధాన్యతను వివరించండి?
8. డోలు గతులను రాయండి?
9. ప్రసిద్ధ డోలు కళాకారుడు ఎవరు?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రణాళికా పని

వీణ తీగలు మీటుతూ సప్తస్వరాలు అందించే సంగీత వాయిద్యం. తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరులో ఉత్పత్తి అవుతున్నందున ఇది తంజావూరు వీణగా ప్రసిద్ధి పొందింది. వీణ కుండ, దండి, యాళి, సొరకాయ బుర్ర మొదలగు భాగాలుంటాయి. అరిక రేవుల సునందాశాస్త్రి, ఈమని శంకరశాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు వంటివారు గొప్ప వైణిక విద్వాంసులుగా ప్రసిద్ధి పొందారు. బొబ్బిలి, తంజావూరు, మైసూరు, త్రివేంద్రం ప్రాంతాలలో "వీణ"ను తయారుచేస్తారు.

**కింది ప్రశ్నలకు సరియైన జవాబును గుర్తించి రాయండి.**

1. తంజావూరు ఏ రాష్ట్రంలో ఉంది?

అ) ఆంధ్రప్రదేశ్ ఆ) కర్ణాటక ఇ) తమిళనాడు

2. వీణలో గల ఒక భాగం పేరు

అ) యాళి ఆ) మురళి ఇ) జావళి

3. సుప్రసిద్ధ వైణిక విద్వాంసుడు ఎవరు?

అ) కున్నకూడి వైద్యనాథన్ ఆ) ఈమని శంకరశాస్త్రి ఇ) ఎం.ఎస్.సుబ్బలక్ష్మి

4. వీణ తయారుచేసే ప్రాంతం ఏది?

అ) బొబ్బిలి ఆ) తెనాలి ఇ) కావలి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వ్యాకరణం

విభాగం 7

# 7.5 నామవాచకం - రకాలు

నామం అంటే పేరు. పేర్లను తెలియజేసే పదాలను **"నామవాచకాలు"** అని అంటారు.

**ఉదా॥** రాముడు, కృష్ణుడు, విజయవాడ, గుంటూరు మొదలైనవి.

నామవాచకం ఐదు రకాలు. అవి 1) జాతి నామవాచకం 2) గుణ నామవాచకం 3) సంజ్ఞా నామవాచకం 4). సాముదాయక నామవాచకం 5) క్రియా నామవాచకం

## 1. జాతి నామవాచకం:-

సమానమైన స్వరూపాలు, స్వభావాలు గల వస్తువుల సమూహాన్ని తెలియజేసేది "జాతి నామవాచకం".

**ఉదా॥** గోవు, పులి, ఆవు, నక్క, మనుషులు.

## 2. గుణ నామవాచకం:-

గుణం అంటే స్వభావం. ఆ స్వభావాన్ని తెలియజేసేది గుణ నామవాచకం.

**ఉదా॥** మంచి, చెడు, తెలుపు, నలుపు, తీపి, చేదు.

## 3. సంజ్ఞానామవాచకం:-

"సంజ్ఞ" అంటే గుర్తు. దాన్ని తెలియజేసేవి సంజ్ఞలు. అంటే సాధారణంగా పేర్లను తెలియజేసేది సంజ్ఞా నామవాచకం.

**ఉదా॥** రాజు, లత, రుక్మిణి.

## 4. సాముదాయక నామవాచకం:-

సముదాయాన్ని తెలియజేసే పదం. సముదాయం అంటే గుంపు గాని, కొన్ని వస్తువుల సమూహం కాని అవుతుంది. అలాంటి దాన్ని తెలియజేసేది "సాముదాయక నామవాచకం".

**ఉదా॥** గుంపు, సంఘం, తండా, సమూహం.

## 4. క్రియా నామవాచకం:-

"క్రియ" అంటే చేసే పని. పనిని తెలియజేసే నామవాచకం క్రియా నామవాచకం.

**ఉదా॥** చేయు, పాడు, తిను, కూర్చో.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

పద్యభాగం

# విభాగం 8

# 8.1 విదురనీతి

– తిక్కన



## అభ్యసన లక్ష్యాలు

- భారతంలో విదురుని ప్రాధాన్యతను తెలుసుకోవడం.
- నీతి, నిజాయితీల ప్రాముఖ్యతను తెలుసుకోవడం.

## కవి పరిచయం





పదమూడవ శతాబ్దానికి చెందిన **తిక్కన** కవిత్రయంలో రెండవవారు. ఆంధ్ర మహాభారతంలోని 18 పర్వాలలో నాలుగవదైన విరాట పర్వం నుండి చివరిదైన స్వర్గారోహణ పర్వం వరకు మొత్తం 15 పర్వాలు రచించారు. తిక్కన సోమయాగం చేసినందువలన 'సోమయాజి'గా పేరుపొందారు. నెల్లూరు ప్రాంతాన్ని పరిపాలించిన మనుమసిద్ధికి మంత్రిగా, ఆస్థాన కవిగా తిక్కన ప్రసిద్ధికెక్కారు. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' రచించి మనుమసిద్ధికి అంకితం చేశారు. **'కవి బ్రహ్మ, ఉభయకవి మిత్రుడు'** తిక్కనకు గల బిరుదులు.

ప్రస్తుత పాఠ్యభాగం **'శ్రీమదాంధ్రమహాభారతం, ఉద్యోగపర్వంలోని ద్వితీయాశ్వాసం'** నుండి గ్రహింపబడింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## పాఠ్యభాగ నేపథ్యం

సంజయుడు పాండవుల అభిప్రాయాలు తెలుసుకొని ధృతరాష్ట్రుని వద్దకు వచ్చి ధర్మజుని ధర్మనిష్ఠను, దుర్యోధనుని అవినీతిని సూక్ష్మంగా వివరించి, మిగిలిన విషయాలు మరుసటి రోజు సభలో చెపుతానని అనుమతి తీసుకొని నిష్క్రమించిన పిదప ధృతరాష్ట్రునకు మనశ్శాంతి కరువైంది. కంటికి కునుకు పట్టలేదు. సంజయుని మాటలు చెవులలో ప్రతిధ్వనిస్తూ ఉండగా కంచుకి ద్వారా విదురుని రప్పించెను. విదురుని సాదరంగా చేరదీసి ధృతరాష్ట్ర మహారాజు ఇలా అన్నాడు. 'ధర్మాధర్మాలు, న్యాయాన్యాయాలు చక్కగా తెలిసినవాడవు, సంజయ రాయబారం ప్రకారం ధర్మజుని అభిప్రాయం ఏమిటో తెలియడం లేదు. నిద్రపట్టకపోవడం వలన నాకు కలుగుతున్న బాధ తగ్గడానికి అమృతం వంటి మంచి మాటలు నా మనస్సున నింపుము. అని చెప్పగా విదురుడు ఒక రాజు చేయదగిన, చేయరాని పనులను ధృతరాష్ట్ర మహారాజుకు వివరించాడు.



1.వ. నీవు ధర్మాధర్మ విదుండవు; నయానయజ్ఞుండవు. నాకుం బ్రజాగరం బొనర్చుచున్న సంతాపం బుపశమించునట్లుగా భవద్వచనామృతంబు నాయుల్లంబున వెల్లిఁగొల్పు మనిన విదురుండిట్లనియె

2.కం.
జనులకు నొడఁబాటగువిధ
మున నడచుచు, లోకనింద్యముల నుడుగుచు మీఁ
దని యొకని కలిమి కులుకక
మనుజులతోఁ బొంది పొసఁగి మను టొప్పు నృపా!

3.కం. *
కోపము, నుబ్బును, గర్వము
నాపోవకయునికియును, దురభిమానము, ని
ర్వ్యాపారత్వము ననునివి
కాపురుషగుణంబు లండ్రు కౌరవనాథా!

4. కం.
ఏలిన వానిని, దైవము,
నాలిని, బంధులను సముచితారాధన సం
శీలతఁ బ్రీతులఁ జేయని
పాలసుఁడా ఫలము లాసపడు మనుజేంద్రా!



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

5. కం. నెమ్మి గలవారి నొల్లరు
త మ్మొల్లనివారి వెనుకఁ దగులుదు రధిక
త్వ మ్మెఱిగి యెఱిఁగి తొడరుదు
రి మ్మెఱుఁగని యట్టివార లిభపురనాథా!

6. కం.* ధనమును, విద్యయు, వంశం
బును దుర్మతులకు మదంబుఁ బొనరించును; స
జ్జను లైనవారి కడఁకువ
యును, వినయము నివియ తెచ్చు నుర్వీనాథా!

7. కం. అరిది విలుకాని యుజ్జ్వల
శర మొక్కని నొంచుఁ దప్పి చనినం జను నే
ర్పరియైనవాని నీతి
స్ఫురణము పగరాజు నతనిభూమిం జెఱుచున్.

8. కం. విను, మధురాహారంబులు
గొనుటయుఁ, బెక్కండ్రు నిద్రఁగూరినయెడ మే
ల్కని యునికియుఁ గార్యాలో
చనముఁ దెరువు నడచుటయును జన దొక్కనికిన్.

9. కం. నడవడి యను మున్నీటిం
గడవం బెట్టంగ నోడకరణిం దగి తా
నొడఁగూడు నదిన సత్యముఁ
గడచినగుణ మింక నొండు గలదే యరయన్

10. కం.* క్షమియించు వారిఁ గని చా
లమి వెట్టుదు రైననుం దలంప ననూన
క్షమయ కడు మెఱయు తొడ వు
త్తమ రూపము గోరువారు తాల్తురు దానిన్.

11. కం. పురుషుండు రెండు దెఱఁగుల
ధర నుత్తముఁ డనఁగఁ బరఁగుఁ దా నెయ్యెడలం
బరుసములు పలుక కునికిన్
దురితంబులు వొరయ పనులు దొఱఁగుట కతనన్.

**ఆలోచించండి – చెప్పండి**

- దుర్మార్గులకు అహంకారాన్ని కలిగించేవి ఏవి?
- సత్ప్రవర్తన అనే సముద్రాన్ని దేని సహాయంతో దాటాలని కవి భావించాడు?
- **'క్షమాగుణం'** గొప్పతనాన్ని మీ మాటల్లో చెప్పండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

12. తే. చెల్లియుండియు సైరణ సేయునతఁడుఁ
బేదవడియును నర్థికిఁ బ్రియముతోడఁ
దనకుఁ గల భంగి నిచ్చునతండుఁ బుణ్య
పురుషులని చెప్పిరార్యులు గురువరేణ్య.

13. ఆ. పాడి దప్పకుండఁ బడయు సొమ్ములకు న
పాత్రములకు నీగి పాత్రములకుఁ
బెట్ట కునికి యనఁగ నెట్టన రెండు వి
ధములఁ గీడు తొడరు ధరణినాథ!

14. తే.* వెలఁది జూదంబు పానంబు వేఁట పలుకు
ప్రల్లదంబును దండంబుఁ బరుసఁదనము
సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ముసేఁత
యనెడు సప్తవ్యసనములఁ జనదు తగుల

**ఆలోచించండి - చెప్పండి**

- ఎవరితో స్నేహం చేయాలని విదురుడు పేర్కొన్నాడో చెప్పండి.
- ధృతరాష్ట్రుడు ఎవరో చెప్పండి.

15. తే. తగిన వేషంబు తనుఁ దాన పొగడుకొనమి
నొచ్చియును గీడుపలుకమి యిచ్చివగవ
కునికి తన కెంత నడవకయున్నఁ బథము
దప్పకుండుట నడవడి కొప్పు సేయు.

16. కం. చెలిమియు సంభాషణమును
బలిమి వివాదంబుఁ ద్రోపుఁ బాడియుఁ దమయం
తలవారితోన తగు నధి
కుల హీనుల తోడనైనఁ గొఱగా దధిపా!

17. కం. తను లోకము గొనియాడఁగ
విని యుబ్బఁడు సజ్జనుండు వెండియుఁ గడు మే
లొనరించుఁ గీ డొకించుక
యును దనదెసఁ దోఁప నీక యుడుపుచు వచ్చున్.

18. వ. ఇట్టి చందంబులు ధర్మ నందనుకుం గల వని పలికి విదురుండది ప్రసంగంబుగాఁ బాండవులఁ బ్రశంసించి నీవు వారలం బెనిచి మానుసులం జేసి రక్షించి యిప్పుడుపేక్షించి వారలు వెలి నుండ నూర కుండం దగునే? తగుపాలిచ్చి, వారి రావించి నీ కొడుకులతోడివారింగా నడపుట యుచితంబు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## భావాలు

1. 'విదురా! నీవు ధర్మాధర్మాలు, నీతి అవినీతులు తెలిసినవాడవు. నా మనసు అశాంతితో కుమిలిపోతున్నది. అమృతం వంటి నీ మాటలతో నా హృదయానికి శాంతి కలిగించు' అని ధృతరాష్ట్రుడు పలుకగా విదురుడు ఆయనకు మంచి మాటలను బోధించాడు.
2. ఓ మహారాజా! మన ప్రవర్తన జనులందరికి ఆమోదయోగ్యంగా ఉండాలి. లోకం నిందించే పనులు చేయకుండా, ఇతరుల సంపదను చూసి అసూయపడకుండా మనుష్యులతో కలిసిమెలిసి బతకటం మంచిది.
3. ధృతరాష్ట్రా! కోపం, పొగడ్తలకు ఉబ్బిపోవడం, గర్వం, అసంతృప్తి, తనను తాను పూజ్యునిగా తలచుకోవడం, ఏ పనీ చేయక పోవడం అనేవి దుర్జనుడి లక్షణాలు.
4. ధృతరాష్ట్రా! రాజునీ, భగవంతుడినీ, భార్యనీ, బంధువులనీ తగిన విధంగా పూజించనివాడు, మంచి ప్రవర్తనతో వారిని సంతోషపెట్టనివాడు, మంచి, చెడు విషయాలపై అవగాహన లేనివాడు మంచి ఫలితాలను ఆశించకూడదు.
5. హస్తినాపుర ప్రభూ! వివేక హీనులు తమను గౌరవించే వారంటే ఇష్టపడరు. తమను గౌరవించని వారి వెనుక పడతారు. ఎదుటివారు తమ కంటె పరాక్రమవంతులని తెలిసినా వారిని ఎదుర్కొంటారు.
6. ధృతరాష్ట్రా! ధనం, విద్య, వంశం అనేవి దుర్మార్గులకు గర్వాన్ని కలిగిస్తాయి. కానీ ఇవే మంచి వారికి అణకువను, వినయాన్ని కలిగిస్తాయి.
7. నేర్పరియైన విలుకాడి పదునైన బాణం ఒకడికి తగలవచ్చు లేదా తగలకపోవచ్చు. కానీ సమర్థుడైన వాని నీతి మార్గం శత్రురాజును, రాజ్యాన్ని నాశనం చేస్తుంది.
8. తీపి పదార్థాలు ఒంటరిగా తినడం, అందరూ నిద్రిస్తున్నపుడు తానొక్కడే మేల్కొని ఉండడం, ఏ సమస్యనైన ఒంటరిగా పరిష్కరించడం, మార్గంలో ఒంటరిగా ప్రయాణించడం తగదు.
9. సత్ప్రవర్తన అనే సముద్రంపై ఎట్టి ప్రమాదం లేకుండా ప్రయాణం చేయడానికి సత్యం నావలాగా తోడ్పడుతుంది. కాబట్టి సత్యానికి మించిన సాధనం మరొకటి ఉండదు.
10. క్షమా గుణం కలవాళ్ళను చూసి జనులు శక్తి హీనులని నిందిస్తారు. కానీ, ఆలోచిస్తే గొప్పదైన క్షమా గుణమే మెరిసే ఆభరణం వంటిది. మంచి సౌందర్యం కావాలనుకునే వాళ్ళు దానిని ధరిస్తారు.
11. భూమిపై మానవులను రెండు రకాలుగా విభజించవచ్చు. పరుష వాక్కులు పలకక పోవడం వల్ల, పాపకార్యాలు చేయక పోవడం వల్ల మనిషి మంచి వాడనిపించుకుంటాడు.
12. కురువంశోత్తమా! సమర్థుడై ఉండి కూడా శాంతం వహించే వాడిని, బీదవాడైనా తనకున్నంతలో యాచకులకు ప్రీతితో ఇచ్చేవాడిని పుణ్యాత్ములని పెద్దలన్నారు.
13. ధృతరాష్ట్ర మహారాజా! న్యాయబద్ధంగా సంపాదించిన ధనాన్ని అనర్హులకు ఇవ్వడం, అర్హులకు ఇవ్వకపోవడం అనే రెండింటి వలన కీడు కలుగుతుంది.
14. స్త్రీ వ్యామోహం, జూదం, మద్యసేవనం, వేట, దురుసుగా మాట్లాడటం, కఠినంగా దండించడం, ధనాన్ని ఉపయోగంలేని విధంగా ఖర్చు చేయడం వంటి ఏడు వ్యసనాలపై ఆసక్తి చూపరాదు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

15. తన హోదాకు ఉచితమైన వేషధారణ, తనను తానే స్తుతించుకొనక పోవడం, దానం చేసి ఎందుకు చేశానా అని బాధపడకపోవడం, తనకు ఎన్ని కష్టాలు వచ్చినా నీతి మార్గం వదలకుండా ఉండటం మంచివారి లక్షణాలు అనిపించుకుంటాయి.

16. ధృతరాష్ట్ర మహారాజా! తనతో సమానులైన వారితో స్నేహం, సంభాషణ, బలం, వివాదం, యుద్ధం తగును. కానీ తనకంటె అధికులతోగాని, అల్పులతోగాని తగదు.

17. సజ్జనున్ని లోకులు పొగిడినప్పుడు విని పొంగిపోడు. ఇంకా ఎంతో మేలు చేస్తాడు. ఇంకా కొన్ని మంచి గుణాలను పెంచుకొంటాడు. చెడు గుణాలు తన వద్దకు రాకుండా జాగ్రత్తపడతాడు. ఇతరుల ఆపదలను తొలగిస్తాడు.

18. ఇటువంటి లక్షణాలు ధర్మరాజుకున్నాయి అని పలికి విదురుడు ఆ సందర్భంలో పాండవులను పొగిడి 'నీవు ఇన్నాళ్ళు వాళ్ళను పెంచి పెద్దవాళ్ళను చేసి రక్షించావు. ఇప్పుడు వాళ్ళు వేరుగా ఉంటుంటే చూసి ఊరుకొనవచ్చునా? వాళ్ళను రప్పించి వాళ్ళకు న్యాయంగా ఇవ్వవలసిన భాగం ఇచ్చి, నీ కొడుకులతో సమానంగా చూడటం మంచిది అని విదురుడు ధృతరాష్ట్రునితో పలికెను.

## అభ్యాస వేదిక

### అర్థాలు

ప్రజాగరం = నిద్రపట్టక పోవుట

ఉడుగుచు = వదిలి పెట్టుచు

ఉలుకక = అసూయపడక

ఆపోవక = తృప్తిపడక

కాపురుషుడు = నిందింపదగినవాడు

నెమ్మి = ప్రీతి

శరం = బాణం

తొడవు = ఆభరణం

### ప్రకృతి - వికృతి

1. రాజు - ఱేడు
2. విద్య - విద్దె
3. సత్యం - సత్తెం
4. కార్యం - కర్జం
5. గర్వం - గరువం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## పర్యాయ పదాలు

1. ధరణి – వసుధ, పృథ్వి, భూమి
2. సత్యం – సూనృతం, నిజం, వాస్తవం
3. లోకం – జగత్తు, భువనం, ప్రపంచం
4. గర్వం – అభిమానం, ఉద్ధతి, త్రుళ్ళు

## నానార్థాలు

1. పుణ్యం – మనోజ్ఞం, సుకృతం, పవిత్రం
2. రాజు – ప్రభువు, క్షత్రియుడు, చంద్రుడు
3. ధర్మం – స్వభావం, నీతి, యజ్ఞం

## సంధులు

1. వచనామృతం = వచన + అమృతం – సవర్ణదీర్ఘసంధి
2. సముచితారాధన = సముచిత + ఆరాధన – సవర్ణదీర్ఘసంధి
3. మనుజేంద్ర = మనుజ + ఇంద్ర – గుణసంధి
4. సజ్జనులు = సత్ + జనులు – జశ్త్వ సంధి

## సమాసాలు

1. మధురాహారంబులు – మధురమైన ఆహారంబులు – విశేషణ పూర్వపదకర్మధారయ సమాసం
2. సముచితారాధన – సముచితమైన ఆరాధన – విశేషణ పూర్వపదకర్మధారయ సమాసం
3. ఇభపురం – ఇభ అను పేరు గల పురం – సంభావనా పూర్వపదకర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. ఏ విధంగా జీవించడం మంచిదని విదురుడు తెలిపాడు?
2. దుర్జనుల లక్షణాలు ఎటువంటివి?
3. నీతిమంతుని సామర్థ్యం దేని కంటె గొప్పది?
4. సప్త వ్యసనాలు ఏవి?
5. ఎట్టి వారిని పుణ్య పురుషులంటారు?

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## విద్యార్థులకు సూచన

1. భారతంలోని నీతి కథలను విద్యార్థులు నేర్చుకొని తరగతిలో చెప్పాలి.
2. భారతాన్ని తెలుగులో అనువదించిన కవుల వివరాలను సేకరించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. సమాజంలో నీతి, నిజాయితీల విలువలను గురించి విద్యార్థులకు తెలపండి.

## ప్రణాళికా పని

**కింది నీతి పద్యాలలోని ఖాళీలను పూరించండి**

1. తన కోపమె తన ............................
తన............................ తనకు రక్ష దయ చుట్టంబౌ
దన ............................ స్వర్గము
తన ............................ నరకమండ్రు తథ్యము ............................

2. ఉపకారికి ............................
విపరీతము ............................ వివరింపంగా
నపకారికి ............................
............................ సేయువాడు నేర్పరి సుమతీ!

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

గద్యభాగం

విభాగం 8

# 8.2 భారతీయ కుటుంబ వ్యవస్థ

## అభ్యసన లక్ష్యాలు

- వసుధైక కుటుంబ ప్రాధాన్యాన్ని తెలుసుకోవడం.
- 'ఇల్లు ఆనందాల హరివిల్లు' అని గుర్తించడం.

**ముందుమాట**

భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ పట్ల అంతర్జాతీయ సమాజం అనేక ప్రశంసలు కురిపించింది. ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మన కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని తలచుకుంటూ, దాన్ని ఏవిధంగా కాపాడుకోవాలో ఈ పాఠం ద్వారా తెలుసుకుందాం.

పక్షి ఆకాశమంతా విహరించినా చివరికి చేరుకునేది తన గూటికే. మనిషి కూడా ప్రపంచంలోని అద్భుతమైన ఎన్ని ప్రదేశాలకు వెళ్ళినా చివరకు చేరుకునేది తన ఇంటికే. అందుకే మనిషి జీవితంలో ఇంటికి చాలా ప్రాధాన్యం ఉంది.

ఇల్లంటే ఇటుకలు, ఇసుక, సిమెంటు, రాళ్ళతో కట్టిన నాలుగు గోడల నిర్మాణమో, ఓ పూరిగుడిసో, ఓ బంగళానో, భవనమో కాదు. ఇల్లంటే మన భావోద్వేగాలన్నింటినీ పంచుకొనే అనుబంధాల వేదిక.

ఇల్లంటే ......... అమ్మ.

ఇల్లంటే ........ నాన్న.

అక్కాచెల్లెళ్ళు, అన్నాతమ్ముళ్ళు, తాతయ్యానాన్నమ్మలు ..... ఇలా అందరూ కలిసుండేదే కుటుంబం.

ఇది సుఖసంతోషాల వాకిలి. ఆనందాల లోగిలి. ప్రేమానురాగాల పల్లకి. తల్లిదండ్రులూ, పిల్లలూ కలిసి ఉండే ఒక అందమైన ఆత్మీయబంధం.

సామాజిక, మానసిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం 'ఒకే గొడుగు నీడలో ఉంటు, మానసిక, ఆర్థిక సహాయ సహకారాలందుకుంటు, సమాజ ఆమోదయోగ్యమైన సంబంధాలున్న స్త్రీ పురుషులు వారి పిల్లలు ఉన్న సమూహమే కుటుంబం'.

కాలాలూ మారినా, ఏళ్ళు గడిచినా భారతదేశంలో ఇప్పటికీ కుటుంబ వ్యవస్థ అలాగే నిలిచి ఉంది. విశ్వసనీయత, సమగ్రత, ఏకత అనే మూడు మూలస్థంభాల మీద మన కుటుంబ వ్యవస్థ ఆధారపడి ఉంది. 'అందరి సుఖంలో నా సుఖం ఉంది – వారి కోసమే నా జీవితం' అనే త్యాగ భావన భారతీయ కుటుంబానికి ప్రాతిపదిక. సమాజంలో కుటుంబమే అత్యంత కీలకమైంది. ప్రప్రథమ సమూహం కుటుంబమే.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com



వ్యక్తి సమాజంలో ఒంటరిగా మనజాలడు. కుటుంబంతో తాను మమేకమై జీవించడం ద్వారా ఆనందాన్ని పొందుతాడు. అందుకే పుట్టుకతోనే మనిషికి కుటుంబంతో విడదీయలేని అనుబంధం ఏర్పడుతుంది.

భారతీయ కుటుంబ వ్యవస్థ నిన్నా మొన్నటిది కాదు. కొన్ని వేల సంవత్సరాల నుండి విలువలకు కట్టుబడి జీవిస్తూ, విశ్వానికి ఆదర్శంగా నిలిచిన కుటుంబ వ్యవస్థ మనది. ఆనాడు కుటుంబ జీవనం చాలా వరకు సాఫీగా, సుఖంగా సాగిపోయిందనీ, అది చాలా నియమబద్ధంగా ఉండేదని తెలుస్తుంది.

కుటుంబంలో తల్లి పాత్ర అత్యంత కీలకమైంది, గౌరవనీయమైంది. అందుకే ఒకప్పుడు మాతృస్వామ్య వ్యవస్థ ఏర్పడింది. 'ఇంటికి దీపం ఇల్లాలు' అనే నానుడిని బట్టి భారతీయ సంస్కృతిలో స్త్రీకి ఎంత ఉన్నత స్థానం ఇచ్చారో అర్థమవుతుంది. పూర్వ కాలం నుండి ఉన్న కుటుంబ వ్యవస్థ ప్రధానంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఉమ్మడి కుటుంబంలో కష్టసుఖాల్ని అందరితోనూ పంచుకోవడం జరిగేది. తద్వారా పరస్పరం ఓదార్పు లభించేది.

ప్రతి పనిలోను సహాయసహకారాలు, సూచనలు, సలహాలు లభించేవి. అందరూ శుభాశుభాలకు చేదోడు వాదోడుగా నిలిచేవారు, ఆనందాన్ని పంచుకొనేవారు. ఇలా వాతావరణం ఆహ్లాదంగా, ఆనందంగా సందడిగా ఉండేది.

చిన్నపిల్లలు అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ఒడిలో ఒదిగిపోయేవాళ్ళు. పెద్దల ఆలనాపాలనల్లో, వాళ్ళు చెప్పే కమ్మని కబుర్లతో, కథలతో ఆరోగ్యంగా పెరిగేవారు.

ఇంట్లో అందరికీ పెద్దలపట్ల భయభక్తులుండేవి. తల్లిదండ్రుల సేవ భగవంతుని సేవగా భావించేవారు. ఈ విధమైన జీవన విధానం వల్ల జీవిత మార్గనిర్దేశం చక్కగా జరిగేది. ఉమ్మడి కుటుంబాల్లో అందరూ ఒకేసారి కలిసి భోజనాలు చేసేవారు. ఆటపాటల్లోనూ, కొట్లాటల్లోనూ, అవసరాలను తీర్చుకోవడంలోను ఒకరితో ఒకరు పోటీపడేవారు. కానీ పెద్దల కనుసన్నలలో, భయభక్తులతో క్రమశిక్షణగా ఉండేవారు. అలా 'కలిసి ఉంటే కలదు సుఖం' అనే సూత్రం సమిష్టి కుటుంబ వ్యవస్థకు బలాన్ని చేకూర్చేది. కొందరి మనోభావాలు భిన్నంగా ఉన్నప్పటికీ మొత్తం కుటుంబానికి అవసరమయ్యేదే అమలయ్యేది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

సంఘీభావమే దేశానికి వెన్నెముక. ప్రపంచంలోనే భారతదేశాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టింది మన ఇతిహాసాలైన రామాయణ, భారతాలు. ఈ సమిష్టి కుటుంబ వ్యవస్థను ప్రతిబింబింపజేసాయి.

కాలం మారింది. కుటుంబం అనే మాటకు అర్థం, దాని నమూనా మారిపోయింది. ఉమ్మడి కుటుంబంలో వ్యక్తి స్వేచ్ఛకు, ఆర్థిక స్వాతంత్ర్యానికి, సమానత్వానికి ప్రాధాన్యం లేకపోవడం, స్వార్థం పూర్తిగా పెరిగిపోవడం, వీటి వల్ల ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో మార్పులు అనివార్యమయ్యాయి. చిన్న కుటుంబ భావన బలపడింది. సమిష్టి వ్యవస్థ పూర్తిగా వ్యష్టి వ్యవస్థగా మారింది.

తత్కారణంగా జీవన సరళిలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఆధునికత వల్ల శ్రమ విభజనలో కొత్త మార్పులు వచ్చాయి. స్త్రీ, పురుష సంబంధాల్లో కొత్త ధోరణులు ఏర్పడ్డాయి. 'ఆర్థిక స్వేచ్ఛ, సమానత్వం, వ్యక్తి స్వాతంత్ర్యం' అనే మూడింటి పైనే 'వ్యష్టి' కుటుంబం ఆధారపడింది. ఈ వ్యష్టి కుటుంబంలో వ్యక్తిగత గౌరవం, సమాజంలో ప్రత్యేక గుర్తింపు, నిర్ణయాధికారం లభిస్తాయి. అయితే ఇలా వ్యక్తి ప్రాధాన్యం పెరిగి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మరుగున పడిపోతుండడం ఆవేదనను కలిగిస్తుంది.

తల్లిదండ్రులకు పిల్లల సంక్షేమమే తొలి ప్రాధాన్యం కావలసి ఉండగా, దాని పట్ల వాళ్ళు తగినంత శ్రద్ధ చూపడం లేదు. అది పిల్లల మనస్తత్వం మీద విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. తల్లిదండ్రులు పిల్లలకు వారసత్వంగా ఆరోగ్యం, సంస్కారం, చదువు, విజ్ఞానం, మంచి తనం, పరోపకార గుణాలను అందించడంతో పాటు డబ్బు ప్రధానం కాదని చెప్పాలి. పిల్లల సమస్త సద్గుణాలకూ, దుర్గుణాలకూ 'ఇల్లే' పునాది. అటువంటి ఆ 'ఇల్లే' నేడు కనుమరుగైపోతుంది. నేటి ఈ సమాజం ఎలా ఉందంటే.....

పిల్లలు కేర్ టేకింగ్ సెంటర్లలో ...

భార్యాభర్తలు ఉద్యోగాలలో ....

పెద్దవాళ్ళు వృద్ధాశ్రమాల్లో .....

ఆధునీకరణ, నగరీకరణ, పాశ్చాత్యీకరణ, కంప్యూటరీకరణలు ఈ పరిస్థితికి కారణాలని, కుటుంబ వ్యవస్థపై ఇవి ఎనలేని ప్రభావాన్ని చూపుతున్నాయని సామాజిక శాస్త్రవేత్తలు అంటున్నారు. యంత్రశక్తి వినియోగం నానాటికీ పెరిగిపోతూంది.

ఈ యాంత్రిక జీవన విధానం వల్ల కుటుంబంలోని అందాలు, ఆనందాలు హరించిపోతున్నాయి. వ్యష్టి కుటుంబంలోని లోపభూయిష్టమైన, స్వార్థంతో కూడిన జీవన విధానం వల్ల ఈ మార్పులు సంభవిస్తున్నాయి. కుటుంబ సభ్యులు తమ సుఖాల్నీ, సంతోషాల్నీ, కష్టాల్నీ, బాధల్నీ పరస్పరం పంచుకోవాల్సి ఉండగా 'ఎవరికి వారే యమునా తీరే' అన్న విధంగా మెలుగుతున్నారు. ఈ బలీయమైన కారణాల వల్లే ఎంతోమంది పిల్లలు అందరూ ఉండి కూడా అనాధలుగా, మరికొందరు సమాజ వ్యతిరేక శక్తులుగా మారిపోతున్నారు.

పిల్లలపై తల్లిదండ్రుల ప్రభావంతో పాటు సమాజం, సమవయస్కుల, ప్రసారసాధనాల ప్రభావం కూడా ఉందనేది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ ఇప్పటికీ మంచి కుటుంబ వాతావరణం నుండి వచ్చిన పిల్లలు వీటన్నింటినీ అధిగమించి సమాజంలో నిలదొక్కుకుంటున్నారు.

ఇదిలా ఉండగా వృద్ధుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. వాళ్ళ ఆలనా పాలనా చూసే ఓపిక తీరిక లేక, తమకు భారం అనే భావనతో తమ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో చేర్చి పిల్లలు తమ బాధ్యతల్ని వదిలించుకుంటున్నారు. ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం.

అలాగని వ్యష్టి కుటుంబం వల్ల ఇబ్బంది అని చెప్పలేం. వ్యష్టి కుటుంబంలో ఉన్నప్పటికీ కుటుంబ



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

భావాలను పిల్లలకు వివరించి చెప్పాలి. యాంత్రికత తగ్గాలి. మానవ శక్తి, యుక్తి, నైపుణ్యాలు మన వారసత్వ సంపదను పెంపొందించడానికి ఉపయోగించుకోవాలి. బాధ్యతలు పంచుకోవడం వల్ల యజమాని భారం తగ్గుతుంది. అంతమాత్రాన మానవ సంబంధాలు విచ్ఛిన్నం కాకూడదు. యంత్రశక్తి మీద ఆధారపడి మనిషి బద్ధకస్థుడు కాకూడదు. యంత్రశక్తి అంతా ఏదో రకంగా ప్రకృతిపై ఆధారపడే ఉంది. ప్రకృతి వనరులను వాడుకోవడం మనకు ధర్మమే కాని వాటిని దోచుకోవడం, నిరుపయోగం చేయడం మన లక్ష్యం కాకూడదు. కుటుంబం అనే హరివిల్లులో అమ్మానాన్నలు, పిల్లలతోపాటు, అవ్వాతాతలు కూడా ఒక భాగమైతే అందం, ఆనందం వెల్లివిరుస్తుంది. ఇల్లే ఇలలో స్వర్గం అవుతుంది.



సమాజానికి కుటుంబం వెన్నెముక. మంచి సమాజం నుండి మంచి దేశం, మంచి ప్రపంచం ఏర్పడుతాయి. అప్పుడే 'ఇల్లు ఆనందాల... హరివిల్లు' అవుతుంది. ఇందుకు మనం అందరూ కృషి చేయాలి.

www.Padasalai.Net

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| గగనం | = | ఆకాశం | ప్రపంచం | = | లోకం |
| సమూహం | = | గుంపు | సద్గుణం | = | మంచిగుణం |
| విజ్ఞానం | = | తెలివి | సమాజం | = | సంఘం |
| దుర్గుణం | = | చెడుగుణం | వ్యష్టి కుటుంబం | = | చిన్న కుటుంబం |

### ప్రకృతి - వికృతి

1. పక్షి - పక్కి
2. ఆకాశం - ఆకసం
3. స్తంభం - కంబం
4. ధర్మం - దమ్మం

## పర్యాయ పదాలు

1. విశ్వం - ప్రపంచం, లోకం, జగతి
2. పక్షి - ఖగం, విహంగం, పులుగు
3. ఇల్లు - గేహం, గృహం, కేతనం
4. జిహ్వ - నాలుక, రసన, కకుత్తు

## నానార్థాలు

1. ఖగం - పక్షి, సూర్యుడు, గాలి
2. ఆశ - కోరిక, దిక్కు, వరం

## సంధులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. భావోద్వేగం | = | భావ | + ఉద్వేగం | - | గుణసంధి |
| 2. ప్రేమానురాగం | = | ప్రేమ | + అనురాగం | - | సవర్ణదీర్ఘసంధి |
| 3. ప్రదేశాలెన్ని | = | ప్రదేశాలు | + ఎన్ని | - | ఉకారసంధి |
| 4. తత్కారణం | = | తత్ | + కారణం | - | జశ్త్వసంధి |
| 5. అత్యంత | = | అతి | + అంత | - | యణాదేశ సంధి |

## సమాసాలు

| | | |
|---|---|---|
| 1. సుఖసంతోషాలు - | సుఖమును, సంతోషమును - | ద్వంద్వ సమాసం |
| 2. తల్లిదండ్రులు - | తల్లియును, తండ్రియును - | ద్వంద్వ సమాసం |
| 3. వృద్ధాశ్రమం - | వృద్ధుల యొక్క ఆశ్రమం - | షష్ఠీ తత్పురుష సమాసం |

## ప్రశ్నలు

1. కుటుంబం అంటే ఏమిటి?
2. భారతీయ సంస్కృతిలో ఎందుకు స్త్రీకి ఉన్నత స్థానం ఇచ్చారు?
3. వృష్టి కుటుంబం అంటే ఏమిటి? ఇవి ఎందుకు ఏర్పడుతున్నాయి?
4. కుటుంబ వ్యవస్థకు మూల స్తంభాలేమిటి?
5. తల్లిదండ్రులు పిల్లలకు వారసత్వంగా ఇవ్వాల్సిందేమిటి?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## విద్యార్థులకు సూచన

1. సమిష్టి, వ్యష్టి కుటుంబ లాభ, నష్టాలను గురించి తెలుసుకోవాలి.
2. బంధాలు, బాంధవ్యాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి.

## ఉపాధ్యాయులకు సూచన

1. సమాజంలోని కుటుంబ ప్రాధాన్యతను, విలువలను విద్యార్థులకు వివరించి చెప్పండి.

## ప్రణాళికా పని

**కింది పదపట్టిక ఆధారంగా తెలుగువారి బంధువాచక పదాలను కనిపెట్టి గుర్తించండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| మ | న | వ | రా | లు | పె | అ | స |
| పి | త | మా | డు | తా | ద్ద | వ్వ | రు |
| ర | న్ని | మ | వ | త | నా | తు | అ |
| అ | వ్వ | య్య | న | య్య | కూ | మ | క్క |
| నా | న్న | కు | మ | నా | మే | న | త్త |
| అ | డు | అ | న్న | య్య | య | చె | ల్లి |
| కొ | మ్మ | మే | న | మా | మ | న | మ్మ |
| పె | ద్ద | మ్మ | స | ప | అ | మ్మ | మ్మ |

ఉదా॥ 1. మామయ్య

_______________________________________________

_______________________________________________

_______________________________________________



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

గేయం

# విభాగం 8

# 8.3 ఏకాంత సేవ

– వేంకట పార్వతీశ్వరకవులు

## అభ్యసన లక్ష్యాలు


- వేంకట పార్వతీశ్వరకవులను తెలుసుకోవడం.
- భక్తుడు భగవంతుని ప్రార్థించిన విధానాన్ని తెలుసుకోవడం.

## కవి పరిచయం


వేంకట పార్వతీశ్వరకవులు

వేంకట పార్వతీశ్వరకవులు 19, 20 వ శతాబ్దానికి చెందినవారు. బాలాంత్రపు వేంకటరావు, ఓలేటి పార్వతీశం జంట కవులుగా కలిసి రచనలు చేసి వేంకట పార్వతీశ్వరులుగా ప్రసిద్ధి చెందారు. వీరు పిఠాపుర ప్రాంతానికి చెందినవారు. 1909 నుండి వీరు ఖండకావ్యాలను రాశారు. వీరి కావ్యఖండికలో గణనీయమైన నవ్యత తొంగి చూసింది. ఏకాంతసేవ, భావ సంకీర్తనం, బృందావనం, తారాశశాంకం మొదలైనవి వీరి రచనలు.

ప్రస్తుత పాఠ్యభాగం **'ఏకాంత సేవ'** నుండి గ్రహించబడింది.




భక్తుడు భగవంతునిలో లీనమై సదా ఆ దేవున్ని స్మరిస్తూ తన్మయత్వం చెందుతుంటాడు. ఆ భగవంతుడు తనపై కరుణ కురిపించాలని, ధర్మన భాగ్యం కల్పించాలని, ముక్తి మార్గం చూపించాలని వేడుకోవడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశ్యం.

అలసివచ్చితివేమొ యని జాలినొంది
చలువపన్నీటి చే జరణము ల్గడిగి
యలరు దువ్వలువచే నడుగుల నొత్తి
యరవిరిగద్దెపై నాసీనుజేసి
ఫలరసంబులతోడ బానీయమొసగి
చక్కనినెమ్మేన జందనంబలది
తనివార గర్పూర తాంబూల మిచ్చి
శ్రమవాయ జేయగా సరసను జేరి
విరజాజిసురటీల విసరుచునుండ
నామేను మఱపించి నా కన్ను గప్పి
ఇంద్రజాలముచేసి యేగుట నీకు
న్యాయమైతోచెనే నా జీవితేశ!



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

విరిదండ మెడలోన వేయుటేకాని
కన్నార నీ మూర్తి గాంచనేలేదు
ప్రణమిల్లి యడుగులబడుటయే కాని
చేతులారగ సేవచేయనేలేదు
నినుగాంచి ముగ్ధనై నిలుచుటేకాని
ప్రేమదీరగ బల్కరింపనేలేదు
ఏ మే మొ మనసులో నెంచుటే కాని
తిన్నగా నా కోర్కి తెలుపనేలేదు
బోధంబులో సుప్తి పొడసూపబోలు
కనులలో జూపులో గావిరుల్ గ్రమ్మె ...
వెలుగులో జీకటి విరిసెగాబోలు
మనసులో దెలివిలో మఱపులుదోచె
ఆనందమందుటే యపచారమనుచు
అవశనై యుండుటే అపరాధమనుచు
మదినెంచి యీరీతి మాయలుసేయ
భావ్యమై తోచెనే ప్రాణేశ నీకు!

### ఆలోచించండి – చెప్పండి

- అలసివచ్చిన భగవంతునికి భక్తుడు చేసిన సపర్యలను తెలపండి.
- భగవంతుని రూపాన్ని చూసి భక్తుడు పొందిన తన్మయత్వాన్ని మీ మాటల్లో చెప్పండి.

కల్యాణవిభుసేవ గావించువేళ
యేమిచేయగబోయి యేమి చేసితినొ?
ప్రాణనాయకునితో భాషించువేళ
నేమి చెప్పగబోయి యేమి చెప్పితినొ?
విశ్వమోహనమూర్తి వినుతించువేళ
నేమిపాడగబోయి యేమిపాడితినొ?
కట్టినపూదండ కట్టినట్లుండ
పట్టినహారతి పట్టినట్లుండ ....
వెడలిపోయినయట్టి విజ్ఞానమూర్తి
మదినేమియెంచెనో మరలిరాడాయె.




ఆ వేళ మొదలుగా ననునిమిషంబు
నేరీతినుంటినో యెఱుగవటమ్మ!
అవశనై చేసిన యపచారమునకు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గుణనిధానుం డిట్లు కోపింపదగునె? .....
సాక్షాత్కరించిన స్వామిని గాంచి
నిలువెల్ల బులకింప నిలుచుటకంటె
కల్యాణనిలయమౌ కాంతునిమూర్తి
నిలువుటద్దంబులో నిలుపుటకంటె
అదరిపాటునదోచు నాత్మేశు జూచి
వెఱ్ఱినై వెనుకంజవేయుట కంటె ......
ప్రేమ గీతాలలో ప్రియునిపేరెత్తి
గద్గదస్వరమును గాంచుటకంటె .....
దాసి చేసినయట్టి తప్పేమికలదొ



ఆనతిమ్మని స్వామి నడుగుదుగాని
ప్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలితేవమ్మ!...
ప్రణయసౌధంబులో బతియుండువేళ
ప్రేమతో మనసిచ్చి పిలిచెడివేళ
ఆనందమూర్తియై యాడెడివేళ
చిత్తమా ! చిత్తమా చెదరబోకమ్మ!
ప్రేమాలయంబులో ప్రియు డాడువేళ
ప్రేమడోలికలలో ప్రియు డూగువేళ .....
ఆనందసామ్రాజ్య మందెడివేళ.....
చిత్తమా ! చిత్తమా! చెదరబోకమ్మ!

ఈ మొగ్గ విరియించి యిన్నాళ్ళదాక
దండగూర్చుట కింత తడయుటయేల?
ఈపండు పండించి యిన్నాళ్ళదాక
ఆరగించుట కింత యాలస్యమేల? ......

ఏమైన నెటులైన నిప్పటికైన
నిఖిలేశ! నీ కృపాన్విత కటాక్షమున.....
కరుణావనములోని కల్యాణ వీచి .......
కన్నులుచల్లగా గనుగొనగంటి

**ఆలోచించండి - చెప్పండి**

- వేంకట పార్వతీశ్వర కవుల భక్తి మార్గాన్ని మీ మాటలలో వివరించి చెప్పండి.
- 'ఏకాగ్రత చెదరనీకమ్మా' అని ఎవరు ఎవరితో విన్నవించారో తెలపండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

హృదయేశ! నా భాగ్యమే భాగ్యమయ్య
సర్వలోకేశ! యీ సాలభంజికను
నీకేళి గృహమందు నిలువగానిమ్ము
భువనసంత్రాణ! యీ పుష్పవల్లికను
నీ పూలతోటలో నిలువగానిమ్ము
కల్యాణధామ ! యీ కనక పీఠికను
నీ పాదముల పొంత నిలువగానిమ్ము...
దయతోడ దిలకించి దాస్యం బొసంగి
న న్నేలుకొనుమయ్య నాజీవితేశ!

## భావాలు

అలసివచ్చావేమో అని జాలిపడి చల్లని పన్నీటితో మీ పాదాలు కడిగి మెత్తని వస్త్రంతో పాదాలను తుడిచి విశ్రాంతిగా సింహాసనంపై కూర్చోబెట్టి, పండ్లరసాలతో మీ దాహం తీర్చి, చక్కటి మీ శరీరానికి చందనం పూసి, తనివితీరా మీకు కర్పూర తాంబూలమిచ్చాను. అలసట, శ్రమ తీరే విధంగా మీ ప్రక్క చేరి విరజాజుల విసనకర్రతో పరిమళాలు వెదజల్లే విధంగా విసురుతున్నాను. నా కన్నుగప్పి నన్ను ఏమార్చి, మాయచేసి వెళ్ళిపోవడం మీకు న్యాయమేనా? నా ప్రాణేశా!

ప్రతిరోజూ పుష్పాలమాల నీ మెడలో భక్తితో వేస్తున్నాను కాని, నీ రూపాన్ని కనులారా తనివితీరా చూడలేదు. నీ పాదాలకు సాష్టాంగ నమస్కారం చేస్తున్నాను కాని, సంతృప్తిగా నా చేతులతో సేవ చేయలేదు. నీ రూపం చూసి తన్మయత్వంతో నిలుచుటే కాని, ప్రేమతో ఏ రోజూ పలకరించ లేదు. ఏదేదో మనసులో తలచుకొనుటేకాని నా మనసులోని కోరికను నీకు చెప్పలేదు. స్వామీ! నా మాటల్లో ఏమైనా దోషాలు దొర్లాయా! నీ కంటి చూపులో కోపం పొంగి, వెలుగుని చీకటి కమ్మినట్టుంది. ఆనందం పొందడం అపచారమని, తొందరపడటం తప్పని నీ మనసులో భావించి ఇలా మాయలు చేయడం నీకు న్యాయమేనా? ప్రాణేశా!

స్వామీ! నీకు సేవ చేసే సమయంలో ఏదో చేయాలని మరేదో చేశానా! ప్రాణ నాయకునితో మాట్లాడే సమయంలో ఏదో చెప్పాలని భావించి మరేదో చెప్పానా! లోకాలను సమ్మోహనపరిచే దివ్యమూర్తి! నిన్ను కీర్తించు వేళ, ఏమని కీర్తించానో! కట్టిన పూలదండ కట్టినట్లే ఉంది, ఇచ్చిన హారతి ఇచ్చినట్లే ఉంది, నన్ను వదలి వెళ్ళిన స్వామీ! మనస్సులో ఏమని భావించావో ఏమో కాని తిరిగిరాలేదు.

ఆ రోజు మొదలు ప్రతి నిమిషం, నేను ఏవిధంగా ఉన్నానో నీకు తెలియదు కదా! అలౌకికస్థితిలో నేను చేసిన తప్పుకు గుణవంతుడైన నీవు ఈ విధంగా కోప్పడవచ్చునా! నా ముందు సాక్షాత్కరించిన నీ రూపాన్ని చూచి నిలువెల్ల పులకరించి నిలబడడం, మంగళమూర్తివై నిల్చిన నీ రూపాన్ని నిలువుటద్దంలో నిలపడం, నీ రూపాన్ని స్మరించి పదే పదే భ్రమతో వెర్రిలా వెనకకు చూడడం, ప్రేమ గీతాలతో నీ పేరు స్మరిస్తూ బాధపడడం తప్ప ఈ దాసి మరేం చేయగలదు.

ఓ తుమ్మెదా! నా స్వామిని అనుమతిని ఇవ్వమని ప్రార్థిస్తాను కాని, నువ్వు ప్రణయ వనంలో ఉన్న 'పూలతేరుని' వేగంగా తోలుకొని రావమ్మా! స్వామితో ప్రణయ సౌధంలో ఉండే సమయంలో, ప్రేమతో మనసారా పిలిచే సమయంలో, ఆనందంతో పరవశించే వేళలో ఏకాగ్రత చెదరనీకమ్మా ఓ మనసా!

ఈ మొగ్గ వికసించి దండగా కూర్చడానికి ఇంత తడబాటు ఎందుకు? ఈ పండు పండించి తినడానికి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఇంత ఆలస్యమెందుకు? ఎలాగో ఇప్పటికైనా నీ కరుణా కటాక్షాన్ని, నాపై కురిపించావు. సర్వలోకేశా! నాకు ఎంతటి భాగ్యం. మీ రూపాన్ని చూసి నా కన్నులు చల్లబడ్డాయి. ఈ శిల్పానికి మీ ముందు నిల్చుండే అవకాశాన్ని కల్పించు. సర్వలోకాలను జయించినవాడా! ఈ పూల మొక్కను నీ ఉద్యానవనంలో ఉండేటట్లు కనికరించి, శుభాలను కలిగించు స్వామీ! ఈ బంగారు పెట్టెను నీ పాదాల దగ్గర ఉండేటట్లు అనుమతించు. దయతో నన్ను చూసి, మీకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించి నా జీవితాన్ని నీకు అంకితం చేసుకొనే అదృష్టాన్ని కలిగించు నా స్వామీ!

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| జాలినొంది | = | జాలిపడి |
| మేను | = | శరీరం |
| అడుగుల నొత్తి | = | పాదాలు ఒత్తడం |
| మేడ | = | భవనం |
| అదిరిపాటు | = | తొందరపాటు |
| చిత్తం | = | మనస్సు |
| కేళి | = | ఆట |
| మూర్తి | = | ఆకారం |
| వెలుగు | = | కాంతి |
| సాలభంజిక | = | బొమ్మ |
| విరులు | = | పుష్పాలు |

### ప్రకృతి – వికృతి

1. రథం – అరదం
2. శృంగారం – బంగారం
3. హృదయం – ఎద
4. భక్తి – బత్తి
5. అనుమతి – ఆనతి

### పర్యాయపదాలు

1. పువ్వులు – పుష్పాలు, విరులు, సుమాలు
2. బంగారం – పసిడి, కనకం, సువర్ణం
3. విశ్వం – లోకం, జగం, ప్రపంచం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## నానార్థాలు

1. తేజం = ప్రకాశం, పరాక్రమం, ప్రభావం
2. మాయ = అజ్ఞానం, రతీదేవి, భ్రమ
3. నాథుడు = భర్త, యజమాని, ఇంద్రుడు

## సంధులు

1. ప్రేమాలయం = ప్రేమ + ఆలయం - సవర్ణదీర్ఘ సంధి
2. ప్రాణేశ = ప్రాణ + ఈశ - గుణసంధి
3. దేవాలయం = దేవ + ఆలయం - సవర్ణదీర్ఘ సంధి

## సమాసాలు

1. ప్రాణనాయకుడు - ప్రాణమైన నాయకుడు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. పుష్పరథం - పుష్పాలతో రథం - తృతీయా తత్పురుష సమాసం
3. నిలువుటద్దం - నిలువైన అద్దం - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. భక్తుడు భగవంతుడికి ఎలా సేవచేశాడు?
2. భక్తుడు భగవంతుని దగ్గర తన బాధను వెల్లడించిన విధమెట్టిది.
3. భగవంతుని రూపాన్ని చూసి భక్తుడు ఏమని కోరాడు?
4. ఈ పాఠ్యాంశం ద్వారా కవి చెప్పిన సందేశం ఏమిటి?

## విద్యార్థులకు సూచన

1. నవ విధ భక్తి మార్గాలను తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్యార్థులను కొన్ని పుణ్యక్షేత్రాలకు తీసుకొని వెళ్ళి అచ్చటి విశేషాలను తెలియజేయండి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రణాళికా పని

**కింది దేవాలయాల్లో వెలసిన దేవతామూర్తుల పేర్లను కనిపెట్టి రాయండి.**

| | | |
|---|---|---|
| 1. | తిరుపతి | వేంకటేశ్వర స్వామి |
| 2. | శ్రీశైలం | |
| 3. | భద్రాచలం | |
| 4. | శ్రీకాళహస్తి | |
| 5. | వేలాంగణ్ణి | |
| 6. | అమృత్‌సర్ | |
| 7. | తిరువణ్ణామలై | |
| 8. | నాగూర్ దర్గా | |
| 9. | కంచి | |
| 10. | మదురై | |

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

# విభాగం 8

# 8.4 కేంద్ర పాలనలో ఆంధ్రుల పాత్ర



పి.వి.నరసింహారావు

మాష్టారు : పిల్లలూ! ఏం చేస్తున్నారు?

ఉమ : నమస్తే సార్...! మన దేశానికి ప్రధానమంత్రులుగా ఉన్నవారిలో తెలుగువారు ఎవరన్నా ఉన్నారా? అని లక్ష్మిని అడుగుతున్నాను సార్..!

మాష్టారు : అవునా? చాలా సంతోషం మంచి విషయాన్ని చర్చిస్తున్నారు.

లక్ష్మి : సార్.. ! ఈ విషయం గురించి తెలుసుకోవాలని ఉంది సార్..! మీరు చెప్పండి సార్.

మాష్టారు : సరే, అయితే వినండి పిల్లలు... చెబుతాను. మీరు ఎప్పుడైనా పి.వి.నరసింహారావు పేరు విన్నారా?

విద్యార్థులు : ఆ విన్నాం సార్..!

మాష్టారు : ఆయనే తొలి తెలుగు ప్రధానమంత్రి. ఆయన కేవలం ప్రధానమంత్రే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడిగా, రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడిగా, కేంద్ర విదేశాంగమంత్రిగా, మానవ వనరుల అభివృద్ధిశాఖా మంత్రిగా, దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించిన మేరునగధీరుడు పి.వి.నరసింహారావుగారు. వీరు పీవీగా ప్రసిద్ధి చెందారు.

ఉమ : పీవీ నరసింహారావు ఎప్పుడు ఎక్కడ పుట్టారు చెప్పండి సార్..!

మాష్టారు : వీరు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో సీతారామారావు, రుక్మాబాయమ్మ దంపతులకు 1921 జూన్ 28న జన్మించారు. వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రత్నాబాయిలు పి.వి.నరసింహారావును దత్తత తీసుకున్నారు. దీంతో కరీంనగర్ జిల్లాలోని 'వంగర' వీరి స్వగ్రామం అయ్యింది. వీరి పూర్తి పేరు పాములపర్తి నరసింహారావు.

ఉమ : మరి పీ.వీ. గారు ముఖ్యమంత్రి ఎప్పుడు అయ్యారు సార్..?

మాష్టారు : మూడోసారి శాసన సభకు ఎంపికైన తర్వాత పి.వి.నరసింహారావును ముఖ్యమంత్రి పదవి వరించింది. అప్పుడే భూ సంస్కరణలు అమలుపరిచేందుకు ఆయన చర్యలు చేపట్టారు. పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టం కూడా పీ.వీ. ప్రభుత్వమే తెచ్చింది. ఆ తర్వాత కొన్ని కారణాల వలన పీ.వీ.గారు ఆ పదవి నుండి వైదొలగాల్సి వచ్చింది.

లక్ష్మి : అయ్యో! అయితే ఆయన ఎక్కువ కాలం ముఖ్యమంత్రి పదవిలో లేరన్న మాట! ఆ తర్వాత ఏమైంది మాష్టారూ ..!



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మాష్టారు : ఆ తర్వాత 1977లో పి.వి.నరసింహారావుగారు కేంద్ర రాజకీయాలలో ప్రవేశించారు. హనుమకొండ నుండి లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీమతి ఇందిరాగాంధీకి అత్యంత విశ్వసనీయుడుగా ఉంటూ కీలకమైన హోంశాఖ, విదేశాంగశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

లక్ష్మీ : ఇంకా చెప్పండి మాష్టారు.

మాష్టారు : 1991లో జరిగిన ఎన్నికల తర్వాత దేశ రాజకీయ రంగంలో ఒక అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. ఏ రాజకీయ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం రాలేదు. మిత్రపక్షాల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పటికే పి.వి. రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధం అయ్యారు. కానీ కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఎవరూ లేకపోవడంతో పి.వి.నరసింహారావుగారే ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. భారతదేశపు 10వ ప్రధానమంత్రి అవడంతో పాటు దక్షిణభారతం నుండి ప్రధాని అయిన తొలి వ్యక్తి, అందులోనూ ఒక తెలుగువాడు కావడం మరో విశేషం.

ఉమ : ఆహా! .... వింటుంటే ఎంతో ఆనందంగా ఉంది సార్! మన తెలుగువాడు ప్రధానమంత్రి కావటం మనందరికీ గర్వకారణం కదా!

ఉమ & లక్ష్మీ :పి.వి.నరసింహారావు గారి గురించి చాలా విషయాలు మాకు చెప్పారు. ధన్యవాదాలు సార్.

మాష్టారు : సరే ఇప్పుడు కేంద్ర పరిపాలన రంగంలో వెలిగిన, తెలుగు తేజాలను మరికొందరిని సంక్షిప్తంగా తెలుసుకుందాం. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణగారి పేరు ఎక్కడైనా విన్నారా?

ఉమ : విన్నాం మాష్టారు, ఆయన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5న, పాఠశాలలో మనమందరం ఉపాధ్యాయదినోత్సవాన్ని కొనియాడుతాం. ఆయన గురించి మరికొన్ని అంశాలను తెలుసుకోవాలని ఉంది చెప్పండి సార్.

మాష్టారు : డా॥ సర్వేపల్లి రాధాకృష్ణగారు 1911వ సం॥ ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించి, తన బోధనలతో విద్యార్థులను ఆకట్టుకున్నారు.

లక్ష్మీ : ఉపాధ్యాయుడైనప్పటికీ, ఎలా రాజకీయాలలో రాణించారో తెలుసుకోవాలనుంది మాష్టారు.

మాష్టారు : చెప్తాను వినండి. నెహ్రూ రాధాకృష్ణగారిని ఉపరాష్ట్రపతి పదవిని నిర్వహించవలసిందిగా కోరారు. ఆ పదవిలో 10 సంవత్సరాల పాటు సేవలందించిన తర్వాత 1962వ సంవత్సరం భారత రాష్ట్రపతి పదవిని అలంకరించారు. రాష్ట్రపతిగా అందరి మన్ననలను పొందారు. రాధాకృష్ణన్ సేవలకు మెచ్చి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" అవార్డును ఇచ్చి గౌరవించింది. ఇలా తెలుగు కీర్తిని దిశదిశలా వ్యాపింపజేసిన తెలుగుబిడ్డ డా॥సర్వేపల్లి రాధాకృష్ణ 1975 ఏప్రిల్ 17న స్వర్గస్థులయ్యారు.



డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ

ఉమ : మాష్టారు, మాకు వి.వి.గిరి గారి గురించి తెలుసుకోవాలని ఉంది. చెప్పగలరా!


మాష్టారు : ఇంత ఆసక్తితో అడుగుతుంటే చెప్పకుండా ఉంటానా, చెప్తాను వినండి. వి.వి.గిరి 1894 ఆగష్టు 10న జన్మించారు. ఈయన పూర్తి పేరు వరాహ వెంకట గిరి.

లక్ష్మీ : వి.వి.గిరి గారు రాజకీయాలలో ఎలాంటి పదవులను స్వీకరించారో తెలుసుకోవాలని ఉంది సార్.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

మాష్టారు : 1952లో లోక్‌సభకు ఎన్నికై 1954లో కేంద్ర కార్మికమంత్రిగా పనిచేశారు. 1957 - 67 మధ్యకాలంలో ఉత్తరప్రదేశ్, కేరళ, మైసూర్ రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేశారు. 1967లో భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఆగష్టు 24, 1969 - ఆగష్టు 24, 1974 మధ్య భారత నాలుగవ రాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చారు. 1976లో వీరిని భారతరత్న అవార్డుతో కేంద్రప్రభుత్వం సత్కరించింది. వి.వి.గిరి గారు 1980 జూన్ 24న మరణించారు.



వి.వి.గిరి

ఉమ : దేశ రాజకీయ రంగంలో కీర్తిగాంచినవారు ఇంకెవరైనా ఉన్నారా? మాష్టారు.

మాష్టారు : మాజీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారి గురించి విన్నారా?

ఉమ : వినున్నాం మాష్టారు, ఆయన ఎప్పుడు, ఎక్కడ జన్మించారో చెప్పండి సార్!

మాష్టారు : ఆయన క్రీ.శ. 1913 మే 13వ తేదిన అనంతపురం జిల్లా ఇల్లూరు గ్రామంలో జన్మించారు.

లక్ష్మి : ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డిగారు ఎప్పుడు రాష్ట్రపతి అయ్యారో తెలుసుకోవాలని ఉంది సార్.

మాష్టారు : 1949 - 51 మధ్యకాలాన ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా పనిచేశారు. 1925 - 53 లో రాజ్యసభ సభ్యులయ్యారు. 1956 ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి పునాదులు వేశారు. 1977 జూలై 25వ తేదీన ఏకగ్రీవంగా "రాష్ట్రపతి" పదవికి ఎన్నికయ్యారు. ఈయన 1996లో స్వర్గస్థులయ్యారు.



నీలం సంజీవరెడ్డి

లక్ష్మి : ఆహా! ... వినడానికే ఎంతో బాగుంది. ఆయన ఇంత గొప్పవారా సార్!

మాష్టారు : అంతే కాదమ్మా! ఆంధ్రప్రదేశంలో పుట్టి కేంద్ర పాలనలో కీర్తి గాంచిన జి.ఎం.సి.బాలయోగి గురించి చెప్తాను వినండి. ఆయన పూర్తి పేరు గంటి మోహన చంద్ర బాలయోగి. ఆంధ్రప్రదేశ్ నుండి పార్లమెంట్‌కు ఎన్నికై, లోక్‌సభ స్పీకర్‌గా నియమితులైన తొలి వ్యక్తి బాలయోగి. ఆయన 1996 - 1998 ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు, ఉన్నత విద్యాశాఖ మంత్రి. 1998లో లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1999లో లోక్‌సభ సభ్యునిగా ఎన్నికై లోక్‌సభ స్పీకరు పదవిని చేపట్టారు.



జి.ఎం.సి. బాలయోగి

లక్ష్మి : సామాజిక సేవ చేస్తూ కేంద్ర రాజకీయాలలో కూడా పాల్గొన్నవారు ఎవరైనా ఉన్నారా మాష్టారు?

మాష్టారు : ఎందుకు లేరమ్మా, చెప్తాను విను. వెంకయ్యనాయుడుగారు 1942, జూలై 1న నెల్లూరు జిల్లాలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన ఆయన విద్యార్థి దశ నుండే సామాజిక సేవ చేస్తూ, రాజకీయాలలో కూడా చురుగ్గా పాల్గొనేవారు.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉమ : వెంకయ్యనాయుడు ఏ పదవిని అలంకరించారో తెలపండి మాష్టారు.

మాష్టారు : 2000లో అటల్ బిహారీ వాజపాయి నాయకత్వంలోని కేంద్రప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా పనిచేశారు. 2002 నుండి 2004 వరకు భారతీయజనతా పార్టీ అధ్యక్షతా బాధ్యతలను నిర్వహించారు. దేశంలో రెండవ అతిపెద్ద పదవి అయిన ఉపరాష్ట్రపతి పదివికి వెంకయ్యనాయుడు ఆగష్టు 11, 2017న నియమితులయ్యారు. తెలుగువారిలో ఉపరాష్ట్రపతి పదవికి మరో తెలుగు బిడ్డ ఎన్నికవడం మన తెలుగు ప్రజలకు గర్వకారణం. ఈ సంభాషణ ద్వారా మీరు ఏమి గ్రహించారో చెప్పగలరా?


ఎం. వెంకయ్యనాయుడు

విద్యార్థులు : మన తెలుగువారు ఇలా కీర్తిని దేశమంతా వ్యాపింపజేయడం వింటూంటే చాలా గర్వంగా ఉంది మాష్టారు. మేము కూడా వీళ్ళందరినీ ఆదర్శంగా తీసుకొని మా జీవితాలను మలచుకుంటామని హామీ ఇస్తున్నాము, మాష్టారు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. పి.వి.నరసింహారావు రాజకీయ జీవితాన్ని తెలపండి.
2. పి.వి.నరసింహారావుగారు చేసిన సాహిత్యసేవను వివరించండి.
3. ఎవరి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం?
4. నీలం సంజీవరెడ్డి జీవిత విశేషాలను తెలపండి?
5. వి.వి. గిరిని గురించి మీ మాటల్లో రాయండి?
6. వెంకయ్యనాయుడిని పరిచయం చేయండి?

### ప్రణాళికా పని

**వివిధ రంగాలలో అత్యున్నత సేవలను అందించిన ఆంధ్రుల వివరాలు సేకరించి ఈ పట్టికలో పూరించండి.**

| క్ర.సం. | వ్యక్తుల పేర్లు | రంగం | వివరాలు |
|---|---|---|---|
| | | | |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వ్యాకరణం

విభాగం 8

# 8.5 తెలుగు వర్ణమాల - వర్గీకరణ

తెలుగు భాషా వర్ణ సమామ్నాయాన్ని వర్ణమాలని అంటారు. భాషలో లిపి సంకేతాలను ఏర్పరుస్తున్నప్పుడు ఆ భాషలో ఎన్ని ధ్వనులను ఉచ్చరిస్తున్నారో అన్ని ధ్వనులకు లిపి సంకేతాలను ఏర్పాటు చేస్తారు. వర్ణమాలను అక్షరాలు, ధ్వనులు, వర్ణాలు అని కూడా పిలుస్తారు. మూడింటికి గల స్వల్ప భేదాన్ని గమనించటం అవసరం.

1. **ధ్వని:-** వ్యక్తి వాగింద్రియాల నుండి వెలువడి భాషాజ్ఞానానికి తోడ్పడే శబ్దం ధ్వని.

   ఉదా॥ చ చే  జ జే

2. **వర్ణం:-** అర్థభేదక శక్తి కలిగిన ధ్వనిని వర్ణం అంటారు.

   ఉదా॥ చందమామ - చేందమామ

   జాబిలి - జేాబిలి

3. **అక్షరం:-** వర్ణాలకు ఏర్పరచుకొన్న లిపి సంకేతాలు అక్షరాలు. అక్షరం తప్పనిసరిగా ఒక అచ్చును కలిగి ఉంటుంది.

   ఉదా॥ అమ్మ - ఇందులో అక్షరాలు రెండు, ధ్వనులు నాలుగు.

వాగింద్రియ వ్యాపారం వలన కలిగే భేదాలను బట్టి వర్ణమాలలోని అక్షరాలు రూపొందాయి. క్షరం లేనిది అక్షరం. అనగా నాశనం లేనిది అక్షరం. అక్షరాలు కలిసి పదాలు, పదాలు కలిసి వాక్యాలు, వాక్యాలు కలిసి భాష ఏర్పడింది. భాషకు మూలం అక్షరం.

**అక్షరాలను మూడు వర్గాలుగా విభజించవచ్చును.** అవి:

1. అచ్చులు 2. హల్లులు 3. ఉభయాక్షరాలు

1. **అచ్చులు:-** 'అ' నుండి 'ఔ' వరకు గల 16 అక్షరాలను అచ్చులని అంటారు. వీటిని **స్వరాలు** అని కూడా అంటారు.

   ఉదా॥ **అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ**

2. **హల్లులు:-** 'క' నుండి 'హ' వరకు గల 37 అక్షరాలను హల్లులని అంటారు. వీటిని **వ్యంజనాలు** అని కూడా పిలుస్తారు. ఇవి అచ్చుల సహాయంతో ఉచ్చరించబడుతాయి.

   ఉదా॥ క్ +అ = క

   క, ఖ, గ, ఘ, ఙ,

   చ, ౘ, ఛ, జ, ౙ, ఝ, ఞ



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ట, ఠ, డ, ఢ, ణ

త, థ, ద, ధ, న

ప, ఫ, బ, భ, మ

య, ర, ఱ, ల, ళ, వ,


శ, ష, స, హ

**3. ఉభయాక్షరాలు:–** ఉభయ మంటే రెండు. అచ్చులతోగాని, హల్లులతోగాని చేరి పలుకబడు అక్షరాలను ఉభయాక్షరాలు అని అంటారు. వీటిని విడిగా పలుకలేం. ఇవి మూడు అక్షరాలు. అవి:

ఉదా॥ ం, ఁ, ః

## హల్లులు – వర్గీకరణ

ధ్వని విధానాన్ని బట్టి హల్లులను రెండు రకాలుగా విభజించవచ్చు.



### మొదటి విభజన

1. పరుషాలు :– కఠినంగా పలుకబడేవి.

ఉదా॥ క, చ, ట, త, ప

2. సరళాలు :– తేలికగా సరళంగా పలుకబడేవి.

ఉదా॥ గ, జ, డ, ద, బ

3. స్థిరాలు :– స్థిరమైన ఉచ్చారణ కలిగినవి స్థిరాలు. పరుష, సరళాలు గాక మిగిలిన హల్లులు స్థిరాలు.

ఉదా॥ ఖ, ఛ, ఠ, థ, ఫ, ఘ, ఝ, ఢ, ధ, భ

| ముఖయంత్ర పటం | |
|---|---|
| 1. నాసికా రంధ్రం | 2. నాసికా కుహరం |
| 3. ఓష్ఠ్యం | 4. వర్త్స్యం |
| 5. పార్శ్వం | 6. మూర్ధం |
| 7. తాలువు | 8. కాకలం |
| 9. ఓష్ఠ్యం | 10. దంతం |
| 11. జిహ్వాగ్రం | 12. జిహ్వ మధ్యం |
| 13. జిహ్వ ప్రష్ఠం | 14. గళగర్తం |
| 15. జిహ్వ మూలం | 16. గోజిహ్వక |
| 17. స్వర పేటిక | 18. నాద తంత్రికలు |
| 19. శ్వాస నాళిక | 20. ఆహార నాళిక |

### రెండవ విభజన

1. కంఠ్యాలు :– కంఠం నుండి పలుకబడే వాటిని కంఠ్యాలని అంటారు.

ఉదా॥ అ, ఆ, క, ఖ, గ, ఘ

2. తాలవ్యాలు :– తాలువుల సహాయంతో ఉచ్చరింపబడే వాటిని తాలవ్యాలని అంటారు.

ఉదా॥ ఇ, ఈ, ఎ, ఏ, ఐ, చ, ఛ, జ, ఝ, ఞ, య, శ

3. మూర్ధన్యాలు :– మూర్ధ భాగాన్ని నాలుక కొన తాకినప్పుడు ఏర్పడే వర్ణాలను మూర్ధన్యాలంటారు.

ఉదా॥ ఋ, ౠ, ట, ఠ, డ, ఢ, ణ, ళ, ష

4. దంత్యాలు :– దంతాల సహాయంతో ఉచ్చరింపబడే అక్షరాలను దంత్యాలని అంటారు.

ఉదా॥ చ, జ, త, థ, ద, ధ, న, ల, స



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

5. ఓష్ఠ్యాలు :- పెదవుల సహాయంతో పలుకబడే అక్షరాలు ఓష్ఠ్యాలని అంటారు..

ఉదా॥ ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ

6. కంఠోష్ఠ్యాలు :- పెదవుల సహాయంతో కంఠం నుండి పలికే అక్షరాలను కంఠోష్ఠ్యాలని అంటారు.

ఉదా॥ ఒ, ఓ, ఔ

7. అనునాసికాలు :- ముక్కు సహాయంతో ఉచ్చరించే అక్షరాల్ని అనునాసికాలంటారు.

ఉదా॥ ఙ, ఞ, ణ, న, మ

8. దంతోష్ఠ్యం :- ఓష్ఠ్యాల సహాయంతో దంతం దగ్గర పుట్టే ధ్వనులు దంతోష్ఠ్యాలని అంటారు..

ఉదా॥ వ

## ప్రణాళికా పని

సమాసాలు – ఖాళీలను పూరించండి

| క్ర. సం. | సమాసం | విగ్రహ వాక్యం | సమాసం పేరు |
|---|---|---|---|
| 1 | సాధుసజ్జనులు | | |
| 2 | | కవిత అనెడి సౌధం | |
| 3 | | | ద్విగు సమాసం |
| 4 | దుష్టచిత్తుడు | | |
| 5 | | క్రూరమైన భుజంగం | |
| 6 | కార్యాలోచనం | | |
| 7 | | | షష్ఠీ తత్పురుష సమాసం |
| 8 | | అనర్ఘమైన రత్నాలు | |
| 9 | | | ద్వంద్వ సమాసం |
| 10 | తేనెమాట | | |

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

# విభాగం 9

# 9.1 ధర్మబోధన

– తెనాలి రామకృష్ణుడు

## అభ్యసన లక్ష్యాలు

- చెడు సహవాసాల పర్యవసానాలను తెలుసుకోవడం.
- తెనాలి రామకృష్ణుని కవితా వైభవాన్ని తెలుసుకోవడం.

## కవి పరిచయం






తెనాలి రామకృష్ణుడు క్రీ.శ.16వ శతాబ్దానికి చెందిన కవి. గార్లపాటి లక్ష్మమ్మ, రామపండితులు ఇతని తల్లిదండ్రులు. వీరు తెనాలిలో నివసించిన కారణంగా ఇంటి పేరు తెనాలిగా స్థిరపడింది. తెనాలి రామకృష్ణుని పేరు వినని తెలుగువారు ఉండరంటే అతిశయోక్తి కాదు. మహాకవిగానే కాకుండా, "వికటకవిగా" కూడా ప్రసిద్ధి చెందారు.

ప్రతిభావంతుడైన తెనాలి రామకృష్ణకవి ఉద్భటారాధ్య చరిత్ర, పాండురంగ మాహాత్మ్యం, ఘటికాచల మాహాత్మ్యం, హరిలీలా విలాసం, లింగపురాణం, ఆదిపురాణం మొదలైన కావ్యాలను రచించారు.

వివిధ పురాణాల నుండి గ్రహించిన తొమ్మిది కథలతో 'పుండరీపుర' క్షేత్ర మహిమను వర్ణిస్తూ 'పాండురంగ మాహాత్మ్యం' అనే ప్రబంధాన్ని రచించారు. ఇది ఆరు ఆశ్వాసాల ప్రబంధం. ఇది తెలుగు పంచకావ్యాలలో ఒకటిగా, తెలుగు సాహిత్యంలో మరపురాని మహాకావ్యంగా ప్రసిద్ధి పొందింది. కృష్ణదేవరాయల తర్వాత విజయనగర పాలకుడైన సదాశివరాయల సామంతుడైన మంగయ గురవరాజు కుమారుడు సంగరాజు వద్ద 'వ్రాయస' వృత్తిలో ఉన్న విరూరి వేదాద్రి మంత్రికి ఈ కావ్యాన్ని అంకితమిచ్చారు.

ప్రస్తుత పాఠ్యాంశం **'పాండురంగ మాహాత్మ్యం'** తృతీయాశ్వాసంలోనిది.




కళింగ దేశానికి ఆభరణంలా నిలిచిన పీఠికాపురంలో "సభాపతి" అనే పేరు గల పండితుడున్నాడు. అతని కుమారుడు నిగమశర్మ. నిగమశర్మ వేదశాస్త్రాలు అభ్యసించాడు. కాని దుస్సాంగత్యం వల్ల చెడు అలవాట్లకు బానిసయ్యాడు. ఆచారవ్యవహారాలను వదిలివేసి, చోరులు, జూదరులు, తాగుబోతులు మొదలైన వారితో స్నేహాన్ని కొనసాగించాడు. ముసలివారైన తల్లిదండ్రులు, తమ్ములు, ఇల్లాలు, కుటుంబ యోగక్షేమాలు గుర్తించకుండా నిరంతరం దుర్జనులతో కూడి భోగలాలసంతో గడిపేవాడు. ఆస్తినంతా పాడుచేశాడు. అప్పులపాలైనాడు. నిగమశర్మను దారికి తీసుకురావాలన్న తపనతో అతని అక్క తన భర్త, పిల్లలతో పుట్టింటికి వచ్చింది. నిగమశర్మ అక్క ఆగమనంతో పాఠ్యభాగం ప్రారంభమవుతుంది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

1.కం. ఆలో నొక నాఁడా దు
శ్శీలరతుని యక్క యోర్తు శిక్షించెద నీ
బాలిశు నని తనమగనిన్
బాలుర గొనివచ్చె మాతృభవనంబునకున్

2.వ ఇట్లు పంచషయోజన మాత్రదూరంబగు తనయూరి నుండి వచ్చి, పితృభవనంబు చొచ్చి, యచ్చటం గొన్ని ప్రొద్దులు గడిపి, కొడుకు చెడునడవడికి నడలు కడలింబడి సుడివడియెడు తల్లిదండ్రుల దీంద్రగల వచనరచనా చమత్కారంబుల నుదారముదారోపణ కరణోపచారంబుల గొంతకొంత వంతకుం దొలంగించుచు, కడుపుచుమ్మలు చుట్ట గన్నీరుట్టిపడం బొట్టపొరలగుచుండు నంతం జుక్కతెగి పడినవడువున నెక్కడనుండియో యాకస్మికంబుగ నింటికిఁ జనుదెంచి, తన్నుఁగాంచి డెందంబునం గొంచియుం బోరాక చేరి నమస్కరించి, తలవంచి కొనియున్న తమ్మునింగని.... సౌహార్దమార్దవ మధురంబులగు మాటల తేఁటలం బందిరివెట్టి యిందు బింబం బునుంబోలి నిజనందనుం జిఱుతవాని మేనల్లుని నిందమని చంకకిచ్చి, 'యెచ్చటి కేఁగెదవు? మీ బావబంతి నారగింతువు గాక! శాకపాకంబులు నిమిషంబులోనం గావింతు'నని నిలిపి వెనుకదెస నెడగలసియున్న తత్కళత్రంబునకు నేత్రసంజ్ఞయొసంగుటయును.

3.కం. ఆపైఁదలి ప్రాణేశ్వరు
శ్రీపాదద్వయము గడిగె శీతలవారిన్
వ్యాపృతనిజనిశ్వాసజ
తాపంబున గొంతకొంత తప్తముగాఁగన్

4.కం. విను వేల్పునకును మెచ్చొల
యని బలువిందునకుఁబోలె నఖిలాన్నంబుల్
కనుగీటి నంతలోననె
యనుజునకు దదగ్రజాత యమరించితగన్

5.చం. తలగడిగించి ధౌతపరిధానము గట్టఁగ నిచ్చి లెస్సఁగా
నలకలయందు గల్గు తడి యాఱిచి క్రొవ్విరు లావటించి మై
మలయజ చర్చ చేసిగృహ మాధవ దత్తమనోజ్ఞభోజనం
బు లొసఁగెఁదల్లి తండ్రి నిజ పుత్రులు భర్తయుఁ దో భుంజింపగన్.

6.ఉ.* ఇష్టములైన వంటకము లిట్లు భుజించి యతండు వార్చి సం
తుష్టమనస్కుఁడై తనదు తొయ్యలి వీడ్యము చుట్టి యీ మహా
శిష్టుఁడుఁబోలె దిన్నెపయి చిర్నగ వొప్పఁగఁ గూరుచున్నచోఁ
బుష్టి సమస్తముం గదపి పుచ్చి తదగ్రజ పూర్ణచిత్తయై



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

7.కం.*
ఇంతలు నంతలు నగు తన
సంతానము చంట వెంట సందడి సేయన్
బ్రాంతమున నిలిచి తమ్ముని
కుంతల బంధంబు విడిచి కుశలాశయయై

8.తే.
ఎలయు సీత్కారములతోడ నీళ్ళు గ్రుక్కి
యంటునంటులు పరికించి యంట్లుఁ బొడిచి
గోరుముక్కల దిగదువ్వి తూరు పెత్తి
నెఱుల గలిగిన పేల నన్నింటిఁదిగిచి

> **ఆలోచించండి - చెప్పండి**
> ❖ రాధేయుడు అని ఎవరికి పేరు?
> ❖ నిగమశర్మ అక్క ఔదార్యాన్ని మీ మాటల్లో చెప్పండి

9.కం.
మెడమన్ను నలఁచి యలకలు
ముడిగొని నిజపాణిపద్మములు గరగరగాఁ
గడిగికొని తనకు మరదలు
విడె మొసఁగుచుఁ బసిమి పసిఁడివీవన వీవన్

10.తే.
చేటికానీత పీఠికాసీన యగుచుఁ
బద్మకర్ణికఁ గొలువున్న పద్మవోలెఁ
గుడివలన నింత యొరఁగాఁ గొమరుమెఱసి
బిడ్డ చనుద్రావ నిట్లను బిసరుహాక్షి

11.శా.
ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహ మౌనంచునో
యేరా తమ్ముడ! నన్ను జూడఁ జనుదే వెన్నాళ్లనోయుండి చ
క్షూరాజీవయుగంబు వాచె నిను గన్గో కున్కి మీబావయున్
నీరాకల్ మదిఁ గోరుఁ జంద్రుపొడుపున్ నీరాకరంబుంబలెన్.

12.శా.
శ్రీలాలిత్యము నిత్యశుద్ధియు గుణోత్సేకంబునుం గల్గి యు
ద్వేలస్ఫూర్తి దలిర్చు తండ్రియను నబ్ధిం జంద్రుఁడై తోచినన్
బోలుంగాక భవాదృశుం డితరుడై పుణ్యంబులం బాసినన్
సాలగ్రామఖనిం జనించునెక దా జాత్యల్పపాషాణముల్

13.కం.
ఏ నమ్ముడు గడవఁగఁ ద
త్సూనులు కసుగందు లగ్రజుండవు నీవి
ట్లైనతటి నెంత దుఃఖమొ,
యీ నీ ప్రోపానపడెదు నీ గురువులకున్



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

14. సీ. పరమేష్ఠి నుండి నీతరముదాక విశుద్ధ
తరమైన వంశంబుc దలపవైతి
తఱిcదక్కియున్న యీ తల్లిదండ్రులc జాల
పఱచవై సంతోష పఱచవైతి
నగ్నిసాక్షిగc బెండ్లియాడిన యిల్లాలి
నిల్లాలితాకార నొల్లవైతి
ధర్మశాస్త్రార్థ విత్తముల విత్తములచే
నలరించి విఖ్యాతి నందవైతి

తే. శీల మఖిలంబు నిది పిల్లి శీలమనుచు
జదువు లివియెల్లc జిల్కల చదువులనుచుc
దోడివారలు నవ్వ నాతోడ! యేల
బేలవైతివి? యీగుణంబేల నీకు?

> **ఆలోచించండి - చెప్పండి**
> - అర్థజ్ఞానంలేని చదువులు ఎవరివో చెప్పండి
> - నిగమశర్మది పిల్లిశీలమని ఎందుకన్నారు?

15. వ. అని తదీయ దురాచరణస్మరణ సంతప్తస్వాంతయై యక్కంఠీరవ మధ్య యమర్షోత్కంఠ కలకంఠకులకంఠ పాకలీలా పహంబగు నెలుంగు చెలంగం గలంగి కుంఠిత ప్రబోధుండగు నాశుంఠుం గెరలి పలికియు నలుక మగిడించి యుదంచిత ప్రయోజన ఘటనాపారవశ్యంబున సామరస్యంబు మీఱ నిట్లనియె.

16. చం. పడcబడ బాఱుచున్ వడుకుపట్టిన తల్లిని దండ్రి నేలలో
వెడలని తమ్ముగుఱ్ఱల నవీనకులాంగన నోరులేని యీ
తొడుకుల బంటుcబైద విడcద్రోవక ప్రోవcగ నెందు నీక పా
ల్పడినది కర్జునొందలనె భారత సంహిత నిల్చు చాడ్పునన్

17. ఉ.* నాదుసహోదరుండు సుజన స్తవనీయ నయప్రసక్తి బ్ర
హ్మాదుల మెచ్చcడేనతని యజ్ఞమునం గడుcబూజ్యురాలనై
వేది యలంకరింతునని వేపురిముందర నాడుకొండ్రు నీ
వేదియులేక సర్వగుణహీనుcడ వౌట యెఱుంగcదమ్ముcడా

18. శా. వీరావేశము దాల్చి సర్వధనముల్ వెచ్చింతుగా కేమి ము
క్కారుంబండు నఖండ సేతువృతముల్ కాశ్మీరఖండంపుcగే
దారంబుల్ తెగనమ్ముcగా జనుcనె నిర్ధారుండవే? వెన్క నె
వ్వారున్ లేరె సహోదరాదులు? కులధ్వంసంబు నీకర్హమే?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

19. చం. విడు మిక నైననిట్టి యవివేకము, మామక బుద్ధిపద్ధతిన్
నడువుము నీకుఁగావలసె నా హరికౌస్తుభమైన దెచ్చెదన్
గడుసరి యచ్చకూళ పలుగాకుల వీడుము చేయిమీఁదుగా
నడచిన పూర్ణకాముఁడవు నాయనుజన్ముఁడవిట్లు సేయుదే!

20. తే. అక్క యారీతి నయము ప్రియంబుఁగలుగ
నానతిచ్చిన సద్బుద్ధి యాదరించెఁ
జాలదినములనుండియు మైలపడిన
బడుగుగావున వాఁ డన్న పానకాంక్ష

## భావాలు

1. దుర్వ్యసనాలకు బానిసైన నిగమశర్మను శిక్షించి మంచిదారికి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో నిగమశర్మ అక్క తన భర్త, పిల్లలను వెంట బెట్టుకుని పుట్టింటికి బయలుదేరి వచ్చింది.
2. ఇలా ఐదు యోజనాల దూరం ప్రయాణం చేసి పుట్టింటికి వచ్చి, అక్కడ కొన్ని రోజులు గడిపింది. నిగమశర్మ దుష్ప్రవర్తనతో పాటు వృద్ధాప్యంతో బాధపడే తల్లిదండ్రులకు ఆమె తన చమత్కార పూరితమైన మాటలతో ఆనందాన్ని కలిగిస్తూ, వారికి సేవలు చేస్తూ ఉండగా ఒకరోజు ఆకాశం నుండి చుక్కరాలి పడినట్లుగా ఎక్కడి నుండో అకస్మాత్తుగా ఇంటికి వచ్చాడు. అక్కడున్న అక్కను చూసి హృదయంలో భయం తొంగిచూడగా వినయంగా నమస్కరించాడు. తలవంచి నిలబడిన తమ్ముని చూసి ఆమె ప్రేమపూర్వకంగా, ఆత్మీయంగా పలకరించింది. తన చంకనున్న పిల్లవాడిని అతనికిచ్చి 'ఎక్కడికి వెళుతున్నావు మీ బావగారితోపాటు భోజనం చేయడానికి రా, నిమిషంలో వంటకాలన్నీ తయారుచేస్తానని' చెప్పి వెనుక నిలబడి ఉన్న తమ్ముని భార్యకు కంటితో సైగ చేసింది.
3. ఆ స్త్రీ తన భర్త రెండు పాదాలను చల్లని నీటితో కడిగింది. తన వేడి నిట్టూర్పుల చేత కొద్దికొద్దిగా తడి ఆరిపోవునట్లు చేసింది.
4. ఆకాశంలోని దేవతలు కూడా మెచ్చుకొనేటట్లు రకరకాల వంటకాలతో విందువలె, అన్ని రకాల భోజన పదార్థాలను రెప్పపాటు కాలంలో తన తమ్ముడి కోసం ఆమె అమర్చింది.
5. తలస్నానం చేయించి, కట్టుకోవడానికి ఉతికిన ధోవతినిచ్చి, తడిజుట్టును బాగుగా ఆరబెట్టి, తాజాపువ్వులను కొప్పు భాగాన అలంకరించి, దేహానికి చందనం పూసి, ఇంటి ఇలవేల్పయిన శ్రీకృష్ణపరమాత్మచే ప్రసాదించబడిన రుచికరమైన భోజనాన్ని, ఆమె తన తల్లిదండ్రులకు, పిల్లలకు, భర్తకు పెట్టింది.
6. తనకు ఇష్టమైన ఆహార పదార్థాలు భుజించి, చేయి కడుక్కొని నిగమశర్మ మనస్ఫూర్తిగా సంతృప్తి చెందాడు. అతని భార్య తాంబూలం చుట్టి ఇవ్వగా మహాబుద్ధిమంతుడి వలె అరుగు చివర కుదురుగా కూర్చున్నాడు. అతనిలో గల లోటుపాట్ల గురించి అన్ని విషయాలను కదిపి మాట్లాడి అతని అక్క నిండు మనస్సుతో ఈ విధంగా పలికింది.
7. తన పిల్లలందరూ సందడి చేసి వెళ్ళగానే తాను అక్కడే నిలిచి తమ్ముని జుట్టు ముడిని ప్రేమతో విప్పింది.
8. తల వెంట్రుకలలోని నీళ్ళను పిండి, వెంట్రుకల మూలాలను బాగుగా పరిశీలించి, తడిని గుడ్డతో అద్ది,



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కొనగోటితో చిక్కుపడిన జుట్టును కిందకు దువ్వి, గాలి పారునట్లు పైకెత్తి, వెంట్రుకల్లో గల పేలన్నింటిని పోగొట్టింది.

9. మెడ మీద పేరుకొన్న మట్టిని వేళ్ళతో తీసి, వెంట్రుకలు ముడి వేసి తన పద్మాల వంటి అరచేతులను రుద్ది కడుక్కున్నది. తనకు మరదలు తాంబూలమిస్తూ బంగారు విసనకర్రతో విసురుతుండగా

10. పద్మాల వంటి చెవులు కలిగిన లక్ష్మీదేవి దేవాలయంలో కొలువై ఉన్నట్లు, ముసలిపనికత్తె తెచ్చిన పీట మీద మెరిసిపోతున్న సౌందర్యంతో ఆమె కూర్చుని తన చంటి బిడ్డ పాలు తాగుచుండగా ఆ పద్మనయన ఈ విధంగా పలికింది.

11. ఏరా తమ్ముడా! నువ్వు ప్రారంభించిన వేదపాఠాలకు విఘ్నం కలుగుతుందని నన్ను చూడటానికి రాలేకపోయావా? ఎన్నాళ్ళ నుండో నిన్ను చూడనందువలన పద్మాల వంటి నా కళ్ళు వాడిపోయాయి. నీకై ఎదురు చూస్తూ మీ బావగారు చంద్రోదయం కోసం కలువపువ్వులు ఎదురు చూస్తున్నట్లు ఎదురుచూస్తున్నారు.

12. లక్ష్మీదేవి వంటి అందాలతో, స్వచ్ఛమైన గుణాలతో గొప్పగా ప్రకాశిస్తున్న చంద్రుడు, తన తండ్రి పాలసముద్రునితో వేరుపడిన తర్వాత కొన్ని కారణాంతరాలచే తన పుణ్యాలను కోల్పోయాడు. అయినా మనకు చంద్రుడు పూజ్యనీయుడే కదా! అది ఎలాగంటే విలువలేని రాళ్ళ జాతి నుండి పుట్టినా సాలగ్రామాలు పూజ్యనీయమైనవే కదా!

13. నేనేమో మరో ఇంటికి వెళ్ళిపోయాను. తమ్ముళ్ళు చిన్న పిల్లలు, ఇంటికి పెద్దవాడివి అయిన నీవు ఇలా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు, గురువులకు ఎంత దుఃఖం కలుగుతుందో ఆలోచించు.

14. బ్రహ్మ మొదలుకొని ఇప్పటి వరకు గొప్ప ప్రతిష్ఠ గల నీ వంశ ఔన్నత్యాన్ని నీవు గుర్తించడం లేదు. ముసలివారైన నీ తల్లిదండ్రులను నీవు సంతోష పెట్టడం లేదు. అగ్నిసాక్షిగా పెళ్ళి చేసుకున్న భార్యను చూడడానికి నీ మనస్సు అంగీకరించడం లేదు. ధర్మశాస్త్రాలనే ధనాన్ని నీ శక్తి సామర్థ్యాల ద్వారా పొంది కీర్తిప్రతిష్ఠలను సంపాదించలేక పోతున్నావు.

నీ శీలం పిల్లి శీలమని, చదువు చిలక చదువులని అందరూ నాతో చెప్పి హేళన చేస్తున్నారు. ఎందుకింత నిస్సహాయుడవయ్యావు? ఇలాంటి పిరికి గుణాలు నీకెందుకు?

15. అని అతని చెడు ప్రవర్తనను తలుచుకొని మిక్కిలి క్షోభించి పిదప ఊరట పొంది, కోపాన్ని అణచుకొని ఆ కులాంగన (నిగశర్మ అక్క) తాను ఆశించిన ప్రయోజనం కొరకు అతిశయించిన స్వరంతో మధురమైన మాటలతో మనసు వికలమై దారి తప్పిన అజ్ఞానియైన తమ్ముడితో సామరస్యంగా ఈ విధంగా పలికింది.

16. భారతంలో కర్ణుని నెత్తిన పెట్టుకుని పెంచిన రాధ వలె ఆధునిక కాలంలో ఈమె (నిగమశర్మ అక్క) వృద్ధులైన తల్లిదండ్రులను ఆదుకోవాలని, మట్టిలోకి వెళ్ళే తన చిన్ని తమ్ములను వెళ్ళనివ్వకుండా వారిని జాగ్రత్తగా సంరక్షిస్తోంది. ఎలాగైతే పశువుల కాపరి పశువులను దారి తప్పనివ్వకుండా సంరక్షిస్తాడో అలా నిగమశర్మ అక్క ఆ ఇంటిని చూసుకుంటుంది.

17. నా తమ్ముడు సజ్జనుల చేత ప్రశంసలు పొందుతాడని, దేవతలు మెచ్చుకొనేట్లు అతడు యజ్ఞయాగాదులు నిర్వహిస్తుంటే వేదికను అలంకరించి గౌరవమర్యాదలు పొందుతానని, పలువురు నా గురించి గొప్పగా మాట్లాడుకుంటారని అనుకున్నాను. కానీ నువ్వు ఇలా ఏ సద్గుణాలు లేకుండా గుణహీనుడువవుతావని అనుకోలేదు తమ్ముడూ!



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

18. అహంకారంతో ఇంటిలోని సంపదనంతా దుర్వినియోగం చేశావు. పంటపొలాలన్నింటినీ అమ్మి నీ తమ్ములకు ఏమి లేకుండా చేశావు. వదిలితే నీవు కాశ్మీరం, కేదార్‌నాథ్ భూములను కూడా అమ్మగలిగే ఘనుడివి. వారసత్వ ఆస్తిని అమ్మే అర్హత నీకెక్కడిది? ఇలా కుల ధ్వంసం చేయడం నీకు తగునా?

19. ఇక మీదటనైనా నీ అజ్ఞానాన్ని, నీ స్వార్థబుద్ధిని వదిలి ప్రవర్తించు. నీకు కావాలంటే ఆ శ్రీమన్నారాయణుని వక్షస్థలంలో ధరించిన కౌస్తుభమణినైనా తెచ్చి ఇస్తాను. చెడుసహవాసాన్ని మానుకొను. నిన్ను నా చేతులు మీదగా పెంచాను. నా తోబుట్టువు అయిన నువ్వు ఇలా చెయ్యడం తగదు.

20. ఈ విధంగా అతనిలో మంచితనం, ప్రేమ కలిగేలా అక్క బోధింపగా, చాలా రోజులు నుండి అన్న పానాదులు లేక అలమటించి మలినమై కృశించిపోయినందు వలన అతడు సద్బుద్ధితో తాత్కాలికంగా ఆమె చెప్పిన మాటలను అంగీకరించాడు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆకస్మికంగా | = | హఠాత్తుగా | కళత్రం | = | భార్య |
| అనుజులు | = | తమ్ముళ్ళు | సన్మార్గం | = | మంచిదారి |
| అవివేకం | = | వివేకం లేకపోవడం | సత్ప్రవర్తన | = | మంచి నడవడిక |
| హితవాక్యాలు | = | మంచి మాటలు | హరి | = | విష్ణువు |
| యోజనం | = | పది క్రోసుల దూరం | క్రోసు | = | రెండున్నర మైళ్ళు |
| వేల్పులు | = | దేవతలు | సాలగ్రామం | = | దేవతావిగ్రహాలు |
| పాషాణం | = | రాయి | | | |

### పర్యాయ పదాలు

1. పసిడి – బంగారం, హేమం
2. తల్లి – మాత, జనని
3. పుణ్యం – ధర్మం, శ్రేయం
4. పద్మం – తామరపువ్వు, కమలం
5. నేత్రం – నయనం, కన్ను

### నానార్థాలు

1. గురువు – ఉపాధ్యాయుడు, తండ్రి, బృహస్పతి
2. ప్రకాశం – తేజస్సు, వెలుగు, ప్రభావం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

3. శ్రీ - లక్ష్మి, సంపద, వృద్ధి
4. పుణ్యం - ధర్మం, మనోజ్ఞం, సుకృతం
5. రాజు - ప్రభువు, పుడమిఱేడు, ఇంద్రుడు

## సంధులు

1. కరుణోపచారం = కరుణ + ఉపచారం - గుణసంధి
2. హరికౌస్తుభమైన = హరికౌస్తుభము + ఐన - ఉకారసంధి
3. సన్మార్గం = సత్ + మార్గం - జశ్త్వసంధి
4. ప్రాణేశ్వరుడు = ప్రాణ + ఈశ్వరుడు - గుణసంధి

## సమాసాలు

1. తల్లిదండ్రులు - తల్లియును, తండ్రియును - ద్వంద్వ సమాసం
2. మాతృదుఃఖం - తల్లి యొక్క దుఃఖం - షష్ఠీ తత్పురుష సమాసం
3. గుణహీనుడు - గుణం చేత హీనుడు - తృతీయా తత్పురుష సమాసం

## ప్రశ్నలు

1. నిగమశర్మ స్వభావమెట్టిది?
2. నిగమశర్మను అక్క ఎలా ఆదరించి అలంకరించింది?
3. నిగమశర్మకు అక్క చెప్పిన హితవు ఏమిటి?

## విద్యార్థులకు సూచన

1. సత్ప్రవర్తనకు సంబంధించిన కొన్ని కథలు చదవండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. తెనాలి రామకృష్ణుని కథలు కొన్నింటిని విద్యార్థులకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

**కింది విషయాన్ని చదివి అందులోని సామెతలను గుర్తించి రాయండి**

అప్పుచేసి పప్పు కూడు తినకుండా, కోటి విద్యలు కూటి కొరకే కాబట్టి ఏదో ఒక విద్యను నేర్చుకోవాలి. దేనికయినా మనసుంటే మార్గం ఉంటుంది అన్నారు పెద్దలు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టడం మాని కష్టపడి పని చేసి, దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కపెట్టుకోవాలి. మెరిసేదంతా బంగారం కాదని తెలుసుకొని నిజాయితీగా పని చేసి మూడు పువ్వులు ఆరు కాయలుగా జీవితంలో వృద్ధి చెందాలి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గద్యభాగం

# విభాగం 9

## 9.2 సమైక్య భారత నిర్మాత – సర్దార్ వల్లభభాయ్ పటేల్

– రచయితల బృందం

### అభ్యసన లక్ష్యాలు

- పట్టుదల, కృషి ఉంటే దేన్నైనా సాధించవచ్చని గుర్తించడం.
- మాతృదేశంపై భక్తి కలిగిన మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవడం.

### ముందుమాట

మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగమూర్తులు తమ ఆస్తులను, ప్రాణాలను తృణప్రాయంగా భావించి పోరాడారు. అలా సంపాదించుకున్న స్వాతంత్ర్యం కలకాలం ఉండాలని భావించారు. దేశసమైక్యతకు, సమగ్రతకు భంగం వాటిల్లకూడదని భావించిన స్వాతంత్ర్య సమరయోధుల్లో వల్లభభాయ్ పటేల్ ఒకరు. భారతదేశ 'ఉక్కు మనిషి'గా పేరుపొందిన ఆ మహానుభావుని ఔన్నత్యాన్ని ఈ పాఠం ద్వారా తెలుసుకుందాం.

19వ శతాబ్దం ప్రథమార్ధం భారతదేశ చరిత్రలో కీలకమైంది. ఒకవైపు గాంధీజీ నాయకత్వంలో స్వాతంత్ర్య పోరాటం ఉద్ధృత దశలో ఉండగా, మరోవైపు ఆంగ్లేయుల ఆకృత్యాలు పెచ్చుపెరిగిపోయాయి. భారతదేశ భూభాగాన్ని విభజించడానికి పూనుకున్నారు. ఉదా॥ బెంగాల్ విభజన. భారత భూభాగం ఎంత మేరకు వేరుపడుతుందో తెలియక నాయకులు ఆందోళన చెందారు. ఈ భావం దేశ ప్రజలను కలవరపరచింది. అన్నిటికన్నా ముఖ్యంగా భారతదేశ ఐక్యత ప్రమాదంలో పడింది. 1947 లో ఆంగ్లేయులు భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని ఇస్తూనే అందులో ఉన్న అనేక సంస్థానాలకు కూడా స్వాతంత్ర్యాన్నిచ్చారు. ఈ పరిస్థితిల్లో దేశ ఐక్యతకు భంగం వాటిల్లని విధంగా 1947 లో రాష్ట్రాల వ్యవహారాలను చూసే విభాగం (స్టేట్స్ డిపార్ట్‌మెంట్) ఏర్పాటు చేయబడింది. ఈ విభాగంలో పటేల్, అతని బృంద సభ్యులు నిర్విరామంగా కృషి చేసి దేశంలోని 600 రాజాస్థానాలతో సంప్రదింపులు జరిపి ఆ సంస్థానాలను భారతదేశంలో ఐక్యం చేశారు. పటేల్ అవిశ్రాంత కృషి ద్వారానే నేడు మనం చూస్తున్న భారతదేశ చిత్రపటం రూపుదాల్చింది. 'ఎంతో క్లిష్టమైన ఈ సంస్థానాల సమస్యను నువ్వు మాత్రమే పరిష్కరించ గలవు' అని మహాత్మాగాంధీ పటేల్‌ను కొనియాడారంటే పటేల్ ఎంతటి సమర్థవంతుడో తెలుస్తుంది.


సర్దార్ వల్లభభాయ్ పటేల్



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఆనాడు పటేల్ రాజనీతిజ్ఞతతో ఆ సంస్థానాల సమస్యను పరిష్కరించకపోతే నేడు సమైక్య భారతదేశం ఏర్పడి ఉండేది కాదు. సమైక్య భారతదేశం సర్దార్ పెట్టిన భిక్ష. అటువంటి మహనీయుని జీవిత చరిత్రను తెలుసుకుందాం.

## జననం

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 1875 అక్టోబర్ 31 వ తేదీన గుజరాత్‌లోని కైరాజిల్లాలో కరంసాద్ అనే గ్రామంలో జన్మించారు. పటేల్ తండ్రి పేరు జవేరభాయ్ పటేల్, తల్లి పేరు లాడ్‌భాయ్. ఆ దంపతులకు ఐదుగురు మగపిల్లలు, ఒక ఆడపిల్ల. 'ఉక్కు మనిషి'గా పేరు పొందిన వల్లభభాయ్ పటేల్ వారిలో నాల్గవవాడు.

## విద్యాభ్యాసం

ఆరవయేట కరంసాద్‌లోని ఒక గుజరాతీ పాఠశాలలో పటేల్ విద్యాభ్యాసం ప్రారంభమైంది. కాని అక్కడి బోధనా పద్ధతులు అతనికి నచ్చలేదు. ఆంగ్లవిద్య అభ్యసించాలనే కోరిక బలంగా ఉండేది. కానీ ఆ పాఠశాల నడియాడ్‌లో మాత్రమే ఉంది. అప్పటికే నడియాడ్‌లో మేనమామల ఇంట్లో ఉంటూ, అతని అన్న విఠల్ భాయ్ విద్యాభ్యాసం చేస్తున్నాడు. పటేల్‌ని కూడా అక్కడకు పంపితే వారికి కష్టమవుతుందని తండ్రి భావించారు. దీంతో వల్లభభాయ్ పటేల్ నీరుగారి పోయారు. ఆ పరిస్థితుల్లో అతని ఊరిలోనే ఒక ప్రైవేట్ ఆంగ్ల పాఠశాల స్థాపించబడింది. మూడు సంవత్సరాలు ఆ పాఠశాలలో చదువుకున్నారు. తర్వాత పెట్లాడ్‌కు మారారు. పెట్లాడ్ గ్రామంలో తనతోటి విద్యార్థులతో కలసి ఒక వసతి గృహాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. వారానికి ఒకసారి ఇంటికి వచ్చి సరుకులు తెచ్చుకొనేవారు. రోజుకొకరు చొప్పున వంట చేసుకొని రెండు సంవత్సరాల్లో ఐదవ తరగతి పూర్తి చేశారు. తర్వాత నడియాడ్‌లో ఉన్నత పాఠశాలలో చేరారు. పటేల్ తన 22వ ఏట మెట్రిక్ పూర్తిచేశారు. న్యాయవాదిగా జీవితం సాగించాలనే కోరిక ఉన్నా ఎల్.ఎల్.బి. పూర్తిచేయడానికి ఆరేళ్ళు పడుతుంది, దానికి తోడు ఆర్థిక పరిస్థితి సరిగా లేనందువలన పుస్తకాలను స్థానిక న్యాయవాదుల వద్ద అడిగి తెచ్చుకొని మూడేండ్లు నిర్విరామంగా కృషిచేసి, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు.

## న్యాయవాదిగా జీవితం

న్యాయవాదిగా వల్లభభాయ్ పటేల్ గోద్రాలో రెండు సంవత్సరాలు సాధన (ప్రాక్టీసు) చేశారు. అటు తర్వాత ఆయన పెద్ద పట్టణమైన బోర్సదుకు తన కాపురం మార్చారు. కొద్ది రోజుల్లోనే ఆయన క్రిమినల్ లాయర్‌గా మంచిపేరు సంపాదించారు. ఒకనాడు పటేల్ కోర్టులో వాదిస్తుండగా టెలిగ్రామ్ వచ్చింది. ఒకసారి దాన్ని చదువుకొని, మరలా తన వాదనను కొనసాగించారు. కోర్టు కార్యక్రమం పూర్తయింది. అటు తర్వాత ఆయన భార్య చనిపోయిందన్న టెలిగ్రామ్ వార్త తెలిసి అక్కడున్న లాయర్లు వల్లభభాయ్ గుండె నిబ్బరానికి, కార్యదీక్షకు విస్తుపోయారు.

వల్లభభాయ్ పటేల్‌కు 16వ యేటనే వివాహమయింది. ఆయనకు ఇద్దరు పిల్లలు. భార్య మరణించే నాటికి పటేల్ వయస్సు 33 సంవత్సరాలు. భార్యపై గల ఆప్యాయతతో పునర్వివాహంపై ఆయన ఆసక్తి చూపలేదు.

కొంత కాలానికి ఇంగ్లండ్ వెళ్ళి చదువుకునే అవకాశం వచ్చినందున పటేల్ తన పిల్లలను బొంబాయిలోని 'క్వీన్ మేరీస్ రెసిడెన్షియల్ స్కూల్'లో చేర్చి 1910లో ఇంగ్లండ్ వెళ్లారు. ఇంగ్లండులో రోజుకు 12 మైళ్ళు నడిచి గ్రంథాలయానికి వెళ్ళి 10, 12 గంటలు 'లా' పుస్తకాలను చదివేవారు. ఈ విధంగా అహోరాత్రులు కష్టపడి చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. తర్వాత భారతదేశానికి తిరిగివచ్చి తన న్యాయవాద వృత్తిని కొనసాగించారు.

## కైరా సత్యాగ్రహం – సర్దార్ బిరుదు

1918లో కైరాజిల్లాలో అతివృష్టి వలన పంటలు నాశనమయ్యాయి. ఆ కారణం చేత శిస్తులు నిలుపుచేయండని రైతులు, శాసనసభ్యులు ప్రభుత్వానికి ఎన్నో విన్నపాలు చేసుకున్నారు. కానీ కలెక్టర్ కైరా జిల్లాలోని 603 గ్రామాల్లో కేవలం 104 గ్రామాల్లో మాత్రం శిస్తు నిలుపు చేశారు. మిగిలిన వారిపై కఠిన చర్యలు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

తీసుకొని శిస్తులు వసూలు చేయమని ఉత్తర్వులు పంపారు. బార్డోలీ రైతులను బ్రిటీష్ ప్రభుత్వం పెడుతున్న కడగండ్లు పటేల్ హృదయాన్ని కదిలించాయి. 'పన్నులు చెల్లించకండి ప్రభుత్వం ఏమి చేస్తుందో చూద్దాం' అని పటేల్ బార్డోలి రైతులకు శంఖారావం పూరించారు. అదే సమయంలో గాంధీజీ అధ్యక్షతన నడియాడులో సభ జరిగింది. ఆయన సత్యాగ్రహానికి ప్రజలను సమాయత్తుల్ని చేశారు. పటేల్ ఆ ప్రాంత ప్రజలందరిని ఒకే తాటిపై నడిపారు. బార్డోలి ప్రాంతం నుండి బ్రిటీష్ ఖజానాకు ఒక్క పైసా కూడా పోలేదు. ఆ ప్రాంతంలో బ్రిటీష్ ప్రభుత్వమే స్తంభించిపోయింది. ఎన్ని రోజులు గడిచినా రైతులు చలించలేదు. ఎట్టకేలకు బ్రిటీష్ ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. రైతుల కోర్కెలను అంగీకరించి పటేల్‌తో రాజీకి వచ్చింది. యావద్భారతం 'శభాష్ పటేల్' అని కొనియాడింది. గాంధీజీ ఆనంద పారవశ్యంతో పటేల్‌ను 'బార్డోలీ సర్దార్' అని ప్రస్తుతించారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో పటేల్ పాత్ర



దేశప్రజలలో నానాటికి స్వరాజ్యకాంక్ష పెరుగుతోంది. దాన్ని అణచివేయాలని ప్రభుత్వం 1919లో రౌలత్ చట్టం ప్రవేశ పెట్టింది. పోలీసులకు విశేష అధికారాల్ని ఇచ్చింది. ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని హరించింది. ఈ పరిస్థితులను పరిశీలించడానికి బయలుదేరిన గాంధీజీని మార్గమధ్యంలోనే ఆంగ్లేయులు అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలిసి ప్రజలు హింసాకాండకు పాల్పడ్డారు. అహ్మదాబాద్‌లో ప్రశాంత వాతావరణాన్ని తీసుకురావడానికి వల్లభభాయ్ పటేల్ ఎంతగానో శ్రమించారు.

బ్రిటీష్ ప్రభుత్వం ప్రతీకార చర్యగా అహ్మదాబాద్ పట్టణ ప్రజలపై తొమ్మిది లక్షలు అపరాధపు పన్ను విధించింది. అది చెల్లించడానికి పటేల్ నిరాకరించగా అతని సోఫాను ప్రభుత్వం వేలం వేసి వచ్చిన సొమ్మును జమకట్టుకుంది. చాలా మందిపై అక్రమ కేసులు పెట్టింది. వల్లభభాయ్ పటేల్ ముద్దాయిల తరపున వాదించి ఎందరినో విడుదల చేయించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చడీచప్పుడు కాకుండా గాంధీజీని బొంబాయికి తెచ్చి విడిచింది.

## సహాయ నిరాకరణ

బ్రిటీష్ ప్రభుత్వం పంజాబ్‌లో సైనికశాసనాన్ని ప్రకటించింది. ప్రభుత్వాధికారుల చర్యలను ఏ కోర్టులో సవాలు చేయరాదని శాసించింది. జనరల్ డయ్యర్ జలియన్ వాలాబాగ్‌లో ప్రజలపై కాల్పులు జరిపించడంతో వెయ్యి మందికిపైగా మరణించారు. కొన్ని వేల మంది గాయపడ్డారు. బ్రిటీష్ ప్రభుత్వం ఆ సేనానిచే కేవలం రాజీనామా చేయించి వదిలిపెట్టింది.

కలకత్తా, నాగపూర్‌లలో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో 'సంపూర్ణ స్వరాజ్యమే ధ్యేయం' అని, దానికి 'సహాయనిరాకరణమే' మార్గం అని నిర్ణయించారు. పటేల్ గుజరాత్ కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షుడై స్వరాజ్యనిధికి 15 లక్షల రూపాయలు సేకరించారు.

1921లో అహ్మదాబాద్‌లో జాతీయ కాంగ్రెస్ సమావేశం జరిగింది. దానికి పటేల్ సంఘాధ్యక్షులు. శాసనోల్లంఘన కార్యక్రమానికి బార్డోలి తాలూకా ప్రజలను సమాయత్తుల్ని చేశారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఉప్పు సత్యాగ్రహం

1929 డిసెంబర్‌లో లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో 'సంపూర్ణ స్వరాజ్యమే' కాంగ్రెస్ లక్ష్యంగా తీర్మానింపబడింది. గాంధీజీ ఉప్పు చట్టాన్ని ధిక్కరించదలిచారు. స్వరాజ్య సమరంలో ప్రజానీకం కావించవలసిన త్యాగాలను గురించి పటేల్ ప్రచారం చేస్తున్నారు. అది సహించలేక 'రాసు' అనే గ్రామంలో ప్రభుత్వం వల్లభభాయ్ పటేల్‌ను అరెస్ట్ చేసి మూడు నెలలు జైలుశిక్ష విధించింది. ఏప్రిల్ 6న గాంధీజీ 'దండి' వద్ద ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించారు. ఆంగ్లప్రభుత్వం గాంధీజీని, పలువురు కాంగ్రెస్ నాయకులను జైళ్ళలో నిర్బంధించింది. ఇంతలో పటేల్ శిక్షా కాలం పూర్తి కావడంతో 'ఉప్పు సత్యాగ్రహాన్ని' ఆయన నడిపించారు. ఉప్పు సత్యాగ్రహంతో పాటు కైరా, బోర్సద్‌లలో పన్ను నిరాకరణోద్యమం కూడా సాగుతున్నది.

తిలక్ వర్ధంతి సందర్భంగా జూలై 31న బొంబాయిలో గొప్ప ఊరేగింపు జరిగింది. ఆ ఊరేగింపుకు నేతృత్వం వహించిన కారణంగా పోలీసులు పటేల్‌ను మరో మూడు నెలలపాటు జైలులో నిర్బంధించారు. ఆ శిక్షాకాలం కూడా పూర్తిచేసుకొని ఆయన బయటకు వచ్చారు. రాజద్రోహం నేరం మోపి ఆయనకు మరో తొమ్మిది నెలలపాటు జైలు శిక్ష విధించారు.

మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన రాజకీయ పక్షమైన కాంగ్రెస్ పాల్గొన లేదు. అందువల్ల దానికి ప్రాధాన్యత లేకపోయింది. కనీసం రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలోనైనా కాంగ్రెస్‌ను పాల్గొనేట్లు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందుకే బాపూజీ, పటేల్ మొదలైన నాయకులను విడుదల చేసింది. గాంధీజీ, రాజప్రతినిధి ఇర్విన్‌ల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. 1931లో పటేల్ అధ్యక్షతన కరాచీలో కాంగ్రెస్ మహాసభ జరిగింది. ఈ సమావేశంలో పౌరుల ప్రాథమిక హక్కులపై తీర్మానం జరిగింది. ముస్లింలతో సమైక్య సహకారాలను సాధించటానికి ఒక కమిటీ ఏర్పాటయింది. కానీ రౌండ్ టేబుల్ సమావేశం బెడిసికొట్టింది. గాంధీ, పటేల్ మొదలైన కాంగ్రెస్ పెద్దలను అరెస్ట్ చేయించింది. ఈ సందర్భంగా పటేల్, గాంధీజీతో పాటు 16 నెలలు ఎర్రవాడ జైలులో గడిపారు. ఆ కాలంలో ఆయన గాంధీజీకి నీడలా తోడుండి సమస్త సేవలు చేశారు. పటేల్‌తోటి తన సహచర్యాన్ని ఒక అదృష్టంగా గాంధీజీ భావించారు.

1947లో దేశవిభజన కారణంగా మనదేశం '3.6 లక్షల చదరపు మైళ్ళ' విస్తీర్ణం కోల్పోయింది. కానీ పటేల్ రాజనీతి వల్ల తిరిగి '5 లక్షల చదరపు మైళ్ళ' ప్రాంతం మనకు సమకూరింది.

1947 ఆగష్టులో ఇండియాకు స్వాతంత్ర్యం రాగానే పటేల్ ఉపప్రధాని పదవి, హోమ్, సంస్థానాల శాఖలను స్వీకరించారు. సంస్థానాలశాఖ మంత్రిగా ఆయన సంస్థానాధీశులందరినీ కలుసుకుని సామ,దాన, భేద, దండోపాయాలను ప్రయోగించి చిన్నా, పెద్దా కలిపి దాదాపు 600 స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడానికి అంగీకరించేటట్లు చేశారు.

వల్లభభాయ్ పటేల్ నిర్మించిన సమైక్య పటిష్ఠ, నవ భారత సౌధకుడ్యాలపై ఆయన నామధేయం సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ఆయన పట్టుదల, కార్యదీక్ష, దేశభక్తి ప్రతి భారతీయునికి ఆదర్శప్రాయమైనవి. వారి మొక్కవోని ధైర్యాన్ని, పట్టుదలను చూసి దేశం ఆయనను **'భారతదేశ ఉక్కుమనిషి'**గా కీర్తించింది. ఆయన 1950 డిసెంబర్ 15న స్వర్గస్థులయ్యారు.

సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు చెబితే చాలు రెండు విషయాలు గుర్తుకు వస్తాయి. ఒకటి నీతి, రెండు నిజాయితి. ఆయన దేశానికి చేసిన అమూల్యమైన సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31, 2018న గుజరాత్‌లో నర్మదా నదీ తీరాన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పటేల్ ఉక్కు విగ్రహాన్ని ఆవిష్కరించింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# అభ్యాస వేదిక

## అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| స్వాతంత్ర్యం | = | స్వేచ్ఛ | నిర్విరామం | = | విరామం లేకుండా |
| సువర్ణాక్షరాలు | = | బంగారు అక్షరాలు | కుడ్యం | = | గోడ |
| లిఖించుట | = | రాయుట | సౌధం | = | భవనం |

## పర్యాయ పదాలు

1. భార్య – పత్ని, పాణిగృహీతి, అర్థాంగి
2. మంత్రి – అమాత్యుడు, ప్రేగడ, నియోగి
3. హృదయం – మనస్సు, ఎడద, ఆత్మ

## ప్రకృతి – వికృతి

1. హృదయం – ఎద
2. కార్యం – కర్జం
3. విద్య – విద్దె
4. కుడ్యం – గోడ
5. భూమి – బూమి

## నానార్థాలు

1. వసతి – గృహం, ఉనికి, రాత్రి
2. ఉక్కు – శౌర్యం, ఒక లోహం, గట్టితనం
3. సేవ – శుశ్రూష, అనుసరణ, పూజ

## సంధులు

1. శతాబ్దం = శత + అబ్దం – సవర్ణదీర్ఘ సంధి
2. రాజాస్థానం = రాజ + ఆస్థానం – సవర్ణదీర్ఘ సంధి
3. సంఘాధ్యక్షులు = సంఘ + అధ్యక్షులు – సవర్ణదీర్ఘ సంధి
4. నిరాకరణోద్యమం = నిరాకరణ + ఉద్యమం – గుణసంధి
5. దండోపాయం = దండ + ఉపాయం – గుణసంధి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## సమాసాలు

1. రాజాస్థానాలు – రాజుల యొక్క ఆస్థానాలు – షష్ఠీ తత్పురుష సమాసం
2. సమైక్యభారతం – సమైక్యమైన భారతం – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
3. ఐదు సంవత్సరాలు – ఐదు సంఖ్య గల సంవత్సరాలు – ద్విగు సమాసం
4. ప్రశాంత వాతావరణం – ప్రశాంతమైన వాతావరణం – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

## ప్రశ్నలు

1. సర్దార్ వల్లభభాయ్ పటేల్ విద్యాభ్యాసాన్ని తెలపండి.
2. న్యాయవాదిగా పటేల్ కార్యదక్షతను వివరించండి.
3. పటేల్‌కు 'సర్దార్' అనే బిరుదును ఎవరు, ఎందుకు ఇచ్చారు?
4. స్వాతంత్ర్య పోరాటంలో వల్లభభాయ్ పటేల్ పాత్రను వివరించండి.
5. ఉపప్రధానిగా పటేల్ ఆశయ సాధనలను తెలపండి.

## విద్యార్థులకు సూచన

1. భారత దేశ స్వాతంత్ర్య చరిత్రను చదవండి.
2. భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనిన నాయకుల చిత్రాలను సేకరించి ప్రదర్శించండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న జాతీయ, ప్రాంతీయ నాయకుల గురించి విద్యార్థులకు తెలియజేయండి.
2. భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా జరిగిన వివిధ ఉద్యమాలను విద్యార్థులకు వివరించండి.

## ప్రణాళికా పని

**కింది స్వాతంత్ర్య నాయకుల పేర్లను జతపరచండి**

| | | |
|---|---|---|
| 1. బాలగంగాధర | శాస్త్రి | 1. బాలగంగాధర తిలక్ |
| 2. రాధాకృష్ణన్ | నెహ్రూ | 2. |
| 3. రవీంద్రనాథ్ | గాంధీ | 3. |
| 4. సర్దార్ వల్లభభాయ్ | పాల్ | 4. |
| 5. బిపిన్‌చంద్ర | తిలక్ | 5. |
| 6. మోహన్‌దాస్ కరంచంద్ | గోఖలే | 6. |
| 7. జవహర్‌లాల్ | సింగ్ | 7. |
| 8. లాల్‌బహుదూర్ | ఠాగూర్ | 8. |
| 9. గోపాలకృష్ణ | పటేల్ | 9. |
| 10. భగత్ | సర్వేపల్లి | 10. |

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

గేయం

విభాగం 9

# 9.3 మ్రోగిన గంటలు


– కరుణశ్రీ

## అభ్యసన లక్ష్యాలు

- ఆపదలో ఆదుకొనే వారే నిజమైన భక్తులని తెలుసుకోవడం.
- కరుణశ్రీ రచించిన గేయ సౌందర్యాన్ని చదివి తెలుసుకోవడం.

## కవి పరిచయం






'కరుణశ్రీ' గారి అసలు పేరు జంధ్యాల పాపయ్య శాస్త్రి. ఆయన 1912 లో గుంటూరు జిల్లా, కొప్పర్రు గ్రామంలో జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి 'ఉభయ భాషా ప్రవీణ' పట్టాన్ని పొందారు. గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో 22 సంవత్సరాలు అధ్యాపక వృత్తిని చేపట్టారు.

కవిగా, పండితునిగా, విమర్శకునిగా, వ్యాఖ్యాతగా, సంపాదకునిగా, బాలసాహిత్యకథకునిగా, ఉపన్యాసకునిగా, బహువిధ ప్రతిభామూర్తిగా భాసించారు. వీరు 76 గ్రంథాలను రచించారు. వీటిలో పుష్ప విలాపం, కుంతీ కుమారి, అంజలి, కరుణామయి, విజయశ్రీ, కరుణశ్రీ, ఉదయశ్రీ, తెలుగు బాల శతకం మొదలగునవి చాలా ప్రసిద్ధి చెందాయి. 'జీవించినంత కాలం కవిత్వం రాసి, కవిత్వం రాసినంత కాలమే జీవించిన మహాకవి జంధ్యాల పాపయ్యశాస్త్రి'.

ప్రస్తుత పాఠ్యభాగం **'ఉదయశ్రీ'** నుండి గ్రహించబడింది.




కోట్లాది మంది ప్రజలు తమ ఆరాధన స్థలాలకు రోజూ వెళ్తూ ఉంటారు. ప్రార్థనలు చేస్తుంటారు. భక్తితో పాడుతుంటారు. తమ కోర్కెలు తీర్చమని మొక్కుతుంటారు. తమ శక్తికొద్దీ కానుకలు సమర్పిస్తుంటారు. వీటన్నిటికన్నా దయాదాక్షిణ్యాలు, జాలి, కరుణ కలిగినవాళ్ళు, దానధర్మాలు చేసేవాళ్ళు అంటేనే భగవంతుడికి ఇష్టం అని చెప్పడమే ఈ పాఠ్యభాగ నేపథ్యం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

అనగనగా ఒక దేశం
దేశంలో ఒక నగరం
నగరిప్రక్క నది ఒక్కటి
నదిప్రక్కన గిరి ఒక్కటి.

కొండమీద గుడి ఉందట!
గుడిముందర గోపురమట!
ఆ గోపురమున గంటలు
మ్రోగునంట తమకు తామె.

ప్రతి యేటా ఒక్కనాడు
పవిత్ర శివరాత్రి నాడు
కంటికి కనిపించని ఆ
గంటలు గణగణ మ్రోగును.

ప్రజల సత్ప్రవర్తనమును
భగవంతుడు గని మెచ్చును
కరుణామయ హృదయమ్ముల
గంటలలో వినవచ్చును.

ఏనాడే శిల్పి ఎట్టు
లేర్పరచెనో ఆ గంటలు?
గుడిలోపలి స్వామి కృపను
నుడివెడు బంగరు పంటలు.

ఎప్పటిదో ఈ వాడుక
ఇప్పుడు లేదా వేడుక
గుడిగంటలు మ్రోగవిపుడు
కోర్కెలు కొనసాగవిపుడు.

దేవుని మనుజులు మరచిరి
దేవుడు మనుజులను మరచె
జనుల భావములు మారెను
స్వార్థపరత మితిమీరెను.

మనిషి మనిషి మధ్య దళ్ళు
మనసులలో చీకు ముళ్ళు!
మలినమైన చెడు మెదళ్ళు!
మనిషికి మనిషన్న కుళ్ళు!

ప్రజల భావములు మారెను
పరవంచన మితి మీరెను
చైతన్యము చల్లారెను
సమత మమత అణగారెను.



www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

శివరాత్రి పర్వమున
శివుని దర్శింపంగ
తరలివచ్చిరి జనులు
తండోపతండంగ.

సాహుకార్లు జమీందార్లు
జయజయ నాదములతోడ
సంచులు సంచులు తెచ్చిరి
స్వామికి లంచము లిచ్చిరి
కోర్కెలు కొనసాగలేదు
గుడిగంటలు మ్రోగలేదు.

కోటీశ్వరు లెంతమందొ
గుడికి ప్రదక్షిణము చేసి
దోసెడు వరహాలు రాశి
పోసినారు స్వామి ముందు
కోర్కెలు కొనసాగలేదు
గుడిగంటలు మ్రోగలేదు.

మంత్రులు ఉపమంత్రులు
సామంతులు మహామంత్రులు
గంపలతో నర్పించిరి
కెంపులు వజ్రాలు మణులు
కోర్కెలు కొనసాగలేదు
గుడిగంటలు మ్రోగలేదు.

**ఆలోచించండి – చెప్పండి**

- గంటలు ఏయే ప్రాంతాల్లో మోగుతాయి?
- 'మానవ సేవే మాధవ సేవ' ఎలాగో చెప్పండి.

ఆ జన సమ్మర్ధములో
అంధ భిక్షు వర్షీయసి
కాలు జారి 'అమ్మో' యని
నేలమీద పడిపోయెను
చేతిలోని గిన్నె ప్రక్క
గోతిలోన పడిపోయెను
నొసటిమీద గాయమాయె
ముదుసలి స్పృహ తప్పిపోయె.

పెద్దమనుషులెవ్వరు ఆ
వృద్ధురాలి దెస జూడరు





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

దేవుని దర్శించుటకై
కోవెలలో కేగినారు.

ఇద్దరు బాలలు శివు ద
ర్శింపగ వచ్చినారు
రివ్వున జని క్రింద పడిన
అవ్వను పైకెత్తినారు.

కాయమునకు ధూళి దులిపి
గాయమునకు కట్టుకట్టి
మాటరాని ముసలి అవ్వ
నోట నీరు పోసినారు.

శివుని నివేదనకై తె
చ్చిన తీయని అరటి పండ్లు
తొక్క తీసి ఒక్కటొక్కటి
చక్కగ తినిపించినారు.

**ఆలోచించండి - చెప్పండి**

- ధనవంతులు భగవంతునికి సమర్పించిన కానుకలేవి?
- ఈ పాఠం ద్వారా బాలల ఔదార్యాన్ని నిరూపించండి.

'ఎవరి బిడ్డలమ్మా, బం
గారు తల్లులారా మీరు!
నాకు సేవ చేసినారు
నా ప్రాణము నిలిపినారు.'

అనిన అవ్వ కన్నుల ప్రే
మాశ్రులు ప్రవహించ సాగె
గంటలు గోపురములోన
'గణగణగణ' మనుచు మ్రోగె.

**భావాలు**

- అనగనగా ఒక దేశం. అందులో ఒక నగరం. ఆ పక్కన ఒక నది. దాని పక్కనున్న కొండపైన ఒక గుడి. ఆ గుడి ముందర గోపురం ఉంది. దానికి గల గంటలు వాటంతట అవే మోగుతాయి. ఆ గంటలు పవిత్ర శివరాత్రి నాడే మోగుతాయి. కాని ఎవరికీ కనపడవు. ఇదీ ఆ గుడిలోని వింత.
- ఏ శిల్పి ఆ గంటలను చేశాడో? గుడిలో దేవుని దయను చాటి చెబుతాయి ఆ గంటలు. ప్రజలలోని మంచి నడవడిక, కరుణామృత హృదయం చూసి ఆ గంటలు మోగుతాయి. ఎన్నో ఏళ్ళుగా ఈ వింతవేడుక కొనసాగుతోంది. కాని ఈ మధ్య ఆ గంటలు మోగడం లేదు. అంతేగాక వారి కోరికలు తీరలేదు.
- ప్రజల్లో భక్తిభావం తగ్గిపోయింది. స్వార్థం ఎక్కువైపోయింది. మానవులు దేవున్ని మర్చిపోగా దేవుడు కూడా మానవులను మరిచిపోయాడు.
- మనిషికీ, మనిషికీ మధ్య ఎన్నో అడ్డుగోడలు. మనసులో అసూయాద్వేషాలనే ముళ్ళు, మలినమైన బుద్ధులు. పక్క మనిషి బాగుపడితే ఓర్వలేనితనం, మోసాలు, నేరాలు పెరిగాయి. మానవత్వం మరుగున పడింది. సమత, మమత అంతరించాయి.
- ఒక శివరాత్రినాడు శివున్ని దర్శించడానికి జనం సముద్రంలాగ వచ్చారు. ధనవంతులు, భూస్వాములు డబ్బు సంచులు తెచ్చారు. వాటిని దేవునికి 'లంచం'గా సమర్పించి, తమ కోర్కెలు తీర్చమని మొక్కారు. కాని గుడిగంటలు మోగలేదు.
- కోటీశ్వరులు గుడికి ప్రదక్షిణం చేశారు. వరహాలను స్వామి ముందు కుమ్మరించారు. అయినా గంటలు మోగలేదు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

- మంత్రులు, మహామంత్రులు, అధికారులు వజ్రాలు, వైడూర్యాలు స్వామికి సమర్పించారు. కాని గంటలలో కదలిక లేదు.
- జనసమూహంలో, కళ్ళులేని ఒక భిక్షగత్తె కాలు జారి పడిపోయింది. ఆమె చేతిలోని గిన్నె గోతిలో పడింది. నుదుటిపైన గాయంతో అవ్వ స్పృహ తప్పింది. పెద్దమనుషులు, ధనవంతులు, మంత్రులు ఎవరూ ఆ అవ్వను పట్టించుకోలేదు. శివుని చూడడానికే ఎగబడ్డారు.
- కాని శివుని దర్శనానికి వచ్చిన ఇద్దరు బాలలు ఆ దృశ్యాన్ని చూసి వేగంగా పరుగెత్తి కింద పడిన అవ్వను లేవనెత్తి కూర్చోబెట్టారు. శరీరానికి అంటిన దుమ్మును దులిపి గాయానికి కట్టుకట్టారు. అవ్వ నోట్లో చల్లని నీరు పోశారు. శివ పూజకు తెచ్చిన అరటిపండ్లను తినిపించారు.
- 'బంగారు తల్లుల్లారా! నాకు సేవచేసి నా ప్రాణం కాపాడారు' అని అవ్వ ఆనందభాష్పాలతో ఆ పిల్లలను దీవించింది. అంతే! గుడిగంటలు వాటంతటవే గణగణ మోగసాగాయి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| సత్ప్రవర్తన | = | మంచి నడవడిక | పర్వం | = | పండుగ |
| మనుజులు | = | మనుష్యులు | కోవెల | = | దేవాలయం |

### పర్యాయ పదాలు

1. కాయం – శరీరం, దేహం, తనువు
2. గుడి – ఆలయం, క్షేత్రం, చైత్యం
3. భగవంతుడు – దేవుడు, దేవర, స్వామి

### నానార్థాలు

1. కోటి – నూరు లక్షలు, అంచు, సమూహం
2. పర్వం – పండుగ, మహాభారత భాగం, గణుపు
3. అవ్వ – తల్లికి తల్లి, తండ్రికి తల్లి, ముదుసలి

### సంధులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. గోపురమట | = | గోపురము | + | అట | – | ఉకారసంధి |
| 2. మలినమైన | = | మలినము | + | ఐన | – | ఉకారసంధి |
| 3. మ్రోగవిపుడు | = | మ్రోగవు | + | ఇపుడు | – | ఉకారసంధి |
| 4. పైకెత్తినారు | = | పైకి | + | ఎత్తినారు | – | ఇకారసంధి |
| 5. మనుషులెవ్వరు | = | మనుషులు | + | ఎవ్వరు | – | ఉకారసంధి |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net

## సమాసాలు

| | | |
|---|---|---|
| 1. ప్రజలభావాలు | – ప్రజల యొక్క భావాలు | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 2. స్వామికృప | – స్వామి యొక్క కృప | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 3. సత్ప్రవర్తన | – మంచిదైన ప్రవర్తన | – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 4. అంధభిక్షువు | – అంధుడైన భిక్షువు | – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 5. గుడిగంటలు | – గుడిలో గంటలు | – షష్ఠీ తత్పురుష సమాసం |

## ప్రకృతి – వికృతి

| | | |
|---|---|---|
| 1. రాత్రి | – | రాతిరి |
| 2. ప్రాణం | – | పానం |
| 3. స్వామి | – | సామి |

## ప్రశ్నలు

1. గుడిలో జరిగే వింతను వివరించండి?
2. గుడికి ఎవరెవరు వచ్చారు?
3. గుడిలో గంటలు ఎప్పుడెప్పుడు మోగుతాయని కవి భావించాడు?
4. అవ్వను ఎవరు కాపాడారు? ఎలా కాపాడారు?
5. గుడిగంటలు ఎందుకు మోగాయి?
6. గేయ సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

## విద్యార్థులకు సూచన

1. ముసలివారు సహాయం కావాలని అడిగితే వారికి సహాయం చెయ్యాలి.

## ఉపాధ్యాయులకు సూచన

1. 'మానవ సేవే మాధవ సేవ' అను సూక్తిని వివరిస్తూ మరిన్ని మంచి కథలను విద్యార్థులకు చెప్పండి.
2. విద్యార్థులు ముసలివారికి చేసిన సహాయాన్ని తోటి వారితో పంచుకోమని చెప్పండి.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ప్రణాళికా పని

**కింది విషయాన్ని చదవండి. దాని ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఈ మానవులకు ఎంత మాత్రం దయాదాక్షిణ్యాలు లేవు. మనం వీళ్ళకు నీడనిస్తున్నాం. పూలు ఇస్తున్నాం. పండ్లను ఇస్తున్నాం. ఆకులు ఇస్తున్నాం. ఆహారాన్ని ఇస్తున్నాం. ఐనా కొంచమైనా కనికరం లేదు. మనం చిన్నగా ఉన్నప్పుడు చూడకుండా తొక్కుకుంటూ నడుస్తారు. ఎప్పుడైనా బుద్ధిపుడితే నాటుతారు. రోజూ ఇన్ని నీళ్ళైనా పోయరు. మనల్ని కాపాడుదామని కొంత ప్రయత్నమన్నా చెయ్యరు. మనతోనే కదా! ఈ భూమి పచ్చగా, అందంగా, కళకళలాడుతూ చూడచక్కగా ఉంది. అవసరాలకోసమైతే విచక్షణారహితంగా మనల్ని నరికేస్తారు. కాని మళ్ళీ మనల్ని నాటాలనిగాని, పెంచాలనిగాని కొంచమైనా ఆలోచించరు. మనం లేకపోతే వాళ్ళు భవిష్యత్తులో ఎన్ని కష్టాలు పడతారో! వీళ్ళను చూస్తే జాలేస్తుంది. వీళ్ళు మనల్ని నాటక పోగా, పెంచకపోగా, అడవులలో పెరుగుతున్న మనల్ని రోజురోజుకు నరికివేస్తున్నారు. తమ ముప్పును తామే కొనితెచ్చుకుంటున్నారు. కనీసం ఈ బడి పిల్లలైనా మనగోడు వింటారేమో చూద్దాం. పిల్లలూ! మీరైనా ఏడాదికి ఒక మొక్క నాటండి. నీళ్ళు పోసి జాగ్రత్తగా పెంచండి. మేము పెద్దైన తరువాత మీకు మేలుచేస్తాం.

1. పై మాటలు ఎవరు చెబుతున్నారు? ఎవరిని ఉద్దేశించి చెబుతున్నారు?

.....................................................................................................................

2. పై విషయానికి ఒక శీర్షికను పెట్టండి?

.....................................................................................................................

3. చెట్లు ఏమని మొరపెట్టుకుంటున్నాయి?

.....................................................................................................................

4. చెట్లు మనకు ఏవిధంగా ఉపయోగపడుతాయి?

.....................................................................................................................

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

ఉపవాచకం

విభాగం 9

# 9.4 పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

శ్రీ మహావిష్ణువు ప్రతి యుగంలో రకరకాల అవతరాల్లో అవతరించి దుర్మార్గులను శిక్షించి, సన్మార్గులను రక్షిస్తాడని లోక ప్రసిద్ధి. ఆ భగవానుడు కృష్ణుని అవతారమెత్తి అనేక మంది దుర్మార్గుల్ని సంహరించాడు. శ్రీకృష్ణ అవతార సమాప్తితో ద్వాపర యుగం పూర్తయి కలియుగం ప్రారంభమైంది.



కలి ప్రభావం వల్ల, ధర్మదేవత గోరూపంలో ఒంటి కాలిపై నిలబడి దుఃఖిస్తూ ఉంది. కలిపురుషుడు శూద్రరూపంలో గోవును హింసిస్తున్నాడు. అలాంటి సమయంలో భూదేవి పాపభారాన్ని సహించలేక శ్రీమహావిష్ణువుతో మొరపెట్టుకుంది. దానికి మహావిష్ణువు తానొక్కడే అవతారం దాల్చిన ప్రయోజనం ఉండదని తలచి బ్రహ్మ, మహేశ్వరులతో ఆలోచించి ముగ్గురూ మానవులుగా జన్మించి అవతారమూర్తులై దుష్టసంహారం చేయడానికి, ధర్మాన్ని నిలబెట్టడానికి ఉద్భవించారు.

కాశీ పట్టణ సమీపంలో బ్రహ్మాండపురం అనే ఒక గ్రామం ఉంది. ఆ గ్రామంలో నివసించువారే ప్రకృతాంబ, పరిపూర్ణాచార్య దంపతులు వీరు విశ్వబ్రాహ్మణ వంశీకులు. ఆ దంపతులకు సంతానం లేక మిక్కిలి బాధపడ్డారు. ఇలా వారి జీవనం కొనసాగిస్తుండగా ప్రకృతాంబ తన భర్త దగ్గరకు వెళ్ళి నమస్కరించి స్వామీ! 'అపుత్రస్య గతిర్నాస్తి' అని వేదాలు చెబుతున్నాయి. కనుక మనం సంతాన ప్రాప్తికై తీర్థయాత్రలు చేయడం మంచిదని యోచన తెలిపింది. అందుకు పరిపూర్ణాచార్యులు కూడా సమ్మతించాడు.

కాశీ క్షేత్రానికి ప్రయాణమై వెళ్ళి, కాశీ విశ్వనాథుని దర్శించారు. కాశీ క్షేత్రంలో పరమేశ్వరుని ప్రసాదంగా ప్రకృతాంబ గర్భం ధరిస్తుంది. ఇంటికి తిరుగు ప్రయాణమైనప్పుడు నెలలు నిండిన ఆమె మార్గమధ్యలోనే ప్రసవించింది. ఆ బాలుడు జన్మించిన క్షణమే పరిపూర్ణాచార్యులు మరణించాడు. పతివియోగం భరించలేక ఈమె ఆ బాలున్ని అత్రిమహాముని చేతులలో పెట్టి ప్రాయోపవేశం చేసింది.

కర్ణాటక రాష్ట్రంలో చిక్కబళ్ళాపురానికి దగ్గరలో నందికొండ వద్ద పాపాఘ్ని మఠం ఉంది. దానికి అధ్యక్షులు యెనమదల వీరభోజయాచార్యులు. వారి ధర్మపత్ని వీరపాపమాంబ. వారికి సంతానం లేదు. ఎన్నెన్నో తీర్థయాత్రలు చేస్తూ ఆ దంపతులు అత్రి మహాముని వద్దకు వచ్చి పసి బాలున్ని చూశారు. ఆ దంపతుల సేవను మెచ్చుకున్న అత్రిమహాముని ఆ పసిబాలున్ని వారి చేతులలో ఉంచాడు. చిరునవ్వులు చిందిస్తూ వెలుగులు పంచుతున్న ఆ బాలుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే అనే భావన ఆ దంపతులకు కలిగింది. ఆ బిడ్డకు 'వీరంభొట్లయ్య' అనే పేరు పెట్టారు. శుక్ల పక్ష చంద్రుని వలె ఆ బాలుడు దినదిన ప్రవర్ధమానంగా పెరుగుతున్నాడు. ఇలా కొన్నాళ్ళు గడిచింది. వీరభోజయాచార్యులు తనువు చాలించాడు. వీరపాపమాంబ దుఃఖానికి అంతు లేదు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కాలం ఆగేది కాదు కదా! మెల్లగా వీరపాపమాంబ మనసులోని గాయం మానింది. సంవత్సరాలు గడిచాయి. సరిగ్గా 12 సంవత్సరాల వయసు రాగానే వీరంభొట్లయ్య ప్రవర్తనలో మార్పు వచ్చింది. ఏమి కారణమని తల్లి అడిగింది? అందుకు వీరంభొట్లయ్య 'అమ్మా! ఎన్ని శాస్త్రాలు చదివినా లోక జ్ఞానం లేనిదే లాభం లేదు. నేను దేశాటన చేయాలని అనుకొంటున్నాను. కాబట్టి నాకు అనుమతినిచ్చి పంపు' అని వేడుకున్నాడు.

వీరపాపమాంబ ఆ మాటలకు కన్నీరు మున్నీరయ్యింది. ఆయన ఎంత ఓదార్చినా ఆమె మనసు మారలేదు. అమ్మా! నీవెందుకు బాధ పడుతున్నావు? జీవితతత్త్వం నీకు తెలియదా? చెబుతాను విను. 'ఏది నీది? ఏది నాది? ఈ రెండూ భ్రమ మాత్రమే, సత్యం కాదు. దేహమెలా ఉత్పత్తి అవుతుంది? జీవుడు అన్నవాడు ఎవరు?' మొదలైన అన్నింటికి సమాధానాలు వివరంగా చెప్పి తల్లికి ప్రణమిల్లి, పిండోత్పత్తి క్రమాన్ని బోధించి జ్ఞాననేత్రంతో ఆమె కోరుకున్న విశ్వరూప సందర్శన ప్రాప్తి కల్పించి వీరంభొట్లయ్య దేశాటనకు బయలుదేరాడు.

అలా తిరుగుతూ శంకరుని అవతారమైన ఆనందభైరవుని కలిశాడు వీరంభొట్లయ్య. అతని వద్ద మంత్రోపదేశం పొందాడు. శ్రీశైలం, మహానంది, యాగంటి మొదలైన క్షేత్రాలను సందర్శించి ఒక సాయంకాల సమయానికి బనగానపల్లె చేరాడు. ఆ గ్రామంలో ఉన్న గరిమరెడ్డి అచ్చమ్మ మహాసాధ్వి. దేదీప్యమానంగా వెలుగుతున్న ఆ యువకుని చూసి ఆశ్చర్యపడింది. అతని వివరాలు అడిగి అతని పేరు వీరప్పయ్య అని తెలుసుకొని తన దగ్గర పని చేయడానికి అనుమతించింది.



వీరప్పయ్య ప్రతి రోజూ ఆవులను తోలుకుపోతూ ఉండేవాడు. ఒక ప్రదేశంలో వాటిని నిలిపి చుట్టూ గీత గీసేవాడు. సమీపంలో ఉన్న గుహను ఆశ్రయించి దాని ప్రక్కన ఉన్న తాటిచెట్టు దగ్గరకు వెళ్ళి ఆకులను సేకరించి కాలజ్ఞానం రాయడం మొదలుపెట్టాడు. ఈ విషయం తెలుసుకొన్న అచ్చమ్మ అతడు సామాన్యుడు కాదని సాక్షాత్తు భగవంతుడేనని నిర్ణయించుకుంది. వీరప్పయ్య ఆమెకు కాలజ్ఞానాన్ని బోధించాడు.

వీరప్పయ్య మహిమ గురించి, ఆయన రాస్తున్న కాలజ్ఞానం గురించి, అచ్చమ్మ కుమారునికి చూపు తెప్పించడం, గిరిగీచి ఆవులను మేపడం వంటి విషయాలకు సంబంధించి ప్రజలు వింతలు వింతలుగా చర్చించుకుంటున్నారు. ఈ వార్త బనగానపల్లె నవాబుకు చేరింది. ఆయన మహిమలను కళ్లారా చూడాలనుకున్నాడు నవాబు. మాంసాహారం నిండిన పళ్ళెంను బంగారు వస్త్రంతో కప్పి తెచ్చాడు. కానీ వీరప్పయ్య మహిమ వల్ల మాంసం తీపి పదార్థంగా మారిపోయింది. అక్కడ నవాబు కోరిక మేరకు సభలో అందరి ఎదురుగా కాలజ్ఞానాన్ని వినిపించాడు.

**కాలజ్ఞానంలో బ్రహ్మంగారు తెలిపిన కొన్ని సూచనలు**

- తెరమీద బొమ్మలు రాజ్యాలను ఏలుతారు.
- వితంతువులు రాజ్యాలను ఏలుతారు.
- నీటితో దీపాలను వెలిగిస్తారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

- ఎద్దులు లేకుండా బండ్లు నడుస్తాయి.
- ఆకాశాన పక్షి వాహనం కూలి అనేక మంది మరణిస్తారు.
- ఇంటికి యజమాని ఉండడు. ఎవరికి వారే యజమానులవుతారు.
- దేవతా విగ్రహాలు దొంగిలించబడతాయి.
- చిత్రవిచిత్రమైన యంత్రాలు వస్తాయి.
- కుక్క కడుపునందు కోడి జన్మిస్తుంది. మొ॥

కాలజ్ఞానాన్ని పూర్తిచేసిన వీరప్పయ్య అచ్చమ్మగారింటి ప్రాంగణంలో పాతర తీయించి అందులో కాలజ్ఞానాన్ని నిక్షిప్త పరచి, పైన ఒక చింతచెట్టు నాటాడు. బనగానపల్లె వదలి వెలుతున్నానని తన కోసం దిగులు చెందవద్దని చెప్పి అచ్చమ్మగారిని ఆశీర్వదించారు. ఆ గ్రామంలోని ప్రజలందరూ స్వామి వారికి వీడ్కోలు పలికారు.

బ్రహ్మంగారు చాలా గ్రామాలు సంచరిస్తూ కాలజ్ఞానాన్ని ప్రజలకు బోధించారు. కొంత కాలానికి పలుగురాళ్లపల్లె ఫిర్కాలోని కందిమల్లయ్యపల్లె చేరుకున్నాడు. వృద్ధాప్యం వల్ల వడ్రంగి పనిలో కొట్టుమిట్టాడుతున్న ఆదెమ్మ వారి కుటుంబానికి పరిచయమైన వీరప్పయ్యను పనిలో పెట్టుకొంది. ఇలా కొన్నాళ్ళు అక్కడ పనిచేస్తూ గడుపుతుండగా ఆ గ్రామస్థులు వీరప్పయ్యను పెళ్ళిచేసుకోమని పురమాయించారు.

జమ్మలమడుగు దగ్గర పెదకొమర్ల అనే గ్రామం ఉంది. ఆ గ్రామంలో సదాచార సంపన్నుడైన విశ్వబ్రాహ్మణుడు శివకోటయ్య, అతని ముద్దుల కుమార్తె గోవిందమ్మ. వీరప్పయ్య గోవిందమ్మను వివాహం చేసుకొన్నాడు. ఈ పుణ్యదంపతులకు సిద్ధిలింగయ్య, గోవిందయ్య, పోతులూరయ్య, శివరామయ్య, ఓంకారయ్య అను ఐదుగురు కుమారులు, వీరనారాయణమ్మ అను ఒక కుమార్తె కలిగారు.

కందిమల్లయ పల్లెలో గ్రామ జాతర జరిపించడానికి నిర్ణయించారు. వీరప్పయ్యకు కూడా చందా విధించారు. చెల్లించ లేదంటే సంజాయిషీ ఇచ్చుకోమని తలారిని పంపారు. సరేనని రచ్చబండకు వచ్చి మాట్లాడుతుండగా గ్రామ పెద్ద చుట్ట కాల్చేందుకు నిప్పు కోసం వెదికాడు. అది గమనించిన వీరప్పయ్య 'పోలేరీ! రెడ్డిగారి చుట్ట కోసం నిప్పు తీసుకురా' అన్నాడు. ఆ మాటలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఆ మరునిమిషమే పోలేరి బాలికగా మారి నిప్పు కణికలను అందించింది.

వీరబ్రహ్మంగారు కొంతకాలం దేశసంచారం చేశారు. వారి పిల్లలు కూడా పెద్దవాళ్ళయ్యారు. వివాహాలు జరిపారు. కుమారులు, కోడళ్ళు, శిష్యులు, భక్తులు సేవిస్తుండగా వీరబ్రహ్మంగారు, గోవిందమ్మగార్లు శిష్య జన శ్రేయస్సుకు పూజలు నిర్వహిస్తూ కాలజ్ఞాన బోధనలచే కాలం గడుపుతున్నారు.

పలుగురాళ్ళ పల్లెకు సమీపంలో 'ముడుమాల' అను గ్రామంలో ఉన్న పీరుసాహెబ్, ఆదంబీ అనే దంపతులకు లేకలేక కలిగిన సంతానం 'సిద్ధయ్య'. ఇతనికి బ్రహ్మంగారి వద్ద శిష్యునిగా ఉండాలని తీవ్రమైన కోరిక ఉండేది. కాని బ్రహ్మంగారి పుత్రులు మాత్రం మహ్మదీయులకు విజ్ఞానం అలవడదు. కాబట్టి నిన్ను శిష్యునిగా చేర్చుకోవడం తగదని చెప్పారు. అందులకు బ్రహ్మంగారు సిద్ధయ్యతో ' బిడ్డా! నీ స్థిరచిత్తానికి మెచ్చాను. జ్ఞానమార్గంలో నడవడానికి కులమతాలతో పని లేదు. కావున నిన్ను నా శిష్యునిగా స్వీకరిస్తున్నాను' అని చెప్పారు.

సిద్ధయ్య గురువుగారికి శుశ్రూషలు చేస్తూ మంచి శిష్యుడని పేరు తెచ్చుకున్నాడు. వీరబ్రహ్మంగారు శిష్యులతో దేశాటనం చేయడానికి పూనుకున్నారు. అలా చేస్తుండగా కుక్క ఒకటి చచ్చిపోయి కుళ్ళిపోయింది. దానిని చూసి అందరూ అసహ్యించుకున్నారు. దాన్ని భుజించమని బ్రహ్మంగారు ఆజ్ఞాపించారు. అయితే దానిని తినడానికి ఎవరూ ముందుకు రాలేదు. అప్పుడు శిష్యుడైన సిద్ధయ్యని పిలిచి తినమనగా కొంచెం కూడా వెనకాడకుండా మనసులో గురుదేవుని తలచుకొని తినడానికి పూనుకున్నాడు. అలా తినేటప్పుడు అవి పంచభక్ష్యపరమాన్నాలుగా



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

మారిపోయాయి. దీంతో అక్కడ ఉన్న మిగిలిన శిష్యులందరూ సిగ్గుతో తలదించుకున్నారు. అందరూ సిద్ధయ్యను, అతని గురుభక్తిని కొనియాడారు.

ఇలా ఎన్నో మహిమలను సిద్ధయ్య ద్వారా చూపిస్తూ గురు, శిష్య సంబంధాన్ని గొప్పగా చాటి చెప్పారు. వీరబ్రహ్మంగారు భార్య గోవిందమాంబతో 'దేవీ, నేను వైశాఖ శుద్ధ దశమి శుక్రవారం మధ్యాహ్న కాలంలో జీవసమాధి కానున్నాను. ఆ సమయంలో నన్ను పూజించడానికి దేవదారుపూలు తెమ్మని సిద్ధయ్యను బనగానెపల్లెకు పంపించు, నీవు యోగదీక్షా నిబద్ధవై జ్ఞానాందమయంగా ఉండు' అని చెప్పి, రాబోయే కాలంలో ఇంటింటా మంచి నీటి జ్యోతులు వెలుగుతాయని, ఒక ప్రమిదలో నీరు పోసి జ్యోతిని వెలిగించి ఆ జ్యోతి ప్రకాశవంతంగా ప్రజ్వరిల్లుచుండగా, శిష్యులు మంగళవాయిద్యాలు వాయిస్తుండగా, భక్తులు జయ జయ ధ్వానాలు చేస్తుండగా వైశాఖ శుద్ధ దశమి శుక్రవారం అనగా 5-5-1693 మధ్యాహ్నం 12 గంటల సమయంలో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు జీవసమాధి చెందారు. బ్రహ్మంగారు సజీవ సమాధి చెందిన రోజు నుండి కందిమలయ్యపల్లె 'బ్రహ్మంగారి మఠం'గా పిలువబడుతున్నది.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. బ్రహ్మంగారి బాల్యం గురించి రాయండి?
2. పాపాగ్ని మఠం ఎక్కడ ఉంది?
3. కాలజ్ఞానంలో బ్రహ్మంగారు తెలిపిన కొన్ని సూచనలను రాయండి?
4. గరిమిరెడ్డి అచ్చమ్మ ఎవరు?
5. సిద్ధయ్యను గురించి వివరించండి?

### ప్రణాళికా పని

**వ్యత్యాసాలు - తెలుసుకుందాం**

**పదాలలోని వర్ణభేదం అర్థభేదాన్ని కలిగిస్తుందని కింది వాటి ద్వారా తెలుసుకోండి.**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| అంబుజం | = | పద్మం | పుష్కలం | = | అధికం | బావి | = | నుయ్యి |
| అంబుదం | = | మేఘం | పుష్కరం | = | నీరు | భావి | = | భవిష్యత్తు |
| అనలం | = | అగ్ని | ప్రదానం | = | ఇచ్చుట | పతకం | = | బిళ్ళ |
| అనిలం | = | వాయువు | ప్రధానం | = | ముఖ్యం | పథకం | = | ప్రణాళిక |
| తార | = | నక్షత్రం | ప్రమాదం | = | అపాయం | పరిమాణం | = | కొలత |
| దార | = | భార్య | ప్రమోదం | = | సంతోషం | పరిణామం | = | మార్పు |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

వ్యాకరణం

# విభాగం 9

# 9.5 పదవిభాగం

తెలుగు భాషలోని పదాలను ప్రధానంగా ఐదు రకాలుగా విభజించవచ్చు.

అవి:

1. తత్సమం
2. తద్భవం
3. దేశ్యం
4. అన్యదేశ్యం
5. గ్రామ్యం

1. తత్సమం – సంస్కృత, ప్రాకృత సమానమైన శబ్దాలు తత్సమాలు. సంస్కృత , ప్రాకృత పదాలకు చివర విభక్తి ప్రత్యయాలు చేరడం వలన ఇవి ఏర్పడుతాయి. వీటిని **ప్రకృతులు** అని కూడా అంటారు.

ఉదా॥ రాముడు, వృక్షం, ధేనువు

2. తద్భవం – సంస్కృత, ప్రాకృత శబ్దాల నుండి పుట్టినవి తద్భవాలు. వీటిని **వికృతులు** అని కూడా అంటారు. వర్ణలోప, వర్ణాగమ, వర్ణవ్యత్యయాలచే ఇవి ఏర్పడుతాయి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా॥ వర్ణలోపం | – | తామరసమ్ | – | తామర |
| వర్ణాగమం | – | ఆకాశః | – | ఆకసం |
| వర్ణవ్యత్యయం | – | శుచి | – | చిచ్చు |

3. దేశ్యం – తెలుగుదేశంలో పుట్టి తెలుగు ప్రజలచే వ్యవహరింపబడే అచ్చ తెలుగు పదాలను **దేశ్యాలని** అంటారు.

ఉదా॥ ఊరు, కోట, పేట, అక్క .

4. అన్యదేశ్యం – తెలుగు భాషా వ్యవహారంలో ఉన్న ఇతర భాషా పదాలను **అన్యదేశ్యాలని** అంటారు.

ఉదా॥ రోడ్డు, పెన్ను, రేడియో.

5. గ్రామ్యం – వ్యాకరణానికి విరుద్ధమైన భాష **గ్రామ్యం.** పామర జనుల చేత వ్యవహరింపబడేవి.

ఉదా॥ వస్తాడు, తెస్తాడు, ఇస్తాడు.

## ప్రణాళికా పని

**చదవండి – తెలుసుకోండి**

**కింది విషయాన్ని చదివి ప్రశ్నలకు సరైన జవాబులు రాయండి.**

పూర్వకాలంలో సమాచారాన్ని పావురాల వంటి పక్షుల ద్వారా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి పంపేవారు. కాలక్రమంగా దూతలు, వార్తాహరుల ద్వారా గుర్రాల పైన గాని, కాలి నడకన గాని వెళ్ళి సమాచారం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

అందించేవారు. ఆ తరువాత తంతి తపాలాశాఖ ద్వారా ఉత్తరాలు, టెలిగ్రాముల ద్వారా సమాచారం ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి చేరేది. ఆధునిక కాలంలో సమాచార పంపిణీకి చరవాణీలు, కరవాణీలు ప్రవేశించాయి. సంగణక యంత్రంలో అంతర్జాలం ద్వారా క్షణాల్లో సమాచారాన్ని పొందుతున్నాం. ఈ-మెయిల్, ఫ్యాక్స్‌లతో పాటు మన అభిప్రాయాలు, భావాలు ఎవరికైనా తెలపడానికి బ్లాగులు, ట్విటర్లు, ఫేస్‌బుక్‌లనే సాధనాలు అంతర్జాలం ద్వారా ఉపయోగిస్తున్నాం.

## ప్రశ్నలు

1. పూర్వం సమాచారాన్ని వేటి ద్వారా పంపేవారు?
2. వార్తాహరుల పని ఏమి?
3. ఉత్తరాలు, టెలిగ్రాములు ఏ శాఖ ద్వారా పంపుతున్నారు?
4. ఆధునిక కాలంలో సమాచార పంపిణీకి దేనిని ఉపయోగిస్తున్నారు?
5. దేని ద్వారా త్వరిత కాలంలో సమాచారాన్ని తెలుసుకోవచ్చు?
6. పై విషయాన్ని చదివి శీర్షికను పెట్టండి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

పద్యభాగం

# విభాగం 10

# 10.1 సందేశం

– తుమ్మల సీతారామమూర్తి చౌదరి

## అభ్యసన లక్ష్యాలు


- ➢ అహింసా మార్గంలో స్వాతంత్ర్య పోరాటాన్ని ఎలా నడిపారో తెలుసుకోవడం.
- ➢ శాంతి మార్గంలో పోరాటాలు ఎలా నడపాలో తెలుసుకోవడం.

## కవి పరిచయం



తుమ్మల సీతారామమూర్తి చౌదరి (1901 – 1989) 'తెనుగులెంక' గా, 'అభినవ తిక్కన'గా సుప్రసిద్ధులు. మహాత్ముని ఆస్థాన కవి అని అనిపించుకున్నారు. ఈయన తన రచనల్లో ఎక్కువ భాగం గాంధీ మహాత్ముని గురించి రచించారు. మహాత్ముని 'ఆత్మకథ' ను తెలుగులో పద్యకావ్యంగా అనువదించారు. అలాగే గాంధీ మహాత్ముని చరిత్రను 'మహాత్మ కథ' పేరుతో స్వతంత్ర కావ్యాన్ని రచించారు. ఆత్మార్పణం, రాష్ట్రగానం, ధర్మజ్యోతి, పఱిగపంట, ఉదయగానం, శబరి, గీతాధర్మం, సర్వోదయగానం, తెనుగునీతి మొదలైనవి ఇతని ఇతర కావ్యాలు. తుమ్మలగారిది మధురమైన శైలి. ఆధునిక కాలంలో మహాకావ్య రచన చేసిన కొద్ది మందిలో ఈయన ఒకరు.

ప్రస్తుత పాఠ్యభాగమైన సందేశం 'మహాత్ముని కథ' నుండి గ్రహింపబడింది.




ఈ పాఠ్యాంశం తుమ్మల మహాత్మ కథలోనిది. పద్యరూపంలో జీవిత చరిత్రను తెలియజేస్తూ, జాతీయోద్యమంలో సహాయనిరాకరణ పాత్రను పరిచయం చేయడం ఈ పాఠం ఉద్దేశ్యం 1920లో గాంధీజీ ,సహాయనిరాకరణోద్యమాన్ని చేపట్టారు. మహాత్ముడు సహాయనిరాకరణ పద్ధతిని బోధించిన సందర్భంలోనిది ప్రస్తుత పాఠ్యభాగం.

1. ఉ. రాఁగలదోయి! ధర్మసమరం, బిది భారతజాతి ముక్తికై
సాగినదోయి! దాస్యమునఁ జచ్చియుఁ జావనివారలందఱున్
ద్యాగము శాంతి సత్యమును దప్పని యస్త్రములై జగజ్జయ
శ్రీ గురియింప సంగరము సేయుడు త్రోయుఁడు మాతృదుఃఖమున్



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com



2. ఉ. ఈ పరతంత్ర జీవనము నెట్లు భరింతురు విశ్వమెల్ల ను
ద్దీపితమై స్వతంత్రత కతీవకృషిం దల దాల్చి మానరే
ఖాపరిపుష్టమయ్యెఁ ద్రిజగంబుల గెల్చిన వారి బిడ్డ లీ
యాపదనుందురా సమయమైనది లెండిఁక భారతప్రజల్!

3. మ. ఎవరో మోక్షము నిచ్చువారలని మీకేలా వృథాభ్రాంతి మీ
వ్యవసాయంబ గడించి పెట్టవలె మీ వాల్లభ్యమున్ మీనమే
ష వివాదంబుల కాలమేగె సమరోత్సాహంమ్మునం బేర్చి మీ
భవమున్ ధన్యముఁ జేసికొండు మిమునొంపన్ బుట్టి లేఁడెవ్వఁడున్.

4. ఉ.* అన్నువు లేదు కుట్రలకు నక్కఱలేదు కటారు లీఁటెలున్
బన్నుట లేదు శాత్రవుల ప్రాణము దీయుటలేదు నెత్తురున్
జున్ను విధానఁ బట్టి తెగజుఱ్ఱుట లేదు జగచ్చరిత్రలో
గన్నదిగాని విన్నదియుఁగాని రణంబిది విక్రమింపుఁడీ!

5. ఉ. ఆగ్రహమింత సూపినఁ బ్రయత్నము సర్వము రిత్తవోవు న
త్యుగ్రవిపత్తి వచ్చు నొకయోగముగాఁ దలపోసి నిచ్చలున్
నిగ్రహమూఁది శాంతిసరణిన్ నడుపందగు నీరణంబు, పా
ప గ్రహముల్ తొలంగి నవపర్వము లేర్పడు జాతి కత్తఱిన్.

**ఆలోచించండి – చెప్పండి**

- ధర్మ యుద్ధం వస్తుందని ఎవరు చెప్పారు?
- ధర్మ యుద్ధం ఎందుకు చేయాలి?
- మూడు లోకాలను జయించిన వారని కవి ఎవరినన్నారు?
- ఈ ధర్మ యుద్ధం ఎలా ఉంటుందని కవి భావించారు?
- ఈ యుద్ధంలో కోపిస్తే ఏమౌతుందని కవి చెప్పాడు?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## భావాలు

1. భారతీయులారా! ధర్మయుద్ధం రాబోతుంది. ఇది భారతజాతి దాస్య విమోచనం కోసం సాగుతుంది. బానిసలై జీవచ్ఛవాలుగా ఉన్న వాళ్ళు అందరూ త్యాగం, శాంతి, సత్యమనే వాటిని ముఖ్య ఆయుధాలుగా చేపట్టి విజయలక్ష్మిని సాధించడానికి యుద్ధం చేయండి. భారతమాత దుఃఖాన్ని పోగొట్టండి.

2. భారత ప్రజలారా! మీరు ముల్లోకాలను గెలిచిన మహావీరుల ముద్దుబిడ్డలు. వీర కుమారులు. ఈ బానిస బతుకును ఏవిధంగా సహిస్తారు? ప్రపంచమంతా ప్రజ్వలితమై స్వాతంత్ర్యాభిలాషతో ఆత్మాభిమానాన్ని పెంపొందించడానికి తీవ్ర కృషి చేస్తోంది. ఈ స్థితిలో మీరు ఈ కష్టాలతో కాలం గడుపుతారా! యుద్ధ సమయం ఆసన్నమైంది. నిద్రలేవండి. చైతన్యవంతులుకండి.

3. ఎవరో వస్తారని, మీ దాస్యం తొలగిస్తారని, స్వాతంత్ర్యం తెచ్చిపెడతారని వట్టిభ్రమలు పెట్టుకోకండి. మీ కృషి వలననే మీకు అధికారం వస్తుంది. తటపటాయిస్తూ తాత్సారం చేసే సమయం గతించింది. యుద్ధోత్సాహంతో కదలి మీ జన్మను ధన్యం చేసుకోండి. మిమ్మల్ని అడ్డగించే వాళ్ళేలేరు.

4. దీనికి కుట్రలుగాని, ఖడ్గాలుగాని, ఈటెలుగాని అవసరంలేదు. శత్రువుల ప్రాణాలు తీయటంగాని, నెత్తురు తాగటంగాని ఉండదు. ఈ యుద్ధం ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగనిది ముందుకురండి.

5. ఏ మాత్రం కోపం ప్రదర్శించినా చేసే ప్రయత్నమంతా వ్యర్థమౌతుంది. చెప్పరాని కష్టం వచ్చి పడుతుంది. ఈ యుద్ధాన్ని లాభసాటిగా ఎంచి నిరంతరం కట్టుబాటు చెడకుండా శాంతిమార్గంలో నడపాలి. అప్పుడు భారతజాతికి పట్టిన చెడు గ్రహాలు తొలగిపోయి మంచి కాలం వస్తుంది, కొత్త పండుగలు వస్తాయి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

ధర్మసమరం = ధర్మయుద్ధం
ఉద్దీపితం = ప్రకాశింపజేయబడింది
వాల్లభ్యం = అధికారం
భవం = పుట్టుక
నవపర్వాలు = కొత్తపండుగలు
దాస్యం = బానిసతనం
మానరేఖా = ఆత్మాభిమాన చిహ్నంతో
పరతంత్రం = ఇతరుల ఆధీనం
విక్రమించు = పరాక్రమాన్ని చూపించు

### సంధులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | అత్తఱి | = | ఆ | + | తఱి | – | త్రిక సంధి |
| 2. | సమరోత్సాహం | = | సమర | + | ఉత్సాహం | – | గుణసంధి |
| 3. | మహానందం | = | మహా | + | ఆనందం | – | సవర్ణదీర్ఘ సంధి |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 4. | పరాధీనులు | = | పర | + | అధీనులు | - | సవర్ణదీర్ఘ సంధి |
| 5. | జాతీయోద్యమం | = | జాతీయ | + | ఉద్యమం | - | గుణసంధి |

## సమాసాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | పరతంత్రజీవనం | - | పరతంత్రుల యొక్క జీవనం | - | షష్ఠీ తత్పురుష సమాసం |
| 2. | పాపగ్రహాలు | - | పాపమనెడి గ్రహాలు | - | రూపక సమాసం |
| 3. | త్రిజగంబులు | - | మూడు అను సంఖ్యగల జగంబులు | - | ద్విగు సమాసం |
| 4. | పుణ్యభూమి | - | పుణ్యమైన భూమి | - | విశేషణ పూర్వపదకర్మధారయ సమాసం |
| 5. | సమరోత్సాహం | - | సమరమునందు ఉత్సాహం | - | సప్తమీ తత్పురుష సమాసం |

## పర్యాయపదాలు

1. మోక్షం - ముక్తి, కైవల్యం, అమృతం
2. రణం - సమరం, యుద్ధం, గ్రామం
3. దుఃఖం - వ్యధ, కష్టం, శోకం

## నానార్థాలు

1. సమయం - కాలం, శపథం, ఆజ్ఞ
2. రక్తం - నెత్తురు, ఎరుపు, కుంకుమ
3. కష్టం - శ్రమం, పాపం, బాధ
4. త్యాగం - దానం, విడుచుట

## ప్రకృతి - వికృతి

1. ముక్తి - ముత్తి
2. త్యాగం - చాగం
3. నిత్యం - నిచ్చెలు
4. సత్యం - సత్తెం

## ప్రశ్నలు

1. ధర్మసమరంలోని ఆయుధాలు ఏమిటి?
2. పరతంత్ర జీవనాన్ని ఎందుకు భరించలేరు?
3. ముక్తి ఎలా లభిస్తుంది?
4. జాతికి నవపర్వాలెలా ఏర్పడతాయి?

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## విద్యార్థులకు సూచన

1. సహాయనిరాకరణోద్యమం గురించి తెలుసుకోండి.
2. స్వాతంత్ర్యయోధులను గురించి తెలుసుకోండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని ప్రసిద్ధిపొందిన నాయకులను పరిచయం చేయండి.
2. జాతీయోద్యమ కాలంలో సాహిత్యం నిర్వహించిన పాత్రను విద్యార్థులకు తెలియజెప్పండి.

## ప్రణాళికా పని

**కింది జాతీయ గీతాల పంక్తుల ఆధారంగా పూర్తి గేయాలను రాసుకురండి.**

1. 'ఏ దేశమేగినా ఎందుకాలిడినా
   ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా ______________' – రాయప్రోలు సుబ్బారావు
2. 'జయ జయ జయ ప్రియ భారత
   జనయిత్రీ, దివ్యధాత్రి ______________' – దేవులపల్లి కృష్ణశాస్త్రి
3. 'దేశమును ప్రేమించుమన్నా
   మంచి యన్నది పెంచుమన్నా ______________' – గురజాడ అప్పారావు
4. 'వందేమాతరం... వందేమాతరం...
   సుజలాం సుఫలాం మలయజ శీతలాం______________' – బంకించంద్ర ఛటోపాధ్యాయ
5. 'తెలుగువీర లేవరా దీక్షబూని సాగర
   దేశమాత స్వేచ్ఛ కోరి తిరుగుబాటు చేయరా ______________'– శ్రీరంగం శ్రీనివాసరావు

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com


గద్యభాగం

# విభాగం 10

## 10.2 మానవత్వం మూర్తీభవించిన మహిళామణులు

### అభ్యసన లక్ష్యాలు

- మహిళా సంఘసేవకులను తెలుసుకోవడం.
- దానధర్మాల ఆవశ్యకతను గుర్తించడం.




ఎందరో మహానుభావులు వివిధ రంగాలలో నిస్వార్థంగా సేవలు చేసి తమ సేవాతత్పరతను చాటుకొన్నారు. వారు తమ సేవాభావంతో ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. ఎంతో మందికి ప్రేరణనిచ్చారు. ఇలా నిస్వార్థంగా సేవ చేయడంలో పురుషులకు ఏ మాత్రం తీసిపోని మహిళలు ఎందరో ఉన్నారనడంలో అతిశయోక్తి లేదు. మన దేశంలో అనేక రంగాల్లో సేవచేసి వెలుగులోకి రాని మహిళలు చాలా మంది ఉన్నారు. అంతే కాకుండా తమ దేశం, ప్రాంతం, బంధువులందరిని వదలి మన దేశానికి వచ్చి తమ జీవితాన్ని ఇక్కడి ప్రజలకే అంకితం చేసిన విదేశీయ స్త్రీ మూర్తులు కూడా అనేకులు ఉన్నారు. అలాంటి ఇద్దరు మహిళామణుల నిస్వార్థ సేవను ఈ పాఠంలో తెలుసుకుందాం.

### చేతికి ఎముకలేని మహాదాత – డొక్కా సీతమ్మ

నిరతాన్న ప్రదాతగా చరిత్రకెక్కిన మహనీయ చరిత కలిగిన వ్యక్తి డొక్కా సీతమ్మ. తూర్పు గోదావరి జిల్లా లంకల గన్నవరం ఒక చిన్న గ్రామం. ఆ గ్రామంలోని డొక్కా జోగన్న పంతులు వేదపండితుడు, ధనవంతుడు, పంటపొలాల యజమాని. ఆ ఉదార హృదయుని ఇల్లాలు సీతమ్మ. మర్యాద, మన్నన, శుచి, శుభ్రత గల సేవా పరాయణురాలు 'వండనలయదు వేవురు వచ్చిరేని, అన్నపూర్ణకు నుద్దియౌ అతని సుదతి' అన్న అల్లసాని పెద్దన పలుకులకు సాకారం డొక్కా సీతమ్మ. అప్పట్లో గోదావరి నది దాటడానికి పడవ ఒకటే ప్రయాణ సాధనం. ఆ మార్గంలో ఉన్నది లంకల గన్నవరం గ్రామం. బాటసారులు అక్కడ విడిది చేసేవారు. మార్గాయానంలో ఉన్నవారు ఏవేళ వచ్చినా ఆమె ఆతిథ్యమిచ్చేవారు. ఆమె నిరతాన్న దానాన్ని గురించి ప్రజలు కథలుగా చెప్పుకొనేవారు. ఆమె కుల, మతాలెరగని ఉదార హృదయ. ఆమె దాన శీలాన్ని గురించి పిఠాపురం రాజు విన్నారు. ఆ మహాతల్లిని చూడాలని, దివాన్‌తో కలిసి లంకల గన్నవరం వెళ్ళారు. ఆమె ఇంటి అరుగుపై విశ్రమిస్తూ గ్రామ ప్రజలు సీతమ్మ వితరణ గుణాన్ని కొనియాడటం విన్నారు. ఆమె దానధర్మాలకు అనువుగా ఒక గ్రామాన్ని మాన్యంగా ఇస్తాం స్వీకరించమన్నారు. 'ఇతరుల సహాయం వలన నన్నము బెట్టెదునన్న వెతలు పొందు దుర్గతులకు నేను బోజాల' నన్నారు. ఆమె మరణాంతరం, రాజుగారు ఆమె కుమారుడు సుబ్బారాయుడును ఒప్పించి, ఎకరానికి



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

నాలుగు రూపాయల వంతున తక్కువ శిస్తుకు నలభై ఎకరాలను ఇచ్చారు. ప్రతి సంవత్సరం దసరా పండుగనాడు సుబ్బారాయుడుకు బహుమతి కింద రూ॥365/– పంపేవారు.



ఒకమారు వర్షాకాలంలో గోదావరి పొంగిపొర్లుతూ ఉంది. చిమ్మ చీకటి, చుట్టూ నీరు నిండింది. సీతమ్మ రాత్రి భోజనం ముగించి, తలుపు మూస్తుండగా, 'అమ్మా! సీతమ్మ తల్లీ, నేను వెంకట్రామున్ని, నేనిక్కడ వరదలో చిక్కుకుని పోయాను, తిండిలేక మాడిపోతున్నాను' అనే కేక దూరం నుండి వినిపించింది. జోగన్న 'అన్నం మిగిలిందా?' అన్నాడు. 'అన్నం మిగిలింది' అన్నదా తల్లి. జోగన్న అన్నంతపేలా నిండా పెరుగన్నం, ఊరగాయ, రెండు అరటిపళ్ళు నెత్తిన పెట్టుకొని ఈదుకొంటూ వెళ్ళి వెంకట్రామునికి అందించారు. 'అయ్యా! మీరు ధర్మ ప్రభువులు, నా చర్మం ఒలిచి దానితో చెప్పులు కుట్టించి తమకు ఇచ్చినా మీ రుణం తీర్చుకోలేను' అని కన్నీళ్ళు కార్చాడు. సీతమ్మ అన్నదానానికే పరిమితం కాలేదు. బీదల పెళ్ళిళ్ళకు సహాయం అందించింది. మంచినీటి వసతిలేని గ్రామాలలో బావులు తవ్వించింది. డొక్కా సీతమ్మ పేరు, రాష్ట్రంలోని ఆంగ్ల ఉద్యోగులు ద్వారా ఇంగ్లండు రాణికి తెలిసింది. రాణి ప్రశంసా పత్రంతో పాటు 1903 జనవరి ఒకటో తేదీన లండన్‌లో జరగనున్న రాణి పట్టాభిషేకోత్సవానికి సీతమ్మకు ఆహ్వాన పత్రికను పంపారు. ఉత్సవానికి రాలేని అశక్తురాలని ఆమె తెలిపింది. అందువలన కలెక్టరు ఆమె ఫోటో తీసి పంపారు. రాణిగారు సీతమ్మ పటాన్ని ఆవిష్కరించారు. సీతమ్మ పటాన్ని కాశీక్షేత్రంలోని అన్నపూర్ణాలయంలో ఆవిష్కరించారు. ఆమె జ్ఞాపకార్థం సికింద్రాబాదు కంటోన్మెంటులో ఆంగ్ల ప్రభుత్వం స్టేడియాన్ని నిర్మించింది. ఆ స్టేడియం ఈనాటికీ 'డొక్కా స్టేడియం'గా పిలువబడుతుంది. జీవితాంతం అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మ 'మానవ జీవితం అనిశ్చితం– మోక్షం శాశ్వతం' అని చెప్పారు. 1841 లో జన్మించిన ఈమె 1909 లో పరమపదించారు. డొక్కా సీతమ్మ లేకున్నా ఆమె కీర్తి మాత్రం నేటికీ శాశ్వతంగా నిలిచివుంది.

### మహామహిమాన్విత – అనీబీసెంట్

భారతదేశంలో జన్మించకపోయినా మన దేశాన్ని తన మాతృదేశం కన్నా మిన్నగా, ఈ దేశ ప్రజలను తన సోదరులుగా, ఆత్మీయులుగా భావించి వారి ఆర్థిక అభివృద్ధికి, రాజకీయ స్వాతంత్ర్యానికి, ఆధ్యాత్మిక విజ్ఞాన వికాసాలకు తన సర్వస్వం ధారవోసి దాదాపు మూడు దశాబ్దాలు నిర్విరామంగా పాటుపడి ఈ మట్టిలో మట్టియై కలిసిపోయిన మహామహిమాన్విత, దివ్యజీవని డాక్టర్ అనీబీసెంట్.

శుద్ధరోమన్ క్యాథలిక్ ఐరిష్ కుటుంబానికి చెందిన విలియం ఉడ్, ఎమిలి దంపతులకు అనీఉడ్ 1847 అక్టోబర్ 1న లండన్ నగరంలో జన్మించింది. అనీకి 5 సంవత్సరాలు పూర్తికాక ముందే తండ్రి విలియం ఉడ్ మరణించాడు. అనీ జీవితానికి తగిలిన మొదటి దెబ్బ ఇది. పేదరికంలో బాధపడుతున్న తల్లి తన కుమారుని విద్యపై దృష్టిపెట్టి, అనీఉడ్ చదువుపై శ్రద్ధ చూపలేక కుమారి మారియత్‌కు అప్పగించింది.

అనీఉడ్‌కు 20 సంవత్సరాలు వయస్సున 1866లో క్లాపుహాం చర్చిలో డీన్‌గా ఉన్న ఫ్రాంక్ బీసెంట్‌తో వివాహం జరిగింది. నాటి నుండి ఆమె పేరు 'అనీబీసెంట్' గా మారింది. స్త్రీల అభ్యున్నతికి, స్వాతంత్ర్యానికి,



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

దీనజనోద్ధరణకు కృషిచేయాలనే సంకల్పం గల ఆనీబీసెంట్ ఆలోచనలకు, అభిరుచులకు ఆమె భర్త ఆలోచనలకు పొంతన కుదరలేదు. దీంతో 1873లో వారిరువురు విడాకులు తీసుకున్నారు. ఆనీ భర్త ఆమెకిచ్చు స్వల్పభృతి జీవనం గడపడానికి చాలక పోవడంతో జీవనభృతి కోసం పత్రికలకు వ్యాసాలు రాసేది. క్రమంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యలకు సంబంధించి వ్యాసాలు రాసి ప్రకటించి పలువురి ప్రశంసలను పొందింది.



తన స్వదేశమైన ఐర్లాండులో రైతులు వ్యవసాయ కూలీలను దారుణంగా అణగదొక్కడం, బ్రిటీషు సామ్రాజ్యవాదులు ఈజిప్టు దేశంపై చేపడుతున్న అవినీతి, అక్రమాలను, ఘోరాలను నిరసించి ఒక గ్రంథాన్ని రాసి ప్రచురించారు. దీంతో ఆనీబీసెంట్ పేరు ప్రతిష్ఠలు తారాస్థాయికి చేరుకున్నాయి. 1885 లో సామ్యవాద రాజకీయంలో పరిచయం ఏర్పడి ఫేబియన్ సొసైటీలో సభ్యురాలిగా చేరింది. ఇక్కడ జార్జిబెర్నార్డ్‌షా, సిడ్నీవెబ్, గ్రాహంవాల్సు వంటి మేధావులతో పరిచయం ఏర్పడింది. ఆ తరువాత చాలా సందర్భాల్లో వ్యవసాయ కూలీల తరపున, మహిళల తరపున, బాల కార్మికుల వైపు నిలబడి వారి న్యాయమైన కోరికలను, హక్కులను సాధించడానికి కంకణం కట్టుకొని పనిచేసి భారీ విజయాలను సాధించింది. దీంతో ఆనీ పేరు ప్రతిష్ఠలు ఇంగ్లాండ్ దేశంలోనే కాక ఐరోపా ఖండం మొత్తం వ్యాపించింది.

దివ్యజ్ఞాన సమాజ వ్యవస్థాపకురాలు, ప్రముఖ రచయిత్రి హెలెనా పెట్రోవ్నా బ్లావటీ స్కీ వద్ద శిష్యురాలిగా చేరి ఆ సంస్థ ఆంతరంగిక కార్యదర్శిగా నియమితురాలైంది. 1891న బ్లావటీ స్కీ మరణించడంతో 1892లో ఆనీబీసెంట్ దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టి బ్లావటీ స్కీ వలె ఆ సమాజ అభివృద్ధికి కృషి చేసింది. అంతేకాక 'త్వరలో భారతదేశాన్ని సందర్శించి అచ్చటి సంఘ సభ్యులను ఉత్తేజపరచి, సంఘ కార్యకలాపాలను ప్రజలలో విరివిగా ప్రచారమయ్యేట్లు తోడ్పడగలనని' వాగ్దానం చేసింది.

ఆ తర్వాత ఆనీబీసెంట్ దివ్యజ్ఞాన సమాజ ఉపాధ్యక్షుడైన డబ్లు.యు.ఓ.జడ్జితో కలిసి వెళ్ళి చికాగోలో 1893లో జరిగిన ప్రపంచ మహాసభలలో పాల్గొని తన మహోపన్యాసాలతో సభికులను ఉత్తేజపరిచింది. భారతదేశంలో తన పూర్వ వాగ్దానాన్ని అనుసరించి కొన్ని ఉపన్యాసాలు ఇవ్వడానికి 1893 నవంబర్ 16న మొట్టమొదటి సారిగా భారతదేశంలో కాలుమోపి, టూటికూరిన్, బెంగుళూరు, బెజవాడ మొదలైన ప్రదేశాలలో ఉపన్యసించింది.

ఆనీబీసెంట్ ప్రప్రథమంగా అఖిల భారత స్థాయిలో మహిళా సభలు నిర్వహించడానికి ప్రోత్సహించడమేగాక దానికి అధ్యక్షురాలుగా కూడా వ్యవహరించింది. ఆ సంస్థ కార్యక్రమాలు భారతదేశంలో వ్యాపించడానికి ప్రయత్నించింది. స్త్రీలకు విద్యతో పాటు రాజకీయ, సాంఘిక, ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో తగిన స్థానాన్ని పొందడానికి ప్రయత్నించింది. దేశ స్వాతంత్ర్యం కోసం పురుషులతో పాటు కలిసిమెలిసి పోరాడటానికి శక్తి సామర్థ్యాలు, ధైర్యస్థైర్యాలు సమకూరే విధంగా ప్రోత్సహించి వారిలో నూతన ఉత్తేజాన్ని కలిగించింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

1901 నుండి 1907 వరకు అనీబీసెంట్ కాశీ నగరంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జాతీయ స్థాయిలో విద్యాబోధన చేయడానికి ఒక కేంద్ర హిందూ కళాశాలను స్థాపించింది. ఆ తరువాత ఆ కళాశాలనే విశ్వవిద్యాలయంగా మార్చటానికి ఆమె తీవ్ర కృషి చేసి విఫలమైంది. దీంతో పండిత మదనమోహన మాళవ్యాకు ఆ బాధ్యతను అప్పగించింది. ఆ మహానీయుని కృషి ఫలితంగా అది 'బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం'గా భారతదేశంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ఒకటిగా రూపుదిద్దుకుంది.

బీసెంట్ దివ్యజ్ఞాన సమాజానికి చెందిన వ్యక్తియైనా, తాను నివసించు 'శాంతికుంజా' ఆశ్రమంలో గల ఒక శిథిల హిందూదేవాలయాన్ని పునర్నిర్మాణం చేయించిన విశాల హృదయ సంపన్నురాలు. 1931–32లో లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాలు సఫలం కాకపోవడంతో ఆమె నిరాశకు గురైంది. 1933 సెప్టెంబర్ 20వ తేది సాయంత్రం 4 గంటలకు తన తుది శ్వాస విడిచింది. అడయారు నది ఒడ్డున ఆమె భౌతికకాయానికి దహన సంస్కారాలు జరిపి ఆ చితాభస్మంపై ఒక సమాధిని నిర్మించారు. నేటికీ యాత్రికులు నిత్యం ఆమె సమాధిని దర్శించి పునీతులవుతున్నారు.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| నిరంతరం | = | ఎల్లప్పుడు | మార్గం | = | దారి |
| అభ్యున్నతికి | = | ఎదుగుదలకి | ప్రశంస | = | పొగడడం |
| కృషి | = | పట్టుదల | వితరణ గుణం | = | దాన గుణం |
| అన్నంతపేలా | = | భోజన కంచం | | | |

### సమాసాలు

1. పుణ్యచరిత – పుణ్యమైన చరిత కలవారు – బహువ్రీహి సమాసం
2. స్త్రీల అభ్యున్నతి – స్త్రీల యొక్క అభ్యున్నతి – షష్ఠీ తత్పురుష సమాసం
3. స్వల్పభృతి – స్వల్పమైన భృతి – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
4. శక్తి సామర్థ్యాలు – శక్తియును, సామర్థ్యమును – ద్వంద్వ సమాసం
5. దివ్యజ్ఞానం – దివ్యమైన జ్ఞానం – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

### ప్రకృతి – వికృతి

1. దేశం – దేసం
2. ధర్మం – దమ్మం
3. గుణం – గొనం



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## సంధులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. నిరతాన్నదానం | = | నిరత | + | అన్నదానం | – | సవర్ణదీర్ఘ సంధి |
| 2. చరిత్రకెక్కిన | = | చరిత్రకు | + | ఎక్కిన | – | ఉకార సంధి |
| 3. ఆతిథ్యమిచ్చి | = | ఆతిథ్యము | + | ఇచ్చి | – | ఉకార సంధి |
| 4. జ్ఞాపకార్థం | = | జ్ఞాపక | + | అర్థం | – | సవర్ణదీర్ఘసంధి |
| 5. జనోద్ధరణ | = | జన | + | ఉద్ధరణ | – | గుణసంధి |
| 6. నూతనోత్తేజం | = | నూతన | + | ఉత్తేజం | – | గుణసంధి |

## పర్యాయపదాలు

1. ఆశ్రమం – పర్ణశాల, మఠం, మునిపల్లె
2. శక్తి – బలిమి, సామర్థ్యం, పార్వతి
3. సమాధి – మనోలయ, ధ్యానం, బంధనం

## నానార్థాలు

1. ధాత – బ్రహ్మ, రక్షించువాడు, ఒక సంవత్సరం
2. గుణం – స్వభావం, విద్య, దయ
3. మోక్షం – కైవల్యం, విడుపు, మొక్కపు చెట్టు

## ప్రశ్నలు

1. అన్నపూర్ణగా పేరుగాంచిన దాత ఎవరు?
2. డొక్కా సీతమ్మగారి దానశీలాన్ని గురించి రాయండి?
3. డొక్కా సీతమ్మను లండన్ నగరానికి ఎవరు ఆహ్వానించారు?
4. సీతమ్మగారి పటాన్ని ఎవరు ఎచ్చట ఆవిష్కరించారు?
5. అనీబీసెంట్ బాల్యాన్ని తెలపండి?
6. అనీబీసెంట్ వివాహ జీవితాన్ని గురించి రాయండి?
7. అనీబీసెంట్ చేసిన సంఘసేవ గురించి రాయండి?
8. అనీబీసెంట్ దివ్యజ్ఞాన సమాజానికి అధ్యక్షురాలైన విధానాన్ని తెలపండి?

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## విద్యార్థులకు సూచన

1. విద్యార్థులు సేవాతత్పరతను, దాన గుణాన్ని అలవరచుకోవాలి.

## ఉపాధ్యాయులకు సూచన

1. డొక్కా సీతమ్మ, అనీబీసెంట్ వంటి దాతలను, సంఘసేవకులను విద్యార్థులకు తెలపండి.

**కింది గద్యాన్ని చదవండి. కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబును ఎన్నుకొని కుండలీకరణంలో గుర్తించండి.**

స్త్రీని మాతృదేవతగా భావించి, ఆరాధించే వారు భారతీయులు. 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' అన్నది ఆర్యోక్తి. భారతీయ సంస్కృతీసంప్రదాయలను ఒక తరం నుండి మరో తరానికి వారసత్వంగా అందిస్తూ ఉంటారు మహిళలు. సభ్యత, సంస్కారాల రూపంలో జాతి జీవన శక్తిని మరింత వేళ్ళూనుకునేటట్లు చేసింది భారతీయ మహిళలే. ఇటు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, అటు సమాజ ఉన్నతికై పరిశ్రమిస్తూ తమవంతు పాత్రను పరిపూర్ణం చేసుకుంటూ, అవసరమైనప్పుడు సంస్కృతి రక్షణకై పూనుకుంటారు. అవసరమైతే మహిళలు మాతృభూమి రక్షణ కోసం ప్రాణత్యాగాలు చేస్తుంటారు.

1) స్త్రీలను భారతీయులు ఏ విధంగా పూజిస్తారు? ( )
   అ) మాతృదేవతగా ఆ) పితృదేవతగా ఇ) అతిథిదేవతగా

2) మహిళలు ఒక తరం నుండి మరో తరానికి దేనిని అందిస్తూ ఉంటారు? ( )
   అ) భారతీయ ఆర్థిక వ్యవస్థ ఆ) భారతీయ సంస్కృతి ఇ) భారతీయ ఆచార వ్యవహారాలు

3) జాతి జీవన శక్తి దేని వలన వేళ్ళూనుకొని ఉంటుంది? ( )
   అ) సభ్యత, సంస్కారాలు ఆ) కుళ్ళు కుతంత్రాలు ఇ) ఎత్తుకు పై ఎత్తులు

4) వేటి ఉన్నతికై స్త్రీలు పరిశ్రమిస్తారు? ( )
   అ) సిరిసంపదలు ఆ) కుటుంబం-సమాజం ఇ) తమకోసం తాము

5) దేనికోసం స్త్రీలు ప్రాణత్యాగం చేస్తారు? ( )
   అ) సంపదలకు ఆ) ఆచారాలకు ఇ) మాతృభూమి రక్షణకు



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

విభాగం 10

గేయం

# 10.3 మాణిక్యవీణ

– విద్వాన్ విశ్వం

## అభ్యసన లక్ష్యాలు

- మానవ జీవితంలో కళలకున్న ప్రాధాన్యాన్ని తెలుసుకోవడం.
- 'శాస్త్రసాంకేతిక అభివృద్ధి' – సామాజిక అసమానతలను తొలగిస్తుందని తెలుసుకోవడం.

## కవి పరిచయం



'ఇంత మంచి పెన్నతల్లి
 ఎందుకిట్లు మారెనో?
ఇంత మంది కన్నతల్లి
 ఎందుకెండిపోయెనో?' అని ఆవేదనతో

పెన్నేటి పాటను సృజించిన మానవీయ కవి విద్వాన్ విశ్వం. సాహితీవేత్తగా, రాజకీయ నాయకునిగా, పత్రికా సంపాదకునిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా దర్శనమిచ్చిన విశ్వం అసలు పేరు మీసరగండ విశ్వరూపాచారి. అనంతపురం జిల్లా, తరిమెల గ్రామంలో లక్ష్మమ్మ, రామయ్య దంపతులకు జన్మించిన విశ్వం సంస్కృతాంధ్రాంగ్ల భాషల్లో పండితులు. మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేస్తూనే సంస్కృత భాషలోని పలు గ్రంథాల్ని తెలుగులోకి అనువదించారు. పత్రికా సంపాదకునిగా అవి–ఇవి, తెలుపు–నలుపు, మాణిక్యవీణ వంటి శీర్షికల కింద భాష, సాహిత్యం, సమాజం, నైతిక విలువలు తదితర అంశాలపై సంపాదకీయాలను రచించారు. ప్రేమించాను అనే నవల, ఒకనాడు, పెన్నేటిపాట అనేవి విద్వాన్ విశ్వం రచనలు. తన సాహిత్య సేవకు కళాప్రపూర్ణ బిరుదు, డి.లిట్. పట్టాలనందుకున్నారు. ఆంధ్రప్రభ వారపత్రికలో విశ్వం 'మాణిక్యవీణ' శీర్షికన వ్యాసాలు, కవితలు ప్రచురించారు. మాణిక్యవీణలో స్వీకరించని అంశం అంటూ ఏదీ లేదని చెప్పవచ్చు.

ప్రస్తుత పాఠ్యభాగం '**విద్వాన్ విశ్వం**' రచనా సంపుటిలోనిది.

### పాఠ్యభాగ నేపథ్యం

మానవ జీవన ప్రస్థానంలో కళ, కవిత్వం పెనవేసుకున్నాయని, మనిషి నిరంతర జ్ఞానాన్వేషని ఈ కవిత తెలుపుతుంది. మాణిక్యవీణను మీటి, మానవీయ రాగాల్ని పలికించిన ఈ కవిత చారిత్రక ఘట్టాల్ని తరచి చూపి మనిషి శాశ్వతత్వాన్ని తెలుపుతుంది. సాంకేతిక రంగంలోని అభివృద్ధిని మాత్రమే అభివృద్ధి అనుకుంటూ కళలను, సాహిత్యాన్ని ఉపేక్షిస్తుంది నేటి తరం. మానవ జీవితంతో ముడివేసుకున్న కళలు, సాహిత్యం అనాదిగా సంక్రమించిన ఆస్తి అని తెలుపుతూ విజ్ఞాన మార్గంలో ప్రయాణించి సంస్కృతిని గౌరవిస్తేనే మనిషి శాశ్వతుడవుతాడని తెలుపుతూ మానవ పరిణామంలోని సౌందర్యాన్ని, కృషిని, సాధన సంపత్తిని, తాత్త్వికతను విద్వాన్ విశ్వం ఎంత హృద్యంగా చెప్పారో తెలుసుకుందాం.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

మంత్రాలతో చింతకాయలు
రాలనప్పుడు పద్య
సంత్రాసంతో చింతలు
పారిపోతాయా?

యంత్రాలతో జబ్బులు
నయం కానప్పుడు
తంత్రాలతో సమాజరుగ్మతలు
దారికి వస్తాయా?

అంటే అనవచ్చు
ఔనని కొందఱతో
అనిపించనూ వచ్చు

పొట్టలోని పుట్టకురుపుతో సంఘం
కట్టెదుట కళవళపడి పోతుంటే
నిట్టనిలువున రోదసిలోనికి
కట్టలు కట్టుకొని దూసుకొనిపోయి
కట్టుకొని పోయేదేమిటని

అంటే అననూవచ్చు
ఔనని కొందఱతో
అనిపించనూ వచ్చు.

మనిషి కనువిచ్చినప్పుడే
వాని అందచందాలు చవిగొన్నాడు.

ఆనాడే ప్రకృతిని
ఆధీనం చేసుకోవడానికీ
అందలి రంగులనూ రవళినీ
అనుకరించడానికీ కూడా ఆయత్తమయినాడు

గుహలలో నివసించేవాడే
గోడలపై గుర్రాలూ, జింకలూ గీసుకున్నాడు ....





Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కాడు వీడనప్పుడే
మోడులు చివురించేలా
పాడడం ఆరంభించినాడు
గులకఱాల ములుకు మీదే
గొబ్బున కాలికి గజ్జె కట్టినాడు

దిక్కులు పిక్కటిల్లేలా
ఘీంకరించుటే కాదు
మొక్కలు నిక్కి చూచేలా
చక్కని నొక్కులతో
చిక్కని పదాలు పాడుకొన్నాడు.

చక్రం కనుక్కున్న రోజెంత
చరిత్రలో ప్రముఖ దినమో
చరచరా నాలుగు గీతలతో ఓ ఆకారం
విరచించిన రోజు అంతే ప్రముఖం
నిప్పును కనుక్కున్న నాడెంత శుభదినమో

తప్పటడుగులు మాని
తాండవం చేసిన నాడు అంతే శుభదినం.

కిలకిలలు మాని కలభాషలు నేర్చుకున్న రోజు
అలతి మాటలతో పదాలల్లుకున్న రోజు
కలమ ధాన్యం పండించుకున్న రోజు
కళలను పండించుకున్న రోజు
అన్నీ గొప్ప రోజులే
మానవ చరిత్రలో
అన్నీ అసాధారణ పర్వదినాలే
అలా అలా కలగలపి
పెనవేసుకొని
కళలూ కవితలూ
విజ్ఞానం ప్రజ్ఞానం
తళతళలతో తన్ను నడిపింపగా

మిన్నులు పడ్డ చోటునుండి
తిన్నగా ఎదిగి మిన్నందుకుంటున్న

**ఆలోచించండి - చెప్పండి**

- మానవుడు గుహలలో నివసించేటప్పుడు ఏమి గీసుకున్నాడు?
- జీవన ప్రస్థానంలో మానవున్ని వదలనివి ఏవి?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చిన్నవాడు మానవుడు
చిరంజీవి మానవుడు
చిరంతనుడు మానవుడు
అనాదిగా నడుస్తున్న ఈ
మహాప్రస్థానంలో
అతగానిని వదలని
జతలు కళా కవితా
జ్ఞానం, విజ్ఞానం
వానితో నడిచేవీ
వానిని నడిపించేవీ అవే
అవే కళా కవితా
జ్ఞానం విజ్ఞానం
ప్రజ్ఞానం.

**ఆలోచించండి - చెప్పండి**

- సామాజిక సమస్యలు ఏ విధంగా పరిష్కారమౌతాయి?
- ప్రాచీన/ ఆదిమానవుడు దేనిని పాఠశాలగా భావించి పాఠాలు నేర్చుకున్నాడు?

## భావాలు

మంత్రాలతో చింతకాయలు రాలనట్టే, పద్యం ధాటికి చింతలు దూరం కావు. యంత్రాలతో జబ్బులు నయంకానట్టే మాయమాటలతో సామాజిక సమస్యలు తొలగిపోవు. ఈ మాటను కొందరు ఆమోదిస్తారు. కొందరు ఆమోదించినట్టు నటిస్తారు. వాస్తవమైన కార్యాచరణ, నిబద్ధత, అంకిత భావంతోనే సామాజిక సమస్యలు పరిష్కారమౌతాయి.

ఒక వైపు కడుపులోని భయంకరమైన రణంలా, సామాజిక అసమానతలనే రోగాలు, కళ్ళ ముందు కనిపిస్తూ కలవరపెడుతున్నాయి. మరో వైపు అంతరిక్ష ప్రయాణాల్లో అభివృద్ధిని సాధించడం వల్ల ఒరిగిందేమని కొందరనవచ్చు. ఇంకొందరితో ఒప్పించనూవచ్చు. శాస్త్ర సాంకేతిక ప్రగతితో సమానంగా సామాజిక జీవన శైలి ఎదగడం లేదని, సగటు జీవి జీవనం ఇంకా పాతాళంలోనే ఉందని కవి భావన.

మనిషి కళ్ళు తెరవగానే తనచుట్టూ ఉన్న ప్రకృతి అందాల్ని చూసి పరవశించాడు. అప్పటి నుండి ప్రకృతిని తన కనుసన్నల్లో ఉంచే ప్రయత్నం చేశాడు. ప్రకృతిలోని అన్ని రంగుల్నీ, రకరకాల ధ్వనుల్నీ అనుకరించే ప్రయత్నం చేశాడు. పూర్తిగా ప్రకృతితో తాదాత్మ్యం చెందాడు. గుహల్లో జీవించిన ఆదిమానవుడే గుర్రాల్నీ, జింకల్నీ గీస్తూ చిత్రలేఖన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకున్నాడు.

ఆటవిక జీవనదశలోనే తన గానమాధుర్యంతో ఎండిన మోడుల్ని చిగురింప చేశాడు. పాటకు అనుగుణంగా కఠినమైన రాతి నేలపై కాలికి గజ్జె కట్టి చిందులేశాడు. స్వరాల సుకుమారంతో హత్తుకునే పాటలు పాడాడు. మనిషి కళ్ళు తెరిచిన నాటి నుండి ప్రకృతిని ఆరాధించడం నేర్చుకున్నాడు. ప్రకృతిని చూసి తనను తాను మైమరచి పాటలు పాడుతూ, నాట్యంచేస్తూ ఆనందడోలికల్లో తేలిపోయాడు. కళలను జీవితంలో అంతర్భాగం చేసుకున్నాడు. ప్రాక్తన మానవుడు ప్రకృతి ఒడిని పాఠశాలగా చేసుకుని కళాభిరుచిని పెంపొందించుకున్నాడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

చక్రాన్ని కనుగొన్న రోజు చరిత్రలో ఎంత ప్రముఖమైందో, చకచకా నాలుగు గీతలతో లిపిని కనుగొన్న రోజు అంతకంటే విశేషమైంది. చక్రం మానవ చలనానికి దోహదపడితే, లిపి భావ సంచలనానికి వేదికై సృజనాత్మక ప్రపంచంలోకి దారి చూపింది. నిప్పును కనుగొన్న రోజెంత గొప్పదో తప్పటడుగుల చిందుల నుండి ఉన్నత నృత్యాలు చేసిన రోజూ అంతే గొప్పది. రాతియుగపు చీకటిని చీల్చుకుంటూ నవీన విజ్ఞానపు వెలుతురులోకి ప్రవేశించిన గొప్ప రోజులుగా వాటిని కవి భావించారు.

అరుపుల నుండి అర్థవంతమైన మాటలు నేర్చినరోజు, ఆ మాటలతో జానపద పాటలను అల్లిన రోజు, సారవంతమైన భూమి నుండి భుక్తిని పండించుకున్న రోజు, మానసికోల్లాసం కలిగించే కళావిష్కరణ జరిగిన రోజు.... ఇలా ఒకటేమిటి, అన్నీ గొప్ప రోజులే! మానవ జీవన పరిణామ చరిత్రలో నిలిచిన అసాధారణ సంఘటనలు జరిగిన ప్రతిదినమూ శుభదినమే! ఇలా కవితలూ, కళలూ, విజ్ఞానం, ప్రజ్ఞానం కలగలిసిపోయి మానవ జీవితంతో పెనవేసుకొన్నాయి. ఆదిమ దశ నుండి, ఆధునిక దశ వరకూ మనిషి చేసిన ప్రయాణంలో ప్రతి అంశమూ ఎంత అపురూపమైందో గదా! అని కవి ఆశ్చర్యపడ్డాడు. మన జీవితంతో ముడి వేసుకున్న కళల, శాస్త్రాల గొప్పదనాన్ని స్మరించుకున్నాడు.

కళలు, విజ్ఞాన కాంతులతో జీవన ప్రయాణంలో నేల నుండి నింగికెగిరిన మానవుడే శాశ్వతుడయ్యాడు. అనంతమైన కాలం దారిలో అలుపెరగక సాగుతున్న జీవన ప్రస్థానంలో మానవున్ని వదలనివి కళలు, కవితలు, జ్ఞానవిజ్ఞానాలు. తన జీవన యానంలో ఎదురయ్యే అలసటను, యాంత్రికతను దూరం చేయడానికి కళల్ని, కవితల్ని ఆలంబనగా చేసుకున్నాడు. విజ్ఞాన మార్గంలో ప్రయాణించాడు. వీటితోనే నడిచాడు. వీటితో నడిపించాడు కూడా. మనిషి కాలగర్భంలో కలిసినా అతని మేధలోంచి ఆవిష్కృతమైన కళ, కవిత్వం, విజ్ఞానం సకల మానవాళికీ దిశానిర్దేశం చేస్తాయి. మానవున్ని శాశ్వతున్ని చేస్తున్నాయి.

## అభ్యాస వేదిక

### అర్థాలు

| | | |
|---|---|---|
| మిన్ను | = | ఆకాశం |
| చింత | = | బాధ |
| కట్టెదుట | = | కనుల ముందు |
| రుగ్మత | = | రోగం |
| ప్రాక్తన | = | ప్రాచీన |

### సంధులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | మానసికోల్లాసం | = | మానసిక | + | ఉల్లాసం | – | గుణసంధి |
| 2. | కట్టెదుట | = | కడు | + | ఎదుట | – | ద్విరుక్త టకార సంధి |
| 3. | వర్ణణాత్మకం | = | వర్ణణ | + | ఆత్మకం | – | సవర్ణదీర్ఘ సంధి |
| 4. | పుట్టినదని | = | పుట్టినది | + | అని | – | ఇకార సంధి |



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## సమాసాలు

1. ప్రముఖదినం - ప్రముఖమైన దినం - విశేషణ పూర్వపదకర్మధారయ సమాసం
2. మానవ చరిత్ర - మానవుల యొక్క చరిత్ర - షష్ఠీ తత్పురుష సమాసం
3. నాలుగు గీతలు - నాలుగు అను సంఖ్యగల గీతలు - ద్విగు సమాసం
4. కవితాశైలి - కవిత్వము నందలి శైలి - సప్తమీ తత్పురుష సమాసం

## ప్రకృతి - వికృతి

1. యంత్రం - జంత్రం
2. క్షేమం - సేమం
3. గుణం - గొనం
4. కవిత - కైత

## పర్యాయ పదాలు

1. ఆహారం - ఓగిరం, అన్నం, భోజనం
2. కష్టాలు - ఆపదలు, విపత్తులు, ఇక్కట్లు
3. కన్నులు - నేత్రాలు, అక్షులు, లోచనాలు

## నానార్థాలు

1. ఆకాశం - గగనం, శూన్యం, దుర్లభం
2. తంత్రం - హేతువు, ప్రధానం, మార్గం
3. కళ - చదువు, అవ్యక్తమధుర ధ్వని, చంద్రునిలో పదహారోవంతు

## ప్రశ్నలు

1. సామాజిక సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?
2. మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే అనడంలో కవి ఆంతర్యం ఏమై ఉంటుంది?
3. చీకటిని చీల్చుకుంటూ నవీన విజ్ఞానపు వెలుతురులోకి ప్రవేశించిన గొప్ప రోజులుగా కవి వేటిని భావించారు?
4. కవి దేని గురించి ఆశ్చర్యపడ్డారు?
5. మానవున్ని శాశ్వతంగా నిల్పేవి ఏవి?



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

## విద్యార్థులకు సూచన

1. మాణిక్యవీణ కవితను భావయుక్తంగా చదవండి. దీని భావాన్ని సొంత మాటల్లో చెప్పండి.

## ఉపాధ్యాయులకు సూచన

1. విద్వాన్ విశ్వం గారి పెన్నేటిపాట మొదలైన ఇతర కవితలను పరిచయం చేయండి.
2. మానవ జీవితంలో కలిగిన మార్పులను, అభివృద్ధిని గూర్చి పిల్లలకు తెలియజేయండి.

## ప్రణాళికా పని

**కింది పట్టిక ఆధారంగా సదాచారం ఏదో, దురాచారం ఏదో గుర్తించి కారణం రాయండి.**

| క్ర. సం. | అంశం | సదాచారం | దురాచారం | కారణం |
|---|---|---|---|---|
| 1 | బాల్య వివాహాలు చేయడం | | ✓ | పసిపిల్లల జీవితం సర్వనాశనం అవుతుంది. |
| 2 | పెద్దలను గౌరవించడం | | | |
| 3 | వరకట్నం తీసుకోవడం/ఇవ్వడం | | | |
| 4 | తల్లిదండ్రులకు సేవచేయడం | | | |
| 5 | వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్చడం | | | |
| 6 | స్త్రీ విద్యను ప్రోత్సహించడం | | | |
| 7 | పసిపిల్లలను పనుల్లో పెట్టడం | | | |
| 8 | గురువులను గౌరవించడం | | | |
| 9 | చిన్నపిల్లలను వసతి గృహాల్లో ఉంచి చదివించడం | | | |
| 10 | తోటివారిని సమానంగా చూడడం. | | | |

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

ఉపవాచకం

విభాగం 10

# 10.4 తరగని చెట్టు

పొదుపుగా ఖర్చు పెడుతూ కష్టపడి సంపాదించే డబ్బు దానికదే రెట్టింపు అవుతుంది. విలాసాలకు పోయి ధనం ఖర్చు చేస్తే బికారులు కావడం తథ్యం. ఈ కథలో 'హాయాంగ్' పొదుపు పాటించక ఖర్చు చేసి బీదవాడవుతాడు. అతని మిత్రుడు 'గ్యాన్‌హాంగ్' గుణపాఠం నేర్పుతాడు. హాయాంగ్ సిగ్గుపడి తన ప్రవర్తన మార్చుకుంటాడు. కష్టపడి పనిచేసి, డబ్బు సంపాదించాలని నిర్ణయం తీసుకుంటాడు.



పూర్వం చైనా దక్షిణ సముద్రతీరమైన 'స్వతేవు' ఓడరేవు దగ్గర 'గ్యాన్‌హాంగ్', 'హాయాంగ్' అనే ఇద్దరు చైనా వర్తకులు ఇరుగుపొరుగున ఉండేవారు. ఇద్దరూ చిన్న నాటి నుండి ప్రాణ స్నేహితులు. వారు 'స్వతేవు' ఓడరేవు దగ్గర చిన్న చిన్న వస్తువులను అమ్మి జీవనం గడుపుకొనేవారు.

ఒక రోజు భయంకరమైన పెనుగాలి, తుఫాను వచ్చి ఆ ఓడరేవును పూర్తిగా ధ్వంసం చేసింది. ఆ తుఫాను వల్ల ఓడరేవు చుట్టుపక్కల ఉన్న ఇళ్ళు కూలిపోయాయి. గ్యాన్‌హాంగ్, హాయాంగ్‌లు కూడా చాలా నష్టపడ్డారు. వాళ్ళ వ్యాపారం కూడా దెబ్బతింది. అయినా వాళ్ళు నిరాశ చెందలేదు. థాయిలాండ్ వెళ్ళి వ్యాపారం చేయాలని వారం రోజులు చాలా కష్టపడి దారి ఖర్చులకు సరిపడ కొంత డబ్బు సంపాదించారు.

ఒక రోజు వాళ్ళు థాయిలాండ్‌కు ప్రయాణమయ్యారు. వాళ్ళ దగ్గర కొంచెం డబ్బు, వేసుకొన్న దుస్తులు తప్ప ఇంకేమి లేవు. కొద్ది రోజులు ఓడలో ప్రయాణించి థాయిలాండ్‌కు చేరుకున్నారు. అక్కడి నుండి 'మేనమ్' నది ద్వారా థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ నగరాన్ని చేరుకున్నారు. వాళ్ళిద్దరూ అక్కడే వ్యాపారం ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

వాళ్ళిద్దరూ కలసి ఒకచోట వ్యాపారం చేయకూడదనీ, ఒకరు బ్యాంకాక్ ఉత్తర దిశకూ, మరొకరు దక్షిణ దిశకూ వెళ్ళాలని అనుకున్నారు. తమ వీలును బట్టి వివిధ వస్తువులతో వ్యాపారం చేయాలనీ, తక్కువ డబ్బు ఖర్చు పెట్టాలనీ, వ్యాపారంలో అన్ని మెళకువలూ ప్రదర్శించి యాభై చాంగ్‌లు సంపాదించిన తరువాతనే తిరిగి వారు ఒకరినొకరు కలుసుకోవాలని ఒప్పందం చేసుకొన్నారు.

'తాము యాభై చాంగ్‌లు సంపాదించే వరకూ సాధారణ జీవితం గడపాలనీ, కష్టపడి పని చేయాలని, బియ్యం, ఊరగాయ, ఉప్పు, సముద్రపు చేపలు తినాలనీ, పంది, బాతు, కోడి మాంసం వంటి ఖరీదైన వస్తువులు తినకూడదని' వాళ్ళిద్దరూ వాగ్దానాలు చేసుకొని తమతమ దిశలకు వ్యాపారం నిమిత్తం వెళ్ళిపోయారు.

గ్యాన్‌హాంగ్ తమ ఒప్పందాన్ని అక్షరాలా పాటిస్తూ పనిచేయసాగాడు. మామూలు ఆహారం తిని జీవించసాగాడు. ఎప్పుడూ రుచికరమైన వస్తువులను కన్నెత్తి కూడా చూడలేదు. తన వ్యాపార విషయంలో నమ్మకంగా కలుపుగోలుగా ఉండేవాడు. అతని సాధారణ జీవితాన్ని, సుగుణాలను చూసి అక్కడి ప్రజలు బాగా ఆకర్షితులైయ్యారు.

వ్యాపారం బాగా కొనసాగింది. ఆ ప్రాంతంలో అతను మంచి పేరూ, పేరుతో బాటు డబ్బు కూడా బాగా సంపాదించాడు. ప్రణాళిక ప్రకారం త్వరలోనే యాభై చాంగ్‌లు సంపాదించాడు. అయినప్పటికీ అతను సాధారణ జీవితమే గడిపేవాడు. అతను నూరు చాంగ్‌లు సంపాదించిన తరువాత, తన వ్యాపారానికి ఇంకేమి ఆటంకం లేదని తన సంపాదనతో తృప్తిపడి, మంచి ఇల్లు కట్టించాడు. పెళ్ళి కూడా చేసుకున్నాడు. తర్వాత మంచి ఖరీదైన ఆహారం తింటూ సంతోషంగా జీవించసాగాడు.

బ్యాంకాక్ రెండవ వైపుగా బయలుదేరిన హోయాంగ్ కూడా ఏదో వ్యాపారం ప్రారంభించాడు. తన కష్టానికి తగ్గట్టు డబ్బు వచ్చేది. తన మిత్రునికి ఇచ్చిన మాట ప్రకారం అతను కూడా మొదట మామూలు ఆహారమే తింటూ ఉండేవాడు. కాని ఒకే రకపు ఆహారం తిని తిని అతనికి విసుగనిపించింది. దీంట్లో రుచిగాని, శక్తిగాని లేదని అనుకున్నాడు. 'నేను రోజు రోజుకి బలహీనమైపోతున్నాను. అక్కడ నా స్నేహితుడు గ్యాన్‌హాంగ్ మంచి భోజనం తింటున్నాడేమో, అతను నా కోసమే ఈ విధమైన నియమాన్ని పెట్టాడేమో' అని అనుకున్నాడు.

'డబ్బు కూడబెట్టవలసిందే కాని, రోజూ నేను సాధారణమైన తిండి కోసం ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నానో అంతే డబ్బుకు ఏదైనా బాతు దొరికితే దాన్ని తినడంలో తప్పేముంది?' అని సమర్థించుకున్నాడు హోయాంగ్.

ఒకరోజు అతనికి తక్కువ ధరలో ఒక బాతు దొరికింది. ఆ బాతు ఏదో జబ్బుతో చనిపోయింది. అందుచేత తక్కువ ధరకే దొరికిందని హోయాంగ్ దాన్ని కొని తిన్నాడు. చాలా రోజుల తర్వాత బాతు మాంసం తినడం వల్ల అతనికి కుళ్ళిన బాతు మాంసం కూడా రుచిగానే అనిపించింది.

మరునాడు అక్కడే ఇంకొక చనిపోయిన బాతును కొన్నాడు. కాని ఆ రోజు అతనికి ఆ మాంసం రుచించ లేదు. మూడవ రోజు అతను బతికివున్న మంచి బాతును కొని తిన్నాడు. దాని మాంసం అతనికి చాలా రుచిగా ఉంది. దానితో అతడు రోజూ బాతు, కోడి, పంది వంటి రకరకాల జంతువుల మాంసం తినడం ప్రారంభించాడు.

కడుపునిండా మంచి ఆహారం పడితే నిద్ర కూడా ఎక్కువగా వస్తుంది. సోమరి కూడా అవుతారు. హోయాంగ్ రోజూ కడుపునిండా తిని హాయిగా కాలం గడిపేవాడు. రోజూ సంపాదించినదంతా ఖర్చుచేసేవాడు. అందువల్ల అతను యాభై చాంగ్‌లు కూడబెట్టలేకపోయాడు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com



ఒకరోజు హోయాంగ్‌కు తన స్నేహితున్ని చూడాలనిపించింది. అతను అక్కడి నుండి బ్యాంకాక్ ప్రయాణమయ్యాడు. అక్కడికి వెళ్ళిన తర్వాత తన స్నేహితుడు పెద్ద భవనంలో ఉంటున్నాడని తెలిసి చాలా ఆశ్చర్యపడ్డాడు. అతని దగ్గరకు వెళ్ళి తన స్థితిని గురించి తెలిపాడు.

స్నేహితుడు అతనిని ఏమీ అనలేదు. హోయాంగ్ ఇష్ట ప్రకారం గ్యాన్‌హోంగ్ అతనిని తన దగ్గరే ఉంచుకున్నాడు. అతనికి రోజూ అన్నం, ఊరగాయ, ఉప్పు, సముద్రపు చేపలు పెట్టేవాడు.

కొద్దిరోజుల తరువాత అతనికి విసుగు అనిపించింది. ఆ ఆహారంతో పాటు చింతాకులు కూడా ఉడికించి తింటానని తన మిత్రుడిని అడిగాడు. తన మిత్రుని ఇష్ట ప్రకారమే తన తోటలోని ఒక చిన్న చింతమొక్కను చూపించి 'దీని ఆకులు నీవు బియ్యంతో ఉడికించి తింటూండు' అని అన్నాడు.

మరుసటి రోజు నుండి హోయాంగ్ ఆ మొక్క ఆకులు తుంచి బియ్యంతో పాటు ఉడికించి తినసాగాడు. కొన్ని రోజుల తరువాత 'ఆ మొక్క ఆకులన్నీ అయిపోయాయి. మొక్క కూడా ఎండిపోయింద'ని చెప్పాడు. అప్పుడు అతని స్నేహితుడు ఏమీ అనలేదు. 'మరేం పర్వాలేదు నేను నీ కోసం వేరే ఏర్పాటు చేస్తాను, నీవు రేపు నాకు గుర్తుచెయ్యి' అన్నాడు.

మరునాడు హోయాంగ్‌కు మిత్రుడు తన తోటలోని ఒక పెద్ద చింతచెట్టు చూపించి ఆ చెట్టు ఆకులు తినమన్నాడు. 'ఈ చెట్టు ఆకులు కూడా అయిపోయినప్పుడు నాతో చెప్పు. నేను నీకు మాంసం, చేపలతో కూడిన మంచి భోజనం ఏర్పాటు చేస్తాను' అన్నాడు. హోయాంగ్ చాలా సంతోషించాడు. త్వరగా ఆ చెట్టు ఆకులన్నీ తింటే నాకు మంచి భోజనం లభిస్తుందని హోయాంగ్ అనుకున్నాడు.

హోయాంగ్ బియ్యంలో ఎక్కువ మోతాదులో చింతాకులు వేసి ఉడికించి తినసాగాడు. కాని కొన్ని నెలల తరువాత కూడా ఆ చెట్టు ఆకులు అయిపోలేదు. అతనికి చాలా నిరాశ కలిగింది.

చివరకు ఒకనాడు హోయాంగ్ మిత్రుని వద్దకు వెళ్ళి 'నేను రోజూ ఎక్కువ ఆకులు తింటున్నాను. అయినా ఆ చెట్టు ఆకులు తరగలేదు. ఈ రోజు నేనెన్ని ఆకులు తుంచుతానో, అన్ని ఆకులు మరుసటి రోజు చిగురిస్తున్నాయి. నాకు చాలా విసుగ్గా ఉంది. ఏదైనా దారి చూపు' అన్నాడు.

తన మిత్రుని మాటలు విని గ్యాన్ నవ్వి భుజం మీద చెయ్యి వేసి ఇలా అన్నాడు. 'ఇది అలానే జరుగుతుంది, ప్రపంచ రీతే అంత. నీ సంపాదన చిన్న చింతమొక్కంత ఉన్నప్పుడు నీవు దాన్ని వెంటనే ఖర్చు పెట్టేశావు. అందువల్ల అది వృద్ధికాలేదు. ఆఖరికి అంతా అయిపోయింది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

కాని నేను నా శ్రమ, శ్రద్ధ వల్ల మొదట చింతమొక్కలా ఉన్న నా సంపాదనను పెంచుకున్నాను. దానిలో మిగిలింది చేర్చి ఆ మొక్కను పెద్ద చింతచెట్టులా చేశాను. అందువల్ల దాని నుండి ఎంత ఖర్చు చేసినా పెరుగుతుందే కాని తరగదు.

మిత్రుని మాటలకు హోయాంగ్ చాలా సిగ్గుపడ్డాడు. 'నాకు మంచి గుణపాఠం నేర్పావు. నేను ఈ పాఠాన్ని జీవితాంతం గుర్తుంచుకొంటాను. నేను కూడా నీలాగే పనిచేస్తాను. నా సంపాదన పెద్ద చింతచెట్టు అయ్యే వరకూ ఖర్చు తగ్గించుకుంటాను. అది వృద్ధి అయిన తర్వాతే నేను మళ్ళీ నీకు నా ముఖం చూపిస్తాను' అని వెళ్ళిపోయాడు.

## అభ్యాస వేదిక

### ప్రశ్నలు

1. చైనా వర్తకుల పేర్లేమి?
2. వారు ఎలా జీవనం గడుపుకొనేవారు?
3. మిత్రులిద్దరూ ఏమని ఒప్పందం చేసుకొన్నారు?
4. గ్యాన్‌హాంగ్ ఎందుకు సంతోషంగా జీవించసాగాడు?
5. హోయాంగ్ ఎందుకు కష్టపడ్డాడు?
6. హోయాంగ్ ఎలా గుణపాఠం నేర్చుకొన్నాడు?

### ప్రణాళికా పని

**కింది జాతీయాలను ఉపయోగించి ఒక కథ రాయండి.**

చెవిలో ఇల్లు కట్టుకొని, కంటికి కాపలా, తలపండిన, వీనుల విందు, తలలో నాలుక, కాలికి బుద్ధి చెప్పు, చేతులు ముడుచుకోవడం, కొట్టిన పిండి.

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# విభాగం 10

# 10.5 అవ్యయాలు

**అవ్యయం:** లింగ, వచన, విభక్తి ప్రత్యయాలు చేరని పదాల్ని అవ్యయాలని అంటారు. అవ్యయాలు ప్రధానంగా రెండు రకాలు. అవి:

1. ప్రతిపదోక్త అవ్యయాలు
2. లాక్షణిక అవ్యయాలు

**1. ప్రతిపదోక్త అవ్యయాలు** – భాషలో సహజంగా ఏర్పడ్డ అవ్యయాలని **ప్రతిపదోక్త అవ్యయాలని** అంటారు.

ఉదా॥ అక్కడ, ఇక్కడ, ఎక్కడ, అట్లు, ఇట్లు, ఎట్లు, ఊరక, మిన్నక, ఆహా, ఓహో, అక్కటా మొదలైనవి.

**2. లాక్షణిక అవ్యయాలు** – వ్యాకరణ శాస్త్రాన్ని అనుసరించి ఏర్పడ్డ అవ్యయాల్ని **లాక్షణిక అవ్యయాలని** అంటారు.

ఉదా॥ వండి, తిని, వండక, తినక, తిన్నన్, వండుచున్, తినుచున్ మొదలైనవి.

## ప్రణాళికా పని

**కింది వానిలో ప్రకృతి, వికృతి పదాలను వేరుచేసి రాయండి.**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| గౌరవం | బమ్మ | బ్రహ్మ | పున్నెం | భక్తి | చాయ | రాసి | పుణ్యం | దోషం | అంబ |
| రాజ్ఞి | దివ్య | అమ్మ | జ్యోతి | గారవం | రాశి | ఆజ్ఞ | విద్దె | భాగ్యం | దోసం |
| జోతి | బాగ్గెం | ఛాయ | దివ్వె | రత్నం | రాణి | బత్తి | రతనం | ఆన | విద్య |

ప్రకృతి – వికృతి ప్రకృతి – వికృతి ప్రకృతి – వికృతి

______ ______ ______
______ ______ ______
______ ______ ______
______ ______ ______
______ ______ ______



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# వ్యాసాలు

## నగర పారిశుద్ధ్యం – ఆవశ్యకత

**పరిచయం :**

దాదాపు ఐదు లక్షల జనాభా గల ప్రాంతాలను నగరాలని అంటారు. నగరాలలో పరిశుభ్రతపై శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పారిశుద్ధ్యం లోపిస్తే అది అనారోగ్యాలకు దారితీస్తుంది.

**విషయం :**

సాధారణంగా నగరాలలో జనాభా ఎక్కువ. వారితో పాటు ఇతర ప్రదేశాల నుండి కూడా ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండడం వలన పారిశుద్ధ్యం లోపిస్తుంది. ప్రజలకు పరిశుభ్రత పట్ల అవగాహన లేకపోవడం కూడా పారిశుద్ధ్యం లోపించడానికి ఒక ముఖ్య కారణం. ప్రజలు తాము తినగా మిగిలిన వ్యర్థ పదార్థాలను చెత్తకుండీలలో వేయకుండా వీధులలో, మురుగు కాలువలలో వేస్తుంటారు. వాటిపై ఈగలు, దోమలు మొదలైన కీటకాలు ముసురుతుంటాయి. అంతేకాక కుక్కలు, పందులు వాటిని, మిగిలిన చెత్తతో పాటు రోడ్లపైకి లాగి తినడానికి ప్రయత్నిస్తుంటాయి. వాటిపై వాలిన ఈగలు, దోమలు తినుబండారాలపై వాలడం వలన ఆ పదార్థాలను తిన్న వారికి అనారోగ్యం కలుగుతుంది.

కనుక ప్రతి పౌరుడు పరిశుభ్రతను కాపాడటం తమ బాధ్యతగా భావించి వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. 'ఆరోగ్యమే మహాభాగ్యం, అపరిశుభ్రతే అనారోగ్యానికి మూలం' అనే పెద్దల మాటలను గుర్తించుకొని ఆచరణలో చూపాలి.

**నివారణ చర్యలు :**

నగర పాలక సంస్థలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు వీధుల్లోని చెత్తను ఆయా ప్రాంతాలలోని అవసరాన్ని బట్టి రెండు లేక మూడు రోజులకు ఒకసారి నగరానికి దూరంగా తీసుకెళ్ళి అక్కడ ఆ చెత్తను కాల్చేయడం మంచిది. లేకపోతే అక్కడ ఆ చెత్త కుళ్ళిపోయి ఆ ప్రాంతమంతా దుర్గంధమయమవుతుంది. అలాగే నగరంలో అక్కడక్కడ మలమూత్ర విసర్జన శాలలు నిర్మించి వాటిని సక్రమంగా నిర్వహించాలి. నగరంలో కుక్కలు, పందులు వంటి వాటిని తిరగనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నగరంలో మురుగునీటి పారుదల పట్ల తగిన శ్రద్ధ వహించాలి. పల్లపు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. లేకపోతే దోమలు వ్యాపించే అవకాశం ఉంది. ఒకవేళ దోమలు ఎక్కువయితే క్రిమి సంహారక మందులను చల్లి దోమలను నివారించాలి.

**ముగింపు:**

ఈ విధంగా ప్రభుత్వం, ప్రజలు కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేయాలి. నగరవాసులు ఎవరో వచ్చి చేస్తారని ఎదురు చూడకుండా ఎవరి వీధిని వారు స్వచ్ఛందంగా వారానికి లేక నెలకు ఒకసారి శుభ్రం చేసుకోవాలి. ప్రతి ఊరూ పరిశుభ్రంగా ఉన్నట్లయితే దేశమంతా పారిశుద్ధ్యంతో ఆరోగ్యవంతంగా ఉంటుంది.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# పొదుపు

**పరిచయం :**

మనిషి తన వద్ద ఉన్న సంపదను అవసరానికి తగినంత వాడుకొని ఎంతో కొంత మిగుల్చుకోవడాన్ని పొదుపు అంటాం. ఏ పనైనా చేస్తుంటేనే అలవాటవుతుంది. ఎప్పుడూ చేయకుండా, ఉన్నట్టుండి ఒక రోజు ప్రయత్నిస్తే ఫలితం అంతగా ఉండదు. అదే విధంగా పొదుపు చేయడం అలవాటుగా మారాలంటే చిన్నప్పటి నుండి ప్రతి విషయంలోనూ పొదుపును ప్రయత్నిస్తూ ఉండాలి. అప్పుడే మంచి ఫలితాలను పొందవచ్చు.

**ఆవశ్యకత :**

**'పొదుపు'** అనే పదం డబ్బుకి మాత్రమే పరిమితమని చాలా మంది అనుకుంటారు. కానీ పొదుపు అనేది ప్రతి విషయానికీ వర్తిస్తుంది. సమయాన్ని పొదుపు చేయటం వల్ల చిన్న వయస్సులోనే గొప్ప పనులు చేయవచ్చు. ఎంతో సాధించవచ్చు. పెద్దలు కాలం విలువ తెలుసుకున్నారు కాబట్టి ఎప్పటి పనులు అప్పటికే పూర్తి చేయాలని చిన్న పిల్లలకు చెప్పడం మనం చూస్తూనే ఉంటాం.

మన దగ్గర ఉన్న వస్తువుల్ని కూడా పొదుపుగా వాడటం అలవాటు చేసుకోవాలి. అప్పుడే మన కష్టానికి తగిన ఫలితం ఉంటుంది. వస్తువుల విలువ తెలిసినవారికి పొదుపు తానంతట అదే అలవాటవుతుంది. చిన్న నీటి చుక్కలు చేరి సముద్రంగా ఏర్పడినట్లు చిన్న చిన్న వస్తువులను వాడటంలో సైతం మనం పాటించే పొదుపు మనకు పెద్ద మొత్తంలో లాభాన్ని చేకూరుస్తుంది.

డబ్బు విషయంలో పొదుపు ఒక మనిషికి, కుటుంబానికే కాక దేశం మొత్తానికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే మన ప్రభుత్వం ఎన్నో పథకాల ద్వారా ప్రజల్లో పొదుపును అలవాటు చేస్తూ ప్రోత్సహిస్తోంది. పొదుపు పాటించేందుకు చిన్న-పెద్ద, ఇంట-బయట, పండుగ-పబ్బం ఏదీ అడ్డు కాదు. అన్నింటా పొదుపు అవసరమే.

**ముగింపు :**

విద్యార్థులు కూడా డబ్బును పొదుపుగా వాడటం అలవాటు చేసుకోవాలి. విద్యార్థులు పొదుపు చేసే విధంగా తపాలా సంస్థలు, బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీని వలన విద్యార్థుల్లో ఆత్మగౌరవం కూడా పెరుగుతుంది. అందరూ ఆలోచించి పొదుపు చేయగలిగితే దేశం అభివృద్ధి చెంది ప్రజలు సుఖంగా సంతోషంగా జీవిస్తారు.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# మద్యపాన నిషేధం

మద్యం అనగా మత్తు కలిగించెడి పదార్థం. పానం అనగా సేవించుట. నిషేధం అనగా మద్యంను సేవించు ఆచారాన్ని నిలిపివేయుట. కష్టాలలో, బాధలో ఉన్న వారికి మద్యపానం తాత్కాలిక విశ్రాంతిని కలిగిస్తుంది.

మత్తు పదార్థం ఏదైనా మనిషిని బానిసను చేస్తుంది. క్రమంగా ఆరోగ్యం పాడవుతుంది. భయంకరమైన వ్యాధులు సంక్రమిస్తాయి. తాగుబోతుల కుటుంబం అనేక కష్టాల పాలవుతుంది. "మత్తు మందు వలన జీర్ణశక్తి నశిస్తుంది. త్రాగిన మైకంలో హత్యలు చేసి జైలు పాలవుతారు. వాహనాలు నడిపి ప్రజల ప్రాణాలను కూడా బలి తీసుకుంటారు. మద్యం అలవాటు ఉన్న వారు తమ ఆస్తిని కూడా కరిగించేస్తారు. ఇన్ని దుష్ఫలితాలను ఇచ్చే మద్యాన్ని తప్పకుండా నిషేధించాలి.

ఈ విషయాన్ని గమనించిన గాంధీజీ మద్యపాన నిషేధోద్యమాన్ని చేపట్టెను. వీధి చివరలో గల సారా దుకాణాల వద్ద ప్రదర్శనలను నిర్వహించి త్రాగుబోతులైన వారికి మంచి మాటలతో నచ్చచెప్పి సంస్కరణోద్యమాలు ప్రారంభించెను.

స్వాతంత్ర్యం లభించిన తర్వాత మన దేశ ప్రభుత్వం మద్యపాన నిషేధచట్టాన్ని రూపొందించి అమలు పరిచింది. మద్యపాన నిషేధానికై ప్రత్యేక ప్రభుత్వ శాఖ ఏర్పడింది. ఈ శాఖ మద్యపానాన్ని నిషేధించటానికి అనేక ప్రయత్నాలు చేస్తుంది. కానీ మద్యం చాటుమాటుగా విక్రయించబడుతోంది. మద్యాన్ని దొంగతనంగా సేవిస్తున్నారు.

మద్యం సేవించుట వలన యువతీ యువకులు అనేక కష్టనష్టాలకు గురి అవుతున్నారు. ప్రస్తుతకాలంలో కొంతమంది స్త్రీలు కూడా మద్యం సేవిస్తున్నారు. అందువలన వికలాంగులైన పిల్లలు పుడుతున్నారు. ఇట్టి మద్యపానాన్ని నిషేధించడానికి ప్రభుత్వం, సంఘసంస్కర్తలు, ప్రజలు కలసి కృషి చేయాలి.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# లేఖలు

## పుట్టిన రోజు పండుగకై మిత్రుడు/మిత్రురాలికి ఆహ్వాన లేఖ

స్థలం: రామాపురం
తేది : ............

ప్రియ ప్రియమైన మిత్రుడు/ మిత్రురాలికి

నేను క్షేమంగా ఉన్నాను. బాగా చదువుతున్నాను. నీవు ఎలా చదువుతున్నావు? మీ తల్లిదండ్రులకు నా నమస్కారాలు తెలియజేయి. ముఖ్యంగా నేను రాస్తున్నది ఏమనగా 22-02-2019 తేది సాయంకాలం 5 గంటలకు నా పుట్టినరోజును మా ఇంట జరుపుకోనున్నాం. కాబట్టి నీవు తప్పకుండా రావాలి. మన మిత్రులు నవీన్, జనార్ధన్, గౌరీ, వనిత, రాధ, రమేష్, శంకర్‌లు కూడా చెన్నై నుండి వస్తున్నారు. వారికీ ఉత్తరం రాశాను. కాబట్టి నీవు తప్పక రావాలని కోరుతున్నాను. నాతో ఆనందాన్ని పంచుకోవాలని ఆశిస్తున్నాను. మా అమ్మ, నాన్న, అక్క, అందరూ నిన్ను చూడాలని ఆశపడుతున్నారు. కావున నీ రాకకోసం ఎదురుచూస్తుంటాను.

ఇంతే సంగతులు.

ఇట్లు,

నీ మిత్రుడు / మిత్రురాలు,

XXXX

**చిరునామా**

XXXX,
9వ తరగతి,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల,
చెన్నై.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

# విద్యాభివృద్ధిని తెలుపుతూ తల్లికి / తండ్రికి లేఖ.

స్థలం: xxxxxxxxx

తేది: xxxxxxxxx

పూజ్యులైన అమ్మకి, నాన్నకి,

నమస్కారాలు, నేను ఇక్కడ క్షేమంగా ఉన్నాను. మీరు కూడా క్షేమంగా ఉన్నారని భావిస్తున్నాను. నేను బాగా చదువుకుంటున్నాను. చెల్లెలు, తమ్ముడు బాగున్నారా?

మా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు క్షుణ్ణంగా చదువుకుంటున్నాను. ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్ళి దినపత్రికలు చూసిన తర్వాత అక్కడే కూర్చుని మూడు గంటల పాటు తరగతి పాఠ్యాంశాలను అధ్యయనం చేస్తున్నాను. మా ఉపాధ్యాయులు బాగా పాఠాలు చెబుతున్నారు. రాబోవు అర్థ సంవత్సర పరీక్షలలో మంచి మార్కులు తీసుకువస్తాను. ఇంట్లో అందరినీ అడిగినట్లు చెప్పగలరు.

ఇంతే సంగతులు.

ఇట్లు

మీ కుమార్తె/ కుమారుడు

.................

చిరునామ

టి. కృష్ణమూర్తి,

నెం. 73, మహాత్మాగాంధీ వీధి,

పద్మావతీ నగర్, అరుంబాక్కం,

చెన్నై -600012.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

## ఆంగ్ల సూక్తులు – తెలుగు అనువాదాలు

1. All the glitters are not gold
మెరిసేదంతా బంగారం కాదు.

2. Empty vessels make much noise
నిండుకుండ తొణకదు.

3. No pain no gain
కష్టపడకపోతే ఫలితం దక్కదు.

4. Barking dogs seldom bite
మొరిగే కుక్కలు కరవవు.

5. Pen is mightier than the sword
కత్తి కన్నా కలం మిన్న.

6. A friend in need is friend indeed
అవసరానికి ఆదుకున్నవాడే నిజమైన స్నేహితుడు.

7. There is no smoke without fire
నిప్పులేనిదే పొగరాదు.

8. Justifying a fault doubles it
తప్పును సమర్థించుకోవడం మహాతప్పు.

9. Face is the index of mind
ముఖం మనస్సుకు ప్రతిబింబం.

10. Language is the dress of thought
భాష ఆలోచనకు ఆభరణం వంటిది.

11. Bad times make a good man
కష్టకాలం మనిషిని మనిషిలా తీర్చిదిద్దుతుంది.

12. Prevention is better than cure
చికిత్స కంటే నివారణ మేలు.

13. One should eat to live, not live to eat
బతకడానికి తినాలి, తినడానికి బతకకూడదు.

14. A little learning is dangerous thing
మిడిమిడి జ్ఞానం ఎప్పుడూ ప్రమాదం.

15. A near friend is better than a for dwelling relative
దూరంగా ఉన్న బంధువు కంటే దగ్గరగా ఉన్న మిత్రుడు మేలు.

16. Blood is thicker than water
రక్తం నీటి కంటే చిక్కనైనది.

17. A sound mind in a sound body
శరీరం దృఢంగా ఉంటే మనసు కూడా దృఢంగా ఉంటుంది.

18. Man proposes, God disposes
తానొకటి తలిస్తే దైవమొకటి తలుస్తాడు.

19. Lightning is not the mother of God
తల్లిని మించిన దైవం లేదు.

20. Hope is life and life is hope.
ఆశే జీవితం, జీవితమే ఆశ.



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

# IX Standard

## Telugu Reader


### Academic Advisor

**Dr. P. Kumar,**
Joint Director (Syllabus)
SCERT, Chennai-6

### Reviewers

**Dr. M.Sampath Kumar,**
Prof. & H.O.D. of Telugu,
Director O.R.I., University of Madrs, Chennai –5.

**Dr. T. Rajeswari,**
H.O.D. of Telugu,
Bharathi Women's College
Chennai - 108

### Art and Design Team

**Layout**
SivaKumar
Siva Offset, Athimanjeripet.

**QC**
Kamatchi Balan A
Yesu Rathinam M
Rajesh Thangappan

**Wrapper Design**
Kathir Arumugam

**Co-ordination**
Ramesh Munisamy

### Authors

**Dr. G.Vasundara,** P.G.Asst.Telugu,
S.K.P.D.Boys' Higher Secondary School, Chennai –1.

**M. Vijayakumari,** P.G.Asst. Telugu,
R.V.Govt. Boys' Higher Secondary School,
Hosur, Krishnagiri Dist.

**C.Gowrisankar,** P.G.Asst.Telugu,
S.K.D.T. Higher Secondary School,
Villivakkam, Chennai.

**Dr. P.Bhavani,** P.G.Asst.Telugu,
K.T.C.T.Girls' Higher Secondary School, Chennai –1.

**Dr. P.S.Harishanthi,** P.G.Asst.Telugu,
Chennai Girls' Higher Secondary School,
M.H.Road, Perambur, Chennai.

**V.Revathibala,** B.T.Asst. Telugu,
K.T.C.T. Girls' Higher Secondary School, Chennai.

**Dr. A.Venkatesulu,** B.T.Asst.Telugu,
Govt. High School, Keechalam, Pallipat Taluk,
Thiruvallur Dist.

**S.Thejomoorthy,** B.T.Asst.Telugu,
Govt. Boys' Higher Secondary School,
Pallipat, Thiruvallur Dist.

**G.Poornima,** B.T.Asst. Telugu,
K.T.C.T. Girls' Higher Secondary School,
Chennai.

**C.Sivappa,** B.T.Asst.Telugu,
Govt. High School, Perandapalli, Hosur Taluk,
Krishnagiri Dist.


www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com

www.Padasalai.Net www.Trb Tnpsc.Com

www.Padasalai.Net



Kindly Send Me Your Key Answer to Our email id - Padasalai.net@gmail.com